మే 2016

చైత్రము-వైశాఖము | శాలివాహన శకం 1938 ₹ 5

ఆంధ్రప్రదేశ్



మౌలికవసతుల కల్పనకు దన్ను


రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టిన ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల వల్ల ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రం మారనుంది.

విదేశీ పెట్టుబడుల్లో టాప్ | తొలగిపోతున్న తెలుగు పదాలు | కాపులకు చంద్ర మహర్దశ

ఉగాది పురస్కారాలు

ఉగాది పండుగను పురస్కరించుకొని వివిధ రంగాల్లో సేవలందించిన ప్రముఖులకు రాష్ట్ర ప్రభుత్వం హంస- కళారత్న అవార్డులను, ఉగాది పురస్కారాలనూ అందించింది.

1. ఉగాది ఉత్సవాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.
2. ఉగాది కళారత్న పురస్కారాన్ని అందుకుంటున్న మనోవైజ్ఞానిక విశ్లేషకుడు సి. నరసింహారావు,
3. అలనాటి కథానాయిక కాంచన,
4. మిశ్రో (నాటకరంగం),
5. తోట సిల్విస్టర్ (మిమిక్రి),
6. డి.వి. మోహనకృష్ణ (గాత్రం).
7. కళారత్న స్వీకరించిన సందర్భంగా ముఖ్యమంత్రికి ఆయన చిత్తరువు బహూకరిస్తున్న గోలి శివరాం (చిత్రకళ).















ఈ సంచికలో...

ఆంధ్రప్రదేశ్

తెలుగు, ఇంగ్లీషు భాషల్లో ప్రచురితం

సంపుటి 60 సంచిక 11

శాలివాహన శకం 1938 చైత్రము-వైశాఖము

కమిషనర్
డా. పి కృష్ణమోహన్

సంపాదకుడు
కందుల రమేష్ బాబు

నిర్వాహక సంపాదకుడు
నున్నా నరేష్

సహ సంపాదకులు
నీరుకొండ ప్రసాద్
జాస్తి గోపాల ప్రసాద్
డబ్బీరు రామకృష్ణ పట్నాయక్

ముఖచిత్రం
మౌలిక సదుపాయాల కల్పన చిత్రం

రెండవ కవర్
ఉగాది పురస్కార గ్రహీతలు

మూడవ కవర్
ముఖ్యమంత్రి కార్యక్రమాల చిత్రమాలిక

నాల్గవ కవర్
'చంద్రన్న విజయాలు' ప్రకటన

ప్రచురణ
సమాచార, పౌరసంబంధాల శాఖ
సమాచార భవన్, ఎ.సి.గార్డ్స్
హైదరాబాద్ - 500 028
ఫోన్: 040 - 23300258

రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా ప్రభుత్వానికి చెందినవి కానక్కరలేదు.

రూపకల్పన
కార్తీక్ బీసు

ముద్రణ
కాక్స్టన్ ఆఫ్‌సెట్ ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాద్

www.andhrapradeshmagazine.org
Email: apchiefeditor@gmail.com
www.ipr.ap.nic.in

సంపాదకీయం

ప్రతి చుక్కా ఒడిసి పడదాం!

'నీటి వల్లే అభివృద్ధి. అదే మన భవిష్యత్తు. దీనిపై ప్రజల్లో చైతన్యం రావాలి' అని ముఖ్యమంత్రి చెప్పిన మాటలు అక్షరాలా నిజం. నీటి ఎద్దడి అన్ని రాష్ట్రాలతో పాటు, మన రాష్ట్రాన్నీ కుంగదీస్తోంది. కృష్ణాలో రెండు తెలుగు రాష్ట్రాలకు కలిసి చేసిన నీటి కేటాయింపు 811 టీఎంసీలు. కానీ, ఈ ఏడాది మొత్తం మీద కృష్ణాబేసిన్‌లో నీటి లభ్యత, వినియోగం 210 టీఎంసీలు మాత్రమే. కేటాయింపులో ఇది కేవలం 26 శాతమే. మొత్తం బేసిన్‌లో తెలుగు రాష్ట్రాల్లో ఇంత తక్కువ నీటి లభ్యత, వినియోగం ఉన్న సంవత్సరం ఇప్పటి వరకు ఇదే.

దీని ప్రభావం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మీద పడుతోంది. కరవు వల్ల వ్యవసాయ ఉత్పత్తులూ తగ్గుతున్నాయి. జీవన ప్రమాణాలు దెబ్బతింటున్నాయి.

అందుకే సంక్షోభం వచ్చాక స్పందించడం కంటే అసలు నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవడంతోపాటు, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. అన్ని ప్రభుత్వ శాఖలూ సమన్వయంతో పనిచేసి ఈ వేసవిలో ఎదురయ్యే సమస్యలను అధిగమించడానికి తగిన కార్యాచరణ అమలు చేయాలన్నారు.

రాష్ట్రంలో నీటి ఎద్దడి నివారణ, భూగర్భ జలాలు పెరిగేందుకు ప్రభుత్వం ప్రధానంగా మూడింటిపై దృష్టిపెట్టింది - నీరు-ప్రగతి, పంట సంజీవని కుంటలు తవ్వకం, నదుల అనుసంధానం. నీరు-ప్రగతి, పంట సంజీవనిలు బాగా అమలు చేస్తే, వర్షాకాలంలో భూగర్భజలం మరింత పెరుగుతుంది. వీటికి నిధుల కొరత లేకుండా, ఎంతైనా వెచ్చించేందుకు ప్రభుత్వం సిద్ధపడుతోంది. పంచాయతీకి వంద చెరువులు, వంద పంట కుంటలు తవ్వే బాధ్యత తీసుకోవాలని సూచిస్తోంది. రైతులు, స్థానికులు దీనిని పవిత్ర కార్యక్రమంగా చేపట్టి, కరవు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం ఇప్పటికే వివిధ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలని పట్టుదలగా ఉంది. వ్యవసాయ పంపుసెట్లకు రిమోట్‌తో ఆన్-ఆఫ్ చేసే సౌకర్యం కల్పించడం, వినూత్నంగా భూగర్భజలాల నమోదు పరికరాల ఏర్పాటు, వర్షాభావ పరిస్థితుల్లో పంటలను కాపాడటానికి 15 వేల రెయిన్‌గన్లు కొనుగోలు వంటి చర్యలు కూడా కరవును ఎదుర్కొవడానికి తోడ్పడతాయి.

ప్రతి చుక్కని సద్వినియోగం చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తోంది. ప్రజలంతా తలా ఒక చేయి వేయకపోతే ఈ బృహత్ కార్యం వాస్తవరూపం దాల్చదు.

కందుల రమేష్

కందుల రమేష్ బాబు
ఎడిటర్

Printed and Published by **RAMESH BABU KANDULA** on behalf of Director/Commissioner, Information and Public Relations Dept.; Printed at **M/s Caxton Offset Pvt. Ltd.**, 11.5.416/3, Red Hills, Hyderabad - 500 004; Published at Office of Director/ Commissioner , I&PR Dept, Govt of Andhra Pradesh, Samachar Bhavan, AC Guards, Hyderabad - 500028.
Editor: Ramesh Babu Kandula, Ph: 040-23300258.



చంద్రబాబు కన్న కలలకు ప్రతిరూపమే "ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్"

"సామాన్యుడి ముంగిట్లో సాంకేతికతా దీపం" శీర్షికతో "ఆంధ్ర ప్రదేశ్ ఏప్రిల్ మాస పత్రికలో ప్రచురించిన వార్తా కథనం చాలా బాగుంది. అంతర్జాలం (ఇంటర్నెట్) ప్రపంచాన్నే ఒక కుగ్రామం చేసిందంటారు. అలాంటి గ్రామంలో గల సామాన్యుడికి ప్రవేశం కల్పించిన ప్రథమ నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు. శాస్త్ర సాంకేతిక జ్ఞానాలు అందరాని జ్ఞానాలు కావని, అవి పేదవాడి ఇంటి ముంగిట్లో దీపాలు కావాలని చంద్రబాబు కన్న కలలకు ప్రతిరూపమే ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్ అన్నది యదార్థం. మీరు రాసిన ప్రతి అక్షరం అక్షర సత్యం.

– గుగ్గిలం శ్రీ హరి , వేటపాలెం

ప్రభుత్వ బడ్జెట్ అదిరింది

ఆంధ్ర ప్రదేశ్ ఏప్రిల్ నెల మాస పత్రికలో "సంక్షేమానికి పెద్దపీట" , 'అభివృద్ధి వేగాన్ని పెంచుతున్న బడ్జెట్' అనే శీర్షికలతో సమగ్ర సమాచారంతో రాసిన కథనాలు బాగా నచ్చాయి. 2016 -17 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో సంక్షేమానికి, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయం. ఈ బడ్జెట్ ప్రజల అవసరాలు, ఆశలు తీర్చేలా ఉన్నది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు లకు నా అభినందనలు. సామాజిక వర్గాలకు ఈ బడ్జెట్ అండగా నిలుస్తుంది. ఇతర శీర్షికలు కూడా చాలా బాగున్నాయి.

– వాస్తు రామచంద్ర, నెల్లూరు.

తాదాత్మ్య సాహితీ ఆధ్యాత్మికమ్

శ్రీవల్లీ రాధిక గారి 'నాన్న దగ్గరకు' కథనం అమోఘం. నియత పతిపతినిత్వం సమస్త దేవతలకూ ఉన్న విషయం. ఇంద్రుడు- శచీ దేవి; శివుడు-పార్వతి, బ్రహ్మ-సరస్వతి. కానీ ఏ నియమాలకు అందని వాడు సర్వతంత్ర స్వతంత్రుడు అయిన నారాయణుడు. అలాగే ఆయనకు నిత్యానపాయని అయిన శ్రీమహాలక్ష్మీ దేవి. అట్టి లక్ష్మిని ఆమె యొక్క మూడురూపాలలో ఒకటైన (శ్రీ, భూ, దుర్గా) దుర్గా (శక్తి) రూపంలో "లౌకిక దృష్టిలో" తన తోబుట్టువుగా కృష్ణావతారంలో పుట్టమని శాసిస్తాడు, దాని పర్యవసానమే ఇది. అట్టి శక్తి శివ పత్నికాదు. తత్వతః శ్రీలక్ష్మీనారాయణులు సర్వతంత్ర స్వతంత్రులు. అందుకే వారికి ఆదినారాయణ ఆదిలక్ష్మి అనే పేర్లు. వారి మధ్యన ఉన్న పతిపత్ని సంబంధం తాత్వికమైనది, నిత్యమైనది, సత్యమైనది.

– ఐవిఎన్ఎస్ రాజు, రాజమండ్రి

ఆంధ్రప్రదేశ్ ను భద్రపరుచుకుంటున్నాం

ఆంధ్రప్రదేశ్ ఏప్రిల్ సంచికలో కృష్ణా పుష్కరాల గురించి వివరణలు ప్రచురించిన మీకు ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్ పత్రిక ఇటీవల చాలా బాగుంటోంది. కృష్ణవేణీ నదీ స్నానం ఎంత ముఖ్యమో, ఈ పత్రిక కొని భద్రపరచుకొనుట కూడా అంతే ముఖ్యం.

– గాలి మల్లేశ్వరావ్, అద్దంకి

'ఆంధ్రప్రదేశ్' ఏడాది చందా 50 రూపాయలే

'ఆంధ్రప్రదేశ్' మాసపత్రికకు చందాదారులుగా చేరాలనుకుంటున్న వారు వార్షిక చందా నిమిత్తం 50 రూపాయల మనియార్డరును 'అకౌంట్స్ ఆఫీసర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, హైదరాబాద్' పేరిట పంపాలి. (మీరు డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) తీసుకునేట్లయితే, బ్యాంకు నిబంధనల ప్రకారం రూ. 60 కి డిడి పంపాలి.) తమ పూర్తి చిరునామాను, తాము 'ఆంధ్రప్రదేశ్ ' పత్రికను ఏ భాషలో కోరుకుంటున్నారో కూడా ఆ మనియార్డరులో రాయాలి. ఆ మనియార్డర్‌ను ఈ క్రింది చిరునామాకు పంపాలి.

అకౌంట్స్ ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్ సమాచార, పౌర సంబంధాల శాఖ, సమాచార భవన్, ఏ.సి.గార్డ్స్, మాసాబ్ ట్యాంక్, హైదరాబాద్ – 500 028. చందాదారులు తమ చిరునామా మార్పు, కాపీలు అందకపోవడం గురించి ఈ ఫోన్ నెంబరుకు కాల్ చేసి వివరాలు కనుక్కోవచ్చు: 91-9989662462.

రచయితలకు గమనిక

'ఆంధ్రప్రదేశ్' పత్రికపై అభిమానంతో రచనలను పంపుతున్న రచయితలు రచనతోపాటు తమ బ్యాంకు అకౌంట్ పాస్ బుక్ మొదటి పేజీ ఫోటో కాపీ గానీ, బ్లాంక్ చెక్కు కొట్టేసి పంపితేనే, ప్రచురితమైన రచనలు పారితోషికం ఆయా అకౌంట్‌లో జమ చేయడం జరుగుతుందని అకౌంట్స్ అధికారి తెలియజేస్తున్నారు. రచయితలూ, రచయిత్రులు దీని ప్రాధాన్యత గ్రహించి, మాతో సహకరించవలసిందిగా కోరుకుంటున్నాం.

– సంపాదకులు

అమరావతి ఆకృతిపై ఇచ్చిన కథనం భేష్

ఏప్రిల్ నెల మాస పత్రికలో 'ఇదిగో అమరావతి తుది రూపం' అనే శీర్షికతో నూతన ప్రజా రాజధాని నిర్మాణ ఆకృతిపై ఇచ్చిన కథనం చాలా బాగుంది. 900 ఎకరాలలో నిర్మించనున్న ప్రభుత్వ భవనాల సముదాయ స్వరూపంపై ఇచ్చిన వివరాలు బాగున్నాయి. 'అబలులు కాదు ...ఆటో రాణులు', 'కృష్ణ డెల్టాలో పచ్చని పంటలా నవ్విన పట్టిసీమ', 'పేదలకు ఎన్టీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు' మొదలైన శీర్షికలతో ఇచ్చిన వార్తా కథనాలన్నీ చక్కటి సమాచారంతో ఉన్నాయి. మీకు నా అభినందనలు. అయితే మార్కెట్లోకి మీ పత్రికలు రావడంలేదు. ప్రభుత్వ సమాచారం అధికారికంగా తెలుసుకోడానికి మీ పత్రిక ఎంతగానో వినియోగపడుతోంది. అందువల్ల మీరు మీ పత్రికను బహిరంగ మార్కెట్లో విక్రయించేందుకు చర్యలు తీసుకోండి.

– లింగాల నాగేశ్వరరావు, నందిగామ

'ఎన్టీఆర్' ఇళ్లతో పేదల జీవితాల్లో వెలుగురేఖలు

ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కొత్తగా ప్రవేశ పెట్టిన 'ఎన్టీఆర్ డబుల్ బెడ్ రూమ్' పథకం సొంత ఇళ్లు లేని నిరుపేదల జీవితాలలో వెలుగురేఖలు నింపనున్నది. పేదలు కూడా సమాజంలో గౌరవ ప్రదంగా బ్రతకాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చేపట్టిన ఈ ఇళ్ళ పథకం మంచి ఫలితాలనిస్తుంది. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ముఖ్యమంత్రి ఎంతో సాహసంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం అభినందనీయం.

– ఎవిఎన్ ఆచార్యులు, ద్వారకాతిరుమల

ఆంధ్రప్రదేశ్ (తెలుగు, ఇంగ్లిష్) పత్రికను పాఠకులు ఇంటర్నెట్‌లో www.andhrapradeshmagazine.org లో కూడా చదువుకోవచ్చు.

ఇన్‌ఫ్రా ప్రాజెక్టులతో నెంబర్‌వన్



- పెద్ద ఎత్తున ఇన్‌ఫ్రా ప్రాజెక్టులను చేపట్టిన ఆంధ్రప్రదేశ్
- మౌలిక వసతుల కల్పనతో మారిపోనున్న రాష్ట్ర ముఖచిత్రం

ఆంధ్రప్రదేశ్‌లో పెద్దఎత్తున చేపట్టిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులన్నీ సకాలంలో పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవడానికి అధికార యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమాయత్తం చేశారు. ఇంధన, సహజవాయు ప్రాజెక్టులు, ఓడరేవులు, అంతర్జాతీయ, దేశీయ విమానాశ్రయాలు, రెండు కొత్త విశ్వవిద్యాలయాలు, అంతర్జాతీయ విద్యాసంస్థలు, కన్వెన్షన్ సెంటర్లు, తొలి దశ ఫైబర్ గ్రిడ్, లాజిస్టిక్ పార్కులు, గ్రీన్ ఫీల్డ్ బీచ్ క్యారిడార్లు, స్పోర్ట్స్ కాంప్లెక్సుల పనుల పురోగతిపై లేక్‌వ్యూ క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. దేశం యావత్తూ ఇప్పుడు ఏపీ వైపు చూస్తోందని, విభజన దరిమిలా ఈ రాష్ట్రం పడి లేచి ఎలా అభివృద్ధికి బాటలు వేస్తోందో ఆసక్తిగా గమనిస్తోందని సీయం అన్నారు. 13 జిల్లాల సమగ్ర అభివృద్ధికి ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకువెళ్తున్నామని, 2022 నాటికి దేశంలోని మూడు అగ్రగామి రాష్ట్రాలలో ఒకటిగా నిలవాలనే లక్ష్యాన్ని సాధించాలంటే మౌలిక సదుపాయల కల్పన కూడా అంతే వేగంగా సాగాలని చెప్పారు.

రాష్ట్రంలో చేపట్టిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులపై తొలుత ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఇంధన రంగంలో రానున్న 9 ముఖ్య ప్రాజెక్టుల గురించి వివరించారు. అనంతపురంలో ఎన్టీపీసీ ఆధ్వర్యంలో నెలకొల్పుతున్న 250 మెగావాట్ల సామర్థ్యం గల సౌర విద్యుచ్ఛక్తి ప్లాంటు తొలిదశ పనులు వచ్చే మాసాంతంలోగా పూర్తవుతాయని తెలిపారు. 750 మెగావాట్ల రెండవ దశ పనులకు సంబంధించి టెండర్లను ఆహ్వానించామని, ఇందులో 625 మెగావాట్ల

ఫైబర్ కేబుల్ ట్రిపుల్ ప్లే డివైస్‌ను విద్యుత్ రీడింగ్, గ్యాస్, వాటర్ మీటర్లకు అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి ఈ సమావేశంలో అధికారులకు సూచించారు. రానున్న రోజులలో ఒకే ఒక్క యుటిలిటీ డివైస్‌తో ఇంట్లోని అన్ని విద్యుత్ ఉపకరణాల రీడింగ్ జరిగేలా చూడాలన్నారు. ఇటు విద్యుత్ మీటర్, అటు వాటర్, గ్యాస్ మీటర్ల రీడింగ్ అంతా ఆప్టిక్ ఫైబర్ కేబుల్ ట్రిపుల్ ప్లే డివైస్ ద్వారా ఆన్‌లైన్‌కు అనుసంధానం చేయాలని చెప్పారు.

పనులకు మళ్లీ టెండర్లను పిలవడం జరుగుతోందని చెప్పారు. ప్లాంటు కోసం కేటాయించిన ప్రభుత్వ, అస్సైన్డ్, పట్టా భూముల్ని ఇప్పటికే ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్‌కు బదలాయించామని తెలిపారు. తాడిపత్రిలో మరో 500 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ పార్కును ఏపీ జెన్‌కో ఆధ్వర్యంలో నెలకొల్పుతున్నారని అజయ్ జైన్ వివరించారు. ఈ ప్లాంటుకు సంబంధించిన భూ సేకరణ జరుగుతోందని చెప్పారు. జేఎన్ఎస్ఎం కింద ఎన్టీపీసీ ఆధ్వర్యంలో తలపెట్టిన కర్నూలులోని 1000 మెగావాట్ల సోలార్ పార్కు కోసం 4 సంస్థలు ముందుకొచ్చాయని, ఇందులో సన్ ఎడిసన్ 500 మెగావాట్లు, ఎస్ బీ ఎనర్జీ 350 మెగావాట్లు, అజూర్ పవర్ 100 మెగావాట్లు, అదానీ గ్రూపుకు చెందిన ప్రయత్న కంపెనీ మరో 50 మెగావాట్లు చొప్పున ఇక్కడ విద్యుదుత్పాదనకు ముందుకొచ్చాయని తెలిపారు. ఏపీ ట్రాన్స్‌కో నిర్వహణలో జరుగుతున్న పనులను ఈ ఏడాది సెప్టెంబరు నాటికి పూర్తిచేస్తామని వివరించారు. ఈ ప్లాంటుకు అవసరమైన భూములను ఇప్పటికే కేటాయించామని, వచ్చే ఏడాది మార్చి నాటికి ప్రాజెక్టు ఆరంభమవుతుందని తెలిపారు.

కడప గాలివీడు, మైలవరంలలో చేపట్టిన సోలార్ పార్కుల పురోగతిని కూడా అజయ్ జైన్ ప్రెజెంటేషన్‌లో వివరించారు. గాలివీడులో 500 మెగావాట్లు, మైలవరంలో 1000 మెగావాట్లు చొప్పున ప్లాంటులను నెలకొల్పుతున్నామని అన్నారు. గాలివీడులో 1700 ఎకరాల భూమిని ఇప్పటికే కేటాయించామని, మైలవరంలో 6462 ఎకరాలకు మరో 3 మాసాలలో భూసేకరణ పూర్తిచేస్తామని చెప్పారు. ఏపీ జెన్‌కో ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా విజయవాడలో, నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలో థర్మల్ ప్లాంట్ల పనులు పురోగతిలో వున్నాయని తెలిపారు. విశాఖపట్నం పూడిమడకలో ఎన్టీపీసీ ఆధ్వర్యంలో చేపట్టిన సూపర్ క్రిటికల్ విద్యుత్ ప్లాంటు నిర్మాణంపై పబ్లిక్ హియరింగ్ నిర్వహించామని, పర్యావరణ అనుమతులకోసం వేచి చూస్తున్నామని, ఉత్పత్తికి అవసరమైన బొగ్గును దిగుమతి చేసుకోవడం లేదా దేశీయ బొగ్గును వినియోగించుకోవడంపై తుది నిర్ణయం తీసుకోవాల్సివున్నదని తెలిపారు.

శ్రీకాకుళం జిల్లా పోలకిలో ఏపీ జెన్‌కో ఆధ్వర్యంలో చేపట్టే అల్ట్రా సూపర్ క్రిటికల్ ప్లాంటుపై నెడో డీపీఆర్ సిద్ధం చేస్తోందని, మార్చిలోగా నివేదిక ఇస్తుందని అజయ్ జైన్ తెలిపారు. నరసన్నపేట మండలం పోలకి గ్రామంలో 2400 ఎకరాల స్థలాన్ని ఈ ప్లాంటుకోసం గుర్తించామని వివరించారు. డీపీఆర్, పర్యావరణ అనుమతులు మొత్తం వచ్చాక ప్రాజెక్టుకు సంబంధించిన బిడ్స్ ఆహ్వానిస్తామని అన్నారు.

10 క్లస్టర్లుగా 'వేస్ట్ టు ఎనర్జీ' ప్రాజెక్టు

వ్యర్థాల నుంచి ఇంధనాన్ని ఉత్పత్తిచేసే ప్లాంటులను రాష్ట్రంలోని 12 జిల్లాలలో 10 క్లస్టర్లుగా నెలకొల్పుతున్నామని అజయ్‌జైన్ ముఖ్యమంత్రికి వివరించారు. ఈ 10 క్లస్టర్లకు సంబంధించి ఇప్పటికే బిడ్డింగ్ పూర్తయిందని తెలిపారు. విశాఖపట్నంలో 15 మెగావాట్లు, గుంటూరులో 15 మెగావాట్లు, తిరుపతిలో 6 మెగావాట్లు, తాడేపల్లిగూడెంలో 5 మెగావాట్లు, కడపలో 5 మెగావాట్లు, విజయనగరంలో 4 మెగావాట్లు, మచిలీపట్నంలో 4 మెగావాట్లు, అనంతపురంలో 4 మెగావాట్లు, నెల్లూరులో 4 మెగావాట్లు, కర్నూలులో ఒక మెగావాట్ చొప్పున ప్లాంట్లను నెలకొల్పుతారు. వేస్టు టు ఎనర్జీ ప్లాంట్ల నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌కు యూనిట్ ఒక్కింటికీ రూ.6 నుంచి రూ.7.50 చొప్పున టారిఫ్ నిర్ణయించారు.

ఫైబర్ కేబుల్ సర్వీసులు భేష్...

ఇటీవలే ఉత్తరాంధ్రలో ప్రారంభించిన ఆప్టికల్ ఫైబర్ కేబుల్ ప్రాజెక్టుకు సంబంధించి ప్రజల నుంచి సంతృప్తికర ఫలితాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి సంతోషం వెలిబుచ్చారు. రూ.149కే 15 ఎంబీపీఎస్ వేగంతో బ్రాడ్‌బ్యాండ్ అందించడమే కాకుండా, కేబుల్ టీవీ ప్రసారాలను, టెలిఫోన్ ద్వారా మాట్లాడుకునే సదుపాయాన్ని అందివ్వడం దేశంలోనే అపూర్వమని అన్నారు. దేశం ఇప్పుడు దీని గురించే మాట్లాడుకుంటోందని, ఏపీ ఈ విషయంలో ఒక రోల్ మోడల్‌గా నిలవడం తనకు గొప్ప సంతృప్తిని ఇచ్చిందని అన్నారు.

ఈ సక్సెస్ స్టోరీకి కొనసాగింపుగా దేశమంతటా సేవల్ని విస్తరించేందుకు అవసరమైన సహాయాన్ని అందివ్వడానికి సంసిద్ధంగా వుండాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. కేంద్రం దీనిపై మన సహకారాన్ని ఆశిస్తోందని, ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్‌ను పూర్తిస్థాయి వాణిజ్య సంస్థగా మార్చి మిగిలిన రాష్ట్రాలకు సేవల్ని విస్తరించాలని యోచిస్తున్నామని సీయం తెలిపారు.

ఫైబర్, క్లౌడ్, టవర్ మేనేజ్‌మెంట్ – మూడు విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి చెప్పారు. క్లౌడ్ డేటాను కూడా ఒక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌గా గుర్తిస్తున్నామని అన్నారు. ఆప్టిక్ ఫైబర్ కేబుల్ ప్రాజెక్టులో భాగస్వామ్యం అవడానికి అమెజాన్, మైక్రోసాఫ్ట్ వంటి అంతర్జాతీయ సంస్థలు ముందుకొచ్చాయని, క్లౌడ్ సర్వీస్ భాగస్వాములుగా చేరేందుకు ఎంఎస్ అజూర్, ఎడబ్ల్యుఎస్, పై డేటా వంటి సంస్థలు ఆసక్తి కనబరుస్తున్నాయని అన్నారు.

ట్రిపుల్ ప్లే పరికరంతోనే విద్యుత్, వాటర్ రీడింగ్ కూడా..

ఫైబర్ కేబుల్ ట్రిపుల్ ప్లే డివైస్‌ను విద్యుత్ రీడింగ్, గ్యాస్, వాటర్ మీటర్లకు అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి ఈ సమావేశంలో అధికారులకు సూచించారు. రానున్న రోజులలో ఒకే ఒక్క యుటిలిటీ డివైస్‌తో ఇంట్లోని అన్ని విద్యుత్ ఉపకరణాల రీడింగ్ జరిగేలా చూడాలన్నారు. ఇటు విద్యుత్ మీటర్, అటు వాటర్, గ్యాస్ మీటర్ల రీడింగ్ అంతా ఆప్టిక్ ఫైబర్ కేబుల్ ట్రిపుల్ ప్లే డివైస్ ద్వారా ఆన్‌లైన్‌కు అనుసంధానం చేయాలని చెప్పారు. దీనికోసం అవసరమైన సాంకేతిక పరిశోధన చేయాలని అన్నారు.

ఆప్టికల్ ఫైబర్ కేబుల్ వేయడం 3 జిల్లాలలో పూర్తయిందని, మిగిలిన జిల్లాలలో ఇప్పటికి 40 శాతం పనులు జరిగాయని అజయ్‌జైన్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మొత్తం 23,687 కిలోమీటర్లకు గాను 9675 కిలోమీటర్ల మేర కేబులింగ్ పూర్తయిందని తెలిపారు. పీవోపీ పనులు 2 జిల్లాలలో సంపూర్ణంగా జరిగాయని చెప్పారు. మొత్తం 2,449 పీవోపీలకు గాను 885 పీవోపీలు పూర్తయ్యాయని వివరించారు.

'ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్'ను ఏర్పాటుచేసి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో విమానాశ్రయాల అభివృద్ధి, నిర్వహణ బాధ్యతలను అప్పగించాలని సీయం సూచించారు. ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ద్వారా స్థానిక విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని, డొమెస్టిక్ సర్వీసులను మరింత పెంచాలని సీయం చెప్పారు.

ప్రాజెక్టుకు సంబంధించి సర్వీస్ ట్యాక్స్ నెంబర్ సమకూరిందని, ఇంటర్నేషనల్ గేట్‌వే సమకూర్చుకోవడం పూర్తయ్యిందన్నారు.

ఆప్టిక్ ఫైబర్ కేబుల్ ప్రాజెక్టుకు సంబంధించి జులై నాటికి రాష్ట్రమంతటా సర్వీస్ డెలివరీ ఆరంభిస్తామని ముఖ్య కార్యదర్శి చెప్పారు. ఈ ట్రిపుల్ ప్లే ప్రాజెక్టులో భాగంగా వున్న టెలిఫోన్ సర్వీసులకు ప్రత్యేక నెంబర్ సీక్వెన్స్ ఇస్తున్నారని ఆయన తెలిపారు. ఇలావుంటే, ఈ ఆప్టిక్ ఫైబర్ కేబుల్ ప్రాజెక్టులో భాగస్వామ్యం పొందడం కోసం త్వరలో బ్రాడ్‌కాస్టర్లతో ఒక సమావేశాన్ని నిర్వహించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తాను స్వయంగా పాల్గొని బ్రాడ్‌కాస్టర్లకు వున్న సందేహాలను నివృత్తి చేస్తానని తెలిపారు.

ఫ్లోటింగ్ స్టోరేజ్ మరియు రీగ్యాసిఫికేషన్ యూనిట్ (ఎఫ్‌ఎస్‌ఆర్‌యూ)కు సంబంధించిన పర్యావరణ అనుమతి (ఈసీ) అందిస్తూ ఫిబ్రవరి 9న లేఖ వచ్చిందని ముఖ్య కార్యదర్శి తెలిపారు. ప్రాజెక్టు జియో టెక్నికల్ సర్వే వర్క్ కోసం సర్వీస్ ఆర్డర్ ఇచ్చారని, పోర్టు సర్వీస్ అగ్రిమెంట్ తుది దశలో వున్నదని చెప్పారు. 2017 జూన్ నాటికి ప్రాజెక్టు పూర్తవుతుందని, ఎఫ్‌ఎస్‌ఆర్‌యూ వెండర్లతో సంస్థ సాంకేతిక బృందం లండన్‌లో సాంకేతిక వాణిజ్య అంశాలపై చర్చలు జరుపుతోందని తెలిపారు. బిడ్డర్ల నుంచి మొత్తం ఆరు ప్రతిపాదనలు అందాయన్నారు.

సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్

కాకినాడ-విశాఖపట్నం పైప్‌లైన్ టెండర్ త్వరలో ప్రకటిస్తామని, అలాగే, సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కోసం ఏప్రిల్ మాసాంతంలోగా టెండర్ ప్రకటన వెలువడుతుందని తెలిపారు. పైప్‌లైన్ కోసం డిటైల్డ్ రూట్ సర్వే పనులు పురోగతిలో వున్నాయన్నారు. రెవిన్యూ రికార్డులకు సంబంధించిన స్థల పరిశీలన పూర్తయ్యిందని, తూర్పుగోదావరి జిల్లాలోని 4 మండలాలలో మొత్తం 18 గ్రామాలకు సంబంధించిన నోటిఫికేషన్ సిద్ధమైందని వివరించారు. ఇంకా నేషనల్ బోర్డ్ ఆఫ్ వైల్డ్ లైఫ్ (ఎన్‌బీడబ్ల్యుఎల్) నుంచి క్లియరెన్స్ రావాలంటూ, గ్యాస్ సరఫరా కాంట్రాక్టు గురించి షెల్ అధికారులతో ముఖ్యమంత్రి ఒక ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి ప్రాజెక్టు పురోగతిపై చర్చించాలని కోరారు.



ఈ ఏడాది నుంచే 2 వర్శిటీలు ప్రారంభం

అనంతపురం జిల్లా పెనుకొండలో 150 ఎకరాలలో ఎనర్జీ యూనివర్శిటీ, కాకినాడలో 90 ఎకరాలలో లాజిస్టిక్ యూనివర్శిటీ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని ఈ సమావేశంలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. త్వరలో ఈ రెండు యూనివర్శిటీలకు అడ్వయిజరీ బోర్డు ఏర్పాటు చేయాల్సి వుందని చెప్పారు. లాజిస్టిక్ యూనివర్శిటీకి సంబంధించిన అడ్వయిజరీ బోర్డులో రైల్వే, ఎయిర్‌పోర్ట్, పోర్టు, ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ రంగాల్లో నిపుణులను

అనంతపురం జిల్లా పెనుకొండలో 150 ఎకరాలలో ఎనర్జీ యూనివర్శిటీ, కాకినాడలో 90 ఎకరాలలో లాజిస్టిక్ యూనివర్శిటీ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని ఈ సమావేశంలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. త్వరలో ఈ రెండు యూనివర్శిటీలకు అడ్వయిజరీ బోర్డు ఏర్పాటు చేయాల్సివుందని చెప్పారు.

ఎంపిక చేయాలని సమావేశంలో నిర్ణయించారు. సర్టిఫికేట్ కోర్సులతో 2017-18 విద్యా సంవత్సరం నుంచే ఈ యూనివర్శిటీలలో కార్యకలాపాలు ప్రారంభం అవుతాయని అధికారులు తెలిపారు. 2118-19 విద్యా సంవత్సరం నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ రెండు విశ్వవిద్యాలయాల్లో పూర్తిస్థాయి బోధన మొదలవ్వాలని సీయం స్పష్టంచేశారు.

రాష్ట్రీయ విమానాశ్రయాల అభివృద్ధికి అధారిటీ

రాష్ట్రంలో అభివృద్ధి చేయనున్న స్థానిక విమానాశ్రయాల కోసం ప్రత్యేక సంస్థను ఏర్పాటుచేయాలని ముఖ్యమంత్రి ఈ సమావేశంలో ప్రతిపాదించారు. 'ఎయిర్ పోర్టు అధారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్'ను ఏర్పాటుచేసి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో విమానాశ్రయాల అభివృద్ధి, నిర్వహణ బాధ్యతలను అప్పగించాలని సూచించారు. ఎయిర్‌పోర్ట్ అధారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ద్వారా స్థానిక విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని, డొమెస్టిక్ సర్వీసులను మరింత పెంచాలని సీయం చెప్పారు. అలాగే, ఎయిర్‌పోర్టు అధారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌లో టూరిజం శాఖను భాగస్వామ్యం చేసి రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాల్సివుందని అన్నారు.

విశాఖ ఎయిర్‌పోర్ట్ నుంచి దేశంలోని మరిన్ని నగరాలకు కనెక్టివిటీ వుండేలా సర్వీసులను పెంచాలని అధికారులను కోరారు. ముఖ్యంగా, కోయంబత్తూర్, రాయ్‌పూర్, గౌహతి నగరాలకు, అలాగే, హాంకాంగ్, లండన్ వంటి అంతర్జాతీయ డెస్టినేషన్లకు సర్వీసులు ఆరంభించాలని అన్నారు. అంతర్జాతీయ యాత్రికుల రద్దీ వుండే తిరుపతి విమానాశ్రయం నుంచి మరిన్ని సర్వీసులు నడిచేలా చర్యలు తీసుకోవాలని కూడా సీయం ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని విమానాశ్రయాల్లో నిర్వహణ అత్యద్భుతంగా వుండేలా చూడాలని, అప్పుడే అంతర్జాతీయ పర్యాటకులు వచ్చేందుకు ఆస్కారం వుంటుందని అన్నారు. కొన్ని విమానాశ్రయాల్లో నిర్వహణ ఏమంత గొప్పగా లేదని సీయం ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రాంతీయ విమానాశ్రయాల నుంచి కనెక్టివిటీ బాగా పెరగాలని అభిప్రాయపడ్డారు. ఎయిర్‌పోర్టు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఆశించిన స్థాయిలో అభివృద్ధి చేస్తేనే మనుగడ వుంటుందని అన్నారు. తిరుపతి తర్వాత అంత విశేషత కలిగిన ఆధ్యాత్మిక ప్రాంతం శ్రీశైలంలో ఒక విమానాశ్రయాన్ని ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. దగదర్తి, ఓర్వకల్లు స్థానిక విమానాశ్రయాల్ని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టులుగా అభివృద్ధి చేయాలన్నారు.

అలాగే, పుట్టపర్తిలో ఏర్పాటుచేయనున్న ఫ్లయింగ్ స్కూల్‌లో జాతీయ, అంతర్జాతీయ ఫ్లయింగ్ స్కూళ్ల మేనేజ్‌మెంట్లను భాగస్వాముల్ని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్దేశించారు.

తిరుపతి, రాజమండ్రి, విజయవాడ విమానాశ్రయాల విస్తరణ పనుల పురోగతిని వివరించారు. విజయవాడలో తాత్కాలిక టెర్మినల్ భవన నిర్మాణం చురుగ్గా సాగుతోందని అన్నారు. విస్తరణ కోసం అవసరమైన భూమిని గుర్తించడం జరిగిందని, ఏలూరు కాలువ డైవర్షన్ కోసం కూడా భూములను గుర్తించామని తెలిపారు. 450 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ స్కీమ్ కింద బదలాయించామని, మిగిలిన 800 ఎకరాల భూమిని ఏప్రిల్ మాసాంతానికి సమీకరించడం జరుగుతుందని చెప్పారు.

ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్‌పై ఐడబ్ల్యుఎఐ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య ఏప్రిల్ 14న జరిగిన మేరిటైమ్ ఇండియా సమ్మిట్-2016లో ఎంవోయూ కుదుర్చుకున్నారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణాల పురోగతిని కూడా అధికారులు వివరించారు. తిరుపతిలో టీటీడీ, విశాఖలో స్టీల్ ప్లాంట్, పోర్టు ట్రస్టు, ఇతర పారిశ్రామిక సంస్థలను ఈ నిర్మాణాల్లో భాగస్వాముల్ని చేయాలని సమావేశంలో నిర్ణయించారు. అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టనున్నారు.


విశాఖ, కృష్ణపట్నం, కాకినాడల్లో లాజిస్టిక్ పార్కులను ఏర్పాటుచేస్తున్నారు. వాటి పనుల పురోగతిని సమావేశంలో వివరించారు. కాకినాడ నుంచి భోగాపురం వరకు గ్రీన్‌ఫీల్డ్ బీచ్ రోడ్ నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. టూరిజం క్యారిడార్‌గా నిలిచేలా, డైనమిక్‌గా వుండేలా గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మాణం జరగాలని సూచించారు.

రణదీప్ సూడాన్ సహకారం


ఈ సమావేశం తరువాత ఐటీ మంత్రి, ఉన్నతాధికారులు, ముఖ్యులతో 'ఇ-ప్రగతి'పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమీక్షించారు. ముఖ్యంగా 'పీపుల్ హబ్' పేరుతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం డిజైన్ చేస్తున్న ఆధార్ బేస్డ్ ఎకో సిస్టమ్ గురించి అధికారులు ముఖ్యమంత్రికి ప్రెజెంటేషన్ ఇచ్చారు. 'ఇ-ప్రగతి'పై ప్రభుత్వాధికారుల సామర్థ్యం పెంపు కోసం రెండురోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు అధికారులు ఈ సమావేశంలో తెలిపారు. ప్రజలు శాశ్వతంగా గుర్తుపెట్టుకునే పనులు చేసి ఫలితాలు సాధించాలన్న తపనతో రేయింబవళ్లూ పనిచేస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందివ్వడానికి సంతోష సూచికల్ని ముందు పెట్టుకుని లక్ష్యసాధన కోసం అహర్నిశలు శ్రమిస్తున్నానని చెప్పారు.

పారదర్శక విధానాలను అమలు చేసి ప్రభుత్వంలో ఏ స్థాయిలోనూ అవినీతి కనిపించకుండా ప్రయత్నం చేస్తున్నామని, ఇ-గవర్నెన్స్ అందులో భాగమేనని ముఖ్యమంత్రి అన్నారు. ఇ-ప్రగతి కార్యక్రమానికి సహకరించాలని ప్రపంచబ్యాంక్ ప్రాక్టీస్ మేనేజర్‌గా సేవలందిస్తున్న సీనియర్ ఐఎఎస్ అధికారి రణదీప్ సూడాన్‌ను ముఖ్యమంత్రి కోరారు. గతంలో తనకు తోడుగా సూడాన్ హైదరాబాద్‌లో ఐటీ అభివృద్ధికి సహకరించిన వైనాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఏపీ ప్రభుత్వానికి ఐటీ అంశాలలో సహకరించేందుకు సీనియర్ ఐఎఎస్ అధికారి రణదీప్ సూడాన్ ఈ సమావేశంలోనే తన అంగీకారాన్ని తెలియజేశారు. బ్రాడ్‌బ్యాండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మొబైల్ నెట్‌వర్క్స్, డిజిటల్ సర్వీసెస్, ఐసీటీ ఇండస్ట్రీ అభివృద్ధి కోసం అభివృద్ధి చెందుతున్న దేశాలకు ప్రపంచబ్యాంక్ తరపున ఈ సీనియర్ ఐఎఎస్ అధికారి పాలసీలను రూపొందిస్తూ వివిధ కార్యక్రమాల్ని అమలుచేస్తున్నారు.

సమీక్షా సమావేశాల్లో మంత్రి పల్లె రఘునాథరెడ్డి, కార్యదర్శులు అజయ్‌జైన్, సతీశ్ చంద్ర, సాయిప్రసాద్, రాజమౌళి, ప్రద్యుమ్న, ఉన్నతాధికారులు కమలాకర్ బాబు, ఫణికిశోర్ తదితరులు పాల్గొన్నారు.




విదేశీ పెట్టుబడుల్లో దూసుకెళుతున్న ఏపి



ఆంధ్రప్రదేశ్‌కి ఇది మరో మెట్టు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి నాయకత్వ ప్రతిభకి, ముందుచూపుకి మరో నిదర్శనం. అతి తక్కువ సమయంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అకర్షించిన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మూడవ స్థానానికి ఎగబాకడం – అదీ విభజన తర్వాత రెండో ఏడాదికే సాధించడం – సామాన్య విషయం కాదు.

విదేశీ పెట్టుబడుల్లో ఇండియాలో టాప్ రాష్ట్రాలు



విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించడంలో ప్రపంచంలోనే ఇండియా ముందుండగా, రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మూడవ స్థానానికి ఎదిగి అందరిని ఆశ్చర్యపరిచింది. ప్రముఖ ప్రపంచ మీడియా సంస్థ ఫైనాన్షియల్ టైమ్స్ 2015 వ సంవత్సరానికి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ఆకర్షణ మీద జరిపిన నివేదికలో ఈ విషయం వెల్లడైంది. విభజన గాయాల నుంచి ఇంకా పూర్తిగా కోలుకోకుండానే, ఆర్థిక ఆదరువు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని ఏర్పాటు చేసిన రెండో ఏడాదికే రాష్ట్రం ఈ స్థాయికి చేరుకోవడం చిన్న విషయం కాదు.

ఫైనాన్షియల్ టైమ్స్ గ్రూప్‌కి చెందిన ఎఫ్‌డిఐ ఇంటెలిజెన్స్ విభాగం రిపోర్టు ప్రకారం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులని ఆకర్షించడంలో దేశంలో గుజరాత్ మొదటి స్థానంలో ఉండగా, మహారాష్ట్ర రెండో స్థానంలో ఉంది. ఈ రెండు రాష్ట్రాలూ చాలా కాలంగా పెట్టుబడులను ఆకర్షించడంలో ముందున్నాయి. అయితే, ఆంధ్రప్రదేశ్ పరిస్థితి వేరు. 2014లో రాష్ట్ర విభజన అవశేష ఆంధ్రప్రదేశ్‌ని అతలాకుతలం చేసింది. ఆర్థికంగా రాష్ట్రం చిన్నబోయింది. ఆదుకుంటుందనుకున్న ప్రత్యేక రాష్ట్ర హోదా ఇప్పటిలో వచ్చే పరిస్థితి లేదు. కనీసం అందరూ ఒప్పుకున్న బడ్జెట్ లోటును కూడా కేంద్రం ఇంతవరకూ పూడ్చలేదు. అయినా, రెండో ఏడాదిలోనే రాష్ట్రం ఈ ఘనత సాధించడం చిన్న అంశమేమీ కాదు.

పెట్టుబడులు ఆకర్షణ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవిరామంగా చేసిన కృషి ఫలితం ఇది. అధికారం చేపట్టిన నాటి నుంచి ఆయన రాష్ట్రాన్ని పెట్టుబడుల స్వర్గధామంగా మార్చడానికి తపన పడ్డారు. ఇందుకోసం, సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ (అవకాశాల ఆంధ్రప్రదేశ్) అనే నినాదాన్ని చేపట్టారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్‌ని ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేశారు. చైనా, జపాన్, సింగపూర్, బ్రిటన్, స్విట్జర్లాండ్ వంటి దేశాల్లో సుడిగాలి పర్యటనలను జరిపి, ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు గల అవకాశాలను వివరించారు. రాష్ట్రాన్ని ఎలక్ట్రానిక్ హబ్‌గా, తూర్పు దేశాలకు రేవుల కేంద్రంగా తయారుచేయడానికి ప్రణాళికలను తయారు చేశారు. పెట్టుబడులకు అనువుగా ఉండేందుకు విధానపరంగా విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. ప్రతి రంగానికి విధివిధానాలు ప్రకటించారు. పెట్టుబడులకు ముందుకు వచ్చేవారికి పాలనాపరమైన ఇబ్బందులు రాకుండా, సింగిల్ విండో విధానాన్ని, 21 రోజుల్లోనే అన్ని అనుమతులు మంజూరు చేసే విధానానికి శ్రీకారం చుట్టారు. ఈ చొరవ ఫలితంగా, విశాఖలో జరిగిన సిఐఐ భాగస్వామ్య సదస్సులో దాదాపు 6 లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు కుదిరాయి. అంతేకాదు. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం,పెట్టుబడులకు అనువైన వాతావరణం ఉన్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే రెండవ ర్యాంకుని సాధించింది. ఇప్పుడు ఫైనాన్షియల్ టైమ్స్ రిపోర్టులో కూడా రాష్ట్రం అతి తక్కువ కాలంలో 6.1 బిలియన్ డాలర్ల (దాదాపుగా 40, 630 కోట్ల రూపాయలు) పెట్టుబడులను ఆకర్షించి, ప్రపంచంలోని అనేక దేశాల కంటే ముందుండటం అందుకే కాకతాళీయం కాదు. దీని వెనక, రాష్ట్ర ప్రభుత్వంలోని నాయకత్వం, అధికారుల అంకితభావం ఉన్నాయి. కనీసం పెద్ద రాజధాని నగరంకూడా లేని ఆంధ్రప్రదేశ్ రెండేళ్లలోనే ఈ స్థాయిని అందుకోవడం వెనక అపార కృషి ఉంది. ఇప్పుడు అమరావతి సాకారం దాలుస్తున్న నేపధ్యంలో ముందు ముందు మరిన్ని పెట్టుబడులు మన రాష్ట్రానికి వరదలా రానున్నాయనడంలో సందేహం లేదు. తద్వారా లక్షలాది ఉద్యోగాలు కల్పించబడి, యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు వస్తాయి.

ఫైనాన్షియల్ టైమ్స్ నివేదిక ప్రకారం భారత దేశం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించడంలో పోయినేడాది చైనాని మించిపోయింది. చైనాని దాటిపోవడం చరిత్రలో ఇది మొదటిసారి. 2015 లో చైనాకు 56.6 బిలియన్ల విదేశీ పెట్టుబడులు రాగా, భారతదేశానికి 63 బిలియన్ల పెట్టుబడులు వచ్చాయి.

❖

మోండోలెజ్ చాక్లెట్ల ప్లాంటు ప్రారంభం

ప్రముఖ చాక్లెట్ల తయారీ సంస్థ క్యాడ్‌బరీ చిత్తూరు జిల్లాలోని శ్రీసిటీలో నెలకొల్పిన చాక్లెట్ల తయారీ ప్లాంట్‌ను చంద్రబాబు ఏప్రిల్ 25న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీసిటీలో క్యాడ్‌బరీ ప్లాంట్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సెజ్‌లో ఇప్పటివరకు 86 యూనిట్లు వచ్చాయని... దీంతో 30 వేల మంది ఉపాధి పొందుతున్నట్లు తెలిపారు. త్వరలోనే మరో 40 యూనిట్లు శ్రీసిటీకి రాబోతున్నాయని తెలిపారు. క్యాడ్‌బరీతో పాటు హీరో మోటోకార్ప్ వంటి అగ్ర సంస్థలు రావడంతో రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

క్యాబ్‌బరీగా పరిచయమైన ఈ సంస్థను ప్రస్తుతం మోండోలెజ్ ఇండియాగా పిలుస్తున్నారు. రూ. 1,250 కోట్ల పెట్టుబడితో ప్రారంభమైన ఈ ప్లాంట్ ద్వారా 1600 మందికి ఉపాధి కల్పించనుంది. నాలుగు దశల ప్లాంట్ నిర్మాణంలో ప్రస్తుతం తొలిదశ పూర్తయింది. 2020 నాటికి ప్లాంట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుంది. ఏడాదికి 2.5 లక్షల టన్నుల చాక్లెట్ ఉత్పత్తి సామర్థ్యంతో ఉన్న ఈ ప్లాంట్‌ను పర్యావరణ అనుకూల పద్ధతుల్లో నిర్మించారు.

ఆసియా పసిఫిక్ ప్రాంతంలోనే మోండోలెజ్ ప్లాంట్లలో ఇది అతి పెద్దది. పిల్లలు, పెద్దలు ఇష్టపడే అన్ని రకాల చాక్లెట్లను ఇక్కడ తయారు చేస్తారు. 134 ఎకరాల్లో ఈ ప్లాంటును నెలకొల్పారు. ఇక్కడ ఉపయోగించిన టెక్నాలజీ అత్యంత అధునాతనమైనదని మోండోలెజ్ అధికారులు తెలిపారు.

శ్రీసిటీలో నెలకొల్పిన చాలా అంతర్జాతీయ కంపనీలలో మోండోలెజ్ ఇండియా ఒకటి. ఇక్కడ ఇంకా పెప్సీ, ఇసుజు మోటార్స్ వంటి అనేక గ్లోబల్ కంపనీలు ఉన్నాయి. త్వరలోనే హీరో మోటోకార్ప్ ప్రారంభోత్సవం కూడా జరగబోతోంది. విదేశీప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించడంలో ఇండియాలోనే మూడో స్థానాన్ని ఆంధ్రప్రదేశ్ సాధించిన సందర్భంలోనే మోండోలెజ్ ప్రారంభం అవడం శుభసూచకం.

❖



వచ్చే మూడేళ్లలో ఉచితంగా 15 లక్షల పంపుసెట్లు

ఉగాది వేడుకల్లో పంపుసెట్ల ఫైలుపై సీఎం చంద్రబాబు సంతకం

వచ్చే మూడేళ్లలో రాష్ట్రంలో 15 లక్షల పంపుసెట్ల స్థానంలో ఎనర్జీ ఎఫీషియెన్సీ పంపు సెట్లను ఉచితంగా అందజేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలియజేశారు. ఈ మేరకు రూపొందించిన దస్త్రంపై ఉగాది వేడుకల వేదికపై ఆయన సంతకం చేశారు. డబ్బు లేకున్నా వినూత్న ఆలోచనలతో నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి కష్టపడి పనిచేస్తూ ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. విజయవాడ న్యాక్ కల్యాణ మండపంలో రాష్ట్రప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన దుర్ముఖినామ సంవత్సర ఉగాది వేడుకలను ఆయన జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.

సంక్షోభాల్లో తానెలా పనిచేస్తానో, ఫలితాలు సాధిస్తానో చెప్పాలంటే నదుల అనుసంధానాన్ని చెప్పాల్సి వుంటుందన్నారు. కృష్ణాడెల్టాలో 140 టిఎంసీల నీటితో ఒక పంటకు నీరొచ్చేది. ఇప్పుడు చుక్క నీరు లేని పరిస్థితి ఉందని, ముందుముందు సమస్య మరింత తీవ్రమవుతుందని, కృష్ణాడెల్టాకు పొంచి వున్న ముప్పును ఎదుర్కోవటానికి, సీమకు నీటినివ్వటానికి గోదావరి-కృష్ణానదులను కేవలం ఏడాదిలో అనుసంధానం చేశానని చంద్రబాబు తెలియజేశారు. వర్షపునీటిని భూగర్భజలాలుగా మళ్లించుకోవటం, నదుల అనుసంధానంతో రాష్ట్రాన్ని కరవురహిత రాష్ట్రంగా తీర్చదిద్దుతానన్నారు. 'పంట సంజీవని' పథకం కింద పొలాల్లో 1,2 ఎకరాలకు ఒక సేద్యపు కుంట చొప్పున 10 లక్షల కుంటలు తవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చంద్రబాబు చెప్పారు.

గత ఏడాది వర్షాలు 7.5% తక్కువగా కురిశాయని, అయినా తట్టుకున్నామని, తాను చేపట్టిన నీరు-చెట్టు పథకం మంచిఫలితాలను ఇచ్చిందన్నారు. తెలివితేటలతో, టెక్నాలజీని ఉపయోగించుకుని ముందుకు సాగాలని కోరారు.

'ఒక ముఖ్యమంత్రిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రాష్ట్రాభివృద్ధికి నాకు ఒక విజన్ ఉంది. ప్రతి జిల్లా, ప్రతి ప్రాంతం అభివృద్ధికి కృషి చేస్తూ అందరి జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తాను. మనస్విని అనే ఐదో తరగతి బాలిక లక్షా పదహారు వేల రూపాయలు రాజధాని అమరావతి నిర్మాణానికి విరాళంగా అందజేసింది. పిల్లలను అలా విశాల భావాలతో పెంచే తల్లిదండ్రులను అభినందిస్తున్నా' నని చంద్రబాబు అన్నారు. అది తల్లిదండ్రులు నేర్పిన సంస్కారం, ఒకరికోసం ఒకరు, అందరికోసం మనం అనే భావనలను పెంపొందించాలన్నారు.

రాష్ట్రప్రభుత్వ సాంస్కృతిక, వికాస సలహాదారుగా చాగంటి

ఆధ్యాత్మిక వేత్త చాగంటి కోటేశ్వరరావును రాష్ట్రప్రభుత్వ సాంస్కృతిక, వికాస సలహాదారుగా నియమిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వేదికపై ప్రకటించారు. అంతకుముందు కష్టపడే తత్వం మీద చాగంటి ఇచ్చిన ప్రవచనానికి చంద్రబాబు ముగ్ధులయ్యారు. అత్యధిక ప్రజలను ప్రభావితం చేస్తున్న చాగంటి సేవలను రాష్ట్ర ప్రభుత్వం సముచితంగా ఉపయోగించుకుంటుదని, ఆయన వెంటనే విధుల్లో చేరతారని తెలిపారు. చాగంటిని 'కళారత్న-హంస' పురస్కారంతో సత్కరించారు. అలాగే అలనాటి అగ్ర హీరోయిన్ కాంచన, ఇతర ఉగాది పురస్కార గ్రహీతలకు అవార్డులను బహూకరించారు.

ప్రముఖ పంచాంగకర్త పొన్నలూరి శ్రీనివాస గార్గేయ పంచాంగ పఠనం చేశారు. నలుపు నేలలు, నలుపు

ఆధ్యాత్మిక వేత్త చాగంటి కోటేశ్వరరావును రాష్ట్రప్రభుత్వ సాంస్కృతిక, వికాస సలహాదారుగా నియమిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వేదికపై ప్రకటించారు. అంతకుముందు కష్టపడే తత్వం మీద చాగంటి ఇచ్చిన ప్రవచనానికి చంద్రబాబు ముగ్ధులయ్యారు.



కళారత్న అవార్డుల జాబితా 2016

వ.సంఖ్య	పేరు	విభాగం	జిల్లా
1.	బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు		
2.	శ్రీమతి కె. రామలక్ష్మి	సాహిత్యం	విశాఖపట్టణం
3.	శ్రీ కలవకొలను సదానంద	సాహిత్యం	చిత్తూరు
4.	శ్రీ డి.వి. మోహన కృష్ణ	గాత్రం	హైదరాబాద్
5.	శ్రీ కె. శివప్రసాద్	ఈలపాట	గుంటూరు
6.	శ్రీ ఎస్.కె. మిశ్రో	నాటకం	విశాఖపట్టణం
7.	శ్రీమతి బందారు సుశీల	నాటకం	నెల్లూరు
8.	డా॥ పసుమర్తి రామలింగ శాస్త్రి	నాట్యం	కృష్ణా
9.	శ్రీ సప్పా దుర్గా ప్రసాద్	నాట్యం	తూ.గో.జిల్లా
10.	శ్రీ దేవు శంకర్	శిల్పం	హైదరాబాద్
11.	శ్రీ గోలి శివరాం	చిత్రకళ	గుంటూరు
12.	శ్రీ చందు భాస్కరరావు	హరికథ	గుంటూరు
13.	శ్రీ షేక్ బాబూజీ	బుర్రకథ	గుంటూరు
14.	శ్రీ తోట సిల్వెస్టర్	మిమిక్రి	కృష్ణా
15.	శ్రీ దాలవాయి చలపతిరావు	తోలుబొమ్మలాట	అనంతపురం
16.	శ్రీ ఎస్.పుల్లయ్య	చెక్కభజన	కడప
17.	శ్రీ టి. శ్రీనివాసరెడ్డి	ఫొటోగ్రఫీ	కృష్ణా
18.	శ్రీ తల్లావజ్ఝల పతంజలి శాస్త్రి	పర్యావరణం	తూ.గో.జిల్లా
19.	డా॥ సి.యల్.వెంకట్రావు	సామాజిక సేవ	గుంటూరు
20.	డా॥ రావి శారద	గ్రంథాలయ సేవ	కృష్ణా
21.	శ్రీ సి. నరసింహారావు	వ్యక్తిత్వ వికాసం	కృష్ణా
22.	శ్రీ పి. చంద్రశేఖర్ అజాద్	ఇతరాలు	గుంటూరు
23.	శ్రీమతి కాంచన	ఇతరాలు	చెన్నై

పంటలు పండుతాయని, 'నీల' అనే మేఘం ఉద్భవించిన కారణంగా వర్షం పది భాగాలు సముద్రంపై, ఆరుభాగాలు పర్వతాలపై, భూమిపై నాలుగు భాగాలు కురుస్తుందని వివరించారు.

నాలుగు భాగాల వర్షంతో పొలాలు సస్యశ్యామల మవుతాయని, ప్రజలు సంతృప్తి చెందుతారని గార్గేయ అన్నారు. ఎరుపు పంటలు ఎర్ర నేలల్లో అక్టోబర్ తర్వాత మాత్రమే పండుతాయని వివరించారు. వ్యవసాయ పంచాగాన్ని శ్రీ నరసింహ దీక్షితులు పఠిస్తూ దుర్ముఖి నామ సంవత్సర విశిష్టత, వ్యవసాయంలో రాబోయే ఫలితాలను క్లుప్తంగా వివరించారు. టిటిడి రూపొందించిన పంచాగాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. అలాగే ప్రకృతి సేద్యంపై సుభాష్ పాలేకర్ రాసిన పుస్తకాలు, ఆయన ఉపన్యాసాలతో కూర్చిన డీవీడీలను, కూచిభొట్ల ఆనంద్ రూపొందించిన 'కూచిపూడి పాఠ్య ప్రణాళిక'ను, భక్తి టీవీ ఆధ్వర్యంలో రచన టీవీ ప్రచురించిన పంచాంగాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

తొలుత ముఖ్యమంత్రికి వేదపండితులు వేద ప్రవచనాలతో స్వాగతం పలికారు. దేవాదాయ శాఖ తరపున ఆ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు ముఖ్యమంత్రికి నూతన వస్త్రాలను అందజేసి, ఉగాది పచ్చడి సమర్పించారు. ముఖ్యమంత్రి వివిధ రంగాలలో ఎంపిక చేసిన ప్రముఖులకు ఉగాది పురస్కారాలను అందజేశారు.


రాష్ట్రానికి శుక్ర దశ

దుర్ముఖి నామ సంవత్సరం తెలుగు ప్రజల జీవితాల్లో శుభప్రదమైన మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆకాంక్షించారు. 'శుక్రుడంటే పరిపాలనలో ఆరితేరిన సిద్ధహస్తుడు. శుక్రుడు రాజుగా వుండే దుర్ముఖి నామ సంవత్సరం నుంచి రాష్ట్రానికి శుక్ర దశ పట్టాల'ని భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఆ సృష్టికర్త సృష్టిని ప్రారంభించిన రోజే ఉగాది అని ప్రజలు విశ్వసిస్తారని, మనం కొత్త రాష్ట్రాన్ని నిర్మించేదశలో వున్నాం గనుక ఈ దుర్ముఖి కొత్తశకానికి నాందికావాలని కోరుకుంటున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

– డబ్బీరు రామకృష్ణపట్నాయక్

ప్రజా విశ్వాసాన్ని చూరగొన్న నాయకుడు



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏప్రిల్ 20న తన 66వ జన్మదినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా సుదీర్ఘ అనుభవం గల ఒక రాజకీయ నాయకుడిగా చంద్రబాబు నాయుడి అవసరం రాష్ట్రానికి ఎలా ఉందో వివరిస్తున్నారు సీనియర్ పాత్రికేయుడు భండారు శ్రీనివాసరావు.

ఆంధ్రప్రదేశ్ పదమూడు జిల్లాల్లో ప్రముఖ మీడియా సంస్థ సీఎమ్ఎస్, చంద్రబాబు రెండేళ్ళ పాలనపై సర్వే చేసి తాజాగా ఆ ఫలితాలను విడుదల చేసింది. ఆ సంస్థకు వున్న విశ్వసనీయతను గమనంలో పెట్టుకుంటే, ఏప్రిల్ ఇరవయ్యో తేదీన 67వ ఏట అడుగిడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఇది ఘనమైన జన్మదిన కానుక. అంతే కాదు, సర్వేలో పాల్గొన్న ప్రజల్లో మూడింట రెండు వంతుల మంది చంద్రబాబుకు రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయం లేదనడం మరో అద్భుతమైన ప్రశంస. పుట్టినరోజు నాడు అందాల్సిన చక్కని మెచ్చుకోళ్ళు ఆయనకి ఒకింత ముందుగానే దక్కాయి.

అరవై ఆరేళ్ళు, అందులో ముప్పయి ఎనిమిదేళ్ళు ప్రజాజీవితం. మంత్రిగా రెండు దఫాలుగా రెండున్నర సంవత్సరాలు, మూడు సార్లు ముఖ్యమంత్రిగా ఇంచుమించుగా పదకొండేళ్ళు, ఇక ప్రతిపక్ష నాయకుడిగా పదేళ్ళు- వెరసి 1956 నుంచి ఇప్పటివరకు సుదీర్ఘ అనుభవంలో ఆయనతో పోల్చతగ్గ సీనియర్ నాయకుడు మరొకడు లేడు.

నారా చంద్రబాబు నాయుడు అంటే ఇంటాబయటా పదుగురికి పరిచయం అయిన పేరు. ఎప్పుడో చాలా ఏళ్ళక్రితం బ్రహ్మకుమారీల ఆహ్వానం మేరకు రాజస్థాన్‌లోని మౌంట్ అబూ వెళ్ళినప్పుడు అక్కడి ఓ టాక్సీ డ్రైవర్ నోట చంద్రబాబు పేరు వినపడ్డప్పుడు ఎంతో ఆశ్చర్యం వేసింది. భాష పూర్తిగా తెలవకపోయినా అతడి భావం బాగా అర్థం అయింది. చంద్రబాబు వంటి వ్యక్తి తమ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వస్తే ఎంతో బాగుంటుందని, రాష్ట్రం బాగుపడుతుందని అతడి మాటల తాత్పర్యం. ఇల్లా వెలిగిపోతుండేది పరాయి రాష్ట్రాల్లో ఆయన ప్రభ. ఇతర రాష్ట్రాల్లో రైళ్ళలో ప్రయాణిస్తున్నప్పుడు తెలుగు వాళ్ళం అని తెలియగానే అక్కడి వాళ్ళు అడిగే మొదటి ప్రశ్న 'బాబు కైసా హై?' ఆయన్ని అంతగా తమలో కలుపుకునే వాళ్ళు. ఒక ప్రాంతీయ పార్టీ నాయకుడికి వేరే చోట్ల ఇటువంటి ప్రజాదరణ దొరకడం అపూర్వం అనే చెప్పాలి. విదేశాల్లో సంగతి చెప్పక్కర లేదు. ప్రవాసాంధ్రులకు మన దగ్గర ఓటు హక్కు కల్పిస్తే రాష్ట్రానికి ఆయనే శాశ్వతంగా ముఖ్యమంత్రి అని చెప్పుకోగా నేను విన్నాను.

నాకాయన 1980 నుంచి పరిచయం. అప్పుడే ఆయన ఎమ్మెల్యేగా శాసనసభలో అడుగు పెట్టారు. నేను రేడియో విలేకరిగా చేరి అప్పటికి మూడేళ్ళు. ఇందిరాగాంధి ప్రభంజనంలో గెలిచివచ్చిన ప్రజాప్రతినిధుల్లో చాలామంది చంద్రబాబు వంటి చిన్న వయస్కులే. ఒకరకంగా చెప్పాలంటే యువరక్తం రాజకీయ రంగప్రవేశం చేసింది. వై.ఎస్. రాజశేఖర రెడ్డి, చంద్రబాబు అత్యంత సన్నిహితంగా మెలిగిన రోజులు ఒక విలేకరిగా నాకు

ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం ద్వారా తన సుదీర్ఘ రాజకీయ జీవితాన్ని సార్థకం చేసుకునే సువర్ణావకాశం చంద్రబాబుకు దక్కిన అపూర్వ వరం. ఈ అవకాశం కూడా ఆయన ఒక్కరికే వుంది. దాన్ని నిజం చేయగల సామర్థ్యం కూడా ఆయన ఒక్కరికే వుందని ప్రజలు నమ్ముతున్నట్టు సీఎంఎస్ సర్వే కూడా చెబుతోంది.

తెలుసు.

కాంగ్రెస్ నుంచి తప్పుకుని తెలుగుదేశం పార్టీలో చేరడం ఆయన రాజకీయ జీవితంలో పెద్ద మలుపు. కాంగ్రెస్‌లో కొనసాగి వుంటే ఈ స్థాయికి చేరడానికి ఇంకా ఎన్నేళ్ళు పట్టేదో ఊహాతీతం. ప్రజల మనిషిగా వున్న ఎన్టీఆర్‌ని, ఆయనతో వున్న సాన్నిహిత్యంతో రాజకీయంగా కూడా ఒక బలవత్తరమైన శక్తిగా మలచడంలో చంద్రబాబు పాత్ర కీలకం. అదే సమయంలో పార్టీ మీద పట్టు పెంచుకోవడానికి కూడా చంద్రబాబు అ అవకాశాన్ని సమర్ధవంతంగా ఉపయోగించుకున్నారనే చెప్పాలి. ఆయనలోని రాజకీయ కుశలత వెలుగులోకి రావడానికి తెలుగు దేశం పార్టీలో ఆయన నిర్వహించిన పాత్రలు తోడ్పడ్డాయి. ఎక్కడో గండిపేట కార్యాలయంలో ఏసీ సౌకర్యం కూడా లేని ఒక చిన్నగదిలో కూర్చుని పార్టీ వ్యవహారాలు పర్యవేక్షించడం నాకు తెలుసు. ఒక చిన్న డెస్క్ టాప్ కంప్యూటర్‌లో పార్టీ సభ్యుల వివరాలను గ్రామాల వారీగా నిక్షిప్తం చేసేవారు. నిజానికి వీటితో నిమిత్తం లేకుండా ప్రత్యక్ష రాజకీయాల్లోనో, లేదా కౌన్సిల్, రాజ్యసభ సభ్యత్వం వంటి వాటితోనో సంతృప్తి పడదలచుకుంటే ఆయనకు చిటికెలో పని. కానీ ఆయన పార్టీ బలోపేతానికే అహరహం కృషి చేస్తూ పోయారు. ఈ అనుభవం భవిష్యత్తులో పార్టీలో తన స్థానాన్ని పదిలపరచు కోవడానికి బాగా ఉపకరించింది. ప్రతి కార్యకర్తను పేరుతో పలకరించి వాళ్ళ మంచీ చెడూ కనుక్కుంటూ వుండే ఆయన వ్యవహార శైలి చంద్రబాబుకు పెక్కుమందిని దగ్గర చేసింది.

ముఖ్యమంత్రిగా చంద్రబాబు వ్యవహార శైలికి ఒక మచ్చు తునక.

ఆకాశవాణి, దూరదర్శన్ కేంద్రాలనుంచి వారం వారం ప్రతి సోమవారం ప్రత్యక్ష ప్రసారం ద్వారా నిర్వహించే 'ప్రజలతో ముఖ్యమంత్రి' కార్యక్రమానికి రేడియో విలేకరిగా నేనూ ప్రతిసారీ వెడుతుండేవాడిని. ఆ రోజుల్లో ప్రూడెన్షియల్ సహకార బ్యాంకు ఆర్ధిక సంక్షోభంలో కూరుకుపోయింది. అందులో తమ కష్టార్జితాన్ని దాచుకున్న వాళ్ళు బాగా దెబ్బతిన్నారు. ఒక సోమవారం నాడు ముఖ్యమంత్రి ఆ కార్యక్రమంలో ప్రజల సమస్యలకు జవాబు చెబుతున్నప్పుడు ఆ బ్యాంకు బాధితుడు ఒకరు లైన్లోకి వచ్చి తన ఆవేదనను కాస్త ఘాటయిన రీతిలోనే ముఖ్యమంత్రికి ఎరుకబరిచాడు. చంద్రబాబు ఆయన చెప్పినదంతా ఓపిగ్గా విని, మరునాడు వచ్చి తనను కలుసుకోవాల్సిందని సూచించారు. కార్యక్రమం అవగానే సీ.ఎం. కార్యాలయ ఉన్నతాధికారులు, సహకారశాఖ ఉన్నతాధికారులు, ప్రూడెన్షియల్ బ్యాంకుకు ప్రభుత్వం నియమించిన చైర్మన్‌తో సమావేశమై పరిష్కార మార్గాలను గురించి చర్చించారు. మరుసటి రోజు ఉదయం ఆ బాధితుడు కూడా మరికొందరిని వెంటబెట్టుకుని సీఎం నివాసానికి చేరుకున్నాడు. అక్కడే పలుదఫాలుగా చర్చలు జరిగాయి. సమస్యల పరిష్కార మార్గాల అన్వేషణలో బాధితుల అభిప్రాయాలు కూడా చెల్లుబాటు అయ్యేందుకు వీలుగా, వారి ప్రతినిధులుగా ఇద్దరిని బ్యాంకు డైరెక్టర్లుగా తీసుకోవాలని అప్పటికక్కడే నిర్ణయం తీసుకున్నారు. సీఎంని కలవడానికి వచ్చిన వాళ్ళు సంతృప్తిగా వెనుతిరిగారు.

జర్నలిష్టుగా చురుగ్గా పనిచేస్తున్న రోజుల్లో నాకు తెలిసిన చంద్రబాబు వ్యవహార శైలికీ ఇప్పటికీ పోలిక లేదన్నది నా వ్యక్తిగత అభిప్రాయం. అయితే అప్పటికీ, ఇప్పటికీ రాజకీయాల రంగూ, రుచీ పూర్తిగా మారిపోయిన మాట కూడా వాస్తవమే. చంద్రబాబుకు నిజమైన అభిమానులు అనేకమంది వున్నారు. ప్రతిఫలం గురించి ఆలోచించకుండా, కేవలం రాష్ట్ర ప్రయోజనాలు లేదా పార్టీ ప్రయోజనాల కోసం ఆయన్ని అభిమానించే వాళ్ళు కోకొల్లలుగా సాంఘిక మాధ్యమాల్లో తారసిల్లుతుంటారు. వారిలో అనేకులు ఆయన ప్రస్తుత ప్రభుత్వ పనితీరుపై పూర్తి సంతృప్తితో లేనప్పటికీ, ఆయన నాయకత్వంలోనే రాష్ట్ర ప్రయోజనాలు పదిలంగా ఉంటాయని నమ్ముతున్నారు. సీఎంఎస్ సర్వే కూడా ఇదే చెబుతోంది.

చంద్రబాబు మొదటిసారి ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయినప్పటికీ, కొత్తగా ఏర్పడ్డ పదమూడు జిల్లాల నవ్యాంధ్ర ప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఇప్పటికీ ఎంతో తేడా వుంది. అప్పటికీ ఇప్పటికీ పరిస్తితులు గుర్తుపట్టలేనంతగా మారిపోయాయి. ఆ రోజుల్లో పదవిలో కుదురుకోవడం అనేదే ప్రధాన సమస్య.

ఇప్పుడలా కాదు. చుట్టూ సమస్యలు, మధ్యలో చంద్రబాబు.

సమస్యలను అవకాశాలుగా మార్చుకోవాలని ఆయన తరచూ చెబుతుంటారు. సమస్యల నడుమ వున్న చంద్రబాబుకు ఇప్పుడా అవకాశం ఆయన ఎదుటే వుంది. సమర్ధత ప్రాతిపదికగా ప్రజలు తనకు కట్టబెట్టిన ప్రజల నమ్మకం వమ్ముకాకుండా చూసుకోవడానికి చంద్రబాబుకి మిగిలిన ఏకైక వనరు కూడా ఆ సమర్ధతే.

నవ్యాంధ్రప్రదేశ్ ఆయనపై పెక్కు ఆశలు పెట్టుకుంది. ఇప్పుడు కాకపోతే ఎప్పుడూ కావు అని వాళ్ళు నమ్ముతున్నారు. రెండేళ్ళ కాలం చాలా స్వల్పం అని వాళ్ళకీ తెలుసు. చంద్రబాబు ప్రస్తుతం ఎదుర్కుంటున్న పరిమితులు కూడా బాగా తెలుసు. కాళ్ళూ చేతులూ కట్టేసి కబాడీ ఆడమంటే ఎల్లా అని వాళ్ళూ ఆయన పట్ల సానుభూతిగానే వున్నారు. అలా రెండేళ్ళు గడిచిపోయింది. ఇదే పరిస్థితి మరో మూడేళ్ళు ఉంటుందా అంటే అవునని చెప్పడం కష్టం.

ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం ద్వారా తన సుదీర్ఘ రాజకీయ జీవితాన్ని సార్థకం చేసుకునే సువర్ణావకాశం చంద్రబాబుకు దక్కిన అపూర్వ వరం. ఈ అవకాశం కూడా ఆయన ఒక్కరికే వుంది. దాన్ని నిజం చేయగల సామర్థ్యం కూడా ఆయన ఒక్కరికే వుందని ప్రజలు నమ్ముతున్నట్టు సీఎంఎస్ సర్వే కూడా చెబుతోంది.

అందుకే కొత్త చంద్రబాబులో అలనాటి పాత చంద్రబాబును చూడాలని చాలామంది కోరుకుంటున్నారు. పుట్టిన రోజులను ఘనంగా జరుపుకునే అలవాటు లేని చంద్రబాబునాయుడికి మనః పూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

– భండారు శ్రీనివాసరావు

గన్నవరం రోడ్డు ఇరువైపులా నందనవనం

విజయవాడకు పచ్చలహారం

గన్నవరం ప్రాంతవాసులకు శుభవార్త! అతిత్వరలోనే ఎయిర్‌పోర్టు నుంచి గన్నవరం గుండా చిన్నవుటపల్లి వరకూ విద్యుత్ దీపాలు ఏర్పాటు కానున్నాయి. నవ్యాంధ్ర రాజధానికి గగనమార్గంలో చేరుకునే వారికి విజయవాడ- ఎయిర్‌పోర్టుల మధ్య ఉన్న హైవేను సీఎం ఆదేశానుసారం సీఆర్‌డీఏ సర్వాంగసుందరంగా తీర్చిదిద్దింది. సెంట్రల్ డివైడర్‌తోపాటు ఇరువైపులా మార్జిన్లలో సుందరమైన పూలు, క్రోటన్ మొక్కలతో గ్రీనరీ ఏర్పాటు చేశారు. అత్యధునాతన లెడ్ ల్యాంపులను సెంట్రల్ డివైడర్‌లో అమర్చడంతో కొత్త కళ వచ్చింది.

నవ్యాంధ్ర రాజధానిగా ప్రకటించిన తర్వాత విజయవాడ రూపు రేఖలు మారిపోతున్నాయి. విజయవాడకు పచ్చలహారం తొడిగినట్లు, ఎటుచూసినా పచ్చదనంతో కళకళలాడుతోంది. జాతీయ రహదారులు ఇరువైపులా సైతం చెట్లు, మొక్కలతో నందనవనాలను తలపిస్తున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాదిన్నర పాలనలో విజయవాడలో కొట్టొచ్చినట్లు మార్పు కనిపిస్తోంది. విజయవాడలో ముఖ్యమంత్రి కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడంతో ఈ నగరం దశ తిరిగిందనవచ్చు. గత పాలనలో హైదరాబాద్‌ను హైటెక్ సిటీగా, పార్కులు, స్టేడియాలతో, విస్తరించిన రహదారులతో పర్యాటక కేంద్రంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన చంద్రబాబు ఇప్పుడు అదే స్థాయిలో విజయవాడకు శోభ తీసుకు రావడంపై దృష్టి పెట్టినట్లు కనిపిస్తోంది.



విజయవాడ ఇరువైపులా చెట్ల పెంపకానికి ప్రత్యేక దళాన్ని ఏర్పాటు చేయడం విశేషం. విజయవాడకు తరచూ విదేశాల నుంచి వివిఐపీలు రావడంతో గన్నవరం రోడ్లకు మహర్దశ పట్టింది. గన్నవరం నుంచి విజయవాడకు ఉన్న జాతీయ రహదారిని మరింత విస్తరించారు. రహదారి ఇరువైపులా మొక్కల పెంపకం చేపట్టారు. మరికొద్ది రోజుల్లో విజయవాడ-గన్నవరం రహదారిని చూస్తే పచ్చటి వనం మధ్య, పూదోటల మధ్య ప్రయాణం చేస్తున్న అనుభూతి కలగక మానదు. గన్నవరం విమానాశ్రయం రోడ్డు సుందరీకరణ పనులను పరిశీలించిన చంద్రబాబు నాయుడు ఏ కొద్ది సమయం ఉన్నా స్వయంగా విజయవాడలో జరిగే పచ్చదనం పనులని పర్యవేక్షిస్తున్నారు.

శరవేగంగా విమానాశ్రయ విస్తరణ

నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ప్రధాన కేంద్రమైన విజయవాడకు తలమానికమైన గన్నవరం విమానాశ్రయ విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అంతర్జాతీయ విమానాశ్రయంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర విమానయాన శాఖ మంత్రి అశోకగజపతిరాజు గన్నవరం విమానాశ్రయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. దీంతో అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. రన్‌వే విస్తరణకు అవసరమైన

గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రయాణికుల రాకపోకలు పెరిగాయి. 2014-15 సంవత్సరంలో 2,33,617 మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తే, 2015-16 సంవత్సరంలో ప్రయాణికుల సంఖ్య 3,96,579కు చేరుకుంది. అంతకుముందు ఏడాది ప్రయాణికుల వృద్ధి 19 శాతం మాత్రమే ఉండగా, గత ఏడాది మాత్రం వృద్ధి రేటు 70 శాతం పెరిగింది.

స్థలాన్ని ఇచ్చేందుకు రైతులు కూడా సంసిద్ధత వ్యక్తం చేయడంతో మార్గం సుగమమైంది. దీంతో పుష్కరాల నాటికి విమానాశ్రయానికి కొత్త టెర్మినల్ భవనం, విమానాల పార్కింగ్ ప్రదేశాలు, విమాన సర్వీసులను పెంచడంతో పాటు విదేశాలకు కూడా సర్వీసులు నడిపేందుకు విమానాశ్రయ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. విజయవాడ నుంచి దుబాయ్‌కి విమాన సౌకర్యం త్వరలోనే అందుబాటులోకి రానుంది.

పుష్కరాల నాటికి కొత్త టెర్మినల్

గన్నవరం విమానాశ్రయంలో రూ.128 కోట్లతో కొత్త ఇంటెరిమ్ టెర్మినల్ భవనం నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. మే నెలాఖరు నాటికి కట్టడం పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అనంతరం ఎలక్ట్రికల్, ఏసీ, సీసీటీవీ, సెక్యూరిటీ సిస్టమ్స్ వంటి ఇతర సదుపాయాలు కూడా టెండర్లు పిలిచి పనులు పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పుష్కరాల సమయానికల్లా టెర్మినల్‌లను సిద్ధం చేయాలని ప్రణాళికలు సిద్ధంచేశారు. పాత టెర్మినల్ ప్రయాణికుల సామర్థ్యం 150 నుంచి 200 మంది మాత్రమే ఉండగా, కొత్త టెర్మినల్ అందుబాటులోకి వస్తే పీక్ టైమ్‌లో 500-600 మంది ప్రయాణికులు ఒకేసారి వచ్చినా సరిపోయే విధంగా నిర్మిస్తున్నారు. విస్తరణలో భాగంగా ఎక్కువ విమానాలను పార్కింగ్ చేసేందుకు వీలుగా, పది పార్కింగ్ ప్రదేశాలను అభివృద్ధి చేస్తున్నారు. వీటిని జూన్ నెలాఖరుకి సిద్ధం చేయనున్నారు.

విమానాశ్రయ అభివృద్ధిలో భాగంగా ఫేజ్-1లో రన్‌వే విస్తరణ కూడా చేపడుతున్నారు. అయితే ప్రస్తుతం రన్‌వే 2,286 మీటర్లు ఉండగా, దాన్ని 3,025 మీటర్లు పొడిగిస్తున్నారు. రన్‌వే విస్తరణ పనులకు రూ.150 కోట్లతో అంచనాలు తయారు చేశారు. స్థల సేకరణ అనంతరం విమానాశ్రయానికి స్థలాన్ని అప్పగిస్తే విస్తరణ పనులను చేపట్టనున్నారు.

రాష్ట్రానికి కేంద్ర బిందువుగా ఉన్న విజయవాడ నగరం నుంచి ఎక్కడి నుంచి ఎక్కడికైనా రవాణా సదుపాయాలు మెరుగ్గా ఉండడంతో గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రయాణికుల రాకపోకలు పెరిగాయి. ఇతర రాష్ట్రాల విమాన సర్వీసులకు కూడా ప్రజల నుంచి ఆదరణ బాగా పెరిగింది. 2014-15 సంవత్సరంలో 2,33,617 మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తే, 2015-16 సంవత్సరంలో ప్రయాణికుల సంఖ్య 3,96,579కు చేరుకుంది.

అంతకుముందు ఏడాది ప్రయాణికుల వృద్ధి 19 శాతం మాత్రమే ఉండగా, గత ఏడాది మాత్రం వృద్ధి రేటు 70 శాతం పెరిగింది. అదే విధంగా 2014-15 సంవత్సరంలో 5,386 విమానాలు రాకపోకలు సాగిస్తే, 2015-16 సంవత్సరానికి 7,596 విమానాల రాకపోకలతో 41 శాతం వృద్ధి జరిగింది.

మే నుంచి పెరగనున్న విమాన సర్వీసులు

గన్నవరం విమానాశ్రయానికి ఆదరణ పెరుగుతుండడం, ప్రయాణికుల సంఖ్య పెరుగుతుండడంతో విమానయాన సంస్థలు కొత్త విమాన సర్వీసులను నడిపేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయి. రాజధాని అయిన నేపథ్యంలో పెరిగిన డిమాండ్, వేసవి సెలవులు, పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాలకు కూడా సర్వీసులు పెడుతున్నారు. వేసవి షెడ్యూల్ ప్రకటించిన విధంగా రోజుకు 34 నుంచి 36 వరకు సర్వీసులు గన్నవరం విమానాశ్రయం నుంచి నడిచే అవకాశం ఉంది. కొత్తగా ట్రూ జెట్ సంస్థ మే మొదటి వారం నుంచి తిరుపతి, కడప, హైదరాబాద్‌కు, ఎయిరిండియా సంస్థ మే నుంచి సాయంత్రం పూట బెంగుళూరుకు, స్పైస్ జెట్ సంస్థ తిరుపతికి ఒక కొత్త విమాన సర్వీసులను ప్రారంభించనున్నాయి. పుష్కరాల కోసం అదనపు సర్వీసులు నడిపేందుకు విమానయాన సంస్థలు వస్తున్న దృష్ట్యా, అన్నిటికి సమంగా స్లాట్స్‌ను కేటాయించేందుకు విమానాశ్రయ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఉదయం 6.45 గంటల నుంచి రాత్రి 9.55 గంటల వరకు, అంటే రోజుకు సుమారు 16 గంటలు పాటు విమానయాన సేవలు అందించేందుకు సిద్ధమవుతున్నారు.

రూ.50 లక్షలతో కార్గో భవనం నిర్మాణం

కృష్ణా, గుంటూరుతో పాటు కోస్తా జిల్లాల నుంచి ఇతర రాష్ట్రాలకు వివిధ రకాల ఉత్పత్తులు ఎగుమతులు అవుతున్నాయి. కార్గో ద్వారా కూడా ఎగుమతులకు అవకాశం ఉంది. కలకత్తా, ముంబాయికి ఐదు మెట్రిక్ టన్నుల రొయ్యలు, గుంటూరు మిర్చి యార్డు నుంచి 7 మెట్రిక్ టన్నుల మిర్చి ఇక్కడి నుంచి రవాణా జరుగుతోంది. వీటిని కార్గో ద్వారా రవాణా చేసేందుకు అవకాశం ఉండడం, సదుపాయాలు కల్పిస్తే విమానాశ్రయానికి ఆదాయం పెరిగే అవకాశం ఉందని పారిశ్రామికవేత్తల నుంచి విజ్ఞప్తుల వచ్చిన మేరకు విమానాశ్రయ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.

కార్గో స్టోరేజ్ సదుపాయం అవసరాన్ని గుర్తించిన అధికారులు రూ.50 లక్షలతో కార్గో షెడ్‌ను నిర్మిస్తున్నారు. దీన్ని జూన్‌లో అందుబాటులోకి తీసుకురానున్నారు. కొత్త టెర్మినల్ నిర్మాణం పూర్తియిపోతే, ప్రస్తుతం ఉన్న పాత టెర్మినల్‌ను కార్గో కోసం వినియోగించనున్నారు. నిలవ ఉండని ఉత్పత్తులు కోల్డ్ స్టోరేజీలో పెట్టేందుకు విమానాశ్రయంలో వెసులుబాటు లేదు. పీపీపీ పద్ధతిలో పెట్టేందుకు గన్నవరం విమానాశ్రయ అధికారులు సంసిద్ధత వ్యక్తం చేశారు. కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని లీజుకు ఇస్తామని, ఎవరైనా ముందుకు వస్తే నిర్మాణం, నిర్వాహణ చూసుకోవాలని సూచిస్తున్నారు.

దుబాయ్‌కు ప్రత్యేక విమానం

విజయవాడ-హైదరాబాద్-దుబాయ్ విమానం కోసం ఎయిర్ ఇండియాతో కూడా విమానాశ్రయ అధికారులు సంప్రదింపులు జరిపారు. ఈ ప్రత్యేక విమాన సర్వీసు కూడా త్వరలో అందుబాటులోకి రానుంది.

– నీరుకొండ ప్రసాద్

బడుగుల సంక్షేమానికి పెద్దపీట

అంబేడ్కర్ ఆశయ సాధనలో చంద్రబాబు ముందడుగు

దళితుల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ 125వ జయంతికి ఘననివాళిగా సమసమాజ స్థాపనపై దృష్టి సారించినట్లు నవ్యాంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు విశదం చేస్తున్నాయి. అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏడాదంతా రాష్ట్ర వేడుకగా నిర్వహించనుంది.

ఏప్రిల్ 14న అంబేడ్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలోని 13 జిల్లాలలో ఒకేసారి 6 లక్షల గృహాల నిర్మాణంలో భాగంగా విజయవాడ నుంచి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారు. అన్ని మండల కేంద్రాల్లో, ప్రతి గ్రామంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించారు.

అమరావతిలో 15 ఎకరాల్లో 125 అడుగుల అంబేడ్కర్ నిలువెత్తు భారీ కాంస్యవిగ్రహం ఏర్పాటు, కన్వెన్షన్ సెంటర్, బుద్ధుని ధ్యానమందిరం, గ్రంథాలయం, బాబాసాహెబ్ అంబేడ్కర్ స్మృతివనం, శిఖరాయమానమైన మానవతామూర్తి అంబేడ్కర్ జీవిత విశేషాలతో కూడిన మ్యూజియం ఏర్పాటు ద్వారా భారతరత్నకు ఘనమైన నివాళితోపాటు భావితరాలకు స్ఫూర్తిగా నిర్మాణం చేపట్టదలిచారు. అంబేడ్కర్ అధ్యయన కేంద్రాన్ని కూడా తీర్చిదిద్దనున్నారు. వీటి నిర్మాణానికి, ఇతర పథకాలకు రూ. 210 కోట్లు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీచేసింది.

ఏడాదిపాటు అంబేడ్కర్ జయంత్యుత్సవాలు

అంబేడ్కర్ 125వ జయంత్యుత్సవాలను ఏపీ ప్రభుత్వం ఏడాది పొడవునా నిర్వహించనుంది. వాడవాడలా విగ్రహాలు పెట్టడమే అంబేడ్కర్‌కు నిజమైన నివాళి కాదని, ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యవంతులను చేయడమే అసలైన నివాళి అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. "పేద కుటుంబంలో పుట్టిన అంబేడ్కర్ జీవితంలో ఎన్ని అవమానాలు ఎదురైనా అన్నిటినీ నిర్భయంగా ఎదుర్కొని ముందుకు సాగి విజయం సాధించారు. దేశంలో



ఎవరూ చేయని విధంగా ఏపీ ప్రభుత్వం అంబేడ్కర్‌పై అసెంబ్లీలో రెండు సార్లు చర్చ జరిపింది. అమరావతికి అంబేడ్కర్‌కు చాలా సంబంధం ఉంది. అందుకే అమరావతిలో అంబేడ్కర్ కోసం 15 ఎకరాలు కేటాయించాం. ఏప్రిల్ నెలను గొప్ప నెలగా చంద్రబాబు అభివర్ణించారు. "ఏప్రిల్ 5 వ తేదీన బాబూ జగ్జీవనరాం,11న జ్యోతిబా పూలే, 14న అంబేడ్కర్ జన్మించారు. అంబేడ్కర్ 125వ జయంతిని పురస్కరించుకుని 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నాం. అంబేడ్కర్ రచించిన పుస్తకాలను తెలుగులోకి అనువాదం చేయిస్తాం. పాటల పోటీలు, వక్తృత్వ పోటీలు, క్రీడా పోటీలు నిర్వహిస్తాం. ఎస్సీ, ఎస్టీలకు సేవ చేసేవారిని ప్రోత్సహిస్తాం. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి కోసం పాటుపడిన వారికి అండగా ఉంటాం. ప్రభుత్వంలోనే కాదు అన్నిచోట్లా ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యమిస్తున్నాం. ఇప్పటికే జూపూడి ప్రభాకర్‌కు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చాం. కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన రావెల కిషోర్‌బాబును సాంఘీక సంక్షేమ శాఖ మంత్రిగా నియమించాం. ఎన్నో ఏళ్లుగా దళితుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న కారెం శివాజిని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మనుగా నియమించాం. దళితులు, గిరిజనుల సంక్షేమం కోసం రాష్ట్రంలో 27 పాయింట్లతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించామని" సిఎం చంద్రబాబు ప్రకటించారు.

10 వేల ఇళ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన

రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేడ్కర్ 125వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. కృష్ణాజిల్లా జక్కంపూడిలో ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ పథకం ద్వారా పేదలకు రెండు పడక గదుల ఇళ్లు నిర్మించనున్నారు. జక్కంపూడిలో 10వేల ఇళ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు.

"అంబేడ్కర్ జయంతి రోజున ఈ చారిత్రక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. విజయవాడలో పేదలకు ఇళ్ల కొరత తీవ్రంగా ఉంది. జక్కంపూడిలో 265 ఎకరాల్లో నిర్మిస్తున్న 10వేల గృహాల్లో లక్షమంది నివాసముండే అవకాశం ఉంది. ఆర్థిక అసమాతనలు తగ్గించేందుకు అంబేడ్కర్ కృషి ప్రశంసనీయం. పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది ఎన్టీఆర్. పేదవాళ్ల జీవితాల్లో వెలుగు నింపాలన్నదే మా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం. 6లక్షల మందికి పక్కా ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందుకోసం రూ.16 వేల కోట్లు ఖర్చవుతున్నా వెనకాడం. పేదల సొంత ఇంటి కలను సాకారం చేస్తాం. అన్ని సౌకర్యాలతో నివాసయోగ్యమైన ఇళ్లను నిర్మించి ఇస్తాం. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో భాగంగా పట్టణాల్లో 2 లక్షల ఇళ్లు, గ్రామీణ ప్రాంతాల్లో మరో 2 లక్షల ఇళ్లు, గృహ నవీకరణలో భాగంగా 1.50 లక్షల ఇళ్లు, ఇవికాకుండా మరో 50వేల ఇళ్లను నిర్మిస్తాం. వీటితోపాటు గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన 1.90 లక్షల ఇళ్లను కూడా పూర్తిచేస్తాం. పట్టణ ప్రాంతంలో రూ.5.50 లక్షలతో 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు పడకల ఇల్లు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.2.75 లక్షలతో రెండు పడకల ఇంటిని

ఏపీ తాత్కాలిక సచివాలయం ప్రారంభం

రైతులు, ఉద్యోగులు, డ్వాక్రా మహిళలకు వరాలు



నవ్యాంధ్ర రాజధాని అమరావతిలోనిర్మిస్తున్న తాత్కాలిక సచివాలయ భవనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. వెలగపూడిలో నిర్మిస్తున్న తాత్కాలిక సచివాలయ భవనంలో ఈ కార్యక్రమం కోసం యుద్ధప్రాతిపదికన ఓ గది నిర్మించారు. ఏప్రిల్ 24 తెల్లవారు జామున 4.01 నిమిషాలకు పండితుల మంత్రోచ్ఛారణలు, మేళతాళాల నడుమ చంద్రబాబు కార్యాలయ ప్రవేశం చేశారు. అనంతరం నాలుగో బ్లాక్‌లోని రెండు గదుల్లో సీఎం చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తన కార్యాలయంలో ఉత్తరాభిముఖంగా ముఖ్యమంత్రి ఆసీనులయ్యారు. ఉద్యానవన రైతుల రుణమాఫీ దస్త్రంపై తొలి సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్‌లో మంచి రోజులు లేనందున ఈరోజే సచివాలయాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. జూన్ 15 నాటికి సచివాలయ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

రాజధాని ప్రాంతంలో భూములిచ్చిన మెట్టరైతులకు ఇళ్లస్థలాల్లో అదనంగా 50 గజాలు ఇస్తామని తాత్కాలిక రాజధాని ప్రారంభోత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. రైతులు అభివృద్ధికి సహకరిస్తూ ముందుకు రావాలని, విచ్ఛిన్న శక్తుల కుట్రలను తిప్పికొట్టాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. భూముల విలువలు పెరుగుతాయని, వాణిజ్య, వ్యాపార కార్యక్రమాల్లో పాల్గొని రైతులు లబ్ధిపొందాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేసారు.

ఉద్యోగస్తులకు తాత్కాలికంగా కష్టాలుంటే ఉంటాయి. కానీ భవిష్యత్తులో అమరావతి లో పనిచేయటం అంటే గర్వ కారణంగా చెప్పుకుంటారని ముఖ్యమంత్రి అన్నారు. ఉద్యోగులకు 30 % హెచ్ ఆర్ ఏ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అలాగే, రాజధాని అమరావతిలో పనిచేసే ఉద్యోగులకు ఐదు రోజుల పనిదినాలు అమలు చేస్తామని కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఉద్యోగులకు రాజధాని ప్రాంతంలో 5 వేల గృహాలతో సముదాయం నిర్మించనున్నట్లు వెల్లడించారు.

డ్వాక్రా మహిళలకు రూ. 2,400 కోట్లు మంజూరు చేస్తూ ఫైలుపై ముఖ్యమంత్రి సంతకం చేశారు. రెండో దశ రుణ ఉపశమనంలో భాగంగా రూ. 3,200 కోట్లు విడుదల ఫైలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు సంతకం చేశారు. రుణ ఉపశమనంలో బ్యాలెన్స్ రూ. 178 కోట్ల విడుదల ఫైలుపై కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు సంతకం పెట్టారు. ❖

నిర్మిస్తాం. ఎస్సీ, ఎస్టీలకు రూ. 1.80 లక్షలు, బీసీలకు రూ. 1.25 లక్షలను ప్రభుత్వం సబ్సిడీగా ఇస్తుంది. ప్రతి ఇంటినీ నివాసయోగ్యంగా.. విశాలంగా అత్యాధునిక సదుపాయాలతో నిర్మించి ఇస్తాం," అని ఇళ్ళ శంకుస్థాపన సభలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు.

రెసిడెన్షియల్ వసతిగృహాలను గురుకుల పాఠశాలలుగా మార్చే ప్రక్రియకు సీఎం శంకుస్థాపన చేశారు. 15 మంది దళితులకు 'దళితరత్న' బిరుదు అందించడంతోపాటు రూ. 1142 కోట్లతో వివిధ ఆస్తులను 35,525 మంది లబ్ధిదారులకు సీఎం అందజేశారు. కులాంతర వివాహం చేసుకున్న ఒక్కో జంటకు రూ. 50 వేల ప్రోత్సాహకాన్ని అందించారు.

భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125వ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రాష్ట్రంలో మరిన్ని నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అందులో ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీల్లో విద్యకు ప్రథమ ప్రాధాన్యమివ్వనున్నారు. ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్‌ను గురుకుల పాఠశాలలుగా మార్చనున్నారు. సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌ను అభివృద్ధి చేస్తారు. హాస్టల్స్‌లో వైఫై సౌకర్యాన్ని కల్పిస్తారు. ఎస్సీ, ఎస్టీల జీవితాల్లో మార్పులు తీసుకువచ్చేందుకు చిన్నా, పెద్దా తేడా లేకుండా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. గురుకుల హాస్టల్స్ లో బయోమెట్రిక్ విధానం వల్ల ఈ ఏడాది 30 శాతం ఆదా అయింది. మిగిలిన హాస్టల్స్ లో కూడా బయోమెట్రిక్, ఐరిస్ వంటి వాటిని ఏర్పాటు చేస్తారు. దళిత విద్యార్థులు విదేశాల్లో చదువుకునే అవకాశం కల్పిస్తారు.

– జాస్తి గోపాల ప్రసాద్

రాష్ట్రానికి చంద్రబాబు నాయుడే

సమర్థుడైన ముఖ్యమంత్రి



– ప్రజాభిప్రాయ సేకరణలో నిగ్గు తేలిన నిజం
– సెంటర్ ఫర్ మీడియా సర్వీసెస్ సర్వేలో వెల్లడి

❖ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం, చంద్రబాబుకు తప్ప మరో వ్యక్తికి సాధ్యం కాదని 67% ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. పట్టణ ప్రాంత ప్రజలలో 70% మంది, గ్రామీణ ప్రజలలో 63% మంది చంద్రబాబు సమర్థతపై పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

❖ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో మతసామరస్యం చక్కగా వుందని 61% మంది పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాలలో 63% మంది పేర్కొనగా గ్రామీణ ప్రాంతాలలో 58% మంది అభిప్రాయం వ్యక్తం చేశారు.

❖ ఆంధ్రప్రదేశ్‌లో సమీప కాలంలో కానీ, సుదీర్ఘ కాలంలో కానీ ఎటువంటి ప్రాంతీయ ఉద్యమాలు రావని 62% మంది పేర్కొన్నారు. పట్టణాలలో 54% ఈ అభిప్రాయం వ్యక్తం చేయగా, గ్రామాలలో 72% ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

❖ రాష్ట్రంలో అన్ని జిల్లాలు సమానంగా అభివృద్ధి అవుతున్నాయని 54% మంది అభిప్రాయ పడ్డారు. పట్టణాలలో 58% ఈ అభిప్రాయం వ్యక్తం చేయగా, గ్రామాలలో 49% అభిప్రాయ పడ్డారు.

❖ అవినీతి తగ్గుముఖం పట్టిందని పట్టణ ప్రాంత ప్రజలు (43%) అభిప్రాయపడగా గ్రామాలలో మాత్రం దీనికి వ్యతిరేక అభిప్రాయం వ్యక్తం అయింది.

❖ చంద్రబాబుపై నమ్మకం పెరిగిందని 53% మంది అభిప్రాయ పడ్డారు. పట్టణ ప్రాంత ప్రజలలో 55% మందిలో నమ్మకం పెరగగా గ్రామీణ ప్రాంతాలలో 51% పెరిగినట్లు చెప్పారు.

❖ ఇచ్చిన వాగ్దానాలను చంద్రబాబు అమలు చేయడానికి కృషి చేస్తున్నారని 59% ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. పట్టణ ప్రాంతాలలో 63% మంది సంతృప్తి చెందగా, గ్రామాలలో 54% సంతృప్తి వ్యక్తం అయింది.

❖ చంద్రబాబు ప్రభుత్వం పై ప్రజలలో సానుకూలత వ్యక్తం అయినట్లుగా ఈ సర్వే వెల్లడించింది.

❖ ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రభుత్వాల పనితీరుపై అభిప్రాయం అడిగినప్పుడు, పట్టణ ప్రాంత ప్రజలల్లో తెలంగాణ ప్రభుత్వానికి సానుకూలత వ్యక్తం కాగా, గ్రామీణ ప్రాంత ప్రజలు రెండు ప్రభుత్వాలు బాగా పని చేస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తం చేశారు.

❖ సెంటర్ ఫర్ మీడియా సర్వీసెస్ చేపట్టిన ఈ సర్వే రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థతకు కితాబునిచ్చింది.

❖ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం పైనే ప్రజలు పూర్తి విశ్వాసం ఉంచినట్లుగా ఈ సర్వే ద్వారా మరో సారి వ్యక్తం అయింది.

– పెరుమాళ్ళ నాగరాజు
మీడియా లైజన్ అధికారి

సూరంపల్లిలో సిపెట్ భవనాలకు శంకుస్థాపన



ప్లాస్టిక్ రంగంలో యువతకు పెద్దయెత్తున ఉపాధి అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారు. అన్ని రంగాల్లో కంటే అత్యధికంగా ఈ రంగంలో ఏటా 18-20 శాతం అభివృద్ధి కనిపిస్తోందని తెలిపారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం సూరంపల్లి గ్రామంలో 12 ఎకరాల్లో రూ.50 కోట్లతో నిర్మిస్తున్న సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాస్టిక్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (సిపెట్) భవనాలకు శంకుస్థాపన జరిగింది. కేంద్ర రసాయన, ఎరువుల శాఖ మంత్రి అనంతకుమార్, కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఎం.వెంకయ్యానాయుడుతో కలిసి ముఖ్యమంత్రి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయంలో ప్లాస్టిక్ వినియోగం ఎనిమిది శాతంగా ఉండగా, భారత్‌లో ఇది కేవలం రెండు శాతమేనని, ఇక్కడ దీని వాడకం పెరగాల్సి ఉందని చంద్రబాబు చెప్పారు. విద్యార్థుల చదువుకు, ఉద్యోగాలకూ మధ్య అంతరం పెరుగుతోందని, సిపెట్ లాంటి సంస్థలు ఈ అంతరాన్ని తొలగిస్తాయని తెలిపారు. సూరంపల్లి సిపెట్‌లో ఏటా ఐదు వేల మంది యువతకు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. సిపెట్ భవనాల నిర్మాణానికి ఏడాది పట్టనున్నందున, ఈలోగా కృష్ణా జిల్లాలోని చుక్కపల్లిలో ఐటీఐ పరిధిలో ఉన్న ఐదు వేల చదరపు అడుగుల స్థలంలో రెండు నెలల్లో తాత్కాలికంగా శిక్షణ ప్రారంభించాలని సూచించారు.

దేశవ్యాప్తంగా గత రెండేళ్లలో 15 కొత్త సిపెట్‌లు ప్రారంభించామని, అంతకుముందు వీటి సంఖ్య 23 మాత్రమేనని అనంతకుమార్ తన ప్రసంగంలో చెప్పారు. గత 30 ఏళ్లలో ఏటా 40 వేల మంది సాంకేతిక నిపుణులకు ప్లాస్టిక్ రంగంలో శిక్షణ ఇవ్వగా, కొత్త సిపెట్‌ల ఏర్పాటుతో గత రెండేళ్లలో ఆ సంఖ్య 65 వేలకు పెరిగిందని తెలిపారు. అయినా ప్లాస్టిక్ రంగంలో ఇంజినీర్లు, నిపుణుల కొరత ఏటా 4.5 లక్షల వరకు ఉంటోందన్నారు. "అందుకే దేశంలో సిపెట్‌ల సంఖ్యను 100కు పెంచనున్నాం. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురంలోనూ సిపెట్ ఏర్పాటు చేస్తాం. విజయవాడను ప్లాస్టిక్ హబ్‌గా మారుస్తాం" అని ప్రకటించారు. వ్యవసాయ రంగంలో ప్లాస్టిక్ వినియోగానికి అవసరమైన పరిశోధనలు జరిపేందుకు రూ.వెయ్యి కోట్లతో ఏపీలో అగ్రి ప్లాస్టిక్ పార్కును ఏర్పాటు చేయదలచినట్లు ఆయన వెల్లడించారు. దీనివల్ల లక్ష మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. ఏపీలో జాతీయ ఔషధ విద్య, పరిశోధన సంస్థ (నైపర్) ను కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అగ్రి ప్లాస్టిక్ పార్కు ఏర్పాటుపై చంద్రబాబు స్పందిస్తూ- కృష్ణా జిల్లా బాపులపాడు మండలం మల్లవల్లిలో దీని కోసం 250 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. బల్క్‌డ్రగ్ పార్కు ఏర్పాటుకు అనంతకుమార్ అంగీకరించినందున దీని కోసం విశాఖపట్నంలో 500 ఎకరాలు కేటాయిస్తామని చెప్పారు.

❖

నవ్యాంధ్రకు 50 అమెరికా ఐటీ సంస్థలు తరలి రావడానికి సిద్ధం!

ఐటీ సేవలపై యూఎస్ ఐటీ కంపెనీలతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే 400 పైగా అమెరికన్ ఎన్నారై ఐటి కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి 'ఐటీ సర్వ్' పేరుతో ఒక కన్సార్టియంగా ఏర్పడ్డాయి. వీటిలో పలు కంపెనీలు పలు ఐటీ సంబంధిత రంగాలలో బహుళ నైపుణ్యం (మల్టీ స్కిల్డ్), విద్య, ఐఒటీ, క్లౌడ్ మేనేజ్ మెంట్, యాప్ డెవలప్‌మెంట్ తదితర రంగాలలో సేవలందించడానికి సిద్ధంగా ఉన్నాయి. డల్లాస్, చికాగో, న్యూ జెర్సీ, హౌస్టన్, అట్లాంటా మరియు వాషింగ్టన్ నగరాల నుంచి 100 పైగా కంపెనీల ప్రతినిధులు ముఖ్యమంత్రితో జరిగినన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ముఖ్యమంత్రి కార్యాలయానికి చెందిన – ఎన్నారై సేవలు మరియు పెట్టుబడుల సలహాదారు రవికుమార్ వేమూరు నిర్వహించారు. ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శులు సాయి ప్రసాద్, ప్రద్యుమ్నులు ఇందులో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ తరలిరావడానికి 50 కంపెనీలు సంసిద్ధతను వ్యక్తం చేశాయి. ఆయా కంపెనీల ప్రతినిధులు కోరిన మేరకు – ప్లగ్ అండ్ ప్లే రెంటల్ స్పేస్ ను రాయితీతో ఇవ్వడానికి, పాక్షికంగా శిక్షణ పొందిన మానవ వనరుల అందుబాటులో ఉంచడానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

'ఐటి సర్వ్' సభ్యులు కోరిక మేరకు స్థానికులకు ఐటీ ట్రైనింగ్ ఇచ్చే కంపెనీలకు కూడా ఐటి కంపెనీలతో సమానంగా ప్రోత్సాహకాలను ఆందించాలని ఈ సమావేశంలో ముఖ్యమంత్రి నిర్ణయించారు. అమెరికన్ ఐటీ కంపెనీలు స్థానికంగా పనిచేయడానికి అవసరమైన పూర్తిస్థాయి సానుకూల వాతావరణాన్నిరాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

'ఐటీ సర్వ్' సభ్యులు కోరిన మీదట కేంద్ర ప్రభుత్వ ఐటీ విధానాలలో ఉన్నట్టుగా – ఐపీ ఫోన్ కాలింగ్, ఐటి కంపెనీలు నిర్మించడానికి 99 సంవత్సరాల భూమి లీజుపై సర్వీస్ ట్యాక్స్ వంటివి కల్పించడానికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తామని సానుకూలంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు.

❖

వేసవిలో ముందుజాగ్రత్తకు ప్రభుత్వం సమాయత్తం



వేసవిలో తలెత్తే సమస్యలపై అధికారులకు దిశానిర్దేశం

50 ఎకరాలలో ప్రతి గ్రామంలో ఫోడర్ బ్యాంక్ ఏర్పాటుకు నిర్ణయం

అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ వేసవిలో ఎదురయ్యే సమస్యలకు తగిన కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. నీటిఎద్దడి, పశు గ్రాసం కొరత, సాగునీరు, వ్యవసాయం, ఉద్యాన పంటలు, ఇతర అంశాలపై వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముఖ్యమంత్రి తన నివాసంలో సమావేశం నిర్వహించారు.

వేసవిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో ఎక్కడా మనుషులు, పొలాలు, పశువులకు నీటి ఇబ్బంది తలెత్తకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయాశాఖల అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారు. ముఖ్యంగా తాగునీటి సమస్యలు తలెత్తిన చోట తక్షణ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని చెప్పారు. 13 జిల్లాలలో పశుగ్రాసం కొరత రానీయకుండా అత్యంత అప్రమత్తంగా వుండాలని అన్నారు. పశుగ్రాసం కోసం ప్రతి గ్రామంలో ఫోడర్ బ్యాంక్ ఏర్పాటుచేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఫోడర్ బ్యాంక్ కోసం కనీసం 50 ఎకరాల స్థలాన్ని అవసరమైతే అద్దెకైనా తీసుకుని పశు వుల కోసం గ్రాసం పెంచి కనీస ధరకు రైతులకు అందజేయాలని సీయం చెప్పారు.

జల వనరుల శాఖ, నరేగా, వ్యవసాయశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి రేపు వానలు కురిసే నాటికి పంట కుంటల్ని సిద్ధం చేసి వుంచాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఈ పనులు చేపట్టడం ద్వారా గ్రామాల్లో నిరుపేదలకు పని కల్పించినట్టవుతుందని అన్నారు. 10 లక్షల పంట కుంటల్ని సిద్ధం చేసి వుంచడం ద్వారా రేపు వరద జలాల్ని సంరక్షించుకుని పంట అవసరాలకు వినియోగించుకోగలుగుతామని చెప్పారు. వానలు పడ్డాక హడావుడి పడేకంటే ఇప్పటి నుంచే పంట కుంటల్ని సిద్ధం చేసి వుంచాలని, ఎక్కడికక్కడే వర్షపునీరు భూగర్భంలోకి ఇంకిపోయేలా చూడాలని అధికారులకు సీయం సూచనలు అందించారు. నీటి ఎద్దడి తలెత్తే ప్రాంతాలలో వ్యవసాయ, జలవనరుల శాఖలు ఉమ్మడిగా పనిచేసి రెయిన్‌గన్స్ వాడి నీరందించే ఏర్పాట్లు ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి ఈ సమావేశంలో స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

నెల్లూరు, ఉభయగోదావరి జిల్లాలలో రబీ కొనుగోళ్లు మొదలైనందున రైతులకు గిట్టుబాటు ధరలు దక్కేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, పౌర సరఫరాలశాఖల అధికారులకు సీయం సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి పరిస్థితులు వున్నాయో కలెక్టర్లతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. రైతుకు కనీస మద్దతు ధర లభించేలా 3 జిల్లాల కలెక్టర్లు పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా చెప్పారు.

వ్యవసాయశాఖలో మాదిరే ఉద్యానశాఖలో కూడా పంటల వివరాలు ఆన్‌లైన్ చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. సంబంధిత కార్యక్రమాన్ని సత్వరం చేపట్టి పూర్తిచేయాలని సీయం చెప్పారు. ఆన్‌లైన్‌లో సర్వే నెంబర్ సహా మొత్తం వివరాలు వుంచడం ద్వారా ఏఏ ప్రాంతంలో ఎక్కడెక్కడ ఏఏ పంటలు సాగులో వున్నాయో తెలుసుకోవడమే కాకుండా పంటలకు పట్టిన చీడపీడలు, వాటికి అందించాల్సిన ఇన్‌పుట్స్ గురించి అప్రమత్తం చేసే వీలు కలుగుతుందని అన్నారు.

పామాయిల్ రైతులకు కేంద్రం నుంచి అందాల్సిన సాయంపై సంప్రదింపులు జరపాలని అధికారులకు సీయం సూచించారు. పొగాకు రైతుల ప్రస్తుత సమస్యపై వైద్య, వాణిజ్య మంత్రిత్వశాఖలతో సంప్రదింపులు జరపాలని కోరారు. పొగాకు రైతుల సమస్యపై ఇప్పటికే కేంద్రానికి లేఖ రాశామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పొగాకు కొనుగోళ్లు మందగించిన నేపథ్యాన్ని కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ దృష్టికి తీసుకురావాలని ముఖ్యమంత్రి వారికి ఆదేశించారు.

రానున్న ఖరీఫ్ కాలానికి రైతుల్ని సంసిద్ధం చేసేలా వ్యవసాయశాఖ ఇప్పటినుంచే తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సమావేశంలో ముఖ్యమంత్రి సూచనలు చేశారు. పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, నీటి ఎద్దడి వున్న ప్రాంతాలకు ఇతర ప్రాంతాల నుంచి ట్యాంకర్ల

ద్వారా సరఫరా చేయాలని నిర్దేశించారు. సంక్షోభం వచ్చాక స్పందించడం కంటే అసలు నీటి సమస్య తలెత్తకుండానే ప్రత్యామ్నాయ, జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా నీటి ఎద్దడి కనిపించకుండా చూడాల్సిన బాధ్యత పట్టణాభివృద్ధి శాఖదేనన్నారు. అందకు తగిన సాధనా సంపత్తిని ఈవారం నుంచే సమకూర్చుకోవాలని మున్సిపల్ శాఖకు చెప్పారు.

ధాన్యంతో పాటు మిగిలిన పంటలు కూడా చేతికి అందుతున్న నేపథ్యంలో వివిధ పంటలకు గిట్టుబాటు ధర దక్కుతున్నదీ లేనిదీ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సీయం నిర్దేశించారు. చేప పిల్లలు ఇప్పుడు పెరిగే దశలో వున్నాయని, వచ్చే వర్షాకాలానికి పెరిగి పెద్దవవుతాయని ఫిషరీస్ అధికారి రామ్ శంకర్ నాయక్ సీయంకు వివరించారు. పౌల్ట్రీ కోళ్లకు, జంతువులకు సీజనల్ వ్యాధులు సోకకుండా వ్యాక్సిన్స్ అందుబాటులో వుంచాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులకు చెప్పారు.

సమీక్షా సమావేశంలో వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి విజయ్‌కుమార్, జలవనరులశాఖ ముఖ్య కార్యదర్శి ఆదిత్యానాథ్ దాస్, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్. కరికాల వలవన్, డైరక్టర్ కె.కన్నబాబు, వ్యవసాయశాఖ కమిషనర్ ధనంజయ్, ఉ ద్యానవన శాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి, మార్కెటింగ్ శాఖ కమిషనర్ మల్లికార్జున్, ఫిషరీస్ డైరెక్టర్ రామ్‌శంకర్‌నాయక్, పశు సంవర్ధక శాఖ అధికారి మన్మోహన్‌సింగ్, ముఖ్యమంత్రి కార్యదర్శి సాయిప్రసాద్, అదనపు కార్యదర్శి అడుసుమిల్లి రాజమౌళి, సంయుక్త కార్యదర్శి ప్రద్యుమ్న, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ రామాంజనేయులు, సివిల్ సప్లయిస్ కమిషనర్ రాజశేఖర్, పంచాయతీరాజ్ అధికారి రామ్మూర్తి, భూగర్భ జలవనరుల శాఖ అధికారి వేణుగోపాల్, ఇరిగేషన్ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామీణ నీటి సరఫరా శాఖ చీఫ్ ఇంజనీర్ రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

❖

ఈ-ప్రగతిపై సింగపూర్ ఆసక్తి



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తున్న ఈ-ప్రగతి కార్యక్రమంపై సింగపూర్‌లో పలు ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీ, ఇ-గవర్నెన్స్ సంస్థలు ప్రశంసించాయని మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడించారు. ఈ- ప్రగతిపై ఏపీ ప్రభుత్వంలో భాగస్వామం కావడానికి, అమరావతి, వైజాగ్ లో “ఈ- ప్రగతి” పై అత్యాధునిక నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను నెలకొల్పడానికి క్రిమ్సన్ లాజిక్, సన్ టెక్, సింగపూర్ ఇ-గవర్నెన్స్ లీడర్ షిప్ సెంటర్ వంటి సింగపూర్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, మంత్రి నారాయణ పేర్కొన్నారు.

ఈ- ప్రగతి అంశంపై ఏప్రిల్ 11 నుంచి 13 వరకు సింగపూర్‌లో పర్యటించిన మంత్రి బృందం ప్రముఖ ఐటీ ఇ- ప్రగతి కంపెనీలు, ప్రభుత్వ సంస్థల ప్రతినిధులతో సమావేశమై, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ- ప్రగతి, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఐటీ ఎనేబుల్డ్ సర్వీసెస్ ద్వారా ప్రజలకు అందిస్తున్న మెరుగైన సేవలు, ఐటీ పాలసీని వివరించారు. ఈ సందర్భంగా మే నెలలో సింగపూర్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రపంచ ప్రసిద్ధి పొందిన ఐటీ కంపెనీల భాగస్వామ్యంలో నిర్వహించనున్న ఐటీ స్టార్టప్ ఈవెంట్‌లో ఏపీ ప్రభుత్వం పాల్గొనాలని సింగపూర్ విదేశీ వ్యవహారాల అంబాసిడర్ ఆహ్వానించారు. సీఎంతో చర్చించి ఆ కార్యక్రమంలో తప్పక పాల్గొంటామని మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు.

పర్యటనలో భాగంగా సింగపూర్‌లోని ప్రముఖ సంస్థ క్రిమ్సన్ లాజాక్ కంపెనీ సీఈవో టెంగ్‌తో భేటీ అయిన మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, రాష్ట్ర ఈ- ప్రగతి, ఐటీ పాలసీని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ఇ-గవర్నెన్స్ సొల్యూషన్స్ అందించే క్రిమ్సన్ లాజిక్ సంస్థ తమ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏపీ ప్రభుత్వం ఈ-ప్రగతి, ఐటీ శాఖతో షేర్ చేసుకోవడానికి ముందుకొచ్చిందన్నారు. అనంతరం సింగపూర్ ఇ-గవర్నమెంట్ లీడర్ షిప్ సెంటర్ డైరెక్టర్ అశోక్ కుమార్‌తో భేటీ కాగా, వారు వైజాగ్ లో ఈ- ప్రగతి అకాడమీని నెలకొల్పడానికి సుముఖత వ్యక్తం చేసినట్లు మంత్రి తెలిపారు. అలాగే మెరైన్ బే ఫైనాన్షియల్ సెంటర్‌లో ఉన్న ప్రపంచ బ్యాంక్ కార్యాలయ ప్రతినిధులు రణదీప్ సుడాన్, అబ్బాస్ కె.ఝూలను కలిసి రాష్ట్ర అభివృద్ధికి ప్రపంచ బ్యాంక్ తోడ్పాటు కావాలని మంత్రి విన్నవించారు.

సింగపూర్ ప్రభుత్వ విదేశీ వ్యవహారాల అంబాసిడర్ గోపీనాథ్ పిళ్ళైను కలిసిన మంత్రి బృందం ఈ-ప్రగతి, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఐటీ ఆధారిత సేవల పాలసీని వివరించగా ఆయన మంత్ర ముగ్ధులయ్యారని మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. అదే విధంగా సన్ టెక్ సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి కృష్ణా పుష్కరాలలో క్రౌడ్ కంట్రోల్, ఫేస్ రికగ్నిషన్ కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలని ఆ సంస్థ సిఈవో కెన్ టాంగ్‌కు మంత్రి నారాయణ, పల్లె రఘునాథ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

చివరగా నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ ఆధ్వర్యంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సౌత్ ఏషియన్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ దీపక్ ముఖర్జీ, ఇన్ స్టిట్యూట్ ఆఫ్ సిస్టమ్స్ సైన్స్ చీఫ్ ట్యాన్ పెంగ్‌లను సింగపూర్ ప్రభుత్వ సంస్థ అర్బన్ రెగ్యులేటరీ అథారిటీ, బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ అథారిటీల సీనియర్ అధికారులు టెంగ్ వి. బంగ్, సీనియర్ ప్లానర్ వ్యాంగ్‌లను కలిసి వారి కార్యక్రమాలను బృందం పరిశీలించింది.

❖



విభజనకు జనాభాయే ప్రాతిపదిక కావాలి

సంస్థల ఉద్యోగుల విషయంలోనూ ఇదే సూత్రం

విభజన చట్టంలో పేర్కొన్న ప్రభుత్వరంగ సంస్థల విభజనకు జనాభానే ప్రాతిపదికగా తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి డిమాండ్ చేసింది. పదో షెడ్యూల్‌లోని సంస్థల విభజనకు సుప్రీంకోర్టు తీర్పే శిరోధార్యమని పేర్కొంది. పదో షెడ్యూల్‌లోని సంస్థలను యథాతథంగా కేంద్రప్రభుత్వం తన సొంత ఖర్చులతో ఏపీలో నిర్మించి ఇచ్చినట్లయితే తెలంగాణలోని సంస్థలపై హక్కును కోరబోమని స్పష్టం చేసింది. విభజన చట్టంలో ఇప్పటికీ అపరిష్కరితంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కేంద్రానికి పదిపేజీల నోట్ పంపింది.

షెడ్యూల్-9 సంస్థలు

- విభజన చట్టంలోని షెడ్యూల్ 9 కింద 89 సంస్థలను పేర్కొన్నారు. వీటి విభజనకు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి షీలాబిడే నేతృత్వంలో నిపుణుల కమిటీ ఏర్పాటైంది. ఇప్పటివరకు 59 సంస్థల విభజనపై ఈ కమిటీ సిఫార్సులు చేసింది. కేవలం ఆస్తులు, అప్పుల విభజనకే పరిమితమై, ఉద్యోగుల విభజనకు సంబంధించి ఎలాంటి సిఫార్సులు చేయలేదు. అందువల్ల కొత్త సిఫార్సులు చేయాలని కోరాం.
- ప్రధాన కేంద్రం (హెడ్‌క్వార్టర్) అన్న పదానికి నిర్వచనం చెప్పాలి. దాని ప్రాతిపదికనే అంతర్రాష్ట్ర కార్పొరేషన్‌లకు సంబంధించిన హెడ్‌క్వార్టర్ ఆస్తులను పంపిణీ చేయాల్సి ఉంది.
- ఉద్యోగుల విభజనపై ఏకాభిప్రాయం కుదరలేదు. జనాభా ప్రాతిపదికన విభజించాలన్నది ఆంధ్రప్రదేశ్ అభిప్రాయం అయితే, తెలంగాణ స్థానికత ఆధారంగా చేయాలని కోరుతోంది.
- ఉద్యోగుల విభజనకు 'స్థానికత' సూత్రం రాజ్యాంగబద్ధంగా లేదు. షెడ్యూల్-9లో పేర్కొన్న సంస్థలన్నీ వాణిజ్య, పారిశ్రామిక సంస్థలే కాబట్టి ఆర్థికంగా నిలదొక్కుకోవడం వాటికి తప్పనిసరి. స్థానికత ఆధారంగా అందులో పనిచేస్తున్న ఉద్యోగులను పంపిణీచేస్తే వారి జీతభత్యాల భారాన్ని మోసే శక్తి ఆంధ్రప్రదేశ్‌కు లేదు. ఎన్నో అంశాలకు జనాభాను ప్రాతిపదికగా తీసుకున్నందున ఉద్యోగుల పంపిణీకీ దాన్నే పరిగణనలోకి తీసుకోవాలి.

షెడ్యూల్-10 సంస్థలు

- షెడ్యూల్-10లో సంస్థల జాబితా శాస్త్రీయంగా జరగలేదు. ఇందులో పేర్కొన్న 143 సంస్థల్లో 123 హైదరాబాద్ చుట్టుపక్కలే ఉన్నాయి. వీటి విభజనపై స్పష్టమైన నిబంధన లేదు.
- ఈ షెడ్యూల్‌లో పేర్కొన్న సంస్థలను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా తన ఖర్చులతో ఆంధ్రప్రదేశ్‌లో పునః నిర్మించేట్లయితే వీటిపై హక్కులను వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నాం.
- పదో షెడ్యూల్ సంస్థల ఆస్తులన్నింటినీ రెండు రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాలని, ఒకవేళ దానికి ఇరు రాష్ట్రాలు అంగీకరించకపోతే కేంద్రమే ఒక కమిటీ వేసి రెండు నెలల్లోపు ఒక ఒప్పందానికి రావాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ తీర్పు అమలు కోసం చర్చలకు రావాలని తెలంగాణకు విజ్ఞప్తి పంపాం. వారి స్పందన కోసం ఎదురుచూస్తున్నాం.

మరికొన్ని అంశాలు

- వాణిజ్యపన్నులకు సంబంధించిన సెక్షన్ 50, 51, 56లు లోపభూయిష్టంగా ఉన్నాయి. చెల్లింపులకు జనాభా, రాబడులకు స్థానికతను ఆధారంగా తీసుకోవాలని నిబంధన విధించడంవల్ల ఆంధ్రప్రదేశ్ రూ.3,820 కోట్లు నష్టపోవాల్సి వస్తోంది.
- ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థ వద్ద దాదాపు రూ.950 కోట్ల నిధులున్నాయి. అదంతా ఆంధ్రప్రదేశ్ నుంచే వచ్చింది కాబట్టి దీనిని జనాభా ప్రాతిపదికన కాకుండా భూభాగం ప్రాతిపదికన పంచాలి.
- సెక్షన్ 8 అమలుకు చర్యలు తీసుకోవాలి.
- విభజన చట్టంలోని సెక్షన్ 48 ప్రకారం ఆంధ్రప్రదేశ్ వెలుపల ఉన్న ఆస్తులను జనాభా ప్రాతిపదికన పంపిణీ చేయాల్సి ఉంది. అయితే తెలంగాణ సహాయ నిరాకరణ వల్ల ఢిల్లీలోని ఏపీభవన్ ఆస్తుల విభజన ఇప్పటివరకూ సాధ్యం కాలేదు.

షెడ్యూలు-10లోని సంస్థలపై హైకోర్టు సూచనలు

- షెడ్యూల్-10 లోని సంస్థల సేవల వినియోగంపై అభిప్రాయాలను పంపాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని కోరింది. నిర్ణయాలు తీసుకొనే ముందు విభజన చట్టంలోని అన్ని నిబంధనలను దృష్టిలో పెట్టుకోవాలని తెలుగు, అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయాల సేవల వినియోగం కేసుల సందర్భంగా హైకోర్టు పేర్కొన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తుచేసింది.

❖



వైద్యం ఉచితం

పేదల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం

పేదల ఆరోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా సంపూర్ణ ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధన కోసం కృషి చేస్తున్నట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. పేదలకు ఎన్టీఆర్ ఆరోగ్యసేవ కింద 250కు పైగా రోగాలకు ఉచిత చికిత్సను అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులన్నింటిలోనూ వంద శాతం వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలను ఉచితంగా అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా ప్రజలకు కొత్తగా నాలుగు ఉచిత వైద్య సేవలను వైద్యారోగ్యశాఖ అందుబాటులోకి తెచ్చింది. వీటిని ముఖ్యమంత్రి విజయవాడలోని ఎన్ఏసీ కళ్యాణమండపంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. తానెప్పుడూ జన్మదిన వేడుకల్లో పాల్గొననని, కానీ పేదలకు మెరుగైన వైద్య సేవలందించే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన కార్యక్రమం కావడంతో అంగీకరించానన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల ప్రక్షాళనకు నడుం బిగించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి ఏరియా ఆసుపత్రిలోనూ సీటీ స్కాన్‌ను అందుబాటులోనికి తెస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. 35ఏళ్లు దాటిన మహిళలందరికీ వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. డయాలసిస్‌ను ఉచితంగా అందిస్తామని తెలిపారు.

ఏడురోజులకు ఏడు రంగుల దుప్పట్లు

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వారంలో ఏడు రోజులకు ఏడు రంగుల దుప్పట్లను మార్చేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా విజన్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి గర్భిణికీ అల్ట్రాసౌండ్ స్కానింగ్‌ను ఉచితంగా చేసే కార్యక్రమాన్ని వచ్చే నెలలో ప్రారంభిస్తామని వెల్లడించారు. అనంతరం రాష్ట్రంలోని 21 వైద్య కళాశాలల్లో ఉత్తమ విద్యార్థులుగా నిలిచిన 21మందికి ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి ఆధ్వర్యంలో బంగారు పతకాలను ముఖ్యమంత్రి అందించారు.

అందుబాటులోకి వచ్చిన ఉచిత వైద్య సేవలు

చంద్రన్న సంచార చికిత్స: మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు సంచార వైద్య చికిత్సను ప్రారంభించారు. పిరామల్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో 275 మొబైల్ మెడికల్ యూనిట్ల(ఎంఎంయూ) వాహనాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని 13వేల గ్రామాలలో ఈ సంచార వైద్య వాహనాలు సేవలందించనున్నాయి. వీటిలో పనిచేసేందుకు మెడికల్ ఆఫీసర్, ఫార్మాసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, 300 మంది వైద్యులు, 900 మంది పారామెడికల్ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. గర్భిణులకు, చిన్నారులకు, సాధారణ వ్యాధులకు, తీవ్రమైన అంటువ్యాధులకు, దంత, కంటి, ఈఎన్‌టీ సహా పలు వైద్య పరీక్షలను నిర్వహించి చికిత్స అందిస్తారు. వ్యాధి నిరోధక టీకాలనూ వేస్తారు. ట్యాబ్, ల్యాప్‌టాప్‌లలో ప్రతి లబ్ధిదారునికి అందించే వైద్య సేవలను నమోదు చేస్తారు. ఈ ఎలక్ట్రానిక్ మెడికల్ రికార్డులను కేంద్రీయ సర్వర్‌లో భద్రపరుస్తారు.

రోటా వైరస్ వ్యాక్సిన్(ఆర్‌వీవీ): ఏడాదిలోపు చిన్నారులకు ఈ వ్యాక్సిన్‌ను వేయడం ద్వారా రోటా వైరస్ విరేచనాలను అరికట్టొచ్చు. పుట్టిన శిశువుకు 6, 10, 14 వారాల్లో ఈ వ్యాక్సిన్‌ను వేయించాలి. ఈ వ్యాక్సిన్‌ను ప్రభుత్వం ఉచితంగా అందుబాటులోకి తెచ్చింది.

సీటీ స్కాన్: ఎన్టీఆర్ వైద్య పరీక్షలలో భాగంగా సీటీ స్కాన్ యూనిట్లను ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రారంభించారు. రాష్ట్రంలోని టెక్కలి, చీరాల, ప్రొద్దుటూరు, గూడూరుల్లో ప్రయోగాత్మక ప్రాజెక్టులుగా సీటీ స్కాన్ సేవలు ప్రారంభమయ్యాయి. టెక్కలి ఆసుపత్రిలోని యూనిట్‌ను విజయవాడ నుంచి ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు.

ఇంజక్షన్ ద్వారా పోలియో వ్యాక్సిన్(ఐపీవీ): ఏడాదిలోపు చిన్నారులకు ఇంజక్షన్ ద్వారా పోలియో వ్యాక్సిన్‌ను వేసే కార్యక్రమాన్ని సైతం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి కామినేని శ్రీనివాస్ ప్రారంభించారు. పిల్లలకు 6, 14 వారాలలో 0.1మి.లీ. ఇంజక్షన్ ద్వారా ఈ వ్యాక్సిన్‌ను అందిస్తారు. పోలియో నుంచి రెట్టింపు రక్షణను ఇది కల్పిస్తుంది.

❖

వేధింపులు లేని పన్నుల వసూళ్ల విధానం



- ఆదాయ సముపార్జిత శాఖల సమీక్షా సమావేశంలో సీయం చంద్రబాబు
- 2015-16లో పన్నుల ఆదాయం రూ. 39,854 కోట్లు
- 2016-17లో పన్ను వసూళ్ల లక్ష్యం రూ.52,618 కోట్లు

పన్నుల వసూళ్లు, లక్ష్యాల సాధనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆధునిక సాంకేతిక పోకడలతో దూసుకుపోవాలని, కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదిత జీఎస్‌టీ విధానం అమలులోకి వచ్చేలోపే మేలైన పద్ధతుల్ని అమలుచేసి ఆదర్శంగా నిలవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారులను కోరారు. రాష్ట్రంలో వర్తక, వ్యాపారాలు చేస్తున్న 700 కంపెనీలు, లక్షా 60 వేలమంది ట్రేడర్లకు ఎటువంటి వేధింపులు లేని, ఏ స్థాయిలోనూ ఆదాయం నష్టపోని ఆధునిక సాంకేతిక విధానాలను ప్రవేశపెట్టాలని ఆయన సూచించారు. ఆదాయ సముపార్జిత ప్రభుత్వ శాఖల పనితీరు, ఫలితాలపై ముఖ్యమంత్రి సంబంధిత మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం జరిపారు.

ఎవరు ఏ స్థాయిలో తప్పుచేసినా శిక్షార్హులవుతారనే విషయంపై రాష్ట్రంలో వ్యాపారం చేసే ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని, తప్పుడు పద్ధతులు అవలంబించడానికి ఈ రాష్ట్రంలో వీలు పడదనే సందేశం అందరికీ చేరాలని ముఖ్యమంత్రి చెప్పారు. అధికారులు చిన్నచిన్న వ్యాపారులను వేధిస్తున్నారనే అపప్రథ తొలగిపోయేలా అన్ని స్థాయిలలో పారదర్శక విధానాలను అమలుచేయాలని అన్నారు.

'ఈదేశంలో అన్ని ప్రశ్నలకు ఒకటే సమాధానం-సాంకేతికతే'నంటూ, ఇ-వే బిల్స్, టాక్స్ అనలిటిక్స్, చెక్‌పోస్టుల ఆధునికీకరణ, యాప్స్ వినియోగం విస్తృతం చేయడం వంటి సాంకేతిక పద్ధతులతో అవినీతికి చోటివ్వని పన్నుల విధానం అమలుచేయాలని ముఖ్యమంత్రి అధికారులను సూచించారు. అమ్మకందారు ఇన్వాయిస్ అప్‌లోడ్ చేయకపోతే ముందు షోకాజ్ నోటీసులు ఇచ్చి, అప్పటికీ పద్ధతి మార్చుకోకపోతే పెనాల్టీ విధించాలని చెప్పారు. చెక్‌పోస్టుల దగ్గర ఏ వాహనం కూడా రికార్డు అవ్వకుండా ముందుకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బోగస్ ఇన్వాయిస్, బోగస్ ట్రాన్సాక్షన్లను నియంత్రించే విధానాలను అమలుచేయాలని కోరారు.

ఏపీఆర్‌డీసీకి చెక్‌పోస్టు ఆధునికరణ బాధ్యతలు అప్పగించినట్టు అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అవినీతి, లీకేజీలు, దౌర్జన్య పద్ధతులు, సిబ్బంది ఉదాశీనత వంటి వ్యవహారాలను పూర్తిగా నియంత్రించేందుకు గట్టి ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. అందుకు వీలుగా సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టి అమలుచేస్తుండటంతో చెక్ పోస్టుల వసూళ్లు రూ. 8.72 కోట్లనుంచి రూ. 46కోట్లకు పెరిగిందని వివరించారు. మాన్యువల్ బిల్స్ క్రమంగా తగ్గించి, ఆన్‌లైన్ వే బిల్లులను పూర్తిస్థాయిలో అమలుచేస్తామని అధికారులు చెప్పారు. సంబంధిత పత్రాలు లేకుండా సరుకు రవాణా జరపడానికి వీల్లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. అక్రమ పద్ధతులకు పాల్పడుతున్న 10 వేలమంది వర్తకుల లైసెన్సులు రద్దుచేశామని అన్నారు. ఆండ్రాయిడ్ యాప్స్ ద్వారా అక్రమ పద్ధతులకు చెక్ చెబుతున్నామని, ఛత్తీస్‌గఢ్‌లో అమలుచేస్తున్న సాస్ విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టి మంచి ఫలితాలు రాబట్టామని తెలిపారు.

2015-16లో రాష్ట్రంలో పన్ను వసూళ్ల లక్ష్యం రూ. 44,423 కోట్లు కాగా, సమకూరిన ఆదాయం రూ. 39,854 కోట్లుగా వుంది. 2016-17నాటికి పన్ను వసూళ్ల లక్ష్యం రూ. 52,618 కోట్లుగా నిర్దేశించారు.

పన్నేతర ఆదాయ లక్ష్యం రూ. 5,341కోట్లు కాగా, అందులో 84శాతం అంటే రూ. 4,499 కోట్లు ఆదాయం సముపార్జించారు. 2016-17నాటికి పన్నేతర ఆదాయ లక్ష్యాన్ని రూ. 5495 కోట్లుగా నిర్ణయించారు. అంటే, 2015-16లో మొత్తం కలిపి రూ. 44,353 కోట్ల ఆదాయం సమకూరగా, 2016-17 ఆర్థిక సంవత్సరానికి గాను మొత్తం వసూళ్ల లక్ష్యం రూ. 53,113 కోట్లుగా పేర్కొన్నారు.

2015-16లో సేల్స్ ట్యాక్స్ వసూళ్లు రూ. 29,096 కోట్లు కాగా, ప్రొఫెషన్ ట్యాక్స్ రూ. 249 కోట్లు, ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్ రూ. 76 కోట్లు, లగ్జరీ ట్యాక్స్, బెట్టింగ్ తదితరాలు కలిపి రూ. 45 కోట్లు చొప్పున మొత్తం కమర్షియల్ ట్యాక్స్ రూపంలో రూ. 29,466 కోట్ల ఆదాయం సమకూరింది. 2016-17 ఆర్థిక సంవత్సరానికి సేల్స్ ట్యాక్స్ రూ. రూ. 37,435 కోట్లు, ప్రొఫెషన్ ట్యాక్స్ రూ. 344 కోట్లు, ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్ రూ. 55 కోట్లు, లగ్జరీ, బెట్టింగ్ ట్యాక్స్ రూ. 71 కోట్లు కలిపి మొత్తం కమర్షియల్ ట్యాక్స్ వసూళ్ల లక్ష్యం రూ. 37,905 కోట్లుగా నిర్దేశించారు.

2015-16లో రాష్ట్ర ఎక్సైజ్ ట్యాక్స్ రూ. 4,382 కోట్లు, మోటార్ వెహికిల్స్ ట్యాక్స్ రూ. 1,986 కోట్లు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ రూ. 3,584 కోట్లు, ల్యాండ్ రెవిన్యూ రూ. 52 కోట్లు, వ్యవసాయేతర చరాస్థుల పన్ను ఆదాయం రూ. 196 కోట్లుగా వుంది. 2016-17లో నిర్దేశిత లక్ష్యం రాష్ట్ర ఎక్సైజ్ ట్యాక్స్ రూపంలో రూ. 5,756 కోట్లు వుండగా, మోటార్ వెహికిల్స్ ట్యాక్స్ రూపంలో రూ. 2,712 కోట్లు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ రూ. 5,180 కోట్లు, లాండ్ రెవిన్యూ నుంచి రూ. 831కోట్లు, వ్యవసాయేతర చరాస్థుల పన్ను ఆదాయం రూ. 200కోట్లు, ఇతరత్రా రూ. 234కోట్లు చొప్పున వుంది.

❖

రాజధాని అమరావతికి పుష్కర శోభ



ఆగస్టులో నిర్వహించే కృష్ణ పుష్కరాలతో రాజధాని అమరావతి ప్రాంతానికి సరికొత్త సొబగులు సంతరించుకోనున్నాయి. ముఖ్యంగా విజయవాడ, గుంటూరు నగరాల రూపురేఖలు మారిపోనున్నాయి. గోదావరి పుష్కరాల సమయంలో రాజమండ్రి సుందర పట్టణంగా ఆవిష్కృతమైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన నాటి నుంచి పరిపాలనలో వేగం, సంస్కృతీసంప్రదాయాలకు పెద్దపీట వేయడం తెలిసిందే. కష్టపడితే 2029 నాటికి దేశంలో ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటిది అవుతుందన్నది ఆయన ఆకాంక్ష. రానున్న ఆగస్టులో కృష్ణపుష్కరాల సమయానికే అమరావతిలో చేకూరుస్తున్న సదుపాయాలూ, వినియోగిస్తున్న సాంకేతికత, దేశవిదేశీ పరిజ్ఞానం, కాలువల సుందరీకరణ, శాశ్వత కట్టడాలు, పునరుద్ధరణ పనులు, అందంగా తీర్చిదిద్దనున్న పార్కులు ఒకటేమిటి వేటికవే వింతలు, విశేషాలతో నభూతోనభవిష్యతి అన్నట్లు ఉండనున్నాయి.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృష్ణపుష్కరాలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రానున్న రోజుల్లో కృష్ణ పుష్కారాలకు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులు, యాత్రీకులను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక సౌకర్యాల కల్పనపై ఆయన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం చేపట్టిన పనులు, వాటి పురోగతిపై వివిధ శాఖల అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వాటిలో ప్రధానమైనవి ...

- పీడబ్లుడీ గ్రౌండ్ ప్రాంతంలో రైతు బజార్, ఇరిగేషన్ భవనాల్ని వెంటనే తరలించి ఆ ప్రాంతాన్ని సిటీ స్క్వేర్ పేరుతో అభివృద్ధి చేయాలి.
- ప్రకాశం బ్యారేజ్‌ను వేల రంగుల అత్యాధునిక ఫ్లడ్ లైట్ల కాంతులతో నింపే పనులను క్రాంప్టన్ కంపెనికి అప్పగించారు. ఈ తరహా లైటింగ్ ఏర్పాటు దేశంలో ఇదే ప్రథమం కానుంది.
- చైనీస్ మేడ్ ఎల్ఈడీ వెలుగులతో అప్ స్ట్రీమ్, డౌన్ స్ట్రీమ్ ప్రాంతాలు మొత్తం వేలాది రంగుల కాంబినేషన్లతో వర్ణ శోభితంగా మారుస్తున్నారు.
- విజయవాడలో తొలిసారి కవర్ కండక్టర్ ఇంపోర్టెడ్ కేబుల్ వేస్తున్నారు.
- బందరు రోడ్డు మొత్తాన్ని రూ.50 నుంచి రూ.60 కోట్ల వ్యయం కాగల అండర్ గ్రౌండ్ కేబులింగ్ చేయనున్నారు.
- గుడి కింద వున్న అర్జున్ వీధిని వెడల్పు చేస్తారు.
- కృష్ణా-గోదావరి నదుల పవిత్ర సంగమ ప్రాంతానికి యాత్రికుల తాకిడి ఎక్కువగా వుండే దృష్ట్యా బాగా దృష్టి పెట్టాలి.
- కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని అన్ని దేవాలయాల జీర్ణోద్ధరణ పనులు పూర్తి చేయాలి.
- కృష్ణా పుష్కరాలు రాజధాని అమరావతి ప్రాంతంలో జరుగుతున్న దృష్ట్యా ఇప్పుడు చేస్తున్న పనులు శాశ్వత ప్రాతిపదికపై వుండేలా చూడాలి.
- విజయవాడ నగరాలతో పాటు కర్నూలు జిల్లాలోని నదీ పరివాహక ప్రాంతాల్లో సుందరీకరణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి.
- విజయవాడ నగరంలోని కాలువలకు ఆనుకుని వున్న ప్రాంతాల్ని సుందరీకరించాలి. సాయంత్రం వేళల్లో ఆహ్లాదభరితంగా వుండేలా వినోదభరితంగా తీర్చిదిద్దాలి.
- ఫుడ్ కోర్టులు, చిల్డ్రన్ పార్కుల ఏర్పాటుతో కాలువల పరివాహక ప్రాంతాల్ని బ్యూటిఫికేషన్ చేయాలి.
- దుర్గగుడి కొండమీద పాత నిర్మాణాలన్నీ దాదాపు తొలగించి ఆ ప్రాంతాన్ని సువిశాలంగా తీర్చిదిద్దుతున్నారు.
- 3, 4 కట్టడాలు మినహా మిగిలినవన్నీ తొలగిస్తున్నారు. టెంపుల్ ఆఫీసు, అన్నదాన సత్రం సహా కిందకు తరలిస్తున్నారు.
- పుష్కరాలకు విజయవాడలోని రాయనపాడు, గుణదల, కృష్ణా కెనాల్ రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నారు.
- కర్నూలు జిల్లాలో మొత్తం 7 పుష్కర ఘాట్లను నిర్మిస్తున్నారు.

❖

ఏపీ టూరిజం బ్రాండ్ అంబాసిడర్లుగా అజయ్ దేవ్‌గణ్, కాజోల్



- వర్చువల్ స్టూడియో నిర్మాణానికి సంసిద్ధత
- అమరావతిలో మీడియా సిటీ నిర్మాణానికి ప్రతిపాదనలు

ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగ ప్రచారకర్తలుగా ప్రముఖ బాలీవుడ్ నటులు అజయ్ దేవగణ్, కాజోల్ దంపతులు వ్యవహరించనున్నారు. విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో భేటీ అయిన అజయ్ దేవగణ్ ప్రపంచప్రమాణాలతో నిర్మాణమవుతున్న అమరావతి నగరం, ఏపీలోని ఆకర్షణీయ పర్యాటక ప్రదేశాల పట్ల ఆసక్తి చూపించారు. అమరావతికి, ఏపీ పర్యాటకరంగానికి తన జీవిత భాగస్వామి, ప్రముఖ నటి కాజోల్‌తో కలిసి ప్రచారకర్తలుగా పనిచేస్తామని ప్రతిపాదించగానే, ముఖ్యమంత్రి అందుకు సంతోషంగా అంగీకరించారు. ఎన్నో అందమైన ప్రదేశాలకు, వనరులకు పెట్టింది పేరుగా వున్న ఆంధ్రప్రదేశ్ పర్యాటకరంగం అజయ్ దేవ్‌గణ్-కాజోల్ ప్రచార నిర్వహణతో శోభిల్లగలదన్న ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వ్యక్తంచేశారు. నవ్యాంధ్రప్రదేశ్ రాజధానిలో ఎంటర్‌టైన్‌మెంట్, మీడియా సిటీ ప్రాజెక్టును చేపట్టేందుకు అజయ్ దేవగణ్ ఈ సందర్భంగా సంసిద్ధత వ్యక్తం చేశారు. ప్రతిపాదిత సిటీ గురించి తన బృందంతో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌ను విలక్షణమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అజయ్ దేవగణ్‌తో అన్నారు. బాలివుడ్ ప్రముఖులు పలువురు అమరావతి పట్ల కనబరుస్తున్న ఆసక్తి పట్ల సంతోషాన్ని వెలిబుచ్చారు. దుబాయ్, సింగపూర్, మలేషియా వంటి కొన్ని అభివృద్ధి చెందిన దేశాలు నాయకత్వ పటిమతో ఎదిగాయని, మన దేశంలో దృఢమైన నాయకత్వంతో పాటు అపరిమితమైన ప్రతిభా సామర్థ్యం అదనపు బలమని అన్నారు. అమరావతి ప్రతిపాదిత నవ నగరాలలో ఎంటర్‌టైన్‌మెంట్-మీడియా సిటీ కూడా ఒకటని, గ్లోబల్ సిటీగా, ఇన్నోవేటివ్ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ముందుకు వచ్చేవారికి ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. లాజిస్టిక్ హబ్‌గా, తూర్పుతీర ముఖద్వారంగా మారనున్న ఏపీ రానున్న కాలంలో పర్యాటక, వినోదరంగానికి కేంద్ర స్థావరంగా మారనున్నదని అన్నారు. అందుకోసం వరల్డ్ క్లాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, టెక్నాలజీని విస్తృతంగా వినియోగించుకుంటామని చెప్పారు.

భారతదేశంలో భారీ ప్రాజెక్టులు ఏవి తలపెట్టినా అభివృద్ధి నిరోధక శక్తులు అడ్డుపడతాయని, అమరావతి నగరం కోసం రైతులు భూ సమీకరణకు ముందుకొచ్చి స్వార్థ రాజకీయాలను సమర్థంగా తిప్పికొట్టడం ద్వారా ఒక కొత్త శక్తిని, ఉత్సాహాన్ని అందించారని అన్నారు. రైతుల త్యాగనిరతిని అజయ్ దేవ్‌గణ్ కొనియాడారు. దూరదృష్టి వున్న సమర్థ నాయకుడు దొరకడం ఏపీ ప్రజల అదృష్టమని ప్రశంసించారు. దుబాయ్ తరహాలో వర్చువల్ టెక్నాలజీతో కూడిన స్టూడియో నిర్మాణాన్ని ఏపీలో చేపట్టబోతున్నట్టు ఈ సందర్భంగా అజయ్ దేవ్‌గణ్ ప్రకటించారు.

సీఆర్‌డీఏ మ్యాపింగ్‌లో లైడార్ టెక్నాలజీ

ఇలావుంటే, ఏపీలో లైడార్ టెక్నాలజీని పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టడానికి ముఖ్యమంత్రి ఈ సమావేశంలో సంసిద్ధత వ్యక్తంచేశారు. ఈ టెక్నాలజీని రాష్ట్రంలో ప్రవేశపెట్టడానికి సర్వే ఆఫ్ ఇండియా తరుపున ముందుకొచ్చిన సర్వేయర్ జనరల్ ఆఫ్ ఇండియా డాక్టర్ స్వర్ణ సుబ్బారావును సీయం అభినందించారు. స్మార్ట్ సిటీలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణ పనులను పర్యవేక్షించడానికి ఈ తరహా సాంకేతికత విస్తృతంగా ఉపయోగపడుతుందని డాక్టర్ స్వర్ణ సుబ్బారావు వివరించారు.

సీఆర్‌డీఏ ఏరియా మ్యాపింగ్ లోనూ, రహదారి నిర్మాణాల ప్రణాళికలోనూ ఈ లైడార్ టెక్నాలజీ ఉపయోగం అనితర సాధ్యంగా వుంటుందని చెప్పారు. నిపుణుల బృందం ఈ టెక్నాలజీని పరిచయం చేయడానికి వీలుగా ఒకటి, రెండు రోజుల్లో సీఆర్‌డీఏ ప్రాంతంలో పర్యటిస్తుందని తెలిపారు.

పొరుగు సేవల వేతనాల పెంపు

ఒక్కొక్కరికీ రూ.2500 చొప్పున పెంపునకు మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం

1003 మంది ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణకు నిర్ణయం

– ఆర్థిక మంత్రి యనమల

ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రభుత్వ విభాగాల్లో పొరుగు సేవల ప్రాతిపదికన పనిచేస్తున్న 35 వేల మంది ఉద్యోగులకు ఒక్కొక్కరికీ రూ. 2500 చొప్పున వేతనం పెంచాలని కోరుతూ మంత్రివర్గానికి సిఫార్సు చేయాలని ఏపీ మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. అలాగే మొత్తం 20,506 మంది ఒప్పంద ఉద్యోగులకుగాను 1003 మందిని క్రమబద్ధీకరించాలని మంత్రివర్గానికి సిఫార్సు చేయనుంది. విజయవాడలోని ప్రభుత్వ అతిథిగృహంలో ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు గంటా శ్రీనివాసరావు, కామినేని శ్రీనివాస్, పల్లె రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పొరుగు సేవల ఉద్యోగులు మొత్తం 60 వేల మంది ఉంటారని గతంలో లెక్కించామని, అయితే అంగన్‌వాడీ కార్యకర్తలు, హోంగార్డులు తదితరులకు వేతనాలు పెంచిన నేపథ్యంలో వీరి సంఖ్య 35 వేలకు తగ్గిందని అన్నారు. ప్రస్తుతమున్న 35 వేల మంది వారు చేస్తున్న ఉద్యోగాలనుబట్టి తొమ్మిది విభాగాల్లో ఉండగా, మూడు విభాగాల కింద వర్గీకరించామని వివరించారు.

మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదం తెలిపితే రాష్ట్ర బడ్జెట్‌పై ఏటా రూ. 90 కోట్ల మేర అదనపు భారం పడుతుందని అన్నారు. ప్రస్తుతం పొరుగు సేవల ఉద్యోగులకు వేతనాల కింద ఏటా రూ. 378 కోట్లు వెచ్చిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినప్పటికీ వారిని ఆదుకోవాలనే ఉద్దేశంతో ఈ పెంపునకు సిఫార్సు చేస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్, మే పెరిగిన వేతనంతో పాటు జూన్ నెల నుంచి వేతనాలు చెల్లిస్తామని చెప్పారు. ఏజెన్సీల ద్వారా నియమితులవుతున్న సిబ్బంది కేవలం ఐదు శాతం మాత్రమే ఏజెన్సీకి చెల్లించాలని, అంతకుమించి చెల్లించాల్సిన అవసరం లేదని వివరించారు. విభాగాల వారీగా ప్రస్తుతం చెల్లిస్తున్న, పెరిగిన వేతనాల వివరాలను వెల్లడించారు.

ఒప్పంద ఉద్యోగులకు ఇలా... రాష్ట్రవ్యాప్తంగా 20,506 మంది ఒప్పంద ఉద్యోగులుంటే వారిలో 1003 మందిని మాత్రమే క్రమబద్ధీకరించేందుకు అర్హులుగా గుర్తించినట్లు యనమల తెలిపారు. ప్రధానంగా 1994 కాంట్రాక్టు కార్మికుల చట్టం, సుప్రీంకోర్టు తీర్పులకు లోబడి నియమితులై ఉన్నవారిని క్రమబద్ధీకరించేందుకు సిఫార్సు చేశామన్నారు. మిగతావారివి కూడా పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. క్రమబద్ధీకరించిన ఉద్యోగులకు సంబంధించి సూపర్ న్యూమరరీ పోస్టులు సృష్టిస్తామని వెల్లడించారు. వారి పదవీ విరమణ తర్వాత ఆ పోస్టులు రద్దవుతాయన్నారు.

❖

తిరుపతి ఐఐడీటీలో రొబొటిక్స్ అండ్ ఎనలిటిక్స్ విభాగం

ముఖ్యమంత్రి చంద్రబాబుకు టెక్‌మహీంద్ర సీఈఓ గుర్నానీ హామీ

విశాఖ 'టెక్ మహీంద్ర' లో మరో వేయి ఉద్యోగాలు



ఆంధ్రప్రదేశ్‌లో ఐటి రంగ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని టెక్ మహీంద్ర సీఈఓ సీపీ గుర్నాని హామీ ఇచ్చారు. విజయవాడలో ఆయన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో భేటీ అయ్యారు. తిరుపతిలో నెలకొల్పనున్న ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజిటల్ టెక్నాలజీస్ (ఐఐడిటి) లో 'సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఇన్ రొబొటిక్స్ అండ్ ఎనలిటిక్స్' విభాగం ఏర్పాటు చేయటానికి గుర్నానీ అంగీకరించారు. అలాగే విశాఖ టెక్ మహీంద్ర ఫెసిలిటీ సెంటర్‌లో మరో వేయి మందికి ఉద్యోగావకాశాలను కల్పించటానికి ఆయన ఆమోదం తెలిపారు.

హైదరాబాద్‌లో స్వల్పకాలంలోనే హైటెక్ సిటీ నిర్మించి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాన్ని అభివృద్ధిచేశారని చంద్రబాబును గుర్నానీ ప్రశంసించారు. క్షణం తీరికలేకుండా పనిచేయటంలో తాను ఆయన్ని ఆదర్శంగా తీసుకుంటానని, ఒక లక్ష్యాన్ని సాధించాలని అనుకున్నారంటే చంద్రబాబు అది పూర్తయ్యేదాకా విశ్రమించరని అందుకే హైటెక్ సిటీ లాంటి అద్భుతాన్ని ఆవిష్కరించగలిగారని కొనియాడారు. నవ్యాంధ్రప్రదేశ్‌లో ఐటీరంగ అభివృద్ధికి తాము ముఖ్యమంత్రికి పూర్తి స్థాయిలో సహకరిస్తామన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ..రాష్ట్రంలో ఐటి అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలను వివరించారు. అభివృద్ధి కార్యక్రమాలు సామాన్యుణ్ణి చేరాలంటే సాంకేతిక పరిజ్ఞానం ఎంతో ఉపయోగపడుతుందని, అందుకు తగ్గ ఆలోచనలతో ముందుకు వచ్చి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని టెక్ మహీంద్ర సీఈఓకు చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. గుర్నానీ స్పందిస్తూ..'మీ దార్శనికత నాకు తెలుసు. ఐటీ రంగ అభివృద్ధిలో మీ సత్తా నాకు కొత్త కాదు. నవ్యతను ఆకాంక్షించే మీరు హైదరాబాద్‌లో ఐటీని స్వల్పకాలంలో అభివృద్ధి చేసిన విషయాన్ని మరచిపోలేదు. నవ్యాంధ్రప్రదేశ్‌లో కూడా ఐటీని మీరు అభివృద్ధి చేస్తారన్న నమ్మకం నాకు ఉంది. మీకు మా సహకారం ఉంటుంది', అని చెప్పారు. ముఖ్యమంత్రి కోర్ టీమ్ సలహాదారులలో ఒకరుగా ఉండటానికి, సేవలు అందించటానికి టెక్ మహీంద్ర సీఈఓ అంగీకరించారు. తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్నానీని సత్కరించారు. సమావేశంలో రాష్ట్రప్రభుత్వ ఐటి సలహాదారు జేఏ చౌదరి, టెక్ మహీంద్ర ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఎ.ఎస్ మూర్తి పాల్గొన్నారు.

❖

కాపులకు 'చంద్ర' మహర్దశ

రిజర్వేషన్లు కల్పించడం ద్వారా ఆర్థికంగా వెనకబడిన కాపు సామాజికవర్గానికి (కాపు, బలిజ, తెలగ, ఒంటరి) స్వావలంబన కల్పించాలని అధికారంలోకి రాక ముందే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పించారు. కాపు సామాజికవర్గాన్ని బీసీల్లో చేరుస్తామన్న తన మాటను నిలబెట్టుకునేందుకు కర్నాటక హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఎంఎల్ మంజునాథ నేతృత్వంలో కాపు కమిషన్‌ను ఏర్పాటు చేశారు. కాపులను చట్టబద్ధంగా బీసీల్లో చేర్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తోంది. గతేడాది డిసెంబర్ 30న రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం 9 నెలల్లోగా జస్టిస్ మంజునాథ కమిషన్ నివేదిక అందిస్తుంది. నివేదిక అందడమే తరువాయి కాపులకు బీసీ రిజర్వేషన్ కల్పించే ప్రక్రియ మొదలుకానుంది.

కాపుల్ని బీసీ జాబితాలో చేర్చుతూ తక్షణం జీవో ఇవ్వాలని కొంతమంది డిమాండ్ లేవదీశారు. ప్రభుత్వంపై చాలా ఒత్తిళ్లు తెచ్చారు. కేవలం జీవో ఇవ్వడం వల్ల ప్రయోజనం లేదు. కమిషన్ వేయకుండా, చట్ట సవరణ చేయకుండా కాపులను బీసీల్లో చేరుస్తూ జీవో తీసుకొచ్చినా శాశ్వత పరిష్కారం లభించదు. రిజర్వేషన్ అంశం కోర్టు కేసుల్లో చిక్కుకుపోతుంది. అందుకే చట్టబద్ధంగా కాపులను బీసీల్లో చేర్చాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. మంజునాథ కమిషన్ నివేదిక కోసం ఎదురుచూస్తోంది.

బీసీ జాబితాలో చేర్చే వరకు కాలయాపన కాకుండా కాపుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. వారు ఆర్థికంగా, వృత్తి, విద్య, ఉద్యోగాలపరంగా ఎదిగేందుకు చర్యలు తీసుకుంది. ఇందులో ప్రధానమైనది 'ఆంధ్రప్రదేశ్ స్టేట్ కాపు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీకేడబ్ల్యుడీసీఎల్) ఏర్పాటు. 2015, సెప్టెంబర్ 2న ప్రభుత్వం 'కాపు కార్పొరేషన్' ఏర్పాటు చేసింది. 'కాపు కార్పొరేషన్' నెలకొల్పడాన్ని కాపుల జీవితాల్లోనే మేలిమలుపుగా చెప్పొచ్చు. కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా కాపుల జీవన ప్రమాణంలో సమున్నత మార్పునకు చంద్రబాబు శ్రీకారం చుట్టినట్టయ్యింది. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో కాపులకు ఏ ప్రభుత్వం చేయని ఉపకారాన్ని చంద్రబాబు చేసి చూపించారు. 'కాపు కార్పొరేషన్'కు అదే సామాజికవర్గానికి చెందిన చలమలశెట్టి రామానుజయను 2015, డిసెంబర్ 18న ఛైర్మన్‌గా, మరో ఏడుగురిని డైరెక్టర్లు, సభ్యులుగా నియమించారు.

కాపు కార్పొరేషన్‌కు రూ.వెయ్యి కోట్లు

2015-16 ఆర్థిక సంవత్సరానికి గాను 'కాపు కార్పొరేషన్'కు రూ.100 కోట్లు కేటాయించిన ప్రభుత్వం, 2016-17 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో ఈ మొత్తాన్ని పది రెట్లు పెంచింది. కాపు కార్పొరేషన్‌కు రూ.1,000 కోట్లు కేటాయించడం ద్వారా చిత్తశుద్ధి చాటుకుంది. రూ.వెయ్యి కోట్లతో కార్పొరేషన్‌కు ఎన్నో కార్యక్రమాలు చేపట్టే అవకాశం కలిగింది. కాపు యువత స్వయం ఉపాధి పొందేలా 'ఏపీకేడబ్ల్యుడీసీఎల్' ఆర్థికసాయాన్ని అందిస్తుంది.

వ్యవసాయరంగంలో ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు, పాడి గేదెలు, ఆవుల కొనుగోలుకు, డెయిరీ యూనిట్ల స్థాపనకు, కోళ్లు, చేపలు, గొర్రెలు, మేకల పెంపకానికి, వ్యాపారానికి కాపు కార్పొరేషన్ రుణాలు అందిస్తుంది. వీటితో పాటు ఆటో, బేకరీ, బ్యాంగిల్ స్టోర్స్, కార్పెంటరీ, సిమెంట్ అండ్ ఐరన్ షాప్, సెల్ ఫోన్ షోరూమ్స్, ఇంటర్నెట్-డీటీపీ సెంటర్లు, కంప్యూటర్ హార్డ్‌వేర్ సెంటర్లు, పండ్లు-పాలు-కూరగాయల అమ్మకం, జనరల్ స్టోర్స్, హ్యాండ్ బోర్‌వెల్, డ్రిల్లింగ్ మిషన్, మెకానిక్ షాప్, రెడీమేడ్ డ్రెస్ షాపు, స్టేషనరీ, టైలరింగ్, టెంట్ హౌస్, వెల్డింగ్ షాప్, జిరాక్స్ మిషన్ సెంటర్ల వంటి ఎన్నో చిన్నతరహా వ్యాపారాలకు రుణాలు ఇస్తుంది.

గ్రామీణ ప్రాంతాల్లో రూ.60 వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ.75 వేలు వార్షికాదాయం కలిగిన 21 నుంచి 50 సంవత్సరాలలోపు వయసున్న కాపు సామాజికవర్గీయులంతా ఈ రుణాలు పొందేందుకు అర్హులు. వీరు నెలకొల్పే యూనిట్‌కు గరిష్టంగా రూ.లక్ష వరకు సబ్సిడీ దక్కనుంది. ఐదుగురు కలిపి రూ.25 లక్షలు లేదా అంతకు మించిన వ్యయంతో యూనిట్ నెలకొల్పితే రూ.10 లక్షల వరకు రాయితీ లభిస్తుంది.

2016, ఏప్రిల్ 4 వరకు ఆర్థికసాయం కోసం కాపు కార్పొరేషన్‌కు 3,57,754 మంది కాపులు దరఖాస్తు చేసుకున్నారు. అత్యధికంగా తూర్పు గోదావరి జిల్లా నుంచి దరఖాస్తులు అందాయి. కాపు కార్పొరేషన్ ద్వారా గత ఆర్థిక సంవత్సరం రూ.96 కోట్లు సాయం అందించాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం ఏప్రిల్ 5, 2016 నాటికి రూ.70.98 కోట్లు విడుదల చేసింది. మరో రూ.74.29 కోట్లను వివిధ బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం అందేలా చూసింది.

కాపులు చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేలా ప్రతి నియోజకవర్గంలో 15 నుంచి 20 ఎకరాల్లో రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికవాడలను నెలకొల్పనుంది. అలాగే వారిని యువ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు తగిన శిక్షణ కూడా ఇవ్వనుంది.

కాపు విద్యార్థులకు ఉపకార వేతనాలు

కాపు విద్యార్థులు చదువులో రాణించేలా ప్రోత్సాహకంగా స్కాలర్‌షిప్పులను ప్రభుత్వం ఇస్తోంది. కుటుంబ వార్షికాదాయం రూ.6 లక్షల లోపు వుండే విద్యార్థులకు సాయం చేయడం ఈ పథకం ఉద్దేశం. పదో తరగతి తర్వాత విద్యను అభ్యసించేవారికి పుస్తకాలు, వసతి తదితర అవసరాల కోసం ఏడాదికి పది వేల రూపాయల ఉపకార వేతనం చెల్లిస్తుంది. డిగ్రీ చదివే విద్యార్థులకు ఏడాదికి రూ.15 వేలు, ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్, పోస్ట్ గ్యాడ్యుయేషన్‌కు రూ.20 వేలు ఇస్తుంది. టెన్త్, ఇంటర్మీడియెట్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కాపు విద్యార్థులకు ఒక్కో జిల్లాలో 10 మంది టాపర్స్ చొప్పున ఒకొక్కరికి రూ.10 వేల నగదు బహుమతి ఇవ్వనుంది.

విదేశీ విద్యకు అవకాశం

విదేశాల్లో చదవాలనుకునే కాపు సామాజిక విద్యార్థులకు సైతం ప్రభుత్వం నుంచి తోడ్పాటు వుంది. ఏడాదికి కుటుంబ ఆదాయం రూ.6 లక్షల లోపు వుంటే ఒక్కో విద్యార్థికి రూ.10 లక్షల వరకు సాయం అందుతుంది.

కాపు వర్గీయులకు మరిన్ని వరాలు

జిల్లాకు ఒక కాపు సంక్షేమ భవన్

విదేశాల్లో చదివే విద్యార్థులకు రూ. 10 లక్షల స్కాలర్ షిప్

- ముఖ్యమంత్రి చంద్రబాబు



కాపు కార్పొరేషన్ సమీక్ష సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాపు వర్గీయులకు మరిన్ని వరాలు కురిపించారు. రుణాల కోసం దరఖాస్తు చేసుకునే కాపు యువత వయోపరిమితిని 18-45 నుంచి 21-50కి పెంచుతున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారు. సీఎంఓలో కాపునేతలు, మంత్రులు, ప్రజాప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అర్హత కలిగిన విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు ఇస్తామన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కాపు విద్యార్థులకు పోటీ పరీక్షలకు, ఉన్నతవిద్యకోసం విదేశాలకు వెళ్ళడానికి ఆర్థిక చేయూత ఇస్తామని తెలిపారు.

ఉన్నత విద్యకు విదేశాలకు వెళ్లేందుకు 10 లక్షల వరకూ ఉపకారవేతనం చెల్లించాలని నిర్ణయించారు. ప్రతి నియోజకవర్గంలో 15, 20 ఎకరాల్లో ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటు చేసి చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు కాపులకు తగిన శిక్షణ కూడా కల్పించే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాకో కాపు సంక్షేమ భవన్ నిర్మించాలన్నారు.

ఆర్థికంగా వెనుకబడిన కాపు కులస్తులను అదుకునేందుకు కాపు కార్పొరేషన్ పనిచేస్తుందన్నారు. బీసీలు, కాపులు ఎవరూ అసంతృప్తి చెందకుండా కార్యాచరణ ఉండాలన్నారు. కులాల కుమ్ములాటలు లేని సమాజ స్థాపనే తన ధ్యేయమన్నారు. సమాజంలో ఏ కులమూ వెనకబడకూడదన్న లక్ష్యంగా అన్ని కులాలవారు పనిచేయాలని ముఖ్యమంత్రి కోరారు. రాజకీయ నాయకుడు సమాజశ్రేయస్సు కోసం ఆలోచిస్తే కొంచం ఆలస్యమైనా మంచి ఫలితాలను సాధించవచ్చునని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో కులాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు జరగడం బాధాకరమన్నారు ముఖ్యమంత్రి. ఎన్నో కష్టాల మధ్య ముందుకెళ్తున్నామన్న విషయం అందరూ గుర్తుపెట్టుకోవాలన్నారు.

ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను కొన్ని కులసంఘాల నాయకులు తమ ఖాతాలో వేసుకుంటామంటే కుదరదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమావేశంలో ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప, మంత్రులు పి. నారాయణ, గంటా శ్రీనివాస్, మాణిక్యాలరావు, కొల్లు రవీంద్ర, కాపు కార్పొరేషన్ చైర్మన్ రామానుజయ, డైరెక్టర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

❖

కాపులు చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేలా ప్రతి నియోజకవర్గంలో 15 నుంచి 20 ఎకరాల్లో రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికవాడలను నెలకొల్పనుంది. అలాగే వారిని యువ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు తగిన శిక్షణ కూడా ఇవ్వనుంది.

ఏడాదికి 200 మంది వరకు కాపు విద్యార్థులు విదేశాల్లో చదువుకునేలా అవకాశం ఇవ్వాలని భావిస్తోంది.

పోటీ పరీక్షలకు శిక్షణ

యూపీఎస్సీ నిర్వహించే పరీక్షలకు సన్నద్ధమయ్యే 18 నుంచి 30 సంవత్సరాల లోపు కాపు అభ్యర్థులకు ప్రిలిమ్స్ పరీక్షకు రూ.30 వేలు, మెయిన్స్ పరీక్షకు రూ.1 లక్ష వరకు ట్యూషన్ ఫీజును మెరిట్ ప్రాతిపదికన ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఈ పథకం కింద ప్రతీ ఏటా రెండు వేల మంది శిక్షణ పొందవచ్చు. అలాగే బ్యాంకింగ్, బీమా రంగాల్లో ఉద్యోగం పొందడం కోసం పోటీ పరీక్షలకు ప్రిపేరవుతున్న అభ్యర్థులు ఒక్కొక్కరికి రూ.20 వేలు ఇవ్వాలని నిర్ణయించింది.

యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ

డిగ్రీ, పీజీ పూర్తి చేసిన, లేదా ఫైనల్ ఇయర్ చదువుతున్న కాపు విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది. ఈ శిక్షణ కార్యక్రమాలను 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్' భాగస్వామ్యంతో 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్' చేపడుతుంది. 6 నెలలు, ఏడాది, 18 నెలల కాలపరిమితితో మూడు విభాగాలుగా అందించే శిక్షణకు కోర్సు ఫీజులో 50 శాతం సబ్సిడీ, లేక రూ.15 వేలు ఏది తక్కువైతే ఆ మొత్తాన్ని ఏడాదికి పది వేల మంది వరకు యువతకు అందించనుంది.

ప్రతీ జిల్లా కేంద్రంలో కాపు భవన్

వివిధ కార్యక్రమాల నిర్వహణ కోసం కాపు సామాజికవర్గం వారికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కేంద్రాల్లోనూ 'కాపు భవన్'లను నిర్మించనుంది. ఇందుకోసం స్థలాన్ని కేటాయించి, ఒక్కో భవన నిర్మాణానికి రూ.1 కోటి విడుదల చేస్తుంది. రూ.కోటి కన్నా అదనపు వ్యయమైతే దాతల నుంచి ఆ మొత్తాన్ని స్వీకరిస్తారు. కాపు భవన్లో పేద కాపు విద్యార్థులకు వసతి సదుపాయం కూడా కల్పిస్తుంది.

పేద యువతీ యువకులకు సామూహిక వివాహాలు, పెళ్లికాని పేదింటి కాపు యువతీ, యువకులకు ఈ ఏడాది నుంచి ప్రతి ఏటా సామూహిక వివాహ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

– విజయ్ భాస్కర్, మీడియా సంబంధాల అధికారి

సచివాలయానికి రూ.530 కోట్లు

- ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోని వెలగపూడిలో నిర్మిస్తున్న ఏపీ సచివాలయ భవనాలపై అదనంగా మరో రెండు అంతస్తులు నిర్మించేందుకు ప్రభుత్వం అనుమతించింది. శాసనమండలి, శాసనసభ మినహా మిగతా ఐదు బ్లాకులపై ఈ అంతస్తులు నిర్మిస్తారు. వీటికి ఆర్కిటెక్ డిజైన్లు, మౌలిక సదుపాయాల్పించేందుకు పనుల ప్రక్రియ మొదలుపెట్టాలని ప్రభుత్వం సూచించింది. ఈ మేరకు బడ్జెట్ నిధుల్లో రూ.530 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలనా అనుమతులు ఇచ్చింది. అదనంగా నిర్మిస్తున్న అంతస్తుల్లో శాఖాధిపతుల కార్యాలయాలు కొలువు దీరనున్నాయి. భవిష్యత్తు అవసరాలు, పరిపాలన సౌలభ్యం కోసం సీఎం కార్యాలయం ఉండే భవనంపైనా రెండు అంతస్తులు వేయాలన్న నిర్ణయానికి సర్కారు వచ్చింది.

పాఠ్యాంశంగా.. 'అమరావతి'

- పదోతరగతి తెలుగు వాచకంలో రాజధాని అమరావతిని రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యాంశంగా చేర్చింది. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఇది పదోతరగతి విద్యార్థులకు అదనపు పాఠంగా ఉండనుంది. రాష్ట్ర విభజన అనంతరం ఏపీ రాజధానిగా అమరావతి రూపుదిద్దుకుంటోంది. ఈ నేపథ్యంలో చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక నేపథ్యం కలిగిన ఈ ప్రాంతం ప్రాముఖ్యత గురించి విద్యార్థులు మరింతగా తెలుసుకోవాలనే సంకల్పంతో.. 'అమరావతి' పేరిట పాఠ్యాంశాన్ని ప్రభుత్వం చేర్చిచేర్చింది.

ప్రతి మెడికోకు ట్యాబ్ పంపిణీ

- రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ విద్యనభ్యసించే మొదటి మూడేళ్ల విద్యార్థులకు వైద్య పరిజ్ఞానంతో కూడిన ట్యాబ్‌లను పంపిణీ చేయాలని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పాలక మండలి సమావేశం తీర్మానించింది. ఉపకులపతి డాక్టర్ టి.రవిరాజు అధ్యక్షతన యూనివర్సిటీలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నైపుణ్య ప్రయోగశాలలు, వైఫై సౌకర్యాలు ప్రారంభించాలని తీర్మానించారు. విశ్వవిద్యాలయ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 58 ఏళ్లుగానే ఉందని, తదుపరి కోర్టు ఉత్తర్వులు వచ్చేవరకు ఇదే విధానం కొనసాగించాలని తీర్మానించారు.

పెట్రోలియం విశ్వవిద్యాలయం ఈ ఏడాదే

- విశాఖపట్నంలో ప్రతిపాదించిన పెట్రోలియం విశ్వవిద్యాలయంను కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాదే ప్రారంభించబోతోంది. కేంద్ర పెట్రోలియం మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి సుష్మారథ్..ఆంధ్ర విశ్వవిద్యాలయం (ఏయూ) ఉన్నతాధికారులకు ఈ మేరకు సమాచారం ఇచ్చారు. తాత్కాలిక తరగతులను ఏయూ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రారంభించాలని నిర్ణయించారు. పెట్రోలియం విశ్వవిద్యాలయంలో పెట్రోలియం ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్ బ్రాంచీలు ఉంటాయని ఒక్కో బ్రాంచీలో బీటెక్‌లో 60 సీట్ల చొప్పున రెండు బ్రాంచీల్లో మొత్తం 120 సీట్లు, ఎంటెక్‌లో ఒక్కో బ్రాంచిలో 18 సీట్ల చొప్పున 36 సీట్లు ఉంటాయని వెల్లడించారు.

పంచాయతీల అభివృద్ధిలో ఏపీ ప్రథమం

- గ్రామ పంచాయతీల అభివృద్ధికి వినూత్న ప్రణాళికలతో ముందుకెళ్తున్నందుకు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖకు కేంద్ర ప్రభుత్వం పురస్కారాన్ని అందజేసింది. కేంద్రం ప్రకటించిన పురోగతిశీల వికేంద్రీకరణ సూచిక పురస్కారం ('ఇంక్రిమెంటల్ డివల్యూషన్ ఇండెక్స్ అవార్డు')ను ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి అయ్యన్నపాత్రుడు అందుకున్నారు. జార్ఖండ్ రాష్ట్రం జంషెడ్‌పూర్‌లోని జె.ఆర్.డి.టాటా కాంప్లెక్స్‌లో ఏప్రిల్ 25న జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని స్వీకరించారు. దీంతో పాటు రూ.2 కోట్ల నగదు బహుమతిని కూడా మోదీ అందించారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, పంచాయతీల సొంత ఆదాయ వనరులను రూ.220 కోట్ల నుంచి రూ.400 కోట్లకు తీసుకెళ్లామని, ఈ ఏడాది రూ.500 కోట్లకు చేరుస్తామన్నారు.

ఉద్యాన రైతులకు రుణమాఫీ

- ఉద్యాన రైతులకు రుణమాఫీ కింద రూ.384.49 కోట్లు మంజూరు చేసినట్లు వ్యవసాయ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మాఫీతో 13 జిల్లాల్లో 2,22,580 మందికి ప్రయోజనం చేకూరనుందని వెల్లడించారు. ఎకరాకు రూ.10 వేల చొప్పున గరిష్ఠంగా ఒక్కొక్కరికి 5 ఎకరాల వరకు ఏకమొత్తంగా అందిస్తామన్నారు. ఆ మొత్తాన్ని ఆన్‌లైన్‌లో జమ చేస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో అత్యధికంగా చిత్తూరు జిల్లాలో 58265 మందికి రూ.108.94 కోట్లు మాఫీ కానుందని తెలిపారు.

ఎస్సీ రుణాలకు రెండు నెలల గడువు

- ఆంధ్రప్రదేశ్ ఎస్సీ సహకార ఆర్థిక సంస్థ నుంచి 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రుణాలను పొందేందుకు లబ్ధిదారులకు గడువును మరో రెండు నెలలపాటు పొడిగించినట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి రావెల కిషోర్‌బాబు ప్రకటించారు. గత ఆర్థిక సంవత్సరానికి గాను 76,426 మంది లబ్ధిదారులను గుర్తించినప్పటికీ మార్చి 31లోగా వారికి రుణాల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయలేకపోయామని పేర్కొన్నారు. రుణాల మంజూరుపై కొందరు లబ్ధిదారులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో జరిగిన జాప్యం కారణంగా అప్పుడు పూర్తి చేయలేకపోయామని వివరించారు. లబ్ధిదారులు నష్టపోరాదన్న ఉద్దేశంతోనే ఇప్పుడు గడువును మరో రెండు నెలలు పెంచామని తెలిపారు.

విజయనగరానికి జాతీయ పురస్కారాలు

- విజయనగరం జిల్లాకు రెండు జాతీయ పురస్కారాలు లభించాయి. జిల్లా పరిషత్తుకు పంచాయత్ సశక్తీకరణ పురస్కార్ (పీఎస్‌పీ) దక్కింది. పరిపాలన, సామాజిక, సేవా కార్యక్రమాల్లో జడ్పీ చేసిన కృషికి కేంద్ర ప్రభుత్వం ఈ పురస్కారం ప్రకటించింది. గ్రామాభివృద్ధి ప్రణాళికలో ప్రజలను భాగస్వామ్యం చేసే విషయంలో కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు దత్తత గ్రామం విజయనగరం మండలం ద్వారపూడి గ్రామం రాష్ట్రీయ గౌరవ్ గ్రామసభ పురస్కారానికి ఎంపికైంది. ఈ రెండు పురస్కారాలు రాష్ట్రంలోనే జిల్లాకే దక్కడం గమనార్హం.

ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్‌కు రూ.50 కోట్లు

- ఉద్యోగుల ఆరోగ్య బీమా పథకాన్ని సక్రమంగా అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్‌కు ప్రస్తుతానికి రూ.50 కోట్లు విడుదల చేసింది. ఈ పథకం క్రమబద్ధీకరణ కోసం ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసింది. వైద్య సేవలు అందించే ఆసుపత్రులకు 15 రోజుల్లోపు బిల్లులు చెల్లించాలన్న నిబంధన విధించింది. వైద్య సేవా ట్రస్ట్ వద్ద 2 నెలలకు సరిపడా ఆర్థిక వనరులు ఉండేలా జాగ్రత్తలు తీసుకొంది. ఈ మేరకు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీవీ రమేష్ జీవో జారీచేశారు.

జూన్‌లోనే పీఏవో సిబ్బంది తరలింపు!

- అమరావతిలో నిర్మిస్తున్న తాత్కాలిక సచివాలయానికి జూన్ తొలివారంలోనే వెళ్లడానికి సిద్ధం కావాలని ఆర్థికశాఖ కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర 'పే అండ్ అకౌంట్స్' కార్యాలయ (పీఏవో) సిబ్బందికి సూచించారు. ఆర్థికశాఖలో ప్రవేశపెట్టబోతున్న కొత్త సాఫ్ట్‌వేర్‌పై శిక్షణ ఇవ్వడానికి సచివాలయంలో పీఏఓ సిబ్బందితో సమావేశమయ్యారు. ఇందులో మాట్లాడుతూ "ఇదివరకు జూన్ చివరివారానికి తరలింపు ఉంటుందనుకున్నాం. ఇప్పుడున్న పరిస్థితుల్లో జూన్ మొదటివారానికల్లా వెళ్లడానికి మీరు సిద్ధంకావాలి. తొలి దశలో ట్రెజరీ, పీఏఓలను తరలించాలని ఉద్యోగసంఘాలు కోరాయి" అని ఆయన అన్నారు.

1,311 కిలోల బంగారం డిపాజిట్

◆ శ్రీవారికి భక్తులు కానుకల రూపంలో అందించే బంగారం ఏటా దాదాపు టన్ను (వెయ్యి కిలోలు)కు పైగా అందుతోందని తితిదే కార్యనిర్వహణాధికారి సాంబశివరావు తెలిపారు. ఇలా కానుకల రూపంలో అందిన 1,311 కిలోల బంగారాన్ని పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ)లో డిపాజిట్ చేశారు. తితిదే పరిపాలనాభవనంలోని ఈవో కార్యాలయంలో పంజాబ్ నేషనల్ బ్యాంకు సీఎండీ ఆమోదపత్రాన్ని ఈవోకు అందజేశారు. అంతకుముందు బ్యాంకు అధికారులతో ఈవో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ 1,311 కిలోల బంగారాన్ని 1.75 శాతం వడ్డీరేటుతో మూడేళ్ల కాలపరిమితి గల స్వల్పకాలిక డిపాజిట్‌గా పీఎన్‌బీలో డిపాజిట్ చేస్తున్నట్లు తెలిపారు.

'అమరావతి నిర్మాణానికి' సలహా కమిటీ

◆ రాజధాని నగర, ప్రభుత్వ కాంప్లెక్సు పూర్తిస్థాయి ఆకృతి, అమలు కోసం ప్రభుత్వం 'రాజధాని నగర ఆర్కిటెక్చర్ సలహా కమిటీ'ని నియమించింది. ఈ మేరకు సీఆర్‌డీఏ ముఖ్యకార్యదర్శి అజయ్‌జైన్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ భవనాల కాంప్లెక్సు డిజైన్లు ఎంపిక చేసిన కమిటీకే ఈ బాధ్యతలు అప్పగించింది. సలహాకమిటీ ఛైర్మన్‌గా ప్రొఫెసర్ క్రిస్టోఫర్ బెన్నిగర్, సభ్యులుగా డాక్టర్ ఇర్విన్ విరాయ్, కేశవ్ వర్మ, ప్రొఫెసర్ కేజీ రవీంద్రన్, ప్రొఫెసర్ సుధా ఓజ్‌కాన్, రాజీవ్ సేథి ఉంటారు. రాజధానిలో ప్రభుత్వ కాంప్లెక్సు, అమరావతి నగరం, ఇతర నిర్మాణాలకు సంబంధించి పట్టణ డిజైన్ నిబంధనల తయారీలో కమిటీ అవసరమైన సహాయం చేస్తుంది.

పర్యాటక కేంద్రంగా ఐఎన్ఎస్ విరాట్

◆ భారత నౌకాదళ విమానవాహక నౌక ఐఎన్ఎస్ విరాట్‌ను ఆంధ్రప్రదేశ్‌లో ఒక అద్భుత పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి వీలుగా రాష్ట్రప్రభుత్వం విస్తృత అధ్యయనం చేస్తోందని తూర్పు నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ హెచ్.సి.ఎస్.బిస్త్ పేర్కొన్నారు. ఐఎన్ఎస్ విరాట్‌ను ఎక్కడ ఏర్పాటుచేయాలి? పర్యాటక పరంగా ఎక్కడ ఏర్పాటుచేస్తే అనుకూలంగా ఉంటుందన్న అంశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం 'నిపుణుల కమిటీ'తో అధ్యయనం చేస్తోందని వెల్లడించారు. పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షించే మ్యూజియం, హోటల్‌గా తీర్చిదిద్దాలని సమాలోచనలు చేస్తోందని వివరించారు.

'ప్రత్యేక దర్శనం' ఆన్‌లైన్ టికెట్లు పెంపు

◆ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారి రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను రద్దీకి అనుగుణంగా ఆన్‌లైన్‌లో అందుబాటును పెంచాలని తితిదే నిర్ణయించింది. అంతర్జాలం, ఈ- దర్శన్ కేంద్రాలతో పాటు తిరుపతిలో కరెంటు బుకింగ్ కింద ప్రస్తుతం వారాంతంలో రోజుకు 16 వేలు, వారపు రోజుల్లో 24 వేల వరకు ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల విక్రయం జరుగుతోంది. ఇందులో ఆన్‌లైన్ ద్వారా రోజుకు 12 వేల టికెట్లను విడుదల చేస్తున్నారు. వేసవి సెలవుల్లో యాత్రికుల రద్దీ పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ టికెట్లను రోజుకు 16 వేల వరకు ఆన్‌లైన్‌లో విడుదల చేయాలని నిర్ణయించారు. శ్రీవారి దర్శనానికి వెళ్లే 3 గంటలకు ముందు నుంచి 60 రోజుల వరకు ఈ టికెట్లు నమోదు చేసుకునే సౌలభ్యం ఉంది.

స్పీడ్ రైలు సర్వేపై చైనాతో చర్చలు

◆ రాజధాని అమరావతి నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలకు, సరిహద్దు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలకు స్పీడ్ రైళ్ల సౌకర్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన నివాసంలో చైనా ఇంటర్నేషనల్ రైల్ కార్పొరేషన్ ఛైర్మన్, ఇతర ప్రతినిధులతో చర్చించారు. స్పీడ్ రైళ్లకు సంబంధించి సర్వే చేసి ఇస్తామని గతంలో ఇచ్చిన హామీ మేరకు చైనా రైల్ కార్పొరేషన్ ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా రాజధాని అమరావతి నుంచి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు గల దూరంపై చర్చించారు. సర్వే కోసం ఏపీకి త్వరలో చైనా సాంకేతిక బృందాన్ని పంపుతామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ప్రపంచంలో సుదీర్ఘ రైల్వే ట్రాక్‌ను నిర్మించిన చరిత్ర చైనా రైల్ కార్పొరేషన్‌కు ఉంది.

రాజధాని ప్రధాన రహదారికి టెండర్లు

◆ రాజధాని కేంద్ర ప్రాంతానికి (సీడ్ కేపిటల్) ప్రధాన అనుసంధాన రహదారి (సీడ్ యాక్సెస్ రోడ్డు) నిర్మించేందుకు రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) టెండరు ప్రకటన జారీచేసింది. ఈ రహదారి నిర్మాణం రెండు భాగాలుగా చేపడుతున్నారు. మొదటి ప్యాకేజీలో భాగంగా 18.3 కి.మీ. రహదారి నిర్మించనున్నారు. దీనికి రూ.240 కోట్ల అంచనా వ్యయంతో టెండర్లు పిలిచారు. 9 నెలల్లో నిర్మించాలని షరతు పెట్టారు. బిడ్లు దాఖలు చేయడానికి 15 రోజులే గడువు ఇచ్చారు. టెండరు ప్రక్రియలో పాల్గొన్న సంస్థల సాంకేతిక, ఆర్థిక అర్హతల మదింపునకు ఆ తర్వాత వారం పది రోజుల సమయం పడుతుంది. సీడ్ యాక్సెస్ రోడ్డు నమూనాను ఆర్వీ అసోసియేట్స్ సంస్థ రూపొందించింది. ప్రస్తుతానికి నాలుగు వరుసల రహదారిని మాత్రమే నిర్మిస్తారు. సీడ్ యాక్సెస్ రోడ్డుకు మధ్యలో మెట్రో రైలు, బీఆర్‌టీఎస్ ఏర్పాటుచేసేలా నమూనా రూపొందించారు. ప్రస్తుతానికి మెట్రో రైలు కోసం ప్రతిపాదించిన మేర రోడ్డు మధ్యలో స్థలం విడిచిపెడతారు. దాన్ని రోడ్డు ఎత్తుకు తీసుకువచ్చి వదిలేస్తారు. దీనికి అటు రెండు వరుసలు, ఇటు రెండు వరుసల రహదారిని ప్రస్తుతం నిర్మిస్తారు. దానికే టెండర్లు పిలిచారు. దీనిలో భాగంగా రెండు చిన్న బ్రిడ్జిలు, 40 కల్వర్టులు కూడా నిర్మించాల్సి ఉంటుంది. మొత్తం సీడ్ యాక్సెస్ రోడ్డు పొడవు 21.5 కి.మీ.లు. కనకదుర్గమ్మ వారధి దాటాక మొదలై బోరుపాలెం వరకు వెళుతుంది.

గురుకులాలకు రూ.259.33 కోట్లు

◆ ఆంధ్రప్రదేశ్‌లో సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులను గురుకుల పాఠశాలల్లోకి మార్చేందుకు వీలుగా.. ప్రస్తుతమున్న 71 గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం రూ.259.33 కోట్లు మంజూరు చేసింది. గురుకుల పాఠశాలల్లో అవసరమైన స్థలం అందుబాటులో ఉన్నచోట 5 నుంచి 10 తరగతుల వరకు అదనపు సెక్షన్లు ప్రారంభించేందుకు ఈ నిధులతో భవనాలు నిర్మించనున్నారు. 2016-17 విద్యా సంవత్సరానికి 17,040 మంది విద్యార్థులను గురుకులాల్లోకి మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది. మిగతా విద్యార్థులను విడతల వారీగా గురుకులాల్లోకి మార్చనున్నారు.

ఆధ్యాత్మిక పర్యాటకం డైరెక్టర్


◆ దేవాదాయశాఖలో ఆధ్యాత్మిక పర్యాటకం విభాగం డైరెక్టర్‌గా వి.రత్నకుమార్‌ను నియమిస్తూ దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శి జేఎస్‌వీ ప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు. రత్నకుమార్ ఏడాది కాలం పాటు కాంట్రాక్టు పద్ధతిలో డైరెక్టర్‌గా వ్యవహరిస్తారు.

9,760 కోట్లతో పట్టణ గృహనిర్మాణం

◆ ఆంధ్రప్రదేశ్‌లో నగరాలు, పట్టణాల్లో రూ.9,760 కోట్ల అంచనా వ్యయంతో 1,93,147 ఇళ్ల నిర్మాణం జరగబోతోంది. కేంద్రం రూ.2,897 కోట్లు కేటాయిస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.2,681కోట్లు భరిస్తోంది. లబ్ధిదారులు రూ.193 కోట్లు చెల్లించాలి. మిగిలిన రూ.3,988 కోట్లు బ్యాంకు రుణం. దీనిని లబ్ధిదారులు తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. బహుళ అంతస్తులైతే రూ.5.5 లక్షలు, విడి ఇళ్లు అయితే రూ.3.5 లక్షల చొప్పున యూనిట్ విలువగా ప్రభుత్వం నిర్ణయించింది. రెండు రూపాల్లోనూ ఇంటి విస్తీర్ణం 333 చదరపు అడుగులు. బహుళ అంతస్తులైతే ఉమ్మడి స్థలం (కామన్ ఏరియా) కింద అదనంగా మరో 77 చదరపు అడుగులు ఉంటుంది.

ఏపీలో ఇక పర్యాటక వెలుగులు

- ఐదు హబ్‌లకు లక్ష్యాలు నిర్దేశించిన ముఖ్యమంత్రి
- ఫుడ్ ఫెస్టివల్స్ నిర్వహణతో మన వంటకాలకు ప్రాచుర్యం
- హౌస్ బోట్ల సంఖ్య పెంపు, అమరావతి ప్రాంతంలో జూ



ఏపీలో పర్యాటక రంగం వేగంగా వృద్ధి చెందే అవకాశాలు వున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. వృద్ధి రేటులో టూరిజం ముఖ్యమైన వనరుగా మార్చడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన చెప్పారు. కల్చర్, ఫుడ్, హ్యాండీక్రాఫ్ట్స్ వంటి ఆకర్షణలతో ఆంధ్రప్రదేశ్‌ను పర్యాటక గమ్యస్థానంగా మలచాలని సమీక్షా సమావేశంలో సీయం అధికారులకు మార్గనిర్దేశం చేశారు.

రాష్ట్రంలోని పర్యాటక ఆకర్షణీయ ప్రాంతాలను ఐదు హబ్‌లుగా విభజించి సమర్థులైన ఐదుగురు అధికారులను బాధ్యులుగా నియమించడంతో రాష్ట్ర పర్యాటక రంగానికి మరింత జవసత్వాలు కల్పించినట్టయ్యిందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. కొత్తగా విధుల్లో చేరిన ఐదు హబ్‌ల ఇన్‌ఛార్జిలను ఆయన అభినందించారు. ఏడాది తిరిగేసరికి రాష్ట్ర పర్యాటక రంగం గురించి దేశమంతటా మాట్లాడుకునే స్థాయిలో అభివృద్ధి జరగాలని ఆశిస్తున్నట్టు ఆయన చెప్పారు.

రాష్ట్రానికి స్వదేశీ పర్యాటకుల రాక గత ఏడాది 45 శాతం పెరగగా, విదేశీ టూరిస్టుల రాక 81 శాతం పెరిగిందని పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని స్టార్ హోటళ్లు వస్తున్నాయని, పర్యాటక అవసరాలకు తగినట్టుగా హోటల్ గదులు పెద్దసంఖ్యలో పెరగనున్నాయని తెలిపారు. హాస్పటాలిటీ ఒక ముఖ్య ఆదాయ వనరుగా మార్చుకోవాలని సీయం సూచించారు. శ్రీలంక తరహా ఆతిధ్య సేవలు రాష్ట్రానికి పరిచయం చేయాలని కోరారు. రాష్ట్రంలో పెయింగ్ గెస్టు కల్చర్‌ను అలవాటు చేసేలా ప్రోత్సహించాలని చెప్పారు. విశాఖలో ఇప్పుడున్న బీచ్‌లు కాకుండా కొత్తగా మరో 6 బీచ్‌లను అభివృద్ధి చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. విశాఖలో రెండు అతిపెద్ద టూరిజం ప్రాజెక్టులు రానున్నాయని, ట్రైబల్ మ్యూజియం అన్నిహంగులతో సిద్ధంగా వుండగా, ఐఎన్ఎస్ విరాట్ త్వరలో రాష్ట్రానికి వస్తుందని సీయం తెలిపారు. విశాఖపట్నంలోని కంభాలకొండ, కైలాసగిరి ప్రాంతాలను హిల్ స్టేషన్లుగా, సాహసక్రీడలకు అనువైన ప్రాంతంగా తీర్చిదిద్దాలని సీయం నిర్దేశించారు.

శ్రీశైలంలో టైగర్ సఫారీ, కుప్పంలో ఎలిఫెంట్ సఫారీ, నేలపట్టు, కొల్లేరు, పులికాట్ వంటి ప్రాంతాలలో బర్డ్స్ శాంక్చురీలను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దిండి, పాపికొండలు, భవానీద్వీపం తదితర నదీ ప్రాంతాలలో ఇప్పటికే హౌస్ బోట్ల సర్వీసులను నడుపుతున్నామని అధికారులు చెప్పగా, భవిష్యత్తులో వీటి సంఖ్య మరింత పెంచాలని సీయం సూచించారు. గోదావరితీరంలో నిత్యహారతి కార్యక్రమాన్ని మరింత శోభాయమానంగా, పవిత్రంగా నిర్వహించాలని, అలాగే, నెల్లూరులో రొట్టెల పండగను పర్యాటకశాఖ తరుపున ఘనంగా జరపాలని చెప్పారు. రాజమండ్రిలో రోడ్ కమ్ రైల్ వంతెనకు అత్యాధునిక ఎల్ఈడీ లైటింగ్ సిస్టమ్‌ను అమర్చి పర్యాటక ఆకర్షణీయంగా మలచాలని కోరారు. రాజమండ్రిలో నిరుపయోగం వున్న హేవలాక్ బ్రిడ్జిని అప్పగించడానికి భద్రతా కారణాల దృష్ట్యా రైల్వేశాఖ అంగీకరించడం లేదని అధికారులు చెప్పగా, తాను రైల్వేమంత్రితో మాట్లాడతానని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలో అతి ముఖ్యమైన ఆకర్షణీయ అంశంగా వున్న ఫుడ్ కల్చర్‌ను పర్యాటక శాఖ అందిపుచ్చుకోవాలని, ప్రతి ప్రాంతంలో ప్రత్యేకంగా వుండే వంటకాలను అన్ని ప్రాంతాలకు పరిచయం చేసి ఇకనుంచి జరిగే ప్రతి ఈవెంట్‌లోనూ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించాలని సీయం చెప్పారు. అన్ని హోమ్ సైన్స్ కళాశాలల్లో వంటల పోటీలు నిర్వహించాలని సూచించారు.

ప్రతి ఈవెంట్‌లో గిరిజన సంప్రదాయ నృత్యాలు, కూచిపూడి నృత్యరీతులు వుండేలా ఏర్పాట్లు చేసుకోవాలని సీయం చెప్పారు. ప్రతి విద్యాలయాల్లో కూచిపూడిని పాఠ్యాంశంగా చేర్చాలని సూచించారు. అలాగే, హస్తకళలకు సొంతమైన ఏపీలో లభించే నర్సాపురం లేసులు, ఉప్పాడ చీరలు, మంగళగిరి చేనేత వస్త్రాలు, ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలకు అంతర్జాతీయ ప్రాచుర్యం కల్పించాలని సీయం నిర్దేశించారు. ఉప్పాడ చీరలు లక్షన్నర దాటి ఖరీదు చేస్తున్నాయని, మంగళగిరి చీరను మమతా బెనర్జీలాంటివారు ధరిస్తున్నారని సీయం గుర్తుచేశారు.

విశాఖ, తిరుపతిలో ప్రస్తుతం జంతు ప్రదర్శనశాలలను మరింత ఆకర్షణీయంగా అభివృద్ధి చేయాలని, రాజధాని ప్రాంతంలో మరో జంతుప్రదర్శనశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. విశాఖ, తిరుపతి, అమరావతి నగరాల్లో బొటానికల్ గార్డెన్లను నెలకొల్పాలని చెప్పారు. అన్నవరం ప్రాంతాన్ని వెడ్డింగ్ డెస్టినేషన్ టౌన్‌గా తీర్చిదిద్దాలని, అక్కడ నోచుకునే సత్యనారాయణ వ్రతాలకు ఉత్తర భారతదేశంలో కూడా ప్రాచుర్యం కల్పించాలని కోరారు. కొండారెడ్డి బురుజు ప్రాంతాన్ని విద్యుత్ వెలుగులతో సుందరీకరించాలని, చంద్రగిరి ఫోర్టులో మరిన్ని ఆకర్షణీయమైన అంశాలను చేర్చి పర్యాటకుల్ని ఆకట్టుకోవాలని సీయం చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి నగరం, పట్టణ ప్రాంతాలలో ఎమ్యూజ్‌మెంట్ జోన్స్, ఎంటర్‌టైన్‌మెంట్ పార్కుల్ని ఏర్పాటుచేయాలని సీయం సూచించారు.

10వేల కోట్లు ఇస్తే శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కారం

- కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్
- కరువు నివారణ కార్యాచరణ వివరించిన సీయం
- ఉపాధి హామీ అమలును ప్రశంసించిన బీరేంద్ర సింగ్



2019 నాటికి రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో పూర్తిస్థాయిలో తాగునీటి సమస్య లేకుండా చేయడానికి రూ.10 వేల కోట్లు అవసరం అవుతాయని కేంద్ర మంత్రులకు రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. 2016-17లో చేపట్టిన పనులను పూర్తిచేయడానికే రూ.1000 కోట్లు అవసరం అవుతాయని, కేటాయింపులు మాత్రం రూ.170 కోట్లు వున్నాయని కేంద్రమంత్రులకు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ కార్యక్రమాల అమలు తీరుపై కేంద్ర మంత్రులు బీరేంద్ర సింగ్, జువల్ ఓరంలతో కలిసి సీఎంవోలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా రాష్ట్రంలో చేపట్టిన కరువు నివారణ కార్యాచరణపై అధికారులు కేంద్ర మంత్రిద్వయానికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. కరవు నివారణ కార్యాచరణలో భాగంగా పెద్దఎత్తున ఉపాధి హామీ పనులు, నీటి పథకాలు, రహదారుల నిర్మాణం చేపట్టినట్టు వివరించారు.

జాతీయ ఉపాధి హామీ పథకం అమలులో ఏపీ చురుగ్గా వుందని ఈ సందర్భంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, తాగునీరు, పారిశుధ్య శాఖల మంత్రి చౌధురి బీరేంద్రసింగ్ ప్రశంసించారు. రాష్ట్రంలో వినూత్నంగా ఏర్పాటుచేసిన భూగర్భజలాల నమోదు పరికరాల గురించి కేంద్ర మంత్రి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. ఏపీలో మాదిరి ఇతర రాష్ట్రాలలో కూడా పిజోమీటర్లను ఏర్పాటుచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చునని అభిప్రాయపడ్డారు. ప్రతి 10 చదరపు కిలోమీటర్లకు ఒక పిజోమీటర్ చొప్పున ఏర్పాటుచేసి రియల్‌టైమ్ మానిటరింగ్ చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. కేంద్ర మంత్రులకు అక్కడికక్కడే తన ఐప్యాడ్‌లో ఆ క్షణం వరకు వున్న భూగర్భజల మట్టాల గణాంకాల్ని చూపించారు.

రుతుపవనాలకు ముందు మైనస్ 8 మీటర్లు, రుతుపవనాల తరువాత మైనస్ 3 మీటర్లు చొప్పున భూగర్భజలాలు వుండేలా ప్రయత్నిస్తున్నామని, అందుకోసం నీరు-చెట్టు, పంట సంజీవని పథకాల్ని అమలుచేస్తున్నామని సీయం చెప్పారు. ఎక్కడికక్కడ చెక్‌డ్యామ్‌లు నిర్మించడం, 10 లక్షల పంటకుంటలను ఏర్పాటుచేయడం ద్వారా భూమిపై పడే ప్రతి వర్షపుచుక్కను ఒడిసి పట్టుకునే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. కేంద్రం కూడా తగిన విధంగా సాయం అందించాలని కేంద్రమంత్రులను కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రులు ఏపీకి తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ వుంటాయని హామీఇచ్చారు.

విభజన గాయం అలానేవుంది: చంద్రబాబు

ఆశాస్త్రీయంగా రాష్ట్ర విభజన జరగడంవల్ల రాష్ట్రం అనేక కష్టాల్లో పడిందని, జనాభా 52శాతం, ఆదాయం 45శాతంగా వున్నందున చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్ర మంత్రులకు వివరించారు. విభజన చేసినవాళ్ళు న్యాయం ఎందుకు చేయరని ప్రజలు అడుగుతున్నారని, దీన్ని దృష్టిలో పెట్టుకుని నిధుల విషయంలో ఉదారంగా వ్యవహరించాల్సిన అవసరం కేంద్రంపై ఉన్నదని అన్నారు.

ఆశాస్త్రీయ విభజన చేయడం వల్ల కాంగ్రెస్ రాష్ట్రంలో మట్టికొట్టుకుపోయిందని కేంద్ర మంత్రులతో అన్న ముఖ్యమంత్రి-మనం న్యాయం చేస్తామనే ప్రగాఢ నమ్మకంతోనే ప్రజలు అధికారం ఇచ్చారనీ, దాన్ని నిలుపుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నదని గుర్తుచేశారు. ప్రజలు ఎంతో నమ్మకంతో ఎన్నుకున్న నాయకుడు ముఖ్యమంత్రిగా ఉండగా ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరగబోదని వ్యాఖ్యానించిన కేంద్ర మంత్రులు, రాష్ట్రానికి తగినంత సాయం అందించడానికి సిద్ధంగానే వున్నదని ముఖ్యమంత్రికి చెప్పారు.

తొలగిపోతున్న తెలుగు పదాలు

కొన్ని చక్కటి తెలుగు పదాలు కాలవశాన క్రమంగా జనం వాడుక నుంచి తొలగిపోతున్నాయి. కొత్త తరానికి మాతృ భాషపై మమకారం తగ్గడం, రోజురోజుకూ ఆంగ్ల భాషపై మోజు, దానితో అవసరం పెరగడం కారణంగా ఈ స్థితి దాపురించింది. ప్రజల వాడుకనుంచి క్రమంగా పక్కకు తప్పుకుంటున్న కొన్ని తెలుగు పదాలను, వాటి ప్రయోగాలనూ నేటి తరానికి పరిచయం చేయడం ద్వారా తల్లి భాష తియ్యదనాన్ని ఈ తరానికి గుర్తు చేసే సదుద్దేశంతో, ఈ అంశం మీద విశేష కృషి చేసిన ప్రముఖ రచయిత, చింతనాశీలి డా. ముత్తేవి రవీంద్రనాథ్ పరిశోధన – పరిశీలనలు ప్రతిమాసం ఇలా అకారాదిగా అందించనున్నాం. ఈ కొత్త శీర్షిక తెలుగు భాష విస్తృతి, భాష పట్ల విస్మృతి ప్రియ పాఠకులకు గుర్తు చేస్తుందని భావిస్తున్నాం.

– సంపాదకులు, ఆంధ్రప్రదేశ్ మాసపత్రిక



అంకకాడు : అంకము అనే పదానికి 'గుర్తు',' తొడ', 'నాటకం లోని ఒక భాగం' –ఇలా పలు అర్థాలున్నాయి. గుర్తు అనే అర్థాన్నుంచి 'ప్రబంధాంకం' అనే ఇంటిపేరు ఏర్పడింది. హంపి విజయనగర పాలకుడైన రెండవ దేవరాయలు ప్రబంధములనే వర్ణనాత్మక కావ్యాలను రాయడంలో నిపుణులైన కొందరు భట్టురాజులకు 'ప్రబంధాంకం' అనే బిరుదు నిచ్చాడు. అదే తరువాత భట్రాజు కులస్థులలో ఒక ఇంటిపేరు అయింది. 'వసుచరిత్ర' అనే మహా ప్రబంధాన్ని రాసిన భట్టుమూర్తి అనే రామరాజభూషణ కవి ఇంటిపేరు 'ప్రబంధాంకం' వారే !

'మను చరిత్ర' రాసిన అల్లసాని పెద్దన ఆ కావ్యంలో తన మొదటి పద్యాన్ని ఇలా ప్రారంభిస్తాడు.'అంకము చేరి శైల తనయా స్తన దుగ్ధములానువేళ' (పార్వతీదేవి తొడపై కూర్చుని రొమ్ము పాలు తాగే వేళ) అంటూ విఘ్నేశ్వర స్తుతి చేస్తాడు. ఇక్కడ అంకము అంటే తొడ అని అర్థం.

'ద్వితీయాంకంలో నారదుడు ప్రవేశిస్తాడు' అని మనం వ్యవహరించినప్పుడు 'అంకం' అంటే నాటకంలోని ఒక భాగం అని అర్థం.

ఇక 'అంకకాడు' అంటే మాత్సర్యము (కోపము) కలవాడు; చలపాది లేక చలము పట్టువాడు ; చలపకారి (మాత్సర్య శీలుడు) అని అర్థం. 'అమరుడు కలహమునకు అంకకాడై కాలు ద్రవ్వుచున్నాడ'నే ప్రయోగం శ్రీకృష్ణ దేవరాయలు 'ఆముక్తమాల్యద' కావ్యంలోని ఐదవ ఆశ్వాసంలో చేశాడు.

గురుతు కలవాడు, ఒక ప్రత్యేకమైన గుర్తుచే గుర్తించదగినవాడు, నాయకుడు అనే అర్థాల్లో కూడా 'అంకకాడు' అనే పదాన్ని కొందరు కవులు ప్రయోగించారు.

అంకణము: ఒక నలుచదరపు చోటు . వైశాల్యాన్ని తెలియజేసేందుకు ఆంగ్లేయులు ఎఫ్.పి.యస్. పద్ధతిలో చదరపు గజాలు, చదరపు అడుగులు, చదరపు మైళ్ళు మొదలగు సాంకేతిక పదాలు వాడితే, ఫ్రెంచి కొలతల విధానం (మెట్రిక్ పద్ధతి)లో చదరపు మీటర్లు, చదరపు కిలోమీటర్లు వగైరాలను వాడతారు. బ్రిటన్, అమెరికా వంటి కొన్ని దేశాలలో మినహా ప్రపంచమంతా ప్రస్తుతం మెట్రిక్ పద్ధతినే ఉపయోగిస్తున్నారు.మన పొరుగుననున్న తమిళనాడులో ఇళ్ళ స్థలాలను 'గ్రౌండు' అనే యూనిట్ తో వ్యవహరిస్తారు.ఒక గ్రౌండ్ అంటే 2,400 చదరపు అడుగుల స్థలం.ఇకపోతే 'అంకణము' అనేది వైశాల్యాన్ని తెలిపే అచ్చ తెలుగు పదం. 'అది ఎన్ని అంకణాల ఇల్లు?' అనే వాడుక ఉంది. ఒక అంకణము అంటే సామాన్యార్థంలో ఇంటి దూలాల మధ్యన ఉండే స్థలం. ఇది సాధారణంగా ఎనిమిది చదరపు గజాలకు సరి సమానమైన విస్తీర్ణం గల స్థలం. ఒక అంకణం ఇల్లు, రెండు అంకణాల ఇల్లు– ఇలా అంకణాలలోనే ఇంటి వైశాల్యాన్ని చెబుతారు. కొన్ని ప్రాంతాలలో అంకణాన్నే 'దొడ్డి' అనీ 'గది' అనీ కూడా వ్యవహరిస్తారు.

అంకె: 'అంకె' అంటే సున్నా నుంచి తొమ్మిది వరకు గల సంఖ్యా సూచక విశేషము. సున్నా నుంచి తొమ్మిది వరకు అంకెలు (Digits);



పదినుంచి మొదలయ్యేవన్నీ సంఖ్యలు (Numbers). మనకు ఏ విధమైన ప్రయోజనం లేని వాటిని 'అంకెకు రానివి' అంటాం. అలాగే 'అంకె' అంటే వశము అనే మరో అర్థం కూడా

ఉంది.'భాస్కర శతకం'లో 'అంగన నమ్మరాదు తన యంకెకురాని మహాబలాఢ్యు వే భంగుల మాయలొడ్డి చెరుపం దలపెటు' (స్త్రీని నమ్మరాదు; తనకు లొంగని ఎంతటి బలవంతుడినైనా, పలు విధాలుగా మాయచేసి చెడగొట్టాలని చూస్తుంది). 'అంకెకు రాని ఆలిని ఆరుగురు బిడ్డల తల్లి అయినా విడవాలి' అని సామెత. 'అంకె లేని కోతి లంకంతా చెరిచింద' నే సామెత కూడా మనం విన్నదే. అంకె వేసుకొనడం అంటే అడ్డం తిరగడం. 'వాడు ప్రతి చిన్న విషయానికీ అంకె వేసుకుంటాడు' అంటే పేచీ పెట్టుకుంటాడు అని అర్థం. ఎద్దు కాడి మెడ మీద వేసుకోకుండా అడ్డం తిరగడాన్ని కూడా 'అంక వేసుకోవడం' లేక 'అంకె వేసుకోవడం' అంటారు. చలికి ముడుచుకు పడుకోవడాన్ని 'మూడంకె వేసుకు పడుకోవడం' అని కూడా అంటారు. మనం మూడు అంకె లాగా ముడుచుకుని పడుకోవడాన్నిబట్టి ఇది ఏర్పడింది.

అంకిలి: అంకిలి అంటే కలత, అడ్డు, అడ్డగింత, అటకాయింపు, అడ్డీ అని అర్థాలు. 'అంకిలి బాపుట' అంటే కలతను పోగొట్టడం.అంకిలి పడడం అన్నా, అంకిలి పెట్టడం అన్నా అడ్డగించడం, అటకాయించడం అని అర్థాలు. 'బందిపోట్లు అటవీ మార్గ మధ్యంలో అంకిలి పెట్టారు' అనే వాడుక ఉంది. 'పంట కాల్వకు అంకిలి (అడ్డీ) వేయడం' అనే ప్రయోగం కూడా ఉంది.

అంగజాలు: రాణివాసపు కావలి బంటు (Sentinel). పహరా కాసే వాడు. వీనినే సొవిదల్లుడు అని కూడా అంటారు. శ్రీనాథుడి 'కాశీఖండం' కావ్యంలోని ఆరవ ఆశ్వాసంలో 'అంగజాల'ల ప్రస్తావన ఉంది. 'అంగజాల' అనే తెలుగు ఇంటిపేరు కూడా ఉంది. ఎవరు పిలిచినా వెళ్లి చాకిరీ చేసే విష్టికరుడి (వెట్టివాడు- Village Drudge) ని కూడా 'అంగజాలవాడు' అని అంటారు.

అంగణము: అంగణము అన్నా ఆవరణము అన్నా 'దొడ్డి' అని అర్థం. ఇంటి చుట్టూ ఉండే ఖాళీ స్థలం.ఈ శబ్దం సంస్కృతం నుంచి వచ్చింది. దీనినే ప్రాంగణము, ముంగిలి అని కూడా వ్యవహరిస్తారు. ఇంటి లోపలి భాగాన్ని లోగిలి అనీ, ఇంటి వెలుపలి (సాధారణంగా ముందరి) భాగాన్ని ముంగిలి అనీ అంటాం.

అంగమర్దుడు: ఒళ్ళు పిసికి మాలీసు చేసేవాడు. ఇతడిని 'సంవాహకుడు' అనీ అంటారు. ఓఢ్ర (ఒరిస్సా) దేశం నుంచి వచ్చిన క్షురకులు (మంగళ్ళు) అంగమర్దన చేయడంలో అత్యంత



నిపుణులు. ఇటీవలి కాలం వరకు ఆంధ్రదేశంలో ఒళ్ళు పిసికే పనిని ఓఢ్ర మంగళ్ళు తమ కులవృత్తిగా చేసేవారు.

అంగరంగ వైభవము: సమస్త భోగములు. తిరుమలేశుడు శేషవాహనంపై అంగరంగ వైభవంతో తిరుమల మాడ వీధులలో ఊరేగుతున్నాడు - అంటాం. కొందరు దీనినే తెలియక 'రంగరంగ వైభవము' అంటున్నారు. అది తప్పు ప్రయోగం.

అంగరకా: పైన ధరించే చొక్కా. ఇది హిందీ భాషనుంచి వచ్చి చేరిన శబ్దం. అంగరేకు, అంగిరేకు, అంగరికా అన్నా కూడా ఇదే అర్థం. కమీజు, జుబ్బా, లాల్చీ, పైజామా వంటి పలు పదాలు కూడా హిందీ నుంచి వచ్చి తెలుగులో చేరినవే. తెలుగువారిలో 'అంగిరేకుల' అనే ఇంటిపేరు కూడా ఉంది.

అంగీ: ఓవర్ కోటు వంటి పొడవాటి గౌను లేక జాకెట్. ఇది కూడా సంస్కృతం, హిందీ భాషల నుంచి వచ్చి తెలుగులో చేరిన శబ్దమే.

అంగుటము: బొటన వేలు. 'అంగుష్ఠము' అనే సంస్కృత శబ్దాన్నుంచి ఇది ఏర్పడింది.

అంగుడుతుడిపి (లేక) అంగుడుదుడిపి: అక్కడి మాటలు ఇక్కడ, ఇక్కడి మాటలు అక్కడ చెప్పేవాడు. తంపులు పెట్టేవాడు. తంటాల మారి లేక తంపులమారి (Backbiter). నారదుడు అంగుడు తుడిపిగా ప్రసిద్ధుడు.

అంగూరు: ద్రాక్ష. ఇది కూడా హిందీ భాష నుంచి వచ్చి చేరినదే. ఖట్టా అంగూర్ అంటే పుల్లటి ద్రాక్ష. నల్గొండ జిల్లా లోని కట్టంగూరు గ్రామం 'ఖట్టా అంగూర్' నుంచి ఏర్పడ్డదే. బహుశా ఒకప్పుడక్కడి ద్రాక్ష తోటల్లో కాసే పళ్ళు పుల్లగా ఉండే కారణంగా ఆ ఊరికి ఈ పేరు వచ్చివుంటుంది.

అంచ : హంస. హంస తామర తూడులు (తూళ్ళు) ఆహారంగా తింటుంది కనుక దానిని 'తూడుదిండి' (తూడులు తిండిగా తినేది) అని, తెల్లగా ఉంటుంది కనుక 'తెలిపిట్ట' అనీ అంటారు. రాజహంసను రాయంచ అంటారు.

అంచపదము: హంసపాదము లేక హంసపాది (హంసపాదు). చేతి రాతలో ఎక్కడైనా వదలి వేసిన విషయాన్ని ఒక హంసపాదు (Asterisk) తో గుర్తించి జతపరచడం చేస్తుంటాం.

అంజ: అంజ అన్నా అంగ అన్నా అర్థం ఒకటే.సుమారు మూడు అడుగుల పరిమాణం గల అంగ (Stride) అని దాని అర్థం. 'అతడు అన్నిటా ముందంజలో ఉన్నాడు', 'చైనాలో మావో ప్రయత్నించిన పెద్ద ముందంజ (Big Leap) విఫలమైంది,' 'మన ప్రయత్నాల్లో ఎప్పుడూ వెనుకంజ వేయరాదు' వగైరా ప్రయోగాలలో 'ముందు', 'వెనుక శబ్దాలతో కలిసి 'అంజ' వాడుకలో ఉన్నప్పటికీ, 'అడుగు' అని ఎక్కడైనా వాడాల్సివస్తే సాధారణంగా మనం అంగ అనే వాడుతున్నాం.'వాడు పెద్ద పెద్ద అంగలు వేస్తూ నడుస్తాడు' అంటున్నామే గానీ 'అంజ' శబ్దం ప్రస్తుతం వేరుగా మన వాడుకలో లేదు.

అంజలి గుంజలి: గాసి పొందడం- అంటే నాశనం కావడం. ఛిన్నాభిన్నం కావడం, ధ్వంసం కావడం.'ఎక్కడినుంచో ఓ మదపుటేనుగు వచ్చి పంట చేనంతా అంజలి గుంజలి చేసింది' అంటే గాసి చేసింది (నాశనం చేసింది) అని అర్థం.

అంజాయించు: అనుమానించు; తటపటాయించు.'నేనిచ్చిన పాయసాన్ని అతడు అంజాయిస్తూ తాగాడు' అంటే శంకిస్తూనే తాగాడని అర్థం. ఆంగ్లంలో దీనిని (Taking with a pinch of salt) (లాటిన్‌లో దీనినే (cum grano salis) అంటారు.

అంట: అంటే విస్తరి. ఆకులను జత చేర్చి కుట్టినది అని దాని అర్థం. 'ఒక అంట పొడుచుకుని రా' అంటే 'ఆకులను ఈనెలతో కుట్టి విస్తరిగా చేసి తీసుకురా' అని అర్థం. అంటగట్టు అంటే కలిపి కట్టడం. 'చేయని నేరాలు నాకు అంటగడుతున్నారు' అనే ప్రయోగం మనకు తెలిసినదే. అంటలుగట్టు అంటే 'గుంపులు గుంపులుగా గుమికూడు' అని అర్థం. 'ఆ హత్య వార్త తెలియగానే జనం క్షణాల్లో మృతుడి ఇంటివద్ద అంటలుగట్టారు.' 'ఇటీవల వాళ్ళిద్దరూ బాగా అంటకాగుతున్నారు' - అంటే జంటగా మెసులుతున్నారని అర్థం.

- ముత్తేవి రవీంద్రనాథ్

కాలం ఆడిన ఆటలో మరుగున పడిన
కీలుబొమ్మలు



ఐర్లండ్ అంతర్జాతీయ చలన చిత్ర మహోత్సవంలో **కీలుబొమ్మలు** ప్రదర్శింపబడి, అక్కడి సినీ విమర్శకుల ప్రశంసలు పొందిన సందర్భంగా ఐర్లండ్ నుంచి తిరిగి వచ్చిన చిత్ర నిర్మాత, దర్శకుడు ప్రభృతులకు విమానాశ్రయంలో చిత్ర యూనిట్ స్వాగతం పలికినప్పటి దృశ్యం.

కొన్ని దశాబ్దాల క్రితం, బెంగాలీనవలలు ఆధారంగా సినిమాల్ని రూపొందించే ధోరణి తెలుగునాట ప్రాచుర్యంలో ఉండేది. ఇందుకు కారణం తెలుగు సంస్కృతికి బెంగాలీ సంస్కృతి అతి సన్నిహితంగా ఉండడమే! బెంగాలీ నవలల్లో కుటుంబపు విలువలు, స్త్రీల శక్తియుక్తులు, పురుషుల బలహీన మనస్తత్వాలు ప్రస్ఫుటంగా కనిపిస్తూంటాయి. రవీంద్రనాధ టాగూర్, శరత్ బాబు వంటి రచయితలే గాక, ఆశాపూర్ణాదేవి, మహాశ్వేతాదేవి, నిరుపమాదేవి వంటి రచయిత్రులు సైతం బెంగాలీ సాహిత్యాన్ని పరిపుష్టం చేశారు. అయితే, వైవిధ్య భరితమైన రచనలు చేసిన ఇలాంటి రచయిత్రుల కృషిని, తెలుగు సినిమా రంగం ఎందుకో అంతగా పట్టించుకోలేదు!

సరదా సరదాగా సాగిపోయే “జల్సారాయుడు”, “పెళ్లికాని పిల్లలు” వంటి హుషారైన సినిమాల్ని తీసిన ‘హైదరాబాద్ మూవీస్’ సంస్థ తమ అలవాటుకి భిన్నమైన రీతిలో ఒక సీరియస్ సినిమాను తీయ సంకల్పించింది. అందుకోసం, ఆ సంస్థ అధినేత పి. గంగాధర రావు, నిరుపమాదేవి రచించిన ‘అన్నపూర్ణామందిరం’ బెంగాలీనవలను తీసుకున్నారు. అదే “కీలుబొమ్మలు” చిత్రం! ఈ చిత్ర స్వర్ణోత్సవ సందర్భంగా ప్రత్యేక వ్యాసం....

ఒకానొక కాలంలో ‘నిరుపమాదేవి’ రాసిన అన్నపూర్ణా మందిరం’ నవల తెలుగులోకి అనువదించబడి, అశేష తెలుగు పాఠకుల మన్ననల్ని చూరగొంది. నిరుమాదేవి తన నవలలో పురుషుల దోషాల్ని సున్నితంగా ఎత్తిచూపిస్తూ, ఆ మగవారి చేష్టల కారణంగా స్త్రీలకు ఎదురయ్యే కష్టాల్ని కూలంకషంగా వివరించింది. ఆ నవలను చదివిన పురుషులు తమ తప్పిదాల్ని ఒప్పుకొని, పరివర్తన చెందేటంత కరుణ రసాత్మకంగా నిరుపమాదేవి రచించింది. బెంగాలీ అనువాద నవలల్లో నిరుపమాదేవి ఎంతో గొప్పగా రచించిన ఆ నవలకు ఉన్నత స్థానం లభించింది. తెలుగు పాఠకలోకం ఆ రచయిత్రిని తమ హృదయాల్లో పదిలంగా దాచుకుంది.

చిత్రకథ టూకీగా

ఆత్మాభిమానమే అంతులేని ధనంగా జీవించే పౌరుషవంతుడు రామశేషయ్య. అతని అర్ధాంగి తులసమ్మ. పెళ్ళీడు కెదిగిన కూతుళ్లు జానకి, రాధ. పెద్దకొడుకు హరి, ఆఖరి వాడు కృష్ణ. వీళ్లందర్నీ ఉద్ధరించడానికి కంకణం కట్టుకుని ఇంట్లో రోజూ ఓ చిన్న సైజు ప్రళయాన్ని సృష్టించేది రామశేషయ్య సోదరుని భార్య– వితంతువు దుర్గమ్మ. ఇదీ అతని కుటుంబం.

రామ శేషయ్య మనసు – తత్త్వం పూర్తిగా ఎరిగిన వివేకి–శ్రీమంతుడు మోహన్ అతనికి ప్రత్యక్షంగా ధన సహాయం చేయ సాహసించలేక ఆ వూళ్లో మిల్లులో ఉద్యోగం ఇప్పించాడు. ఒక సమస్య తీరిందనుకుని నిట్టూర్చబోయేంతలో అతనికి మరో సమస్య ఎదురైంది – అదే – పెద్దమ్మాయి జానకి పెళ్లి– ఆమె పెళ్లి చేయాలంటే డబ్బుకావాలి– డబ్బు కావాలంటే ఆ మిగిలిన పాత ఇల్లు కాస్తా అమ్మేయాలి! మోహన్ పూర్ణారోగ్యంతో మిసమిసలాడే అందగాడు– కాని విరాగి! వివాహమంటే సుముఖత లేదు. అందుకే పినతల్లి అన్నపూర్ణమ్మకు కోడల్ని చూసుకు

మురిసిపోవాలనే అభిలాష చాలా కాలంగా నెరవేరడం లేదు.

ఒక రోజు జానకి గానాన్ని విన్న మోహన్, కేవలం ఒక సంగీత కళాపిపాసిగా ముగ్ధుడవుతాడు. అందుకు మారుగా, జానకి అతణ్ణి ప్రేమిస్తుంది. జానికిని తన కోడలిగా చేసుకోవాలని మోహన్ పిన్ని అభిలాష. ఈ సంగతి తెలిసిన రామశేషయ్య ఎంతో పొంగిపోయాడు. తన కూతురు పెద్దింటి కోడలవుతుందంటే ఏ తండ్రి సంతోషించడు? సాంసారిక జీవితం అంటే ఇష్టం లేని మోహన్ తనకు తెలీకుండా ఇంత వ్యవహారం జరిగినందుకు బాధపడి జానకికి తానే పెళ్లి చేస్తానని, కాని తాను ఇప్పట్లో పెళ్లి చేసుకోనని చెప్తాడు. ఆ మాట రామశేషయ్య ఆత్మాభిమానాన్ని దెబ్బతీసింది. దీంతో కూతురు పెళ్లి ఎలాగైనా జరిపించాలన్న భావంతో ఆరుగురు పిల్లల తండ్రికి రెండో సంబంధాన్ని ఖాయపరుస్తాడు. ఆ సంబంధం కూడా, మంగళసూత్రధారణం అనంతరం, బెడిసి చెడిపోతుంది. కూతురు కాపురం ఇలా అయిందన్న బాధతో రామశేషయ్య కన్ను మూస్తాడు. క్రమేణా ఆ యింటికి కష్టాలు ఎక్కువవుతాయి. పేదరికం ఆ ఇంటిని ఆపాదమస్తకం ఊపేస్తూ ఉంటుంది. మోహన్ నిస్వార్థంగా ధన సహాయం చేద్దామనుకుంటే నిరాకరించింది జానకి. ఇల్లు జప్తు చేసే పరిస్థితి వచ్చింది. మరోవైపు ఆ ప్రక్క పూరిన ఉండే జమీందారు జానకి మీద కన్నేసి ఉంచుతాడు. తనతో వస్తే కావాల్సినంత డబ్బిచ్చి, ఇంటి జప్తు ఆపు చేస్తానన్నాడు. ఇంటి జప్తు ఆపేందుకు ఆమె డబ్బు తీసుకుంటుంది. జమీందారు చేతిలో పడకముందే, జానకి విషం తిని చనిపోతుంది. మోహన్ తన కారణంగా, ఆమె జీవితం నాశనమైందని పరితపించి, తన వైరాగ్యానికి స్వస్తి చెప్పి, తన పాప పరిహారార్థం, నాయిక చెల్లిలిని వివాహమాడతాడు.

కె.ఎస్ ప్రకాశరావు స్క్రీన్ ప్లే

నిరుపమాదేవి నవలకు స్క్రీన్ ప్లే రాసే బాధ్యతను ప్రముఖ దర్శక నిర్మాత కె.ఎస్. ప్రకాశరావుకు నిర్మాత పి. గంగాధరరావు అప్పగించాడు. ప్రకాశరావుకి కాస్త మెలోడ్రామా మీద మోజెక్కువ! "ద్రోహి", "ప్రేమనగర్" చిత్రాలు ఇందుకు అద్దం పడతాయి. 'అన్నపూర్ణామందిరం' నవలకి కూడా ప్రకాశరావు తన అలవాటు ప్రకారం మెలోడ్రామాను జోడించి, ఆయన "కీలుబొమ్మలు" చిత్రానికి స్క్రీన్ ప్లేను రూపొందించారు. రామశేషయ్య (గుమ్మడి) మరణించే సన్నివేశం ఒకంతట ముగియకుండా, జీళ్లపాకంలా సాగి, ప్రేక్షకులను విసిగిస్తుంది. అదే విధంగా, అనవసరపు హాస్య సన్నివేశాలు చిత్రస్థాయిని దిగజార్చే విధంగా ఉన్నాయి. రమణారెడ్డి, చదలవాడ, సూర్యకాంతం, రాజ్ బాబు, చలం, గీతాంజలి, ప్రభృతుల కోసం తయారైన హాస్యరంగం, ఆ రంగంలోని జమీందారు గారి రంగస్థలం బాగానే ఉండొచ్చు గాని–ఇంతటి బరువైన కథతో ఆ హాస్యం మేళవించటం వల్ల కథ బలహీనమైపోయింది.

చిత్రారంభంలోనే, మోహన్ ఒక తత్త్వవేత్త (చిత్తూరు వి.నాగయ్య)తో జరిపే చర్చ, సామాన్య ప్రేక్షకులను బెదరగొడుతుంది. బలహీనమైన స్క్రిప్టురచనకి ఇది ఒక బలీయమైన ఉదాహరణ. అయితే, కె.ఎస్ ప్రకాశరావు రూపొందించిన స్క్రీన్ ప్లేలో ఏకసూత్రత మనల్ని ముగ్ధుల్ని చేస్తుంది. అందుకు తార్కాణంగా, ఈ చిత్రం ఆద్యంతాల్ని పేర్కొనవచ్చు.

డి.వి నరసరాజు సంభాషణలు

ప్రకాశరావు స్క్రీన్ ప్లేకి డి.వి నరసరాజు సముచితమైన సంభాషణల్ని సమకూర్చారు. అయితే, ఆయన రాసిన సంభాషణలు.. ముఖ్యంగా, సినిమా ఆరంభ సన్నివేశాల్లోని సంభాషణలు, సామాన్య ప్రేక్షకులకు అందనంత ఉన్నత స్థాయిలో ఉన్నాయి. మోహన్, తత్త్వవేత్తతో జరిపే చర్చలో, ఆది శంకరుని 'భజగోవిందం' శ్లోకాల్ని, భర్తృహరి సంస్కృత సుభాషితాల్ని ఉటంకించడం బాగున్నా, ఒక కమర్షియల్ సినిమాకి ఇలాంటివి అచ్చిరావు! అన్నపూర్ణమ్మ (కన్నాంబ) పాత్ర ముఖతా, ఒక సందర్భంలో –'డబ్బుతో కష్టాలు తీరిపోవు' అని అనిపించిన మాటలు, నరసరాజు విజ్ఞతకు అద్దంపట్టే నిత్య సత్యాలు! ఆయన రాసిన సంభాషణల్లో సామెతలు, జాతీయాలు కలకండపలుకుల్లా మధురంగా విందులు చేస్తాయి, మన వీనులకు. ఉదాహరణకి "అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి అన్నట్లు", "ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు" మొదలైనవి, చిత్రాంతంలో జానకి (జమున) మోహన్‌కి రాసిన లేఖ ఎంతో సంక్షిప్తంగా ఉంటుందో అంత శక్తిమంతంగా ఉంటుంది. ఇది డి.వి నరసరాజు ప్రతిభను మనకు పట్టిస్తుంది.

పాటలు జనరంజకం

ఈ చిత్రంలో పాటల్ని ఆరుద్ర, ఆత్రేయ, కొసరాజు, సి. నారాయణ రెడ్డి రచించారు. పాటల సాహిత్యం పండిత పామర జనరంజకంగా ఉండడం ముదావహం! 'పిల్లన గ్రోవిగ మారితిరా' అనే పాటలో ఆత్రేయ భావుకత్వం అంబరాన్ని చుంబించింది. ఇది మన కళ్లంట ఆనంద భాష్పాల్ని చిందింపజేస్తుంది. 'బొట్టూ కాటుక పెట్టుకుని' అనే పాటలో ఆరుద్ర వాడిన పదాలు చాలా తేలికైనవి. అక్కకి తొందరలో పెళ్లవుతుందని భావించిన చెల్లెలు, ఆమెను ఆట పట్టిస్తూ పాడిన ఈ పాటలో సాహిత్యం సులభగ్రాహ్యంగా ఉంటుంది. ఇక 'ఎందుకో నను కుంటి ఎగతాళికి...'అనే జానపద నృత్య గీతంలో కొసరాజు ముద్ర మనకు అడుగడుగునా కన్పిస్తుంది. 'వీపు సాపు చేయడం', 'శనగలు తింటూ పులవలు చేతిలో పెట్టడం' వంటి తెలుగు పలుకుబళ్లను ఆయన ఉపయోగించుకున్న తీరు భేషుగ్గా ఉంది. 'ఏమనుకున్నా ఏముంది...' అని వితంతువుగా మారిన నాయిక పాడిన పాటలో సి.నారాయణరెడ్డి సాహిత్యం ఎంతో హృదయవిదారకంగా ఉంటుంది. 'శిలనై వుంటే జీవితమంతా తెలియక గడిచేదీ..' అనే పాదం, ఆమెకు కాలం ఎంత భారంగా గడుస్తూ ఉందో ప్రస్ఫుటంగా తెలియజేసి, మన గుండెలు బరువెక్కేలా చేస్తుంది. పదాడంబరం లేని చక్కటి పాట ఇది! కథానాయిక పాత్రలోకి పరకాయప్రవేశం చేసి, ఆమె బాధలనూ, దు:ఖాన్నీ తనదిగా చేసుకోగల్గిన కవి మాత్రమే ఇలాంటి విషాద గీతాన్ని రాయగలడు!

అంతే స్థాయిలో సంగీతం

ఎస్.పి కోదండపాణి ఈ చిత్రానికి సంగీత దర్శకత్వం వహించారు. ఎస్.రాజేశ్వరరావు తరువాత, వీణ పాటల్ని ఆయనవలె సుశ్రావ్యంగా స్వరబద్ధం గావించగల ప్రజ్ఞాశాలి కోదండపాణే! ఇతర భాషా చిత్రాల్లోని హిట్ సాంగ్స్‌ని అనుకరించడానికి ఆయనలోని సృజనాత్మక శక్తి అంగీకరించదు! "కీలుబొమ్మలు" సినిమాలో ఆయన స్వరకల్పన చేసిన అన్ని పాటలు, పద్యాలు వైవిధ్యభరితంగా ఉన్నాయి. ముఖ్యంగా, 'పిల్లన గ్రోవిగ మారితిరా...' అనే పాట సాహిత్యపరంగా ఎంత ఉత్తమంగా ఉందో, సంగీతపరంగా కూడా అంతే ఉత్తమస్థాయిలో ఉంది. సుమధురంగానే

కాకుండా, మనసును ఏదో తెలీని విషాదస్థితికి తీసుకుని పోయే విధంగా 'ఏమనుకున్నా ఏముంది?' అనే పాట బాణీని కోదండ పాణి సమకూర్చారు. పి.సుశీల, ఎస్.జానకి, పిఠాపురం నాగేశ్వరరావు, ఘంటసాల, జమునారాణి వంటి గాయనీగాయకుల చేత, రసభావాదులకు అనుగుణంగా ఆయన పాడించారు. పిఠాపురం పాడిన 'నను భవదీయదాసుని...' లాంటి పద్యాల్ని, కోదండపాణి ఆలపింపజేసిన తీరు కొనియాడదగింది. నేపథ్య సంగీతాన్ని అందించడంలోనూ ఆయన తన ప్రత్యేకతను చాటుకున్నారు. మోహన్ తీర్థయాత్రల్ని చేస్తున్న సందర్భంలో ఒకమారు– 'వైష్ణవ జనతో...' అనే గీతపుబాణీని, రెండో పర్యాయం 'రఘుపతి రాఘవ రాజారామ్...' అనే గీతపుబాణీని ఆయన నేపథ్యంలో వినియోగించిన విధానం అభినందనీయం!

చిరస్థాయిగా జమున

నాయిక ప్రాధాన్యం గల ఈ చిత్రంలో జమున కథానాయిక పాత్రను పోషించారు. స్వాభిమానవతి, కుటుంబం కోసం ప్రాణాలర్పించిన త్యాగమయి 'జానకి' వంటి ఉదాత్త పాత్రలో జమున్ తన నటనా ప్రావీణ్యాన్ని బాగా ప్రదర్శించి ఇటు ప్రేక్షకులనూ, అటు విమర్శకులనూ మెప్పించ గలిగారు. ముఖ్యంగా మహిళా ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారామె ఈ పాత్రద్వారా! శోకరసాభినయంలో అవధులు అతిక్రమించకుండా, మితంగా నటించడం వల్ల, జమున ప్రేక్షకుల సానుభూతిని చూరగొన్నారు. భర్త మరణవార్త విన్నప్పుడు, నాగేంద్రకి లొంగిపోవాల్సి వచ్చినపుడు ఆమె నటన అసాధారణస్థాయికి చేరింది. ఈ చిత్రం జమున సినీ జీవితంలో ఒక 'కలికితురాయి' అని అభివర్ణించవచ్చు! ఆమె శ్రమ వృధా కాలేదు. ఐర్లండ్‌లో జరిగిన కార్క్ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో జమున నటనకి గొప్ప పురస్కారం లభించింది. ఆమె నటన విదేశీప్రముఖుల ప్రశంసలకి పాత్రమైంది.

అన్నపూర్ణమ్మగా కన్నాంబ అత్యంత సహజంగా నటించారు. ఆమె నటించిన ఆఖరు చిత్రమిది. మరణానంతరం విడుదలైంది. జమీందారిణి ఠీవీ, స్త్రీ సహజమైన కారుణ్యం, అవసరమైనపుడు కాస్తంత కరకుదనం ఆమె తన హావభావాల ద్వారా అద్భుతంగా ప్రదర్శించారు.


కీలుబొమ్మలు నిర్మాత గంగాధరరావు

వెన్నెల వేడిగా ఉంటే, పాలు నల్లగా ఉంటే, కన్నాంబ ఓవరాక్షన్ చేస్తే చెప్పుకోదగ్గ వింతలు, విశేషాలు అవుతాయి. అదే కన్నాంబ స్వాభావికగా నటిస్తే, అదో గొప్ప విశేషం కాదు! 'రాధ'గా వాసంతి చాలా బాగా నటించి, తనలోని టాలెంటును చక్కగా నిరూపించుకున్నారు. తమ కుటుంబానికి మోహన్ ఆర్థికసాయం చేయగా, ఆ డబ్బును అతనికి తిరిగి ఇచ్చేసే సన్నివేశంలో రాధ పడే బాధను వాసంతి తన ముఖ కవళికలలో అద్భుతంగా ప్రదర్శించారు. తులసమ్మ విధవప్పగా పువ్వుల లక్ష్మీ కాంతమ్మ పాత్రోచితంగా నటించినా, ఆ పాత్ర చిత్రణలోని లోపాల కారణంగా, ఆమె ప్రదర్శించే 'అతి' కాఠిన్యాన్ని మనం హరాయించుకోలేము!.

'మోహన్'గా కొంగరజగ్గయ్య ఉన్నంతలో బాగా నటించినా, ఆ పాత్రకి అంతకన్నా నటించే ఆస్కారం లేకపోవడం వల్ల, జగ్గయ్య నటనా కౌశల్యం మరుగుపడిపోయింది. 'హరి'గా చలం హుషారుగా నటించారు. కథలోని కీలక సన్నివేశాల్లో అటు 'మోహన్' పాత్రగాని, ఇటు 'హరి' పాత్రగాని ఉండకపోవడం వల్ల, జగ్గయ్యలాగే టాలెంటెడ్ నటుడైన చలానికి సైతం నటించే అవకాశం లభించలేదు! 'రామశేషయ్య' పాత్రలో గుమ్మడి వేంకటేశ్వరరావు ఎంత బాగా నటించినా, మరణ సన్నివేశంలోని 'మెలోడ్రామా'కి అంత గొప్ప నటుడూ బలిపశువుగా మారకతప్పలేదు! జమీందారు 'నాగేంద్ర' గా చంద్రశేఖర్ విలనిజాన్ని చాలా బాగా ప్రదర్శించాడు. తత్వవేత్త అతిధిపాత్ర, చిత్తూరు వి.నాగయ్య ధరించడం వల్ల, ఆరవ వేలువంటి ఈ అనవసరపు పాత్రకి ఒక అందం వచ్చింది. ఈ చిత్రానికి గొప్ప అలంకారం, జానకి ముసలి భర్తగా అతిథిపాత్రలో తళుక్కున మెరిసిన మహానటుడు ముదిగొండ లింగమూర్తి. ఆయన ఈ చిత్రంలో కనిపించింది కేవలం రెండే రెండు సన్నివేశాలలో! అయినా, ఆ రెండు సన్నివేశాలే చాలు – లింగమూర్తి అభినయ కౌశల్యాన్ని వేనోళ్ల చాటి చెప్పడానికి. పెళ్లిలో ఆయన చూపిన చూపులు, ఆ చూపుల్లో కనబరచిన వివిధ భావాలు–ఆయన మహానటుడని సాక్ష్యం ఇస్తాయి. లింగమూర్తి నటనా సామర్థ్యం కారణంగా, ఆ వృద్ధుని పాత్ర ప్రవర్తించిన తీరు సమర్థనీయమనిపిస్తుంది.

ఛాయాగ్రహణం అద్భుతం

జె. సత్యనారాయణ ఈ సినిమాకి ఛాయా గ్రహణాన్ని నిర్వహించారు. మోహన్ తీర్థయాత్రలను చేస్తున్న సన్నివేశాలను చిత్రీకరించడానికి కాశీవిశ్వనాథ దేవాలయం, శ్రీరంగంలోని రంగనాథుని ఆలయం వంటి పలు దేవాలయాల మీద మోహన్‌ని ఆయన సూపర్ ఇంపోజ్ చేశారు. మెరుపులు, కారుమబ్బులకు సత్యనారాయణ రొటీన్‌గా లైబ్రరీ షాట్స్‌ను ఉపయోగించారు. భూత, భవిష్యత్ కాలాలకు సంబంధించిన దృశ్యాలను, జానకి చూస్తున్న సందర్భంలో ఆయన జానకి ఉన్న ఫ్రేమ్ లోనే కుడి, ఎడమ మూలలలో బాక్సుల్ని సృష్టించి, వాటిలో ఆ దృశ్యాల్ని చూపించారు. టైటిల్స్‌ను బాగా చిత్రీకరించారు. 'ఏమనుకున్నా ఏముంది?' పాటను చిత్రీకరించే సందర్భంలో తెల్ల చీరను ధరించిన జానకి బ్యాక్ గ్రౌండ్ అంతా నలుపు చేసి షాట్స్‌ను కంపోజ్ చేసిన తీరు చాలా చాలా బాగుంది! అయితే రామశేషయ్య మరణించే సన్నివేశంలో లైటింగ్ కాస్త ఎక్కువ బ్రైట్‌గా ఉంది. కొద్దిగా డిమ్ చేసి ఉంటే, ఆ సన్నివేశంలో విషాదం మరింతగా పండేది. రాత్రి తన ప్రేయసిని హరి పిల్లికూతలతో మేల్కొలిపే దృశ్యంలో, అతణ్ణి పగటి వెలుగును పోలిన బ్రైట్ లైట్‌లో చూపించడం దారుణం! ఇలాంటి సాంకేతిక లోపాలు కనబడుతున్నా, మొత్తం మీద సత్యనారాయణ సినిమాటోగ్రఫీ బావుందనే చెప్పాలి!

బోధపడని అంతర్యం!

ఈ చిత్రానికి వి.సూరన్న కళాదర్శకత్వం



కీలుబొమ్మలు చిత్రనాయిక జమున

వహించారు. ఆయన కళా దర్శకత్వం లోపభూయిష్ఠంగా ఉంది. ఇన్ కంటాక్స్ లెక్కల్ని చూడగలిగినంతటి విద్యావంతుడైన రామశేషయ్య ఇంటి ప్రాంగణంలో, ఎడ్లబండి చక్రాన్ని ఉంచాల్సిన అగత్యం ఏమిటి? చాలా విలువైన విగ్రహాలుగా స్క్రిప్టులో శివపార్వతులు, బుద్ధ విగ్రహాల్ని ప్రస్తావించగా, చవకగా దొరికే మట్టి విగ్రహాల్ని, ఆయా సన్నివేశాల్లో ఉపయోగించడంలో కళా దర్శకుని అంతర్యం ఏమిటి? అన్నపూర్ణమ్మ ఇల్లు, ఆ ఇంట మోహన్ గది మొదలగు సెట్టింగులలో ఇంటీరియర్ డెకరేషన్ కొంత నయం!

'పోతరాజు' మేకప్ బాధ్యతను వహించిన ఈ చిత్రంలో నాయిక జానకి పెద్దమ్మ పాత్రను పోషించిన పి.లక్ష్మి కాంతమ్మ ముఖానికి, పౌడర్ మరీ దట్టంగా పులమడం బాగులేదు! వి.ఎస్ గాంధీ ఈ చిత్రానికి దుస్తుల్ని సమకూర్చారు. బాగా పొడుగరి అయిన వాసంతికి గాంధీ, లంగా, ఓణీల్ని వేయించడం వల్ల, ఆమె బట్టలు తొడిగిన గెడకర్రలా వికారంగా ఉంటారు. చీరలలోనే, ఆమె చాలా సహజంగా, అందంగా ఉంటారు. ఈ చిత్రంలో నృత్య దర్శకత్వం వహించిన 'చిన్ని –సంపత్' లకు తమ ప్రతిభను చూపేందుకు పెద్దగా అవకాశం లేదు! 'ఎందుకో ననుకుంటి...' నృత్యగీతాన్ని ఆ ఉభయులూ బాగా ఉపయోగించుకొని డాన్సును బాగానే కంపోజ్ చేశారు.

మరొకరు అయి ఉంటే...

నిరుపమాదేవి రాసిన బెంగాలీనవల సున్నిత హృదయ స్పందనలను, సాహసోపేతంగా మన ముందుంచుతుంది. ఇటువంటి నవలను ఏ.బి.ఎన్ ఈ చిత్రానికి సహాయ దర్శకుడిగా పనిచేసిన పి.సాంబశివరావు తర్వాత అగ్రశ్రేణి దర్శకులయ్యారు. "అర్ధరాత్రి" చిత్రం దర్శకత్వం చేయడంతో, ఈయనను ఇప్పటికీ పరిశ్రమలో "అర్ధరాత్రి సాంబశివరావు" అంటుంటారు తమాషాగా.

బి.ఎన్. రెడ్డిగారో, బి.ఎస్ నారాయణగారో తీసుంటే, ఈ చిత్రం వారి నిబద్ధత కారణంగా ఓ కళాఖండంగా తయారై ఉండేది. కానీ కమర్షియల్ చిత్రాల దర్శకుడైన సి.ఎస్.రావు దర్శకత్వం వహించినందువల్ల, ఈ సినిమాకు ఆ యోగం దక్కలేదు. నాలుగు పాటలు, ఆరు ఆటలు కలిపి మూడు గంటల ఆట నడిపించటం ఒక ఎత్తు (మామూలుగా జరిగేదే!) అలా కాకుండా, వాస్తవికతను నూరిపోసి, నూటికి నూరు పాళ్లు వాస్తవిక ఫక్కీలో తీయటం మరో పద్ధతి. ఈ చిత్రంలో రెండూ జరిగాయి. అందువల్ల ఆ వర్గానికి, యీ వర్గానికీ అతీతంగా చిత్రం తయారైంది. పేలవమైన హాస్యం, ప్రయోజన రహితమైన పాత్రలు, చిరాకును కలిగించే మెలోడ్రామా– ఈ సినిమాను బాగా దెబ్బతీసాయి. సి.ఎస్ రావు సినిమాకి అవసరమైన స్థల, కాలాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసారు. దీనివల్ల చిత్రకథ ఏ స్థలంలో, ఏ కాలంలో జరుగుతోందో మనకు అస్సలు బోధపడదు. ఇందుకు ఉదాహరణగా, ఆరంభంలో, అన్నపూర్ణమ్మ ఇంట్లోనే శరభయ్య ఉన్నాడేమో అనిపించేలా ఉండే సన్నివేశాన్ని పేర్కొనవచ్చు! సి.ఎస్.రావు తన రొటీన్ పద్ధతిలోగాక కొంచెం విభిన్నంగా, ఈ సినిమాను తీసివుంటే మనకి ఒక మంచి ఆర్ట్ ఫిలిం మిగిలి ఉండేది!

ఎన్నో ఘనతలు

ఈ చిత్రం ఐర్లండ్‌లో ఏర్పాటు చేయబడిన అంతర్జాతీయ చలన చిత్ర మహోత్సవంలో పాల్గొన్నది. 14.09.1965 న అక్కడ ప్రదర్శితమైన ఏకైక భారతీయ చిత్రం ఇదే కావడం విశేషం. పి గంగధరరావు, సి.ఎస్ . రావు, కొంగర జగ్గయ్య, వాణీ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్ మేనేజింగ్ పార్టనర్ ఎ.ఎస్.ఆర్ ఆంజనేయులు ఆ మహోత్సవంలో పాల్గొన్నారు. జమున కూడా పాల్గొనవలసి ఉంది. అయితే అంతకు ముందు నెలలో అప్పుడే ఆమెకు పెళ్లయింది. నవవధువు కావడంతో ఆమె వెళ్లలేకపోయారు. భారతదేశంలోని మధ్యతరగతి కుటుంబ జీవితాన్నిఅత్యంత వాస్తవికంగా చిత్రించిన చిత్రమని అక్కడి విదేశీయులు ఎంతగానో ఈ చిత్రానికి ప్రశంసించడం చెప్పుకోదగ్గది. మన రాష్ట్ర ప్రభుత్వం నుండి ద్వితీయ ఉత్తమ చిత్రంగా రజతనందిని కైవసం చేసుకుందీ చిత్రం.

జమున, గుమ్మడి, కన్నాంబ, లింగమూర్తి, జగ్గయ్య వంటి సీనియర్ నటులు–కూర్మావతారం మంథర పర్వతాన్ని ఉద్ధరించిన విధంగా–తమ నటనా ప్రతిభతో ఈ చిత్రాన్ని ఉద్ధరించారు. కోదండపాణి తన సంగీతామృతంతో ఈ సినిమాకి ప్రాణదానం చేసి, తను అమరుడయ్యాడు. గీత రచయితలు గాయనీ గాయకులు ఈ సినిమాను అంగరక్షకుల వలే కాపాడారు. వీరందరి ఉమ్మడి కృషి ఫలితంగా, ఈ చిత్రం అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో పాల్గొనగలిగే స్థాయిని సంపాదించుకుంది.

ఏది ఏమైనా, తెలుగు చలన చిత్ర చరిత్రలో "కీలుబొమ్మలు" సినిమాకు ఉన్న ప్రాధాన్యాన్ని మనం తీసి పారేయలేం! తెలుగు సినిమా ఉత్థాన పతనాల అధ్యయనాన్ని చేసే జిజ్ఞాసువులు, ఈ సినిమాను చూడాల్సిన ఆవశ్యకత చాలా ఉంది! ఒక కళాత్మకచిత్రంలో ఉండాల్సిన అంశాలు ఏమిటో, ఉండకూడని అంశాలు ఏమిటో – మనకు ఈ సినిమా చూస్తే బాగా అర్థమౌతుంది. అందుకోసమైనా మనం ఈ సినిమాను మనం తప్పక చూడాలి! అయితే...ఈ చిత్రం డివిడి కాదు కదా, కనీసం సి.డి కూడా ప్రస్తుతం మార్కెట్టులో దొరకడం లేదు!

– డా. కంపల్లె రవిచంద్రన్

వేసవిపై బ్రహ్మాస్త్రం మజ్జిగ



మజ్జిగని తెలుగువారు తీసుకున్నంతగా ఉత్తరాది వారికి అలవాటు లేదు. అక్కడ గోసంపద ఎక్కువ. ఆంధ్రప్రాంతం గేదెలకు ప్రసిద్ధి. అందుకే దీన్ని 'మాహిష మండలం' అన్నారు. 2000 యేళ్ళక్రితం ఆంధ్రప్రాంతాన్ని 'టోలెమీ' అనే విదేశీ యాత్రికుడు 'మైసోలియా (మాహిష రాజ్యం) అని పిలిచాడు. ఆదినుండీ మనకు గేదెపాలు, పెరుగు, మజ్జిగ వాడకం ఎక్కువ. ఆవుపాలకన్నా చిక్కగా ఉంటాయి, గట్టిగా తోడుకుంటాయి, కాబట్టి తెలుగువారికి గేదె చల్ల ఇష్టపాత్రం.

కాళిదాసు భోజరాజు ఆస్థానంలో ఉన్న సమయంలో గేదెపెరుగు గురించి ఒక చక్కని కథ ప్రచారంలో ఉంది. కవిత్వం చెప్తే భోజరాజు ఆదరిస్తాడని ఎవరో అంటే, ఆశపడ్డ ఓ పేదవాడు కష్టపడి శ్లోకం మొదటి పాదాన్ని "భోజనం దేహి రాజేంద్రా! ఘృత సూప సమన్వితం" అని వ్రాశాడు. కానీ, ఎంత ప్రయత్నించినా రెండో పాదం పూర్తి చేయలేకపోయాడు. దారిన పోతున్న కాళిదాసు అతని అవస్థ గమనించి, "మాహిషంచ శరచ్చంద్ర చంద్రికా ధవళం దధీ"అని పూర్తి చేసి ఇచ్చాడట. "పప్పూ, నెయ్యీ వేసిన భోజనాన్ని పెట్టించవయ్యా రాజా!" అనేది మొదటి పాదం. "గేదె పాలను తోడు పెట్టిన శరత్కాల పున్నమి చంద్రుడిలాంటి తెల్లని గడ్డపెరుగు కూడా పెట్టించు" అనేది రెండో పాదం.

నెయ్యి వేసిన పప్పన్నం, గేదెపాలను తోడెట్టిన తెల్లని గడ్డపెరుగు ఉత్తరాది వారి అలవాట్లు కావు. అవి తెలుగు వారికే సాధ్యం కాబట్టి, ఈ కథ తెలుగువారికి సంబంధించింది కావచ్చు. కాళిదాసు తెలుగువాడని పండితుల అనుమానం.

ఇప్పుడంటే ఇంటి కొచ్చిన అతిథులకు కాఫీ టీ ఇచ్చి అతిథి మర్యాదలు చేస్తున్నాం. కానీ, పూర్వం తెలుగిళ్లలో అతిథులకు 'మజ్జిగ' ఇచ్చి గౌరవించేవాళ్ళు. మజ్జిగని "దాహం" అనే పిలుస్తారు మనవాళ్ళు. దారి బడలిక, దప్పిక తగ్గి అతిథి సేద తీరేవాడు. మజ్జిగ ప్రయోజనం అదీ!

పెరుగు–మజ్జిగల రుచి, గుణాలు వేర్వేరు. తోడుకున్న పెరుగుకన్నా బాగా చిలికిన మజ్జిగలో తేలికగా అరిగే స్వభావం ఉంటుంది. మజ్జిగ వగరు రుచి కలిగి ఉంటాయి. వగరు రుచి శరీరంలో విషదోషాలను హరించేందుకు తోడ్పడుతుంది. అందుకని పాలకన్నాపెరుగు, పెరుగుకన్నా చిలికినమజ్జిగ గుణవత్తరంగాఉంటాయి.

తోడుపెట్టటం కోసం, నాలుగు మజ్జిగచుక్కలు పాలలోకలుపుతాం. ఈ మజ్జిగలో లాక్టోబాసిల్లై అనే ఉపయోగపడే బాక్టీరియా ఉంటుంది. ఈ బాక్టీరియా పాలలోచేరి, ఒకటి రెండై, రెండు అనేకమై పాల నిండా ద్విగుణం బహుళంగా వ్యాపిస్తాయి. అవి ఆమ్లమాధ్యమంలో పెరుగుతాయి కాబట్టి, పాలుపెరుగులా తోడుకుంటాయి.

మజ్జిగకు అనేక రూపాలు, అనేక పేర్లూ ఉన్నాయి. వేటి గుణాలు వాటివి. మనం ఎక్కువగా నాలుగోవంతు నీళ్ళు కలిపిన తక్రాన్ని (చిక్కని మజ్జిగ) వాడుతాం. అందుకని మజ్జిగకు 'తక్రం' అనే పేరు స్థిరపడింది. ఇది అన్ని దోషాలనూ హరించేదిగా ఉంటుంది. బాగా చిలికితేనే మజ్జిగకు తేలికగా అరిగే గుణం వస్తుంది. గేదె పెరుగు కన్నా ఆవుపెరుగు ఎక్కువ తేలికగా అరుగుతుంది.

పెరుగునిండా లేదా చిలికిన మజ్జిగనిండా ఉండే ఉపయోగకారక బాక్టీరియాపేగుల్ని సంరక్షిస్తుంది. పెరుగు 'వాతం' చేస్తుంది. కానీ, బాగా చిలికిన మజ్జిగ వాతాన్ని, వేడినీ, ఎసిడిటీనీ తగ్గిస్తాయి. అందుకే, జీర్ణకోశ వ్యాధులన్నింటిలోనూ, వాతవ్యాధులన్నింటిలోనూ ఔషధంలా ఉపయోగ పడతాయి మజ్జిగ.

ఫ్రిజ్జు చల్లదనం లేని మజ్జిగ తాగితే ఎక్కువ సేపు దాహార్తి కలగకుండా ఉంటుంది. బాక్టీరియా ఉపయోగాన్ని పూర్తిస్థాయిలో పొందగలుగుతాం. శరీరంలో నీటి సమతుల్యతను ఈ మజ్జిగ కాపాడతాయి. 92% నీరు, 8% పాల ప్రొటీన్, పిండిపదార్థాలు, లిపిడ్స్, క్యాల్షియం లాంటి ఇతర ఖనిజాలు, విటమిన్లూ మజ్జిగలో ఉంటాయి. పాలలో ఉండే ప్రొటీన్ కష్టంగా అరిగి వాతాన్ని పెంచేదిగా ఉంటుంది. అందుకే, జున్నుపాలు వాతం చేస్తాయి. పాలను తోడు పెట్టినందువలన పాలలో ఉండే ప్రొటీన్ తేలికగా అరిగేదిగా మారుతుంది. తద్వారా రియాక్షన్ తగ్గుతుందని ఆధునిక వైద్య శాస్త్రం చెప్తోంది. పాలను తోడు పెట్టినందువలన అందులోని లాక్టోజ్ అనే పంచదార పదార్థాన్ని బాక్టీరియా తినేస్తాయి. కాబట్టి, షుగర్ రోగులకు పాలకన్నా పెరుగు, పెరుగుకన్నా మజ్జిగ ఎక్కువ ఉపయోగకరంగా ఉంటాయి.

'యాంటీ బయాటిక్' ఔషధాలు బాక్టీరియాతోనే తయారౌతాయని అందరికీ తెలుసు. చెడ్డ బాక్టీరియాను ఎదుర్కొనే విధంగా శరీరాన్ని ఇవి ప్రేరేపిస్తాయి. కానీ, మజ్జిగలో ఉండే బాక్టీరియా శరీరంలోని చెడ్డ బాక్టీరియా మీదనేరుగా దాడి చేస్తాయి. అందుకని, మజ్జిగని 'ప్రో బయాటిక్ ఔషధం' అని పిలుస్తారు. ఇవి విటమిన్లు తదితర పోషక విలువలను వంట బట్టేలా చేస్తాయి. జీర్ణప్రక్రియని సక్రమంగా నిర్వహిస్తాయి. శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. గుండె జబ్బులూ, కేన్సర్ లాంటి వ్యాధుల్ని అదుపు చేయటానికి తోడ్పడతాయి. మజ్జిగపైన తేరుకున్న నీటిలో ఇవి మరింత ఎక్కువ ఉంటాయి. అందుకని, జీర్ణకోశ వ్యాధుల్తో బాధపడేవారు మజ్జిగ నీటిని తాగటం మంచిది.

"హిమాలయాల్లో పాలు తోడుకోక పోవటం వలన మజ్జిగ దొరకవు కాబట్టి, కైలాసంలో ఉండే పరమ శివుడికి, మజ్జిగ తాగే అలవాటు లేదు. అందుకే, ఆయన నీలకంఠుడయ్యాడు. పాలసముద్రంలో ఉండే విష్ణుమూర్తికి కూడా మజ్జిగ దొరకవు కాబట్టే, ఆయన నల్లని వాడయ్యాడు!. స్వర్గంలో 'సుర' తప్ప మజ్జిగ ఉండవు కాబట్టి, ఇంద్రుడు దుర్బలుడయ్యాడు. మజ్జిగ తాగే అలవాటే గనక ఉంటే, చంద్రుడుకి క్షయ వ్యాధి, వినాయకుడికి పెద్ద పొట్ట, కుబేరుడికి కుష్ఠురోగం, అగ్నికి కాల్చే గుణం ఇవన్నీ వచ్చేవే కాదు" అంటూ, యోగ రత్నాకరం అనే వైద్య గ్రంథంలో ఓ చమత్కార విశ్లేషణ కనిపిస్తుంది. మజ్జిగ తాగేవాడికి ఏ వ్యాధులూ కలగవనీ, విషదోషాలు, దుర్బలత్వం, చర్మరోగాలు, క్షయ, కొవ్వు, అమిత వేడి తగ్గిపోతాయనీ, శరీరానికి మంచి వర్చస్సు కలుగుతుందనీ దీని భావం. అక్కడ దేవతల కోసం అమృతాన్నీ, ఇక్కడ మానవుల కోసం మజ్జిగనీ భగవంతుడు సృష్టించాడట! మజ్జిగ ప్రాధాన్యత అంతటిది.

ఒక గ్లాసు మజ్జిగలో తగినంత పంచదార, కొద్దిగా ఉప్పు, కొద్దిగా తినే షోడా (సోడాబైకార్బ్), ఒక నిమ్మకాయ రసం కలిపి తాగితే వడకొట్టకుండా ఉంటుంది. ఇది అమీబియాసిస్, పేగుపూత, రక్త విరేచనాలు, కలరా వ్యాధుల్లో ఇవ్వదగిన పానీయం. వేసవి కాలానికి అనుకూలంగా ఉంటుంది. వడదెబ్బ తగలనీయదు. శరీరంలో వేడిని తగ్గిస్తుంది. తక్షణం శక్తినిస్తుంది. కామెర్ల వ్యాధిలో మేలు చేస్తుంది. చెవిలో హోరు (టినిటస్), చెవుల్లో తేడాల వలన కలిగే తలతిరుగుడు (వెర్టిగో) లాంటి వ్యాధులకు ఇది గొప్ప ఔషధం.

మజ్జిగతో తయారు చేసిన 'రసాల' అనే ఓ ప్రసిద్ధ పానీయం ఉంది. అరణ్యవాసంలో ఉన్న పాండవుల్ని చూడాలని శ్రీకృష్ణుడు వస్తే, భీముడు స్వయంగా దీన్ని తయారు చేసి ఇచ్చాడట. అలాగే తన ఆశ్రమానికి శ్రీరాముడు వచ్చినప్పుడు భరద్వాజ మహర్షి ఇచ్చిన విందులో 'రసాల' కూడా ఉంది. అలసటను, దప్పికను, శోషను (డీహైడ్రేషన్), నిస్సత్తువనూ తగ్గించి తక్షణశక్తి నిచ్చే పానీయం ఇది. నీళ్ళు కలపకుండా, మీగడ తీయకుండా చిలికిన మజ్జిగని 'ఘోలకం' అంటారు. మీగడ తీసేసి, పెరుగు మాత్రమే చిలికింది మధితం. నాలుగో వంతు నీళ్ళు కలిపి చిలికింది 'తక్రం'. సగం నీళ్ళు కలిపి చిలికింది 'ఉదశ్విత్తం'. ఇలా మజ్జిగకు అనేక రూపాలు, అనేక పేర్లూ ఉన్నాయి. వేటి గుణాలు వాటివి. మనం ఎక్కువగా నాలుగోవంతు నీళ్ళు కలిపిన తక్రాన్ని (చిక్కని మజ్జిగ) వాడుతాం. అందుకని మజ్జిగకు 'తక్రం' అనే పేరు స్థిరపడింది. ఇది అన్ని దోషాలనూ హరించేదిగా ఉంటుంది. బాగా చిలికితేనే మజ్జిగకు తేలికగా అరిగే గుణం వస్తుంది. గేదె పెరుగు కన్నా ఆవుపెరుగు ఎక్కువ తేలికగా అరుగుతుంది.

పెరుగును ఫ్రిజ్జులోంచి తీసి, బాగా చిలికి, చల్లదనం ఆరాక తాగితేనే ఆ మజ్జిగ మేలు చేస్తాయి. ధనియాలు, జీలకర్ర, శొంఠి మూడింటినీ దంచి, తగినంత ఉప్పు చేర్చిన పొడిని గ్లాసు మజ్జిగలో ఒక చెంచా మోతాదులో కలుపు కొని తాగితే మరింత మేలు చేస్తాయి. జలుబు, పడిశభారం ఉన్నవాళ్ళు మజ్జిగని గోరువెచ్చగా కాచి తాగటం మంచిది.

పుల్లని మజ్జిగలో సగభాగం గోరువెచ్చని పాలు కలిపితే దాన్ని 'కూర్చిక' అంటారు. ఈ 'కూర్చిక'లో బెల్లం తగినంత చేరిస్తే "తేమనం" లేదా 'తిమ్మనం' అంటారు. బెల్లానికి బదులుగా అల్లం, మిర్చి, కొత్తిమీర, ఇతర సంబారాలు వేసి కాచిన మజ్జిగ పులుసుని కూడా తేమనం అనే పిలుస్తారు. బెల్లం వేస్తే 'స్వీటు తేమనం'. కారం వేస్తే 'హాటు తేమనం'. మజ్జిగలో పంచదార లేదా తేనె కలిపిన పానీయమే లస్సీ! వేసవికాలంలో నిమ్మరసం, జీలకర్ర పొడి, ఉప్పు, పంచదార కలిపి పొదీనా ఆకులు వేసిన లస్సీ వడ దెబ్బ తగలకుండా కాపాడుతుంది.

పెరుగు ఆవడలు, బియ్యపు రవ్వని పెరుగులో నానబెట్టి చేసిన 'చల్లపిండి (ఉప్మా)', దద్ధ్యోదనం, పులిబొంగరాలు, మైసూరు బజ్జీలు, పుల్లట్లు, పుల్ల చక్రాలు, పెరుగు పచ్చడి (రైతా) ఇలా ఇంకా అనేక రకాల వంటకాలు పెరుగు లేదా మజ్జిగతో తయారు చేస్తుంటారు మనవాళ్ళు.

రాత్రి వండిన అన్నంలో పడుకోబోయేముందు మజ్జిగ పోసి, ఉదయాన్నే తినటం ఉత్తమమైన ఆహారం. ఇడ్లీ అట్టు పూరీ, బజ్జీలకన్నా మేలైనది, శక్తిదాయకమైనది. అన్నంలో పెరుగు కలిపితే దాన్ని చల్ది అన్నం, చల్లన్నం, చద్దన్నం అంటారు. ఇది అమ్మవారికి ప్రీతి అని చల్ది నివేదన పెడతారు. చద్దన్నం అంటే పాచిపోయిన అన్నం అనే అర్థం సరైనది కాదు. ఉదయాన్న మెతుకు తగలకూడదనే లేనిపోని అపోహలు మానుకుని, కనీసం ఎదిగే పిల్లలకైనా చద్దన్నం అంటే పెరుగన్నం లేదా మజ్జిగ అన్నం పెట్టి బడికి పంపితే వాళ్ల తెలివితేటలు పెరుగుతాయి. మజ్జిగకు సమ ఉజ్జీయే లేదు.

– డా. జి వి పూర్ణచందు

స్వరాధిదేవత



ప్రముఖ సినీ నేపథ్య గాయని పి. సుశీల తాజాగా 'గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్'కు ఎక్కారు. 'పులపాక సుశీలా మోహన్ (జననం 1935) 1960ల నుంచి 6కు పైగా భారతీయ భాషల్లో 17,695 సోలో, డ్యూయట్, కోరస్ సహకారమున్న పాటలు రికార్డ్ చేశారు. ఆమె ఇప్పటి దాకా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ తదితర భాషల్లో సినీ, ప్రైవేట్ పాటలన్నీ కలిపి దాదాపు 40 వేల పాటలు పాడినట్లు ఒక అంచనా. ఈ గాన కోకిల సినీ రజతోత్సవ సందర్భంగా 1977లో ప్రచురితమైన ఓ సంచికలో మహాకవి దాశరథి కృష్ణమాచార్య రాసిన వ్యాసం- స్వరాధిదేవత. "దాశరథి సినిమా పాటలు" పేరిట ఇటీవల కవి ప్రభాకర్ సంకలించిన పుస్తకం నుంచి ఈ వ్యాసం పునర్ముద్రిస్తున్నాం, సుశీలమ్మకి అభినందనగా-

ఆందోలికారాగంలో త్యాగరాజస్వామి వారి కీర్తన ఒకటి వుంది:

"రాగసుధారస పానము చేసి రాజిల్లవె ఓ మనసా!
యాగ యోగ త్యాగ భోగఫల మొసంగే
సదాశివ మయమగు నాదోంకార స్వర
విదులు జీవన్ముక్తులని త్యాగరాజు తెలియు"

నాదోంకారస్వరం తెలిసిన వారు జీవన్ముక్తులు, అన్నారు త్యాగరాజస్వామి వారు. రాగసుధారస పానము చేసి మనసును రాజిల్లమన్నారు. స్వామివారు తన జీవితాన్ని నాదానికీ, రాగానికీ అంకితం చేశారు. చిరకీర్తి సాధించారు. అయితే త్యాగరాజు కోరింది ప్రపంచంలో అంతా నాదోపాసన చేయాలనీ, తరించాలనీ, జీవన్ముక్తులు కావాలనీ.

రమారమి పదివేల, వైవిధ్యంగల పాటల పాడి, అనేక భాషలలో – ముఖ్యంగా తెలుగు, తమిళ భాషలలో – సామాన్య ప్రేక్షకుని నుండి – శ్రోత నుండి విద్యాంసుల వరకు అలరించిన సోదరి సుశీలగారి గానకౌశలం వర్ణనకు అందదు.

సినిమా మాధ్యమం ఆబాలగోపాలానికీ అందుబాటులో ఉండేది. ఆ మాధ్యమం ద్వారా ఏది అందించినా కోట్లాది ప్రజలకు అందులో ఆ ఘనత వుంది.

సుశీలగారు జయదేవ మహాకవి అష్టపదులు, త్యాగరాజస్వామివారి కీర్తనలు గానం చేశారు. నావంటి సామాన్య రచయిత పాటలూ పాడారు.

ఇటీవల పూజ చిత్రంలో "నీ దయరాదా" అనే త్యాగరాజకృతి పాడి 'భేష్' అనిపించుకున్నారు సుశీలగారు. అలాగే జయదేవ మహాకవి విరచిత "జయజగదీశ హరే" "చందన చర్చిత నీల కళేబర పీతవసనవనమాలీ", పాడి "సేబాసు" అనిపించుకున్నారు.

ఇక జానపదగేయాలు, యుగళగీతాలు, బృందగీతాలు, శృంగారగీతాలు, మనస్సును ఆర్ద్రపరిచే కరుణామయ గీతాలు, అనేక రసాలను పండించే పాటలు వేలకువేలు పాడిన సుశీలగారి గానంలోని వైవిధ్యం గురించి పరిశీలించినప్పుడు ఆశ్చర్యం వేస్తుంది. ఆమె గానసరస్వతి. బహుముఖీనమైన సుశీలగారి ప్రతిభ అంత సులభంగా అందరికీ



సుశీలగారు "అత్తాన్ ఎన్నత్తాన్" అన్న పాట పాడిన కొత్తలో నేను మద్రాసు వచ్చాను. అంతటా అదే పాట తెలుగుగాయని ఇంతగా తమిళుల ఆదరానికి పాత్రురాలు అయిందే! అని మురిసిపోయాను. ఆమె పాతికేళ్ళ సంగీత జీవితంలో – తాను పాడిన వేల వేల పాటలతో లక్షలాది – కాదు కోట్లాది – శ్రోతలను అలరించింది.

సంపూర్ణంగా అర్థమయేదికాదు.

పందొమ్మిదివందల అరవై ప్రాంతంలో కావచ్చు నేను కొత్తగా మద్రాసు వచ్చి, మిత్రులు నాగేశ్వరరావుగారి అతిథిగా ఉన్నాను. ఆయన మహానటుడు. వారి ఇంట్లో అతిథిగా ఉండేభాగ్యం కలిగినప్పుడు ఎందరెందరో పరిచయమయ్యారు. మద్రాసుకు అంతకుముందు కొన్నిసార్లు నేను వచ్చివున్నా, మద్రాసును దగ్గరగా, నిండుగా చూచేభాగ్యం నటసామ్రాట్టు అతిథిగా ఉన్నప్పుడే కలిగింది. ఏ వీథికి వెళ్ళినా ఎక్కడికి వెళ్ళినా సుశీలగారి తమిళగీతాలు మారుమ్రోగిపోతుండేవి. సభల్లో, సమావేశల్లో, ఇళ్ళలో, రేడియోలో సుశీల మధురకంఠం వినబడుతుండేది. తెలుగులోనే, హైదరాబాదులోనే అనుకున్నాను, మద్రాసు మహానగరంలోనూ ఇంటింటా సుశీలగారి తీయనిపాట వినబడింది. నిజానికి దక్షిణదేశంలో అంతటా ఆమె గానమాధుర్యమే! దక్షిణం వరకు మాత్రమే ఆమె గానం సేమితమైవుందా? లేదు, కులూ లోయలో ఒక సైనికుడు తన ట్రాన్సిస్టర్ లో సుశీల తమిళగీతం వింటున్నాడు.

తింటే గారెలే తినాలి వింటే సుశీల పాటే వినాలి అన్నాడొక మిత్రుడు సామెతను తారుమారుచేసి. ఎందరో మహావిద్వాంసులైన సంగీత దర్శకులు సృష్టించిన బానీలకు జీవంపోసింది సుశీల, అయితే ఇంతటి కీర్తిని గడించిన సుశీలకు, హీరోయిన్‌కి ప్లేబ్యాక్ పాడడానికి (సావిత్రికి) ప్రముఖ చిత్ర నిర్మాత శ్రీ దుక్కిపాటి మధుసూదనరావుగారు అవకాశం ఇవ్వడంవల్లనే ప్రోత్సాహం లభించింది. 'నిరాశ్రయా నశోభంతే పండితా, వనితా, లతా' అని మన ప్రాచీనులు అన్నమాట సత్యదూరం కాదు, నటులను గాని, గాయనీ గాయకులనుగాని, రచయితలను గాని, విశాల హృదయులైన సుప్రసిద్ధ నిర్మాతలో, దర్శకులో మొదట అవకాశం ఇవ్వాలి.

శ్రీ దుక్కిపాటి మధుసూదనరావుగారు సుశీలగారికి ప్రోత్సాహమివ్వడమే కాదు ఎందరికో చేయూతనిచ్చారు. నన్ను చలనచిత్ర రంగానికి పరిచయం చేసిందీ వారే. మా సోదరి ప్రఖ్యాత రచయిత్రి యుద్ధనపూడి సులోచనారాణిగారి రచనలు వెండితెరకు ఎక్కడానికీ ఆయన ఔదార్యమే కారణం, కొత్త వాళ్ళను లోకానికి పరిచయం చేయాలి అనే తహతహ ఆయనలో,నాడూ నేడూ వుంది.

సుశీలగారు "అత్తాన్ ఎన్నత్తాన్" అన్న పాట పాడిన కొత్తలో నేను మద్రాసు వచ్చాను. అంతటా అదే పాట తెలుగుగాయని ఇంతగా తమిళుల ఆదరానికి పాత్రురాలు అయిందే! అని మురిసిపోయాను. ఆమె పాతికేళ్ళ సంగీత జీవితంలో – తాను పాడిన వేల వేల పాటలతో లక్షలాది – కాదు కోట్లాది – శ్రోతలను అలరించింది. ఈ ఉదాహరణ నభూతో నభవిష్యతి – ప్రతిపాటా ఆమె పాడాలి అనే వారున్నారు. ప్రతి సంగీత దర్శకుడూ ప్రథమంగా ఆమె పాడాలనే అనుకుంటాడు.

ఇక కవుల మాటకొస్తే – మా పాట సుశీల పాడితే ఎంత బాగుండును? అని కలలు కనేవారు కోకొల్లలు. ప్రముఖ కవి 'ఉత్పల' తన "ఈ జంటనగరాలు, హేమంత శిశిరాలు" అనే కావ్యంలో "సుశీల పాడితే తనకు ధన్యత చేకూరుతుంది" అని ప్రతి కవి భావనగా ఆయన వర్ణించాడు. అది సత్యం.

అధిక ప్రచారం పొందిన నా పాటలు సుశీలగారు పాడినవి కావడం నా అదృష్టం. అలా అని ఇతర గాయనీమణులు, గాయక శిఖామణులు పాడినవి అధిక ప్రచారం పొందలేదని కాదు. ఘంటసాల, జానకి కలసి పాడిన "నడిరేయి ఏ జాములో", యువకుడు, ఉత్సాహవంతుడు బాలసుబ్రహ్మణ్యం పాడిన "ఏ దివిలో విరిసిన పారిజాతమో" మొదలైనవి ఆశేష ప్రజాదరణ పొందినవే.

"మనసే కోవెలగా", "పాడెద నీ నామమే", "వినిపించని రాగాలే", "అందెను నేడే అందని జాబిల్లి" ఇలా వ్రాస్తూపోతే నా పాటలు కోకొల్లలుగా సుశీలగారి కంఠమాధుర్యంతో ప్రజలను ఆకట్టుకున్నవి.

నా దృఢ విశ్వాసం ఏమనగా–సుశీల, తనలోని దైవదత్తమైన ప్రతిభను, వుత్పత్యభాసాలలో ద్విగుణీకృతం చేసుకుని స్వరాధిదేవతలా సంగీత లోకాన్ని పాతికెళ్లుగా పరిపాలిసున్నదని. ఆమెలోని ఆ ప్రతిభ అనన్యం. ఆమె సాధన ఆమెకు శ్రీరామరక్ష.

ఆమె చలనచిత్ర జీవిత రజతోత్సవ సందర్భంలో నేను కోరేదొక్కటే– ఆమె ఇలాగే సర్వదా తన అమృతగానాన్ని కోట్లాది ప్రజలకు అందిస్తూ వర్ధిల్లాలి.

స్వరాధిదేవత సుశీల తెలుగు సరిహద్దులను ఏనాడో దాటి అఖిల లోకాన్ని ఆవహించిన సంగీత సుధాజలధి. తెలుగుభాష తెలియనివారు సైతం ఆమె తెలుగుపాటల రికార్డులు కొనుక్కుని మళ్ళీ మళ్ళీ విని ఆనందించిన ఘట్టాలు నాకు తెలుసు. పెద్దలు చెప్పగా కూడా విని రుజువుపరచుకున్నాను.

సుశీల పాడుతుంటే ఆకాశంలో నక్షత్రాలన్నీ ఏకమై బృందగానం చేస్తున్నట్లుంటుంది నాకు. చందమామ వీణ తీగలు పలికిస్తున్నట్లుంటుంది ఆమె పాట వినిపించినప్పుడు. ఆమని అకాలంలో అవతరించినట్లుంటుంది. తోటలో కోకిల 'కూ' అంటే – "నువ్వు అక్కరలేదు, మా సుశీలపాట ఇదో ఈ క్యాసెట్‌లో వుంది, నువ్వు అడవులకు వెళ్ళిపో!" అనాలనిపిస్తుంది. సుశీల పాట వింటుంటే ఆకలి వేయదు. సుశీల పాడుతుంటే–పక్షులు ఆకాశంలో అలా ఆగిపోయి వింటాయనీ, చెట్లూ, కొండలూ సైతం ఆసక్తితో ఆలకిస్తాయనీ అనిపిస్తుంది. మనిషిని నిజమైన మనిషిని చేయగల మధురసంగీతహేల మా సుశీల.

– డా. దాశరథి



బీసి విద్యార్థులకు చంద్రన్న వెలుగు

దేశ చరిత్రలో తొలిసారిగా బీసిల కోసం సబ్ ప్లాన్ అమలు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ఏడాది ఇందుకు రూ. 8,832.15 కోట్లు కేటయించింది. గత ఏడాది కంటే ఇది 33% ఎక్కువ. గత ఏడాది బిసి సబ్ ప్లాన్ అమలులో భాగంగా 10 లక్షలమంది బీసీ, ఈబీసీ విద్యార్థులకు ట్యూషన్ ఫీజు రీఇంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లు చెల్లించారు. స్కాలర్‌షిప్‌లకు, ఫీజు బకాయిల చెల్లిపునకు రూ. 2,683 కోట్లు చెల్లించారు. 2013-14లో ఫీజు బకాయిల చెల్లింపు రూ. 1,020 కోట్లు ఉండగా, 2014-15 కు వచ్చేసరికి ఇది రూ. 1,663 కోట్లకు చేరింది. ఈ ఏడాది రూ. 1,894 కోట్లకు గాను ఫీజు బకాయిలకింద ఇప్పటిదాకా రూ. 1,792 కోట్లు చెల్లించారు. 2016-17 బిసి ఉప ప్రణాళికలో 500 మంది బీసీ విద్యార్థులకు 'ఎన్టీఆర్ విదేశీ విద్యార్జన పథకం' అమలు కోసం రూ. 69.11 కోట్లు కేటాయించారు.

- బీసి సంక్షేమ పథకాల అమలుకు భారీ బడ్జెట్ కేటాయింపులు.
- బీసీ విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్: రూ. 475 కోట్లు.
- బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ : రూ. 993 కోట్లు.
- ఈబీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం: రూ. 632 కోట్లు.
- బీసీ వెల్ఫేర్ హాస్టళ్లకు: రూ. 282 కోట్లు.
- బీసి స్టడీ సర్కిళ్లు, బాలబాలికల హాస్టళ్ల నిర్వహణకు: రూ. 82 కోట్లు.
- బీసీ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్వహణకు రూ. 249 కోట్లు.
- మహాత్మా జ్యోతిబా పూలే బీసీ విద్యానిధికి: రూ. 69 కోట్లు.
- హాస్టళ్లు, స్కూలు భవనాల నిర్మాణానికి: రూ. 90 కోట్లు.
- వెనుకబడిన తరగతులకు సామాజిక భవనాల నిర్మాణం కోసం: రూ. 31.5 కోట్లు. ఏపీ బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా: మార్జిన్ మనీ: రూ. 176 కోట్లు.
- బీసీ అభ్యుదయ యోజన: రూ. 33 కోట్లు. బిసి ఫెడరేషన్స్: రూ. 195.47 కోట్లు. దోభీఘాట్ల నిర్మాణానికి: రూ. 20 కోట్లు.

అతడి అడుగు జాడ!





అజాతశత్రుడు సపరివారంగా బుద్ధుని సందర్శించుకున్న శిల్పంలో బుద్ధుడు ఉన్నారా? అమరావతి శిల్పులు ఆయనను ఎలా చూపారు? శిల్పంలో బుద్ధుడు భౌతిక రూపంలో కన్పించడం లేదు. ప్రతీకాత్మకంగా ఉన్నారు. పాదాల రూపంలో! దర్మస్వరూపుడైన బుద్ధుని సింహాసనంపై విరాజిల్లుతున్నట్లుగా అమూర్తంగా చూపార !

నదీతీరాలలో గౌతమబుద్ధుని పాదముద్రలను ఆయనకు తెలియకుండా కొందరు భిక్కులు సేకరించారని కొన్ని దేశాల సాహిత్యం వెల్లడిస్తోంది. బుద్ధుని మరణానంతరం ఆ పాదముద్రలను ఆయనకు ప్రతీకగా ఆరాధించారు. 17వ శతాబ్దంలో దట్టమైన అడవుల్లో ఒక వేటగాడు గమనించిన ప్రాచీన శిలాముద్రను బుద్ధుని పాదంగా భావించి థాయ్‌లండ్ రాజు ఆలయం నిర్మించారు. బుద్ధుని (Phra Phutthabat District) పాదాల జిల్లాలో 'బుద్ధుని పాదాల ఆలయం' నిత్య సందర్శకులతో కళకళలాడుతోంది. ఆ పాదాలను భక్తులు శ్రద్ధతో కడుగుతారు. రాగి ఆకును ఉంచి నమస్కరిస్తారు. తద్వారా తాము వేదనా విముక్తులమవుతామని భావిస్తారు. చైనాలో, జపాన్‌లో, శ్రీలంకలో బుద్ధుని పాదాలు పూజలందుకుంటున్నాయి. మనదేశంలోనూ ఆ సంస్కృతి ఉండేది అనేందుకు ఉదాహరణ అమరావతి శిల్పం. బౌద్ధం క్షీణించిన కాలక్రమంలో శ్రీవైష్ణవం బౌద్ధంలోని అనేక సుగుణాలను, ముద్రలను, ప్రతీకలను స్వీకరించింది అనేందుకు 'శ్రీపాద' ఒక ఉదాహరణ.

బుద్ధుని పాదముద్రలు ఎలా ఉంటాయి? పాదం మధ్యలో ధర్మచక్ర ఉంటుంది. వైదిక మతానికి ప్రాకృతిక మతానికి మధ్యేమార్గంగా సారనాథ్ లో ఆయన ప్రవచించిన మధ్యేమార్గానికి ప్రతీక ధర్మచక్రం. మడమ ప్రాంతంలో మూడు స్వస్తిక్ గుర్తులుంటాయి. అవి త్రిరత్నాలకు సంకేతం. 1. తన బుద్ధి ఏమి చెబుతోంది? 2. ధర్మం ఏమి చెబుతోంది 3. సంఘంతో సమన్వయం ఎలా పొసగుతుంది- అని యోచించి నడవడమే వ్యక్తికి, సంఘానికి 'స్వస్తి' కలిగిస్తుంది అని బుద్ధుడు చేసిన బోధనలే త్రిరత్నాలు. ప్రారంభవాక్యం కావాల్సిన 'స్వస్తి' ముగింపు వాక్యం కావడం ఒక చారిత్రక విషాదం! పాదాల వేళ్లల్లోనూ స్వస్తిక గుర్తులు, ఆ బాటలో నడచిన అసంఖ్యాక బౌద్ధుల రూపులు కన్పిస్తాయి. పాదాల చుట్టూ కలువ మొగ్గలు, వికసిత పద్మాలు కన్పిస్తాయి. వీటన్నిటి తూడు ఒక మొసలి నోటినుంచి మొదలవుతాయి. మొసలి అనే ప్రాపంచిక పట్టు నుంచి నీటిలో కమలంలా వికసించాలి అనే సందేశం ఈ చిహ్నాలలో ఉంది. 'పాద పద్మములకు' అనే వాడుక ఇక్కడ నుంచి వచ్చిందే. పాదాలలో ఒక మూల మణిమాణిక్యాల నిధితో స్థూలకాయుడైన యక్షుడుంటాడు. గ్రీకు శిల్ప ప్రభావం కలిగిన గాంధార శిల్పంలో బుద్ధుని పాదాలు నేల నుంచి క్రుంగిన ముద్రలో లోతుగా ఉంటాయి. అది రియలిజం. అమరావతి పాదాలు ఉబ్బుగా ఉంటాయి. బుద్ధుని మార్గం నేలకు మించినది అని ప్రతీకాత్మకగా చెబుతాయి. 67.5 సెం.మీ ఎత్తు, 46.250 సెం.మీ వెడల్పు, 15 సెం.మీ మందం కలిగిన పల్నాడ్ మార్బుల్‌పై అమరావతి శిల్పులు రూపొందించిన క్రీ.పూ. 1-2 శతాబ్దాలకు చెందిన బుద్ధపాదుకల శిల్పం బ్రిటిష్ మ్యూజియంలో 33 ఎ, రూంలో ఉంది. లేనిదేమిటి?

ఈ డ్రాయింగ్‌ను చూడండి. అమరావతి మహాచైత్యంపై అలంకృత వరుసలోని శిల్పాన్ని క్రీ.శ. 1817 ఆగస్ట్ లో ఒక బ్రిటిష్ చిత్రకారుడు రేఖాచిత్రంగా గీసారు. బుద్ధునిపాదాలు, సింహాసనం చుట్టూ వినమ్రులైన భక్తులను చూపుతోన్న ఈ డ్రాయింగ్ ఎత్తు బహుశః మూడు అడుగులు. వెడల్పు రెండు అడుగులు. మందం 15 సెం.మీ. ప్రస్తుతం మనకు డ్రాయింగ్ మాత్రమే మిగిలింది. అసలు శిల్పం ఎక్కడుందో ప్రస్తుతానికి ఎవ్వరికీ తెలియదు. ఆసక్తిపరులు పరిశోధించవచ్చు. ఈ డ్రాయింగ్‌లు ఫైనార్ట్స్ విద్యార్థుల సిలబస్‌లో చేర్చదగ్గవి. క్రీ.పూ. 2వ శతాబ్దం నుంచి క్రీ.శ. 3వ శతాబ్దం వరకూ అమరావతి మహాచైత్య నిర్మాణంజరిగింది. తొలినాళ్లల్లో హీనయానం (సూక్ష్మమార్గం) ప్రభావం అధికంగా ఉన్న రోజులలో బుద్ధుడు పాదముద్రల రూపంలో ప్రతీకగా మాత్రమే దర్శనమిస్తాడు. మలినాళ్లల్లో అమరావతి మహాయాన (దూరపుదారి) ప్రభావానికి లోనైంది. అందరికీ అర్థం అయ్యేలా చెప్పాలనే తపనలో భాగంగా అమరావతి బుద్ధుడు మానవరూపంలో దర్శనమిచ్చాడు. ఆ తరహా శిల్పం గురించి మరొకసారి.

- పున్నా కృష్ణమూర్తి
7680950863

రెండు ఆకాశాలు



మధురాంతకం నరేంద్ర

రాయలసీమ కథకుల్లో 1955-65 దశకంలో కథలు రాయటం ప్రారంభించిన వారిని మొదటితరం రచయితలుగా, 1975-85 దశకం నుంచి కథలు రాస్తున్నవారిని రెండవతరం రచయితలుగా ఆ మధ్య ఒక విభజన చేశారు ప్రముఖ కథకులు సింగమనేని నారాయణ. మొదటి తరం రచయితల ముందు వరసలో మధురాంతకం రాజారాం గారు ఉండటం, మలి తరం అత్యుత్తమ రచయితల్లో వారి కుమారుడు మధురాంతకం నరేంద్ర ఉండటం వెనక ఆనువంశికత ఎంత ఉందో, అంతే లేదు. బయొలాజికల్ వారసులు ఇలా భావ వారసులు కావడం తెలుగు ఆధునిక సాంస్కృతిక సీమల్లో చాలా అరుదు. రాజారాం గారబ్బాయి కావడం అనే అవకాశం, అదృష్టం వల్ల నరేంద్రలో సాహిత్యాభిలాష కలిగి ఉండొచ్చు; కానీ, రచయితగా నరేంద్ర స్వరం పూర్తిగా స్వతంత్రం. రచన అంటే నరేంద్ర దృష్టిలో సృష్టి కాదు. రచయిత సర్వజ్ఞుడు, సర్వాంతర్యామి అంతకంటే కాడు. "రచనతో బాటూ ప్రయాణం చేసిన పాఠకుడికి తన రచన ఏది నేర్పిందో, దాన్నే నాకూ నేర్పింది," అని నిజాయితీగా చెప్పుకుంటారాయన. తిరుపతి వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు ప్రొఫెసర్ గా పనిచేస్తున్నా, నరేంద్ర నిత్య విద్యార్థి.

శూన్యంలో తేలిస్తున్న నిద్రలోంచీ, వణుకుతూ మెసేజీని మింగి తేన్చిన సెల్‌ఫోను, మెలకువలోకి లాక్కొచ్చింది. మంద్రంగా వూగుతున్న పడక నేను రైలులో వున్నానని గుర్తుచేసింది. అసంకల్పితంగా సెల్‌ఫోను అందుకుని, మరింత అసంకల్పితంగా దాని మీటలు మీటాను. పెనెం పైనుంచీ సగం చినిగి పళ్ళెంలోకొచ్చిన మినపట్టులా, అరకొరగా, తాజాగా, సమాచారమొకటి తెరపైకొచ్చింది. యిప్పుడిప్పుడే తాను నేర్చుకున్న ప్రాంతీయ భాషలో సెల్‌ఫోను తన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తోంది. సమాచారం మధ్య బీజాక్షరి, ముత్తుసామి, యెన్నెన్ కుప్పం, చిదంబరం అనే పేర్లు మాత్రం యింగ్లీషులో వున్నాయి. ఉదయం 8 , 23-12-2015 అనే తేదీ గూడా ఉంది. మీఫోను నెంబరు దొరక్క ఆలస్యంగా సమాచారం అందిస్తున్నాను- అనే చివరి మాట మాత్రం చక్కగా యింగ్లీషులో పైన రాసిన సమాచార మేమిటో తెలుసుకోమని సవాలు చేస్తున్నట్టుగా...

బద్ధకంగా వొళ్ళు విరుచుకుంటున్న వాడినల్లా, మనసు పొరల్లో జ్ఞాపకమేదో కదలాడటంతో గబాలున లేచి కూర్చున్నాను. చిన్న పావడా, జాకెట్టూ తొడుకున్న బుట్టబొమ్మ; పరికిణీలో వయ్యారంగా నడిచే కాలేజీ పిల్ల, చీకాకుపడుతూ కూర్చునే పెండ్లి కూతురు, పిల్లలిద్దరినీ హాస్టల్లో చేర్పించిన యిల్లాలు...మరి రిటైరయిన తర్వాత బీజాక్షరి యేట్లాగుందో?

నీలిరంగు రాత్రి దీపాల వెలుతుర్లో బెర్త్‌ల పైన పడుకున్న శరీరాలు బట్టల మూటల్లా వూగుతున్నాయి. కిటికీలోంచీ కనబడుతున్న ప్రకృతి మంచుతెరల్ని కప్పుకుని, మరింతగా నల్లబారిపోయి వుంది. దూరంగా ఆకాశంలోని నక్షత్రాలు కవ్విస్తున్నాయి. కొన్ని నక్షత్రాలు నేలపైకి దిగుతున్నట్టుగా కనిపిస్తూ, వూరిశివార్లేవో దగ్గరవుతున్నట్టుగా హెచ్చరించాయి. 'చిదంబరం' అనే అక్షరాలు తగిలించుకున్న నిర్మానుష్యపు స్టేషను ప్లాట్‌ఫారమొకటి కిటికీ కవతల ఆగేసరికి, నా మనస్సు మరింతగా మొద్దుబారింది. సరిగ్గా యీ వూరు రాబోతూండగా, యీ వూరికే రమ్మంటూ సమాచారం రావటం యెలా సాధ్యమైంది? నా బతుకును వేర్వేరు దశలుగా మలుస్తున్నట్టుగా, యిలా బీజాక్షరెందుకు నన్ను సంధిస్తోంది? నిముషాల్ని యుగాలుగా మార్చాక రైలు కూతకూసింది. వెన్నులో మెరుపేదో మెరిసినట్టుగా వులిక్కిపడి, నా జిప్‌బాగ్ చేతబట్టుకుని, ప్లాట్‌ఫామ్ పైకి దూకాను.

"యీ రోజెందుకో రైలు అయిదు నిముషాలెక్కువగా ఆగిందిక్కడ!" అంటున్నాడు వెలిశిన వెంట్రుకల స్టేషను మాస్టరు నాకేసి వురిమిచూస్తూ.

నేను దిగడం కోసమే అంతసేపు ఆగినట్టుగా రైలింతలో పరుగు లంఘించింది.

స్టేషన్ మాస్టరు కేసి నిర్లిప్తంగా చూస్తూ "యెన్నెన్ కుప్పం" అన్నాను.

"బస్టాండు... 9 కిలోమీటర్స్..." అన్నాడతను చేతులతో దారి చూపిస్తూ. చిదంబరం ఆకాశం బూడిద కుప్పలా నల్ల బారే వుంది. ఆరని నిప్పురవ్వల్లా నక్షత్రాలు మినుకు మినుకుమంటున్నాయి. వీధి దీపాల గుడ్డి వెలుతురులో రోడ్లు నిద్రపోతూనే వున్నాయి. పాత ఆటో నన్ను బస్టాండుకు చేర్చే సరికి, అక్కడి ముసలి హోటళ్ల పెరళ్లలోంచీ పొగగొట్టాలు బూడిద రంగు పొగల్ని పైకి ఎగజిమ్ముతున్నాయి. బస్టాండు రేకుల కింద, కొళాయిలదగ్గర, దంతధావనాలు చేసుకుంటున్నవాళ్ళూ, ముఖాలు కడుక్కుంటున్న వాళ్ళూ పోటీ పడుతున్నారు.

అప్పుడే నీళ్లల్లో మునిగివచ్చిన యెనుబోతు లాంటి బస్సొకటి, వికృతమైన శుభ్రతతో మెరుస్తూ వచ్చి ఆగింది. కాకీబట్టలు తొడుక్కున్న వ్యక్తొకడు కిందికి దూకి "కందాపురం...కొయిలూరు..అమ్మన్ తాంగల్...యెన్నెన్ గుప్పం" అని అరిచాడు. 'యెన్నెన్ కుప్పం' అనే మాటను గుర్తుపట్టి, దాని వూతంతో బస్సులోకి దూరాను.

"యిదు యిస్పెషలు సర్వీసు...నీ కోసరందా యేసుంటారు" అంటూ వో ముసలాయిన పక్కన కూర్చున్న ముసలావిడతో తమిళయాసలో సరాగాలుపోతున్నాడు.

"కాదు.. నాకోసమే వచ్చిందీ బస్సు" అని అరవాలనిపించింది.

కిటికీలోంచీ చల్లని గాలులు వీస్తున్నా, నాకు మాత్రం చెమటలు పడుతున్నాయి. బస్సులో కిక్కిరిసిన జనమున్నా, నన్నెవరూ పట్టించుకోవడం లేదు. నా ఆలోచనలన్నీ 'బీజాక్షరి' అనే నాలుగు అక్షరాల చుట్టే అల్లుకుపోయాయి. కళ్ళు తెరిచే వున్నా నాకు మరేమీ కనిపించటం లేదు. చెవుల్లోకి యింకో శబ్దమేదీ దూరటం లేదు. బస్సెంతవేగంతో పరిగెత్తుతోందో తెలియడం లేదు. ఒడిలో నిద్రపోయిన పాపాయి, రాత్రంతా చదివి కళ్ళను యెర్రబార్చుకున్న పడుచుపిల్ల, పెళ్ళెవరిదో అయినట్టుగా విసుక్కునే పెళ్ళికూతురు, పెత్తనమంతా తనదే అయినట్టుగా మిడిసిపడే పెద్దక్క...యిప్పుడు ముసలిదయిన బీజాక్షరిలో



ఆ వెటకారమెంత చేదెక్కి వుంటుందో?....

కండెక్టరు యెన్నెస్ గుబ్బం అని కేకేశాడు. గబుక్కున నిల్చున్న నన్ను వెనక నుంచీ యెవరో నెట్టారు. వుదయపు వెలుతురుకు నా కళ్ళు అలవాటు పడుతూండగా, బస్సు నాముఖం పైన చిమ్మిపోయిన పొగలు పలచబడుతూండగా, యెదురుగా కరెంటు స్థంభానికి కట్టిన ఫ్లెక్సీ బోర్డు కనిపించింది. పెద్ద ముత్తయిదువు ఫోటో కింద 'బీజాక్షరి' అనే పేరూ, దాని కింద యిటు వెళ్ళండని చెప్పే బాణం గుర్తూ, నాకోసమే యెదురు చూస్తున్నట్టుగా పలకరించాయి. ఫోటోలో నాకు తెలిసిన పోలికలు వెదుకుతూ కదిలాను. వీధి చివర్లో మరో పటం మరో బాణం గుర్తుతో దారిచూపెట్టింది. ఆ దారి యేడడుగుల వెడల్పున్న సన్నటి సందులోకి తిరిగి, దారినంతా ఆక్రమించుకున్న షామియానా కింద దూరి, మలుపు తిరుగుతోంది. షామియానా కింద, అద్దె కంపెనీ పేర్లున్న ప్లాస్టిక్ కుర్చీల్లో, అయిదారుమంది నడివయస్సు మగవాళ్ళు కూర్చుని వున్నారు. నేను వెళ్లి పక్కనే కూర్చున్నా వాళ్ళెవరూ నన్ను పలకరించలేదు. యెదురుగావున్న పెంకుటింట్లో హడావుడేమీ లేదు. ఫ్లెక్సీ బోర్డులు బహుశా బీజాక్షరి వుద్యోగంలో రిటైరయివుంటుందనీ, దాని కోసం యిప్పుడిక్కడ విందు యేర్పాటు చేసి వుంటారనీ చెబుతున్నట్టుగా తోచింది.

పొడవాటి గౌను తొడుక్కున్న చిన్నపాపాయొకతి యింట్లోంచీ వచ్చి, పక్కనున్న వాళ్ళను పట్టించుకోకుండా, నా కుర్చీ చుట్టూ తిరుగుతూ ఆడుకోసాగింది. ఆ పిల్లదాని ముఖంలో పాతవిసుగేదో తొంగి చూడగానే వులిక్కిపడ్డాను. సందేహం లేదు, యీ పిల్ల బీజాక్షరి మనవరాలై వుంటుంది. నేను మొదటిసారిగా చూసినప్పుడు బీజాక్షరి గూడా యిలాగే వుండేది. దానికి నన్ను చూపిస్తూ మా అమ్మ "బావే! బావా అని పిలవాలి!" అని ముద్దుబోయింది. అపుడక్కడున్న ఆ పిల్ల తల్లి– ఆవిడ నాకు అత్త అవుతుందని మా అమ్మ ఆ తరువాత చెప్పింది – 'చిన్న పిల్లలకలా పాడు వరసలు నేర్పకండి నాకు నచ్చదు" అని కోప్పడింది. మా అమ్మ చిన్నబుచ్చుకున్నా ఆవిడ పట్టించుకోలేదు. మా చిన్న మామకు సేల్స్ టాక్సులో పెద్ద వుద్యోగం రావడం, ఆయనకు గుడ్లవల్లేరు నుంచీ పేద్ద సంబంధం రావడం, పెళ్ళవుతూనే మా చిన్నత్త మా చిన్నమామను పిల్లిని చేసి ఆడించడం, ఆయన తోడబుట్టిన వాళ్ళను మాత్రమేగాకుండా తల్లిదండ్రుల్ని గూడా నిరాదరణ చేయడం, చివరకు తన అమ్మానాన్న చనిపోయినప్పుడు కూడా ఆయన చుట్టపుచూపుగానే వచ్చి వెళ్ళటం, ఆయనాతర్వాత టౌనులో పెద్దయిల్లు కట్టుకోవడం, యెప్పుడో తప్పనిసరయినప్పుడు మాత్రమే ఆ కుటుంబం మాకెదురుగావడం – యిదంతా అన్ని యిళ్లల్లోనూ జరిగే పాత కథే! మా అమ్మకు పుట్టిల్లన్నదేమైనా వుంటే అదేదో మా పెద్దమామ యింట్లోనే దొరికింది. మా పెద్దమామ బతకలేని బడిపంతులు. గయ్యాళితనంలో మా పెద్దత్త మా చిన్నత్తకేమీ తీసిపోదు. అయితే మా పెద్దమామ చిన్నత్తలా నియంతగాదు. ఆయన పెద్ద ప్రజాస్వామిక వాది. ఆ యింట్లో భార్యాభర్తలిద్దరూ ప్రతిపక్షాల్లా కీచులాడుకుంటూనే వుండేవాళ్ళు. అక్కడ కేవలం ప్రేక్షకురాలిగా మాత్రమేగాకుండా, అప్పుడప్పుడూ స్పీకర్ పాత్ర గూడా దొరకడం మా అమ్మకెంతో సంబరంగా వుండేది.

పాపాయి చెవి మెలితిప్పుతూ వో యువతి. "టిఫన్ రెడీ" అంటూంటే తిరిగి చూశాను. మమ్మల్నంతా యింట్లోకెళ్ళమన్నట్టుగా సైగ చేస్తోందావిడ. వరండాలో అద్దె యినప బెంచీలపైన వుపాహారం పొగలు గక్కుతోంది. సన్నగా, పొడుగ్గా వున్న ఆ యింటి లోపలికి తొంగి చూశాను బీజాక్షరి కోసం. యిల్లంతా ఖాళీగావుంది.

యిది వరకూ వచ్చి వెళ్ళిన యువతి మరోసారి టిఫను వడ్డించడం కోసం వచ్చింది. ఆవిడ ముఖంలోని చీకాకు గూడా చాలా కాలం క్రితం బీజాక్షరిని జ్ఞాపకం చేయడంతో విస్తుపోయాను.

నేను యేడవ తరగతి చదువుతోండగా మా నాన్న కాలం చేశాడు. పల్లెటూర్లో మిగిలిన రెండెకరాల పొలం తప్పితే మరో ఆధారం లేదు. నా చదువుకు సహాయం చెయ్యమని పెద్ద వుద్యోగం చేస్తున్న మా చిన్న మామ దగ్గరికే ముందుగా తీసుకెళ్ళింది మా అమ్మ. ఆ పెద్దయింటినీ, ఆ దర్జానూ చూసి తబ్బిబ్బుపడుతున్న నన్ను దాబుగా తిరుగుతూన్న అత్తగానీ, దర్జాగా తిరిగే పిల్లాడుగానీ, చివరకు పనివాళ్ళుగానీ పలకరించలేదు. హాల్లోనే అటూ యిటూ తిరుగుతున్న ఆడపిల్ల – బీజాక్షరి– గూడా నాకూ అక్కడున్న కుర్చీలకూ, సోఫాకూ తేడాలేనట్టే తిరిగింది. రేడియోనూ, గ్రామ్ ఫోన్నూ తాకాలన్నా నాకు భయమేసింది. మూడో రోజున మా అమ్మ 'వాడెప్పుడో మారిపోయినాడురా! యిక్కడికి రావడమే మన తప్పు' అని యేడుస్తూ తిరిగొస్తూంటే, నేను మాత్రం ఆ యింట్లో మొదటి తరగతి జైలు శిక్ష తప్పిపోయినట్టే సంతోషించాను.

టిఫను తిన్నాక మళ్లీ షామియానా కింద కొంగజపం చేయకతప్పలేదు నాకు. యిది వరకూ టిఫను వడ్డించిన అమ్మాయి బీజాక్షరి కూతురే అయివుండాలి. నాకు తెలిసిన వాళ్ళెవరూ కనిపించడం లేదు. నన్ను గుర్తుపట్టిన వాళ్ళూ లేరు. నా చదువు ముగిశాక, వుద్యోగమొకటి వుద్దరించాక, మా చిన్నమామ యింటికి మా అమ్మ రెండోసారి లాక్కెళ్ళినప్పుడు గూడా అక్కడ నన్నెవరూ గుర్తుపట్టలేదు. అన్ని సంవత్సరాల తర్వాత ఆ యింటికలా వెళ్ళడానికి నాకూ చిరాకుగానే వుందప్పుడు. మానాన్న పోయాక, మా అతీగతీ పట్టించుకోని వ్యక్తి దగ్గరికెళ్ళి, 'నీ కూతుర్ని నా

కొడుక్కియ్య'మని అడగడానికి మా అమ్మమాత్రం సందేహించలేదు. 'బాంధవ్యం, అది నీ హక్కురా', అని గదమాయించింది. వోణీపావడాల్లో పుస్తకాలు చేత బట్టుకుని కాలేజీకెళ్ళి వస్తున్న ఆ మెరుపు తీగను చూసినప్పుడు నేను గూడా అమ్మమాట నిజమేగదా అనుకున్నాను. ఆ పిల్లను చూస్తూ అక్కడున్న రెండు రోజులు మొదటి తరగతి జైలు శిక్షను పూల పడవ ప్రయాణంగా మార్చుకున్నాను. చివరికెప్పుడో మా చిన్న మామ అపాయింట్‌మెంటిచ్చినప్పుడు మా అమ్మను పాత అవమానమే వెక్కిరించింది. 'వాడి పెళ్ళాం వాణ్ణి కోతినిచేసి ఆడిస్తోందిరా', అని మా అమ్మ సర్దుకుపోయింది. 'కొట్టినా తిట్టినా పెద్దమామేరా మనవాడు' అంటూ ఆమె చివరకు తన పెద్దన్న కూతుర్నే నాకు కట్టబెట్టింది. నా పెళ్ళికి మా చిన్న మామొక్కడే వచ్చి వెళ్ళాడు. చదివింపుల పేరుతో వెయ్యి రూపాయలు మా అమ్మచేతిలో పెట్టి వెళ్ళాడట! వాడి కూతురి పెండ్లిలో ఆ వెయ్యా వాడి ముఖానే కొట్టేస్తానులే అంది మా అమ్మ. కానీ తన కూతురు పెండ్లి చెయ్యకుండానే మా చిన్నమామ బాల్చీ తన్నేస్తాడని మా అమ్మకప్పటికెలా తెలుస్తుంది? వురుమూ, మెరుపులేకుండా వచ్చిన తుఫానులా వచ్చిందా వార్త. హార్ట్ అటాక్ అన్నారు. చనిపోయాక కూడా నిద్రపోతున్నట్టే వున్నాడు, అంటూ మా అమ్మ బోరుమంది. ఆయన శవమై పడివున్నప్పుడు గూడా మా చిన్నత్త మావైపు బంధువులను పట్టించుకోలేదు. కర్మాంతరాలకు మేమెవరూ వెళ్ళనేలేదు.

షామియానా కింద కూచున్న ముసలాయన గోడతో మాట్లాడుతున్నట్టుగా వెనక్కుతిరిగి "తోపుకాడికి పోయొడ్సినారంతా....పోదాం రండ" అన్నాడు తెలుగూ తమిళమూ కలిసిన భాషలో. బహుశా బీజాక్షరి కూడా అక్కడికెళ్ళిందేమో! నేనూ వాళ్ళననుసరించాను.

భూమిని రెండుగా చీలుస్తున్న భూమధ్యరేఖలా వరిపొలాల నడుమ మట్టిబాట...ఆ చోటునంతా కప్పెడుతున్నట్టుగా పైన బోర్లించిన ఆకాశం... బాట పక్కన బెరుకుగా పారుతున్న నీటి కాలువ...అక్కడక్కడా నిలబడిన ఆశ్చర్యార్థకాల్లా కొబ్బరిచెట్లు....

యిన్ని రోజులుగా నన్ను పట్టించుకోని బీజాక్షరి యిప్పుడీ ఫంక్షనుకెందుకు ఆహ్వానించింది? కోపమూ, ఆశ్చర్యమూ, సంభ్రమమూ ముంచెత్తుతున్నాయి.

మా బాటలో ముందుగా కొందరాడవాళ్ళు వెళ్తున్నట్టున్నారు. దూరం నుంచీ వో పట్టుచీర జిగేల్మంది. బీజాక్షరి వెళ్తొందేమో! తన పెళ్ళిరోజున యిలాగే మెరిసే పట్టుచీరలో కనిపించిందామె. ముప్పయ్యేళ్ళక్రితం జరిగిన సంగతే అయినా నిన్నే జరిగినట్టుగా బాగా గుర్తుంది. యెప్పట్లాగే అప్పుడు కూడా మా చిన్నత్త నుంచీ మా వైపు వాళ్ళెవ్వరికీ సరిగ్గా ఆహ్వానాలు అందలేదు. పెళ్ళికొడుకుది తమిళనాడులో యెక్కడో చిన్న పల్లెటూరట! వుద్యోగం మాత్రం చెన్నయిలోనన్నారు. మావైపు వాళ్ళేగాదు, పెళ్ళికొడుకు తరపునుంచీ గూడా జనమంతగా రాలేదు. నేనూ మా ఆవిడా మాత్రం వెళ్ళాం. 'మా పిన్నికి మనుషులంటేనే చేదు. కూతురుద్యోగం చేస్తోందని టెక్కుగూడా! యెవరుమాత్రం యెందుకొస్తారు?' అని మా ఆవిడ వాపోయింది. పండు చలికాలం. తోలప్పగార్దైనులో పెళ్ళి. సాయంత్రం ఆరుకంతా చీకటైపోయింది. వరుడ్ని కాస్త దూరం వూరేగింపుగా తీసుకొచ్చేసరికి మంచులో తడిసిపోయామంతా. రాత్రి భోజనాలయ్యాక పెండ్లి మండపం వరండాలోనే పడుకున్నాం. కప్పుకోడానికేమీ లేక వణికిపోయాం. మా గురించి పట్టించుకున్నవాళ్ళెవరూలేరు. తెల్లవారు జామున మూడు గంటలప్పుడు యిద్దరు ముసలివాళ్ళు నన్నూ, నా భార్యనూ బలవంతంగా నిద్రలేపి కూర్చోబెట్టారు. కన్యాదానం చేయటానికి మేముతప్ప మరెవరూ లేరట! మాకోసం వెదుకుతూ చాలా మందికి నిద్రాభంగం చేసినందుకు విలవిల్లాడిపోతూ, తప్పంతా మాదే అయినట్టుగా నిలదీశారు. నా భార్య ముఖం తిప్పేసింది. పంతాలూ పట్టింపులకిది సమయంగాదనీ, యెంతకాదన్నా పెండ్లి కూతురుతో మాకిద్దరికీ రక్తసంబంధముందనీ, కేవలం కన్యాదానం చేసే వాళ్ళు దొరక్కపోవడంతో పెండ్లికి యిబ్బంది రాగూడదనీ, కన్యాదానమంటే వెయ్యి యజ్ఞాల పుణ్యమనీ వాళ్ళు వాదించారు. వేడినీళ్ళ స్నానమే అయినా ఆ చలిలో వణికిపోయాం. వియ్యంకులిచ్చిన కొత్త బట్టలు కట్టుకుని పీటలపైకి వెళ్తూండగా 'పెండ్లీ చేసుకుందామనుకున్నారు. యిప్పుడీ కన్యాదానమైనా దొరికిందని భలే సంతోషంగా వుంది మీకు' అని నాభార్య దెప్పిపొడిచింది. యేడవలేక నవ్వుతూ 'చిన్నాన్నకూతురికి కన్యాదాతనయ్యానని నువ్వే మురిసిపోతున్నావు' అని నేనూ నా భార్యను కవ్వించాను.

పెళ్ళి జరుగుతున్నంత సేపూ 'అక్కా, బావా' అంటూ పెండ్లి కూతురూ, ఆమె తమ్ముడూ, 'అన్నా వదినా' అంటూ పెళ్ళికొడుకూ వరసలు పెట్టి పిలుస్తూంటే సంబరంతో తలకిందులైపోయాం. పెళ్ళిలో వాళ్ళుపెట్టిన బట్టల్ని తరువాత కట్టుకున్నప్పుడల్లా 'యిప్పుడు వాళ్ళు మనల్ని తలుస్తున్నారా చూడండి. యేరుదాటగానే తెప్ప తగలేశారు,' అని నాభార్య వాపోయేది. ఆ బట్టలు చిరిగిపోయాక ఆ మాటలు గూడా అనడం మానేసింది.

మట్టిబాట మామిడి తోటలోకి చేరేసిన చోట, చెట్లకింద, నేలపైన పరిచిన జంబుఖానాలపైన యిరవైముప్పయి మంది మనుషులు కనిపించారు. గుంపులోని వాళ్ళెవరూ మాట్లాడుకోవడం లేదు. సరైన చిరునామాకే వచ్చానా లేదా అన్న సందేహంతో అందరినీ కలయజూశాను. బీజాక్షరే కాదు, ముత్తుసామి కూడా లేదక్కడ. ముత్తుసామిని నాలుగైదుసార్లు చూశానేమో! మా చిన్నత్త వాడికి వాళ్ళ తండ్రి పేరు పెట్టిందని మా ఆవిడకు మొదట్లో వాడంటే పెద్దగా గిట్టేదిగాదు. పది సంవత్సరాల క్రితం వొక పెండ్లిలో చూశానతడిని. అదేమంత ముఖ్యమైన పెళ్ళిగాదు. అప్పటికి మా చిన్నత్త గూడాపోయింది. ఆ పెళ్ళికి బీజాక్షరి మొగుడితో బాటూ వస్తోందని మా ఆవిడ పనిగట్టుకుని లాక్కెళ్ళింది. అప్పుడు ముత్తుసామి యేదో బ్యాంకులో మేనేజరుగా పనిచేస్తున్నాడు. యెంతయినా స్వంత చిన్నాయన కొడుకుగదా, వాడికెలాగైనా మా కూతుర్నిచ్చి పెళ్ళి చేసి, బంధుత్వాన్ని నిలుపుకోవాలని మా ఆవిడ పెద్ద మంత్రాంగం చేసింది. ఆ యింటికిప్పుడు పెద్దయిన బీజాక్షరికక్కడే చెక్ పెట్టాలని నా భార్య ఆలోచన. ఆ పెండ్లి గోలలోనే బీజాక్షరిని పట్టుకుని, బీజాక్షరి మొగుడ్ని 'మరిదిగారూ' అని పిలుస్తూ తన చుట్టరికాన్ని గుర్తుచేసి, వాళ్ళ ముందు తన ప్రపోజల్‌ని ప్రవేశపెట్టింది. కానీ రెండు మూడు నిముషాల్లోనే బీజాక్షరి యెవరి చోటేదోవాళ్ళు తెలుసుకోవాలని దులిపిపారేసింది. నా భార్య ముఖంలో కత్తివేటుకు నెత్తురు చుక్క లేదు. మా వొక్కగానొక్క కూతురికి పెండ్లికొడుకు దొరక్కపోడని నేనామెను వోదార్చాను. ఆ తర్వాత మాకు తగిన అల్లుడు మాకు దొరకనే దొరికాడు లెండి! మరో మూడేళ్ళ తర్వాత ముత్తుసామి పూనాలో యెక్కడో మరాటీ పిల్లను పెండ్లి చేసుకున్నాడని తెలిసింది. ఆ మరాటీ పిల్లతో ముత్తుసామికి నాలుగేండ్ల పరిచయముందని అన్నారెవరో. జరగని పెండ్లికి తానే పెద్దయినట్టుగా బుకాయించిన బీజాక్షరికి తగిన శాస్తే జరిగిందని మా ఆవిడ యెద్దేవా చేసింది.

జందెం వేసుకుని, చూడగానే బ్రాహ్మణుడని తెలిసిపోతున్న వో వ్యక్తి, చెట్టుకింద, నేలపైన పీటేసుకుని కూర్చుని, దర్భపోచలతో పవిత్రాలు చేయసాగారు. మరోవ్యక్తి అతడి ముందు యిసుకను మూడు కుప్పలుగా పోసి, వోకో కుప్పలో వో చిన్న రాతిని నిలబెట్టాడు. అప్పటికి గానీ అక్కడ చనిపోయిన వ్యక్తికి దివసాలు తీరుస్తున్నారని నాకు అర్థంగాలేదు. యింతకూ చనిపోయిందెవరు? గుండెల్లో అనుమానం ముల్లుతో గుచ్చసాగింది.

అంతవరకూ గుంపులోనే కూర్చున్న వ్యక్తి వొకడు బ్రాహ్మణుడికి కెదురుగా నేలపైన కూర్చున్నాడు. యిరవై ముప్పయి రోజుల గడ్డం, మాసిన తల, పుల్ల బారిన పంచ. వయస్సు అరవై దాటి వుండచ్చు. అతడు చొక్కా విప్పి, పొడవాటి గుడ్డపీలికను జందెంలా వేసుకున్నాడు. బ్రాహ్మణుడు అతడి చేత రాళ్ళపైన సీకాయ, నూనె వేయిస్తూ, యేవేవో పేర్లడిగి తెలుసుకుని, వాటిని మళ్ళీ తాను వల్లిస్తున్నాడు. ఆ వ్యక్తి పేరేదో గొణిగాడు. బ్రాహ్మణుడా పేరందుకున్నాడు. నిజమే! నా అనుమానం తప్పుగాదు. నేను విన్నది మరో పేరేదీగాదు. బీజాక్షరి...బీజాక్షరి చనిపోయిందా? పద్మూడు రోజులక్రితం... నాకు సెల్ ఫోన్‌లో అందిన సమాచారమదేనా? యెన్నెస్ కుప్పంలో కనిపించిన ఫ్లెక్సీ ప్రకటన కర్మక్రియలదా? భాష తెలియకపోవడంతో బీజాక్షరి యింకా బతికే వుందనుకున్నాను. చచ్చిపోయిన మనిషిని చూడ్డం కోసం యిలా పరిగెత్తుకొచ్చానా నేను?. ఆమె చనిపోయిందని తెలిసుంటే, చేస్తున్న ప్రయాణాన్ని అర్ధాంతరంగా

ఆపుకుని, యింతదూరం వచ్చేవాడినా నేను?

నా చుట్టూ కూచున్న జనంలో యెవరూ పెద్దగా బాధ పడుతున్నట్టులేరు. బీజాక్షరి భర్త పెరిగిన గడ్డం లోపల చిరునవ్వేదో దాగినట్టుగా నాకనుమానం వస్తోంది. యిందరికీ లేని దు:ఖం నాకు మాత్రమే యెందుకొస్తోంది? వాళ్ళందరికీ అది పద్నాలుగు రోజుల పాత వార్తగావడమూ, నాకది యిప్పుడే తెలిసిన తాజావార్త గావడమూ కారణమా? యింత తతంగానికి కారణమైన బీజాక్షరిని యీ గుంపంతా యెందుకు తలచుకోవడం లేదు? ఆమె గురించి తప్ప మరో ఆలోచన నాకు మాత్రమెందుకు రావడం లేదు? మనస్సు మళ్ళీ మొద్దుబారుతోంది.

యే అడవిలోనో వెదురుగా పుట్టి, యే కర్మాగారంలోనో కాగితంగా మారి, యే ప్రచురణాలయంలోనో దినపత్రికగా తయారై యీ వూరు చేరిన నిన్నటి దినపత్రిక ముక్కొక్కటి, నేటిని పోగొట్టుకుంటూ, క్రతువు జరుగుతున్నచోట, కర్పూరం కింద కాలిపోతోంది. మామిడి చెట్ల పైన్నుంచీ సూర్యుడు కుతూహలంగా తొంగిచూస్తున్నాడు.

తోట లోపలికో ఆటో పొగలుగక్కుకుంటూ వచ్చి ఆగింది. దానిలోంచీ దిగిన వ్యక్తిని ముత్తుసామని పోల్చుకోగానే నాకెందుకో మళ్ళీ యేడుపు తన్నుకురాబోయింది. కానీ అతడు నిర్లిప్తంగా నవ్వుతూ, రైలు లేటయిందని సంజాయిష్ యిస్తున్నాడు. వెంటనే పనిలోకి దిగుతున్న వాడిలా నా పక్కనుంచే చాలా సార్లు తిరిగాడు. నన్ను గుర్తుపట్టక పోతాడా అన్న ఆశతో నేనతడి ముఖంలోకి గుచ్చిచూశాను.

"యెన్నడా ముత్తూ! మీ అక్క పక్కన్నించీ వచ్చిందేది నువ్వు వొగడే దానే! కనానష్టం నీ పెండ్లామునైనా తోడ్కరాగూడదా! యిద్దరయినా అయివుండురు" అంటున్నాడో ముసలాయిన.

ముత్తుసామి మోహమాటంగా తప్పుకున్నాడు. అయితే నన్నతడు గుర్తుపట్టలేదన్నమాట! అతగాడు గూడా నన్ను చూసింది నాలుగైదుసార్లే గదా! యిటీవలి కాలంలో నేను పెంచుకున్న ఫ్రెంచి గడ్డమూ, మీసాలూ వాడికి నా పోలికల్ని దొరకనివ్వడం లేదేమో! నాకతగాడి పైన జాలేసింది. యింతలో నాకు మెసేజ్ పంపింది ముత్తుసామే అయివుంటాడని స్ఫురించింది. తమ తరపున బంధువులెవరూ రాకుంటే బాగుండదని, యెన్ని అవమానాలు జరిగినా మరచిపోయి పిలుస్తూనే పరిగెత్తుకొచ్చే వాళ్ళెవరో కనిపెట్టి, నాకావార్తను పంపాడన్నమాట! వాడిపైన చెప్పలేనంత కోపం వచ్చింది. తరువాత ఆ కోపం నాపైకే మర్లింది.

క్రతువుముగిసినట్టుంది. అందరూ పైకిలేచి వూరేగింపుగా కదిలారు. నడుస్తున్న దూరాన్ని బాధతోనూ, కోపంతోనూ, విసుగుతోనూ, యిదీ అని చెప్పలేని ఆవేదనతోనూ కొలుస్తూ, గుంపులో నడుస్తున్నా వొంటరి తనాన్నే మోస్తూ నేనూ నడవసాగాను.

వాళ్ళంతా షామియానా కింద ఆగారు. నా కాళ్ళు నన్ను అసంకల్పితంగా బస్టాండుకు లాక్కొచ్చాయి. ముసలావిడ బోసినవ్వులా బస్టాండు నిర్మానుష్యంగా, వికారంగా వుంది. నీలోహితకుప్పం (యెన్.యెస్.కుప్పం) అనే బోర్డు కింద, వొంటరి రాతి రచ్చబండపైన, రాతిబొమ్మలా కూర్చున్నాను. కాలాన్ని నా నిట్టూర్పులూ, మూల్గులూ సాగదీయసాగాయి.

"మీరు దినాల కొచ్చిన వాళ్ళే గదా? భోం చేయకుండా వచ్చేశారా?". తలెత్తిచూశాను. యెదురుగా ముత్తుసామి.

"ఆమా...యిల్లయి..." అని నేను కావాలని తమిళంలో సమాధానం చెప్పాను. అతను బుర్రగోక్కుంటూ మళ్ళీ అదే ప్రశ్నను యింగ్లీషులో అడిగాడు. మళ్ళీ నేను తమిళంలోనే గొణిగాను.

"తమిళ్ వచ్చిన వాళ్ళనెవరైనా పంపాలి..", అంటూ అతను తిరిగివెళ్ళిపోయాడు.

బీజాక్షరి చనిపోయిందని బాధపడుతున్నానా? లేకపోతే నాతో వాళ్లిలా ఆడుకున్నారని బాధ పడుతున్నానా? లేకపోతే రెండూనా? దూరంగా కొండల పక్కన దిగులుగా వంగుతున్న ఆకాశం తప్ప మరేమీ కనిపించడం లేదు.

బస్సొకటి ముక్కుతూ మూల్గుతూ వచ్చింది. అదెక్కడికెళ్తుందనయినా చూడకుండా, వీలయినంత త్వరగా ఆ వూరిని దాటుకోవాలన్న తొందరలో, దాని మెట్ల పైకి దూకాను. యినప పెనం నెత్తిన బెట్టుకుని దిగుతున్న ముసలావిడ ఢీకొట్టడంతో కిందికి విసురుక పడ్డాను. చుట్టూ జనం మూగారు. స్మారకమొచ్చే సరికి నేనో పెంకుల ఆస్పత్రి మంచంపైనున్నాను. ముసలి డాక్టరు యింజెక్షనేదో పొడుస్తున్నాడు. నా బుగ్గలపైనా, గడ్డంపైనా రక్తం డాగులున్నాయి. మంగలివాడొకడు నా ముందు కూచుని క్షవరం చేయడానికి సిద్ధమవుతున్నాడు. నేను నీరసంగా నవ్వాను. క్షవరం ముగిశాక డాక్టరు నా బుగ్గలపైనా, గడ్డంపైనా టించరు పూసి బాండేజీ అతికించాడు. రక్తపు మరకలున్న చొక్కాతీసేసి, మరోటి తగిలించుకున్నాను.

అరగంట తర్వాత డాక్టరుకు డబ్బులిస్తూ "థాంక్యూసార్! నౌ అయామ్ ఆల్రయిట్...ఐహేవ్ టూ కాచ్ దీ ట్రయిన్ అర్జెంట్లీ" అన్నాను. డాక్టర్ తమిళంలో యేదో అన్నాడు.

బస్సీసారి త్వరగానే వచ్చింది. అది కదులుతూండగా ముత్తుసామి చేతి సంచీతో బాటూ బస్సెక్కటం కనిపించింది. చోటుకోసం వెదుకుతున్న అతడి చూపులు నా దగ్గర ఆగలేదు. గడ్డలూ మీసాలూ లేకపోవడం, కొత్త చొక్కా తోడుక్కోవడం, నాకు మంచి మారువేషాన్నే సంతరించినట్టున్నాయి అతనక్కడే ఫుట్ బోర్డ్ దగ్గర నిల్చున్నాడు.

సెల్ ఫోను మోగింది. మా ఆవిడ! చెవులకు యియర్ ఫోన్లు తగిలించుకుని పలకరించాను. నిన్నటి నుంచీ ఫోనెందుకు చేయలేదని దబాయిస్తోంది. జరిగినదంతా చెప్పాను. "మధురైలో అర్జెంటు పనుల్ని మరచిపోయి అక్కడ దిగేశారా? ఆ మరదలంటే మీకెంత యిష్టమో నాకు తెలియదా? చనిపొయ్యిందని ముందుగా తెలిసున్నా వెళ్ళే వుంటారు" అందావిడ. ఫోనెందుకో కట్టయింది. పిల్లల ధ్యాసలో పడి ఆవిడే నన్ను రోజుల తరబడీ మరచిపోతుందని నాకు బాగా తెలుసు. నిన్నటి నుంచీ యింతవరకూ నేను గూడా ఆమెను పూర్తిగా మరచిపోయానని నాకప్పుడు స్ఫురించింది. నేను మరచిపోయినంత మాత్రాన ఆవిడ లేనట్టుగాదు. యీ పద్నాలుగు రోజులుగా నాకు తెలియకపోయినా, నిన్నటి నుంచీ ఆవిడ గురించే ఆలోచిస్తున్నా, బీజాక్షరి బతికి వున్నట్టుగాదు. మనస్సంతా కంగాళీవుంది.

మళ్ళీ జరిగినదంతా మననం గావడంతో రకరకాల దశల్లో నా బతుకుతో చెలగాటమాడిన బీజాక్షరిపైన కోపం ముంచుకొచ్చింది. వెంటనే మా ఆవిడ మాటలు గుర్తుకొచ్చి, నాతో దాగుడుమూతలాడుతున్నది బీజాక్షరి గాదేమోనన్న అనుమానమూ వచ్చింది..

నా కుడి చెవి దగ్గర నరమేదో వుబుకుతోంది.

చిదంబరం చేరువవుతోందని తెల్పడం కోసమన్నట్టుగా దూరంగా ఆలయశిఖరాలు కనబడుతున్నాయి. వుదయం ఆ వూర్లోంచీ వస్తున్నప్పుడు అవి కనిపించలేదు. ఆ ఆకాశమంతా నక్షత్రాలే కనిపించాయి.

అప్పుడు కూడా ఆ చీకట్లో, ఆ గోపుర శిఖరాలు నిలిచే వుండేవని తలుచుకుంటే నాకు గగ్గుర్పాటు కలిగింది.

నా లోపలి చీకట్లో సైతం గోపురాలేవో కదలాడినట్టు తోచడంతో వివశుణ్ణయిపోయాను.

ఆకాశం గోపురాల చెవుల వరకూ వొంగి చిదంబర రహస్యమేదో చెబ్తోంది.


నేను ముత్తుసామిని దగ్గరకురమ్మని సైగ చేసి, పక్కకు జరిగి, చోటిచ్చాను.

అతను కూచుంటూండగా " మీరీ ప్రాంతం వాళ్లలా లేరు. యేవూరినుంచి వస్తున్నారు?" అని అడిగాను.

– మధురాంతకం నరేంద్ర

గుత్తి కోట

చరిత్రకు మౌనసాక్షి



శిధిలాలై మిగిలిన గతం శిలల భాషలో చెప్పే శిల్పమంటి సొగసైన కథ వింటారా? అయితే గుత్తి కోటకి రండి. కూలిన బండ బురుజు, విరిగిన రాతి స్థంభం, ఒరిగిన కోట గుమ్మం, కన్నీరెండిన కందకం, మొండిగోడల్ని చీల్చిన పిచ్చిమొక్క... ఇంకా ఎన్నో పాత గురుతులు చరిత్రని నిశ్శబ్దంగా గానం చేస్తాయి. ఆంధ్రుల పరాక్రమ వైభవానికి, శిల్పుల సౌధ నిర్మాణ కళా కౌశలానికి మౌన సాక్షి – గుత్తి కోట!

గతమెంతో ఘన చరిత్ర

సముద్రమట్టానికి 300 మీటర్ల ఎత్తున్న గుత్తి కొండ చరిత్ర క్రీస్తు పూర్వమే మొదలయ్యింది. క్రీస్తు పూర్వం రెండువేల ఐదు నుంచి తొమ్మిది వందల వరకు ఇక్కడ జన నివాసాలు ఉన్నట్లు ఆధారాలున్నాయి. రాతి యుగం అవశేషాలు కొన్ని తవ్వకాల్లో బయటపడ్డాయి. కాగా కోటను 11,12వ శతాబ్దంలో చాళుక్యులు నిర్మించినట్లు తెలుస్తోంది. అయితే విజయనగర రాజులు దీనిని పటిష్టం చేశారని ఆధారాలు దొరికాయి. గుత్తి కోటను ప్రస్తావించిన తొలి కన్నడ, సంస్కృత శాసనాలు 7వ శతాబ్దము నాటివని మరో అంచనా. గుత్తి కైఫియత్ ప్రకారము కోటను మీర్ జుమ్లా ఆక్రమించుకొన్నాడు. ఆ తరువత ఇది కుతుబ్ షాహీ వంశస్థుల పాలనలో ఉంది. 1746 లో మురారి రావు ఆధ్వర్యములో మరాఠులు దీనిని జయించారు. ఆ తర్వాత హైదర్ అలీ, టిప్పుసుల్తాన్, జెరువార్ ఖాన్ అనే ముస్లింగా మారిన బ్రాహ్మణ సేనాని ఆధీనములో ఈ కోట ఉండగా నిజాము తరపున బ్రిటిషు కల్నల్ బౌజర్ కోటను ఆక్రమించుకొని బ్రిటిషు వారి పాలనలోకి తెచ్చాడట.

అపురూప నిర్మాణ కౌశల్యం

మొత్తం 15 బురుజులతో, 15 ముఖద్వారములు ఉన్న ఈ కోట శంఖం ఆకారములో నిర్మించబడింది. ప్రారంభంలోనే పెద్ద కందకం, దీన్ని దాటిన తరువాత సింహద్వారం, నగరేశ్వర ఆలయం ఇప్పటికీ చెక్కు చెదరలేదు. రెండవ ద్వారం దాటి పైకి వెళ్లగానే సైనికుల కవాతుకు ఉద్దేశించిన విశాలమైన మైదానం ఉంటుంది. అక్కడే గజశాలలు, అశ్వశాలలు ఉన్నాయి. గుర్రాలు, ఏనుగులు నీరు తాగడానికి పెద్ద బావి ఉంది. మరికొన్ని ద్వారాలు దాటితే రాజోద్యోగుల నివాస గృహాల ఆనవాళ్లు కనిపిస్తాయి. కోటలో హిందూ రాజులు నాట్యశాలగానూ, మహమ్మదీయుల మసీదుగానూ ఉపయోగించే రంగమండపం ఉంది. వాటిలో వర్ణ చిత్రాలు నేటికీ



వన్నె తగ్గలేదు. మండపం దాటగానే బేగం మహల్ లేదా భోగం మహల్ అంటారు. దాని సమీపంలో మురారిరావు గద్దె, సభా భవనం తదితర భవనాలు ఉన్నాయి. దీన్ని దాటాక ఖిల్లా అనే శిఖరాగ్ర భాగం ఉంది. అక్కడి నుంచి చూస్తే చుట్టూ 50 కిలోమీటర్ల వరకు కనిపిస్తుంది. ఈ దుర్గంలో మంచినీటికి 101 బావులు ఏర్పాటు చేశారు. గుత్తి కోట వైశిష్ట్యాన్ని చూసిన విల్స్ అనే చరిత్రకారుడు క్షామం, మోసం ఇవి రెండూ మాత్రమే దుర్గాన్ని లొంగదీయగలవని తన గ్రంథంలో రాశాడు.

గతంలో గుత్తి కోట గుండెల్లో గునపాలు దిగాయి. ఎంతో అందమైన ఈ చారిత్రక కట్టడాన్ని కొందరు నిధుల కోసం త్రవ్వకాలు జరిపారు. వాటిని నివారించడమే కాకుండా, గుత్తి కోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని చర్యలనూ తీసుకుంటోంది. అందులో భాగంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ ముగింపు వేడుకలు కూడా నిర్వహించారు. అలనాటి రతనాల సీమగా పిలువబడే నేటి రాయలసీమలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన గుత్తిలోని ఈ మహా కట్టడం పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది.

చేరుకోవడం ఇలా

హైదరాబాద్ – బెంగళూరు జాతీయ రహదారి మార్గంలో అనంతపురం నుండి 52 కిలోమీటర్ల దూరములో ఉంది గుత్తి. గుత్తి పట్టణానికి తూర్పు దిశలో కోట ఉంది. అనంతపురము–బెంగుళూరు నుంచి 212 కిలోమీటర్లు, హైదరాబాదు నుంచి 315 కిలోమీటర్ల దూరంలో ఉంది. అక్కడికి రైలు, బస్సు రవాణా సౌకర్యాలు ఉన్నాయి. గుత్తికి 80 కిలోమీటర్ల దూరంలో పుట్టపర్తి విమానాశ్రయం, 170 కిలో మీటర్ల దూరంలో బెంగుళూరు విమానాశ్రయం ఉన్నాయి.

వసతి సదుపాయం

అనంతపురములో స్టార్ హోటళ్ళ నుంచి మధ్య తరగతికి అందుబాటులో ఉండే వసతి సదుపాయాలు కూడా అందుబాటులో ఉన్నాయి. ఆన్–లైన్ బుకింగ్ సదుపాయం ఉంది.

ఎప్పుడు వెళ్లాలి


గుత్తి కోట అందాలు చూడటానికి ఎప్పుడైనా అనుకూలమే. కానీ, సెప్టెంబర్– ఫిబ్రవరి మధ్య వెళ్లడం బాగుంటుంది. అప్పుడు వాతావరణం చల్లగా, ప్రశాంతంగా ఉంటుంది.

❖



అమ్మో... వడదెబ్బ!

ఎండలు ఇలా మండి పోతున్నప్పుడే, కచ్చితంగా ముహూర్తం చూసుకున్నట్టు వచ్చి పడతాయి కదా పరీక్షలు! పిల్లలూ! ఇలాంటప్పుడే పొంచి ఉంటుంది వడదెబ్బ. వడగాల్పులకి ప్రాణాలు పోతున్నట్టు వార్తలు రావడం వేసవి కాలంలో చూస్తూనే ఉంటాం. కానీ, ఏమిటీ వడదెబ్బ? ఎందుకు అదంత ప్రాణాంతకం? ఈ వివరాలు తెలుసుకుందామా? మన శరీరంలో ఉష్ణోగ్రత 32డిగ్రీల సెల్సియస్ ఉంటుంది. అంతకంటే ఎక్కువ ఉష్ణోగ్రత శరీరంపై పడినప్పుడే ఈ సమస్యలు. చావు గుమ్మం దాకా కూడా వస్తుంది. కొన్ని సార్లు ఎకాయెకీ నట్టింట్లోకి కూడ వచ్చేస్తుంది మృత్యువు . వేడి గాలులతో కూడా శరీరంలోని ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. దీనినే హైపర్ థెర్మి అంటారు. దీనివల్ల శరీరంలోని థెర్మోరెగులేషన్ దెబ్బతిని, జీవరసాయనాలు (ఎంజాయిమ్స్) వేడెక్కి పలుచబడి శరీరంలోని జీవకణాలు (సెల్స్) సక్రమంగా పనిచేయవు. జీవకణాల ద్వారా వచ్చే వేడితో కండరాలు వ్యాకోచిస్తాయి. దీంతో ఒళ్లునొప్పులు వచ్చి, శరీరంలోని నీరంతా ఆవిరై, శక్తిహీనులవుతారు. జీవకణాలు, కండరాలు దెబ్బతినడంతో మెదడు, గుండెకు రక్తప్రసరణ నిలిచిపోతుంది. కిడ్నీలు పనిచేయవు. ఇదే చివరకు చావుకు దారితీస్తుంది.



దారి కనుక్కోండి

చిన్నారి 'చిత్రం'





అంజనా సహస్ర

UKG, సికింద్రాబాద్

చిన్నారుల పెయింటింగ్స్‌ను apchiefeditor@gmail.comకు ఈ మెయిల్ చేస్తే ప్రచురిస్తాం.



చుక్కలు కలపండి

రంగులు వేయండి





విజయాన్ని అర్థం చేసుకోవడం అతి దుర్లభం



వివిధ రంగాల్లో అపూర్వ విజయాలు సాధించినవారు ఎందరోవున్నారు. ఇంతటి విజయాన్ని ఎలా సాధించగలిగారు. తిరిగి ఇటువంటి విజయం సాధించడం ఎలా సాధ్యపడుతుంది? అని ప్రశ్నించితే సమాధానం సులభంగా లభించదు. ఒక విజయాన్ని సాధించడం కంటే ఆ విజయాన్నిస్పష్టంగా, సమగ్రంగా అవగతం చేసుకోవడం అత్యంత క్లిష్టతరం. ఆ విజయాన్ని, ఆ విజయం లభించడానికి తోడ్పడిన అన్ని అంశాలను సంపూర్ణంగా అవగతం చేసుకోకలిగితే ఎవరైనా విజయాల పరంపరను పొందవచ్చు.

ఒక యువదర్శకుడు పూర్తి భిన్నమైన కథాంశంతో, అత్యంత ప్రతిభావంతంగా ఒక సినిమా తీస్తాడు. అది అపూర్వ విజయం సాధించడమే కాదు, సినీ రంగానికే ఒక నూతన ఒరవడిని సృష్టిస్తుంది. ప్రజలు జేజేలు పలుకుతారు. తిరిగి అదే దర్శకుడు మరో చిత్రాన్ని తీసినప్పుడు దానికి ప్రజాదరణ కొరవడుతుంది. అన్ని వైపుల నుండి విమర్శలు వెల్లువెత్తుతాయి. ఎందుకిలా జరుగుతుంది? విజయాన్ని సాధించడం కంటే దాన్ని సమగ్రంగా అవగతం చేసుకోకలగడం అత్యంత దుర్లభం. అలాగే వైఫల్యాన్ని అవగతం చేసుకోవడం కూడా అంతే కష్టసాధ్యం.

సినిమా రంగాన్ని అవగతం చేసుకోదలచిన వారు ముమ్మొందుగా గుర్తించవలసిన అంశం ఒకటుంది. ప్రేక్షకాదరణపై ఏ సినిమా విజయమైనా ఆధారపడి వుంటుంది. కాని ప్రేక్షకుల అభిరుచులు, ఇష్టాయిష్టాలు స్థిరంగా, శాశ్వతంగా వుండవు అని. అవి నిరంతరం మారుతుంటాయి. ఒక యువ దర్శకుడు నూతన తరహాలో ఒక చిత్రాన్ని నిర్మించిన తరువాత, ఆ సినిమా చూసిన ప్రేక్షకుల అభిరుచి మరింతటి ఉన్నత స్థాయికి జేరుకొంది. అందుకే అటువంటి మరో చిత్రాన్ని వారు ఆదరించరు. సినీ రంగంలోనే కాదు మరేరంగంలోనైనా, ఎప్పటికప్పుడు వచ్చి పడుతున్న మార్పులు కారణంగా సామాన్య ప్రజల ఆలోచనా స్థాయి, అవసరాల క్రమం నిరంతరం పైకి, పై పైకి పెరుగుతుంటాయి. ఈ మార్పును ఎప్పటికప్పుడు గుర్తించలేని వారు తాము ఆశించిన విజయాలు పొందలేరు.

కేవలం యాభై సంవత్సరాల క్రితం అన్ని పట్టణాలలో అగ్ర స్థానంలో వున్న పరిశ్రమలు, వ్యాపారాలు, ప్రస్తుతం ఎలా వున్నాయో గుర్తించితే ఆశ్చర్యం కలుగుతుంది. విజయానికి చిరునామాగా నిలిచి అందరిచేతా అభినందనలు అందుకొన్న వ్యాపారవేత్తలు కాలక్రమంలో మరుగున పడిపోయారు. ఆయా వ్యాపారాలు తీవ్ర నష్టాలలో కూరుకుపోవడమో, వాళ్ళు ప్రారంభించిన ఇతర వ్యాపారాలు, పరిశ్రమలు పూర్తిగా వైఫల్యం చెంది వీరి నష్టాలకు, కష్టాలకు ఆలవాలంగా నిలవడమో జరిగి వుంటుంది.

ఎందుకిలా జరుగుతోంది. ఇతరులతో పోటీలో నిలిచి విజయాన్ని పొందిన వ్యక్తి ఆ సామర్థ్యాన్ని ఎలా కోల్పోతాడు? తిరిగి మరో విజయాన్ని ఎందుకు సాధించలేడు? ఒక వ్యాపారం గురించి గాని, పరిశ్రమ గురించి గాని పూర్తి అవగాహనను రూపొందించుకొని, దానిని ప్రజల అవసరాలతో అనుసంధానించి అన్ని కోణాలలోను నూతన పద్ధతులను ఆశ్రయించి , ఇతరులకు భిన్నంగా వ్యాపార మెళకువలను రూపొందించ కలిగినప్పుడు సహజంగానే విజయం లభించాలి. క్రొత్తగా వ్యాపారాన్ని ప్రారంభించేవారు ప్రతి చిన్న అంశాన్ని లోతుగా అధ్యయనం చేస్తారు. ప్రతి విషయం పట్ల ప్రత్యేక శ్రద్ధ గైకొంటారు. కాని ఒక విజయాన్ని సాధించిన తరువాత, ఆ ఫలితాలు లభించే వేళ, తిరిగి క్రొత్తగా వ్యాపారాన్ని ప్రారంభించేవారిలో వుండే ఉత్సుకత, వినమ్రత, తనకున్న పరిమితుల్ని గుర్తించడం వంటి కనీస లక్షణాలను కోల్పోతారు. తమకు తెలియకుండానే ఒక అహంభావం తమ ఆలోచనల్లో పరివేష్టితమవుతుంది. అంతే కాదు. ఒక విజయాన్ని పొందిన వారి దృష్టి, కాలగమన మనే వైకుంఠ పాళిలో ఎప్పుడూ నిచ్చెనలపైనే వుంటుందే తప్ప, వాటి ప్రక్కనే వుండే పాములపై వుండదు. అందుకే వారు వైఫల్యాలు సిద్ధించే అవకాశాలు ఎక్కడెక్కడ వున్నాయో గుర్తించే శక్తిని కోల్పోతారు.

థామస్ అల్వా ఎడిసన్ కు వేలాది వైఫల్యాల తరువాత ఒక విజయం లభించేది. ప్రతి వైఫల్యమూ ఒక నూతన అనుభవాన్ని మిగిల్చేది. ఆ అన్ని అనుభవాల సారంతో అతనికి విజయం సిద్ధించేది. ఈ అనుభవాల సారంతో మరో విజయాన్ని అతను వెంటనే ఎందుకు పొందలేదు? ఈ అనుభవాల సారం ఆ విజయాన్ని పొడిగించడానికి, విస్తరించడానికి తోడ్పతుందే తప్ప, మరో రంగంలో విజయం సాధించడానికి తోడ్పడదు. తిరిగి మొదటి నుండి తన కృషిని ప్రారంభించితే, అనేక వైఫల్యాలు తరువాత విజయాన్ని పొందడం సాధ్యపడుతుంది.

అందరికంటే మిక్కుటంగా ప్రతిభాసామర్థ్యాలు వున్నవారు సైతం సులభంగా ఎందుకు విజయాలు పొందలేరు? విజయాలు పొందడమెలాగా ఎందువలన సమగ్రంగా అవగతం చేసుకోలేరు? ఈ విస్తృత ప్రపంచంలో విజయాన్ని సాధించడానికి వందలాది అంశాలు సరైన రీతిలో జమకూడాలి. ఇందులో ప్రతిభాసామర్థ్యాలు కూడా కీలకపాత్ర వహిస్తాయి. కాని కేవలం అవే ముఖ్య భూమిక వహించవు. అందుకే మన నగరాల్లో ప్రధాన రహదారుల ప్రక్కన రకరకాల వ్యాపారాలను విజయవంతంగా చేస్తున్న వారిని క్షుణ్ణంగా పరిశీలించితే ఒక నిర్ణయానికి రావచ్చు. అందులో కొందరు నిరక్షరాస్యులుంటారు. కొందరు ఆయా వ్యాపారాల్లో అనుభవం వున్న కుటుంబాల నుండి వచ్చిన వారు వుంటారు. కొందరు ఏ మాత్రం అనుభవం లేకుండా వచ్చిన వారు వుంటారు. విపరీతమైన పెట్టుబడి వున్నవారు వుంటారు. అప్పులు చేసి ప్రారంభించినవారు వుంటారు. ఎక్కడా లేని క్రొత్త వ్యాపారాన్ని ప్రారంభించినవారుంటారు. సాంప్రదాయ వ్యాపారాలు చేసే వారుంటారు. ఎంతో భిన్నత్వం. ఒక్కొక్కరిలో ఒక్కో ముఖ్య లక్షణం. ఆ అన్ని లక్షణాలు మేళవింపే విజయాలను కొని తెస్తుంది.

ఏ విజయాన్నయినా స్పష్టంగా నిర్వచించడం ప్రపంచంలో ఎవరికీ సాధ్యం కాదు. విజయాన్ని సమగ్రంగా అవగతం చేసుకోకలిగితే, విజయాలను అతి సులభంగా సునాయసంగా సృష్టించవచ్చు. అందుకే విజయాన్ని సాధించడం కంటే దాన్ని అర్థం చేసుకోవడమే అతి దుర్లభం.

– సి నరసింహారావు
మనోవైజ్ఞానిక విశ్లేషకులు

కవనవనం

నీవులేని వనాలలో





మన్నం సింధు మాధురి
8790906686

మబ్బు నుదిటి ముంగురులని
ముసిముసిగా
మెలిపెట్టుతున్న ఆకు చేతులు
రసపు ఎంగిలి కణుపుగెడల బూది మెలికలు
పచ్చి వగరుతో నవ్విన గుత్తుల గెలలు
లేత పెదిమ కోర కవ్వింపుల చేద మొదళ్ళు
పసిరిక మెరుపుల లెక్క నేత పట్టిన చాళ్ళు
ఎలుగుబంట్లైన తలలో బాకా పూలు
ఉస్సు.. నాలా నువ్వా గట్టు గుబురుల్లో గొయిగ
బోదె స్నానాల వేలి మెట్టెల చల్లగింతలు
గులకరాళ్ళ మధ్య పూరేకుల పరవశం
ఆకు తేనెటీగల ఆటలు నీ లోగొంతు
గుసగుసల గాలి మాల కట్టు
కొంచెం కొంచెం ఒలుచుకోమని
ఒళ్ళు వంచిన దాల్చిని మొదలు
చుక్కముగ్గు బంధాల మిరియం

తడి తుంపరల పొద యాలుక
My love,
Where have you gone..
Why am I all alone
కొంచెం సేపు, కొంతకాలం, ఓ యుగం..
తుమ్మెదకి దొరకని లవంగా పువ్వు
విరహం కోసం పూచిన తేనె పూలు..కాదు..
కాదనుకుంటా
మెత్తగా, గమ్మత్తుగా జ్ఞాపకాల గింజల్ని
తోడుతున్న పురుగు కొంగలు
గంధం మొక్కని గట్టిగా పీలిస్తే, ఊపిరి ఊపుకి
వాడిన నీలంబరాలు
అడవి కోళ్ళు ఐదు వేళ్ళూ వచ్చి ఎల్లినట్లుగా
ఎల్లి వచ్చినట్టుగా, వస్తా వెళతా, వెళ్లివస్తా,
చూసివెళతా, వెళ్లి చూస్తా
వెళ్లి పోతా, పోయి వస్తా, వచ్చి పోతా, పోతా
పోతా.. అలిసిపోయి
కొమ్మలమీదకి పారిపోతా .. నడచిపోతా..
నన్ను చూస్తా...
నీవు లేని వనాలలో వెలిని, వెలితిని
నిండుగా కప్పుకున్న పింఛపు పొర పైట
పడగలాగా ఊగుతా..
ఏదో ఒక రాయి
కాయి
పువ్వు
పక్షి
పరిమళం
నీవుగా మారతావని గుండెల్ని తడుముకుంటా
నీలోచనాల ఆలోచనా వనాలలోకి
చేతిలో చెయ్యేసి నడుస్తా..

(ఒంటరిగా వక్కనాడు (అడికెనాడు, షిమోగా) లో
విహరిస్తూ నాలో భావం కవితగా...)



మానవ జీవితమే మహాయోగం

సమస్త సృష్టి ఆనందం నుండి పుట్టినదే. ఆనందం వలన పుట్టిందే. చివరకు ఆనందంలో కలవవలసిందే. ఆ కారణంగానే, దివ్యత్వం – మనసులో జ్ఞానంగా, హృదయంలో ప్రేమగా, ప్రాణ చలనాలలో శక్తిగా, ఈ లోకంలో సౌందర్యంగా కనపడుతున్నది.

'రసో వై సః', దైవం అంటే రస భావమే. నామ రూపాలకు అతీతమైనదే దైవం.

ప్రతిఘటన కాదు, ప్రతి స్పందన మానవ లక్షణం కావాలి.

మనం ఏం చదివామో అది కావాలి

దైవం అంటే చైతన్యం.

దైవం అంటే సత్, చిత్, ఆనందం.

దైవం అంటే సత్యం, శివం. సుందరం.

శరణాగతి అంటే మనలోని అహంకారాన్ని గమనించి, దాన్ని వదులుకోవటమే.

యోగ సాధనలో అరవై నాలుగు రకాల ఆసనాలు, ఎరుకనివ్వవు. ఎరుకను సాధించే సాధనలో శరీరాన్ని నిశ్చల స్థితిలో నిలబెడతై. అంతే!

ప్రాణాయామం అంటే శ్వాసను పొడిగించటమే. యమ, నియమ, ఆసన, ప్రాణాయామాలు మనసును పరోక్షంగాను, శరీరాన్ని ప్రత్యక్షంగాను నియంత్రించటానికే.

విభిన్న మార్గాలలో ఏక కాలంలో ప్రయాణించే మనస్సును, నేర్పుగా కూర్చటమే ప్రత్యాహారం.

ఒక చోట కూర్చబడిన ఈ బలీయమైన శక్తిని, ఒక చోట నిలబెడితే, అది ధారణ.

ఆ నిలబడిన దానిని, ఒకే వస్తువుపై కేంద్రీకరిస్తే, అది ధ్యానం.

చూపు, చూసేవాడు, చూడబడినది ఒకటై, ఏమీ లేక, అన్నీ ఉన్న స్థితి ఏర్పడితే, అది సమాధి.

ఈ ప్రక్రియంతా జీవితానికి స్పష్టతను, విస్తృతిని, వెలుగును ప్రసాదిస్తుంది.

సాధారణ ప్రాపంచిక స్థితిని దాటి, మహోన్నతమైన స్థితిలో ఆలోచించటం, ఆచరించటమే ఆధ్యాత్మ.

ఎదుటి వస్తువులో వున్న దైవాన్ని అనుభవించకుండా, మనలో వున్న దైవాన్ని మాత్రమే చూడటం అసమగ్రం.

ఎవరు వ్యక్తిగత స్థాయిని దాటి, ప్రపంచాన్ని తనలో భాగంగా భావించి, అంతరంగ పూర్ణత్వాన్ని బహిరంగ పూర్ణత్వం చేస్తాడో అతడే అధ్యాత్మ వేది. ఆధ్యాత్మిక వాది.

మానవ జీవితమే మహాయోగం. మహాయోగం అంటే నిరంతర దివ్య భావనలో నిలకడ చెందటం.

ప్రేమ అంటే శుద్ధత్వమే.

త్యాగం అంటే, అహాన్ని, కోపాన్ని వదలటమే.

జీవితం అంటే, నీకు లభించిన దానిలో నుండి, నీకు కావలసిన దాన్ని, నీకు అనుగుణంగా రూపొందించుకునే దివ్య ప్రక్రియ.

జీవితం ఒక ఆదర్శం, ఒక ఉద్యమం, ఒక పరిణామం, ఒక ఎదుగుదల, ఒక ఒదుగుదల.

జీవితం అంటే ఒక సంస్కారం. ఒక అనుభవ సమాహారం. ఒక అనుభూతి కదంబం. సాగర మధనంలో పుట్టిన అమృత బిందువు. చల్లదనాల చంద్రరేఖ. షడైశ్వర్య విభూతి. జీవితం ఆధ్యాత్మ సిరి.

– వి.యస్.ఆర్. మూర్తి
ఆధ్యాత్మిక శాస్త్రవేత్త



నన్నెవరూ, నువ్వెవరూ అని అడగవద్దు!

శివలెంక రాజేశ్వరీదేవి



కొందరు కవులు... కళాకారులూ మనవాళ్ళని అనిపిస్తారు. మనకే సొంతమనిపిస్తారు. మన నవ్వులు, ఏడ్పులు, కలలు, కన్నీళ్లూ పంచుకునే ఆంతరంగిక నేస్తాలు- మన దేవులపల్లిలా.. మంగళంపల్లిలా.. తుమురాడలా.. దామెర్లలా.. బోదెలేర్ లా.. బీతొవెన్ లా! మన వ్యక్తిగత ఉద్వేగాలతో పెనవేసుకుపోయిన వారి కోవకి చెందిన ప్రసిద్ధ కవి – శివలెంక రాజేశ్వరీదేవి కన్ను మూసి ఈ ఏడాది ఏప్రిల్ 25కు సరిగ్గా సంవత్సరం. 1954 జనవరి 16న కృష్ణా జిల్లా జగ్గయ్యపేటలో వరలక్ష్మి, సుబ్రహ్మణ్యం దంపతుల ఏడుగురు సంతానంలో తొలి బిడ్డగా పుట్టి, ఏలూరులో బి.ఎస్.సి. చదివిన రాజేశ్వరీదేవి చిన్నప్పటి నుంచీ సంగీత, సాహిత్యాలను ప్రాణాధికంగా ప్రేమించారు. 1970 నుంచీ అద్భుతమైన కవితలు రాశారు. అరుదైన కవిగా పేరు పొందారు. రాజేశ్వరీదేవి గుంపున ఎపుడూ లేరు. జీవితంతో ఏకాకిగానే తలపడ్డారు. చంద్రుడికి జతగా జాగరణ చేశారు. తన కలవరింతలే ఆమె కవిత్వం. గత నలభై ఏళ్ళలో ఆమె రచనలు కొన్ని రేడియోలో ప్రసారం కాగా పత్రికల్లో అనేకం అచ్చయ్యాయి. కానీ, అవేవీ ఆమె దాచుకోలేదు. పుస్తకరూపంలో తేవాలని ఆసక్తి చూపలేదు. స్వప్నం మీంచి కోకిలలా పాడుతో పాడుతో 2015 ఏప్రిల్ 25న నక్షత్ర లోకంలోకి ఎగిరిపోయాక, ప్రముఖ కవి నామాడి శ్రీధర్ సేకరించి ప్రచురించిన శివలెంక రాజేశ్వరీదేవి కవిత్వం – "సత్యం వద్దు- స్వప్నమే కావాలి". ఆమె తొలి వర్ధంతి సందర్భంగా ఇటీవల హైదరాబాద్ గోల్డెన్ త్రెషోల్డులో అలనాటి గాయని రావు బాలసరస్వతి చేతుల మీదుగా ఆవిష్కరించబడింది. ఆ సందర్భాన్ని తలుస్తూ, రాజేశ్వరీదేవిని స్మరిస్తూ, ఈ కవితా సంకలనానికి ఆముఖంగా ప్రచురించిన ఆమె ఒకానొక లేఖని ఇక్కడ ప్రచురిస్తున్నాం.

ఎపుడైనా ఎవరైనా నువ్వెవరూ నీ పేరేమిటీ అని అడుగుతారు. అడిగిన ప్రతిసారీ నేను తడబడిపోతాను. ఇది నా పేరనీ, ఇది నా వూరనీ, ఇది నా పననీ, ఇది నా ప్రేమనీ స్పష్టంగా చెప్పడానికి తోచదు.

నా ఆత్మ మూలాలు ఇక్కడెక్కడా కాక యే గంగామాతలోనో చిక్కుకున్నట్లు తోస్తుంది. లేదా ఏ ఫ్రాన్స్‌లోనైనా చిక్కుకుని వున్నట్లు తోస్తుంది. నా పేరు నేనే మర్చిపోదామను కుంటున్న వేళల్లో, నీ పేరేమిటీ అంటే ఎలా చెప్పేది. 'మనల్ని వేరుచేసే అంశాలలో పేరు కూడా ఒకటి' అంటున్నారు వో రచయిత. పద రాగాల ప్రచ్ఛాయల్లో దాక్కునే నాకు పగలూ రాత్రీ ఒకటే కానేకాదు. బహుశ నేను సవితను కావొచ్చు. నా హృదయం పూచిన పాటలిని కావొచ్చు. శరత్ శ్రీకాంత్‌లోని కమల లతని కావొచ్చు. రాస్కల్నికోవ్ ఎవరి పాదాల దగ్గర కూచుని తన గాథ వినిపించాడో, ఆమెనే నేను కావొచ్చు. భారతీయ సంస్కృతిని ఒక ప్రత్యేకమైనదిగా భావించే నేను కావొచ్చు. అంతా సాపేక్షమయిన దునియాలో ఇది ఇదీ అది అదీ అని చెప్పలేను.

నీ పనేమిటీ అంటే, పరామర్శించడమే నా పని. consoling centre లో నా పని అని చెపితే మీరు పరిహసించవచ్చు. అక్కడికి వొచ్చే బాధిత హృదయాలకి నేను సాంత్వననవుతాను అంటే మీరు నవ్విపోవచ్చు. ఏదైనా డబ్బువొచ్చే పనేనా అంటే, దానికీ జవాబు లేదు నిజంగా. పిల్లలెంతమంది అంటే ఏం చెప్పను? ఎవరైనా నా మాతృత్వ మధురిమలో ఓలలాడతానంటే వారికి తల్లినవుతానంటే మీకు అర్థం కాకపోవచ్చు. 'ఎవరే ఎవరే నీ వారూ' అంటే వెనక్కి వెనక్కి వెళ్ళి హిందూధర్మశాస్త్రం ప్రకారం వొక మాట చెప్పవచ్చు. నిశ్చితార్థమే పెళ్ళి కావొచ్చు అని. హిందూత్వాన్ని తమ భుజాల మీద మోసే ఏ శివానందులైనా ఈ చరిత్రహీనని, ఈ అకర్మణ్యురాలిని కాపాడగలిగితే. కానీ వారికైనా నేనొకటి విన్నవించుకోవాలి. నేను ఇంతవరకూ ఏ నమూనాలోనూ లేను అని. నాకు ప్రేమ కావాలి. స్వేచ్ఛ కావాలి. రక్షణ కావాలి. సంప్రదాయ సంస్కృతీ కావాలి.

నేను ప్రపాపాలికను.

నా ఆత్మకే ఏకంగా ముడిపడిన కళాత్మకత వొక దాహం. అపుడు నేను శేషేంద్రలా నా నివాసాన్ని నక్షత్రలోకాలలో వున్న గృహానికి వెళ్ళిపోతా. అక్కడ నేనొక 'నిర్వికల్ప సంగీతం'లోకి వెళతాను. నేను అపుడు రాస్తున్న కవితనవుతాను. కొంతసేపు కళాత్మక పద 'బంధనఛాయ'లో వుంటాను. అక్కడొక వన్యపుష్పాన్నవుతాను. శ్రీకాంత్‌ని ఆశ్రయి స్తాను. (అతడే రాజ్యలక్ష్మిని ఆశ్రయించాడని వెక్కిరిస్తారా?) సవితలో మమేకమవుతాను. నేనొక రాగ ప్రవాహాన్ని. ప్రవాహంలో దేన్నీ వెదకకు. ఏదో కుతూహలంతో అనల్పమైన సంగతుల కోసం అసలే వెదకకు.

'ఎక్కడికి పయనించానో తెలీదు/హృదయం వొక నావ అయింది/ఎవరిని కలిశానో తెలీదు/ఒక సమాగమం పూర్తి అయింది.'

ఒక బంధం మెడలో లేకపోయినంత మాత్రాన ఎందుకు అశ్లీల పరిభాషతో అవమానిస్తారు. అది వుంటే, ఫలానా వారి తాలూకా అని చెప్పవచ్చు. అపుడైనా అసలు నాకు 'నేనంటే ఎవరూ' అన్న ప్రశ్న తెగదు. ఇపుడయినా పైట భుజాల చుట్టూతా కప్పుకుని హిందువులకి కళంకాన్ని తీసుకురాను. కళంకిత దేహమూ, ఆత్మనా ఏది?

నేను ఏమయినా ఈ శతాబ్దానికి చెందనిదాన్ని. ఈ వ్యవస్థకు సరిపడను లేదా ఈ సిస్టమ్‌లో ఇమడలేని దాన్ని. అందుకనే నన్నెవరూ నువ్వెవరూ అని అడగవద్దు. నేను బుద్ధిజీవిని కాను. ఎలా జీవించకూడదో, ఎలా జీవించాలో నిర్ణయించడానికి. నేను పగిలిన బెల్జియం అద్దాన్ని. అవమాన భారంతో కళ్ళు పైకెత్తి చూడలేను ఒక్కోసారి. చీకటి కాంతి స్వప్నాన్ని. నేను రాగహీనను, రాగలీనను.

మునుపు ఎవరైనా ఒక కల చేతిలో పెట్టి వెళ్ళిపోతారేమోనని చూసేదాన్ని. ఇపుడు కలలకి దూరమైనాను. దేహాన్ని దాటి నా స్వప్నలోకాలని చూడలేని వాళ్ళు నా చేతిలో స్వప్నాలని ఎలా? కలలన్నీ దేహానికి సంబంధించిన హార్మోన్స్ కెమిస్ట్రీ కదా.

ఆ నేను ఇపుడు లేను. ఆత్మకి సంబంధించిన స్వప్నం...

❖

తులనాత్మక అధ్యయనం – పోటీ పరీక్షలు



సామాన్యంగా వివిధ భాషల, రచనల తులనాత్మక అధ్యయనం వల్ల ఎన్నెన్నో విశేషాలతో పాటు లోపాలు, హెచ్చుతగ్గులు, లాభాలతో పాటు విస్తార జ్ఞానం కూడా ఏర్పడుతుంది. భాషా బోధనలో విస్తార పఠనం వంటిది తులనాత్మక పరిశీలన. పోటీ పరీక్షలకి వెళ్ళే అభ్యర్థులు మంచి మార్కులు సాధించాలంటే తులనాత్మక పరిశీలన నేపథ్యంగా వుండాలి. సివిల్స్ వంటి పరీక్షలలో ప్రశ్నలు తులనాత్మకంగానూ ఉంటాయి.

ఉదాహరణకి "భారత రాజ్యాంగం ఇతర దేశాల రాజ్యాంగం కంటే ఉన్నతమా? కాదా?" వంటి ప్రశ్నలు సివిల్స్‌లో వస్తాయి. అప్పుడు అభ్యర్థి బ్రిటిష్, అమెరికన్ వంటి రాజ్యాంగాలతో తులనాత్మకం పరిశీలించి రాయాలి. అనువాదకుడికి ఒక భాష ఎలా అవసరమో పోటీ పరీక్షల అభ్యర్థులకి తులనాత్మకత లేకపోవడమూ అనర్థమే. చరిత్రలో కూడా విభిన్న రాజుల పరిపాలనా విధానాన్ని పోల్చి తెలుసుకోవల్సిందే. "శ్రీ కృష్ణదేవరాయల ప్రత్యేకత ఎట్టిది?" అనే ప్రశ్న ఒక్క రాయలు గురించి బాగా తెలిసినంత మాత్రాన చాలదు. విజయనగర రాజుల పరిపాలనా పద్ధతులతో పోల్చి రాయలవారి ప్రత్యేకతను చెప్పాల్సి వస్తుంది.

'తుల' అంటే త్రాసు. త్రాసుతో తూచి నిక్కచ్చిగా ఎలా అందజేస్తామో అన్ని సబ్జెక్టులలోనూ ఈ తూకం వుండాలి. ఉదాహరణకి – టంగుటూరి ప్రకాశం పంతులును ఏ జాతీయ నాయకుడితో పోలుస్తారు?

1.నెహ్రూ 2. తిలక్ 3. పటేల్ 4. గోఖలే.

ఈ పశ్నకి సరైన సమాధానం గుర్తించాలంటే తులనాత్మక పరిజ్ఞానం అవసరం. ఇచ్చిన నాయకుల లక్షణాలను తెలుసుకొని, ప్రకాశం పంతులు లక్షణాలతో పోల్చి లోతుగా పరిశీలిస్తేనే సరైన సమాధానం రాయగలరు. నెహ్రూ శాంతికాముకుడు. ప్రశాంతత ఆయన లక్షణం. బాలగంగాధర తిలక్ కొంచెం తీవ్రవాదే గానీ 'దూకుడు' తక్కువ. గోఖలే కూడా అంతే. కానీ సర్దార్ వల్లభాయ్ పటేల్ "ఉక్కుమనిషి", గుండె ధైర్యంగలవాడు. అనుకున్నది సాధించేతత్వం గలవాడు అనటానికి సంస్థానాల విలీనమే నిదర్శనం. ఈ లక్షణాలు ప్రకాశం పంతులులో ఉన్నాయా అని పరిశీలిస్తే దాదాపు ఉన్నట్టుగా తెలుస్తుంది. అప్పుడు 'పటేల్' అనే సమాధానం గుర్తించి మార్కులు పొందగలరు. ఇలా ఏ సబ్జెక్టులోనైనా తులనాత్మక అధ్యయనం చాలా అవసరం. భాషా విషయానికి వస్తే అనువాద నైపుణ్యానికి తులనాత్మక భాషాధ్యయనం చాలా అవసరం. ఒక పదం అనువాదం చేయడానికి వున్న భాషలను అధ్యయనం చేయవలసి వుంటుంది. చాలా పోటీ పరీక్షలలో అనువాదంపై ప్రశ్నలుంటాయి. సివిల్స్ మాతృభాషపై ఒక ప్రశ్న పత్రం తప్పని సరి. అందులో తెలుగు నుంచి ఆంగ్లంలోకి, ఆంగ్లం నుంచి తెలుగులోకి అనువదించమంటారు. ఆంగ్లంలో "hair oil"ఉంటే తెలుగులోకి తైలనూనె, తలనూనె అంటాం తప్ప 'జుట్టునూనె' అనం. ఎందుకని? ఈ రెండు భాషా పదాలు వీటిని ఏ సంప్రదాయ పరమైన అర్థాల్లో వాడుతున్నారని పరిశీలించి ఆంగ్లేయులు స్నో–ఫాగ్–ఐస్ వంటి పదాలను ఎలా వాడుతున్నారో సరిపోల్చాలి.

తెలుగు సాహిత్యపు పోటీ పరీక్షలలో కూడా తులనాత్మక అధ్యయనం తప్పనిసరి. ఎం.ఏ తెలుగు, పిహెచ్.డి ఎంట్రన్స్ పరీక్ష, డి.ఎస్సీ (తెలుగు పండితులు) వంటి పరీక్షలలో "ఆబ్జెక్టివ్" ప్రశ్నలుంటాయి. వీటికి సరైన సమాధానం గుర్తించాలంటే "పోలిక" పై దృష్టి సారించాలి. అంటే ఇతర భాషా కవులతో , సాహిత్యంతో పోల్చవలసి వుంటుంది.

ఉదాహరణకి –

"దేవులపల్లి కృష్ణ శాస్త్రిపై ఏ ఆంగ్ల కవి ప్రభావం వుంది"? అనే ప్రశ్నకి తులనాత్మక అధ్యయనం తప్పనిసరి. భావ కవిత్వం ఆంగ్ల ప్రభావంతో వచ్చింది. ఆంగ్ల కవుల్లో ఏ కవి ప్రేమతత్వం, ప్రకృతితత్వంపై ఎక్కువ కవితలు రాశాడు? అని తెలుసుకోవాలి. కృష్ణశాస్త్రిని "ఆంధ్రాషెల్లీ" అంటారు. ఎందుకని? అని ఆలోచించాలి. షెల్లీ లక్షణాలు కృష్ణశాస్త్రిలో ఉన్నాయి కాబట్టి అప్పుడు అభ్యర్థి సరైన సమాధానం రాయగలడు.

'వేమనను ఏ కవితో పోలుస్తాడు?" అన్న ప్రశ్నకి–

1.సుబ్రహ్మణ్యభారతి 2. కబీరు
3. భక్తరామదాసు 4 ఎవరూ కాదు

దీనికి సమాధానం రాయాలంటే తులనాత్మక అధ్యయనం తప్పనిసరి. కబీరు వేమనలాగా సంఘ సంస్కరణ కవిత్వం రాశాడని తెలుసుకొంటే కబీరు – సమాధానం అవుతుంది.

తెలుగులో "శ్రీనాథ పోతనల వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి" అని ప్రశ్నిస్తే తులనాత్మకత తప్పనిసరి.

తెలుగులో అధ్యాపకాలు, సివిల్స్ ఉద్యోగుల తెలుగు అభ్యర్థుల పరీక్షలలో భాషపై ప్రశ్నలుంటాయి. పదాల పుట్టు పూర్వోత్తరాలు, అన్య భాషల ప్రభావం వంటి అంశాలపై సమాధానాలు రాయడానికి తులనాత్మకత తప్పనిసరి. మాండలిక భాషల తులనాత్మక పరిశీలన మరీ అవసరం.

ఉదా : 'గోంగూర'ను తెలంగాణాలో ఏమంటారు?

1.గోగాకు 2. గోంగూర
3. కోగుకాజ 4. పుంటికూర (4)

ఉదా: 'బాడుగ' అనేది

1. కోస్తా పదం 2. రాయలసీమ పదం
3. తెలంగాణపదం 4. ఏదీకాదు (2)

ఉదా: ఈ క్రింది వానిలో ఉత్తరాంధ్ర పదం

1. వెళ్ళొచ్చాడు 2. వెళ్ళివచ్చాడు
3. వెళ్ళొచ్చిండు 4. వెళ్ళివచ్చిండు (3)

ఈ విధంగా తులనాత్మక అధ్యయనం గల అభ్యర్థి పోటీ పరీక్షలలో మంచి మార్కులతో 'యోగ్యత' సాధించగలడు. అయితే శిక్షణా నిపుణుడికి ఈ ప్రజ్ఞ ఉండాలి గదా! తమిళ, కన్నడ, మరాఠీ పదాలపై అవగాహన వుండాలి. అందుకే పోటీ పరీక్షలకి శిక్షణ ఇచ్చేవారు సమర్థులై ఉండాలి. తులనాత్మక అధ్యయనం, పరిశీలన ఉండాలి.

– డా. ద్వానా శాస్త్రి



తెలుగు ఘనకీర్తి శాతకర్ణి

ఓ తెలుగు చారిత్రక పురుషుడి జీవితాన్ని తెరకెక్కించేందుకు ప్రయత్నం మొదలైంది. తెలుగు చరిత్ర, సంస్కృతి పట్ల అపారమయిన మక్కువ ఉన్న నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రధారిగా, వేదం, కంచె వంటి సినిమాలతో ప్రత్యేక గుర్తింపుని తెచ్చుకున్న జాగర్లమూడి రాధాకృష్ణ (క్రిష్) దర్శకుడిగా 'గౌతమిపుత్ర శాతకర్ణి' ప్రారంభమైంది.

"నందమూరి బాలకృష్ణగారి వందో చిత్రానికి 'గౌతమిపుత్ర శాతకర్ణి' కథని ఎంచుకొని చాలా గొప్ప నిర్ణయం తీసుకొన్నారు. ఈ చిత్రం కచ్చితంగా రెండొందల రోజులు ఆడాలని కోరుకొంటున్నా" అన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు. బాలకృష్ణ నటిస్తున్న వందో చిత్రం 'గౌతమిపుత్ర శాతకర్ణి' ప్రారంభంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాలకృష్ణపై తెరకెక్కించిన తొలి సన్నివేశానికి కేసీఆర్ క్లాప్‌నిచ్చారు. వెంకటేష్ స్విచ్చాన్ చేశారు. దాసరి నారాయణరావు గౌరవ దర్శకత్వం వహించారు. స్క్రిప్టుని కె.రాఘవేంద్రరావు, సింగీతం శ్రీనివాసరావు క్రిష్‌కి అందించారు.

కేసీఆర్ మాట్లాడుతూ "ఓ శకానికి నాంది పలికిన మహాపురుషుడు గౌతమిపుత్ర శాతకర్ణి. బాలకృష్ణ తన వందో చిత్రంగా తెలుగు ప్రజలకు చిరకాలం గుర్తుండి పోయేలా ఓ కథా వస్తువు తీసుకోవడం సంతోషంగా ఉంది. వయసులో ఆయన కంటే కొంచెం పెద్దవాణ్ని. అందుకే అన్నగారి అభిమానిగా హృదయపూర్వకంగా ఆశీర్వదిస్తున్నా. తెలుగు ప్రజల గొప్పదనాన్ని, తెలుగుదనాన్ని తెలియజెప్పిన మహానుభావుడు ఎన్టీఆర్. మనల్ని మద్రాసీలు అని పిలుచుకొనేటప్పుడు తెలుగుజాతి అంటూ ఒకటి ఉందని ప్రపంచానికి చాటి చెప్పారు. ఎన్టీఆర్ ఓ తరం నటుడు కాదు గొప్ప తెలుగు బిడ్డ. రెండు తెలుగు రాష్ట్రాలలో ఏమూలకి వెళ్లినా ఆయన గురించి గొప్పగా చెబుతారు. ఎన్టీఆర్ జ్ఞాపకాలన్నీ గుండెల్లో పెట్టుకొని చూసుకోవాలి. ఈ చిత్రం తెలుగు జాతి చరిత్రలో నిలిచిపోయేలా ఉంటుందన్న నమ్మకం ఉంది. చిత్రీకరణ పూర్తయ్యాక మొదటి బ్యాచ్‌లో నాక్కూడా ఈ సినిమా చూపించాలి. ఇక్కడకు వచ్చిన అతిథులు మధ్య కుటుంబ సమేతంగా ఈ సినిమా చూడాలని ఉంద"న్నారు.

చిరంజీవి మాట్లాడుతూ "వందో సినిమా అనేది చాలా ప్రతిష్ఠాత్మకమైనది. ఆ చిత్రానికి గౌతమిపుత్ర శాతకర్ణిలాంటి సినిమానే చేయాలి అనే నిర్ణయం తీసుకోవడమే మొదటి విజయం. ఎప్పుడైతే క్రిష్‌ని దర్శకుడిగా ఎంచుకొన్నారో అప్పుడే విజయం తథ్యం అనిపించింది. ఇలాంటి సినిమాకి సరైన దర్శకుడు క్రిష్. ఈమధ్య 'కంచె' తీశాడు. రెండో ప్రపంచయుద్ధ కాలం నాటి కథ అది. దాన్ని హాలీవుడ్ స్థాయిలో తెరకెక్కించాడు. చరిత్రలో ఉన్నట్టుగా తెరపై చూపించగలడం క్రిష్‌కే సాధ్యం. ఇక బాలయ్య ఆ పాత్రలో ఇమిడిపోయి మనల్ని అలరిస్తాడన్న నమ్మకం ఉంది. ఇలాంటి పాత్రలు అవలీలగా పోషిస్తారాయన అని చిరంజీవి ప్రశంసించారు.

దాసరి నారాయణరావు మాట్లాడుతూ "ఏ పాత్ర చేసినా అందులో ఒదిగిపోయే నటుడు నందమూరి బాలకృష్ణ. ఈ సినిమాతో తానో కొత్త చరిత్ర సృష్టించాలి. మొట్టమొదటి తెలుగు చక్రవర్తి గౌతమిపుత్ర శాతకర్ణి. మనం చేసుకొనే ఉగాది పండగ సంప్రదాయం కూడా ఆయన శకం నుంచే ప్రారంభం అయ్యింది. బాలయ్య వందో చిత్రంగా ఓ మహా చక్రవర్తి కథని ఎంచుకోవడం సంతోషంగా ఉంద"న్నారు.

బాలకృష్ణ ప్రసంగిస్తూ, "నా వందో సినిమా కోసం ఎంతోమంది ఎన్నో ఆశలు పెట్టుకొన్నారు. నేనూ చాలా కథలు విన్నా. కొన్ని నచ్చాయి. మరికొన్ని నచ్చలేదు. వందో చిత్రానికి తగిన స్థాయిలో ఉన్న కథ కోసం అన్వేషిస్తున్నప్పుడు యాదృచ్ఛికంగా క్రిష్ నా దగ్గరకు వచ్చారు. నాకెప్పుడూ విభిన్నమైన పాత్రలు పోషించాలని ఉంటుంది. కొత్తదనాన్ని తెలుగువారు ఎప్పుడూ ఆదరిస్తారన్న నమ్మకం నాది. నాన్నగారు ఎన్నో వైవిధ్యభరితమైన పాత్రలు పోషించారు. అలాంటి తపన నాలోనూ ఉంది. అదే నన్ను ముందుకు నడిపిస్తోంది. గౌతమిపుత్ర శాతకర్ణి చాలా గొప్ప పాత్ర. తెలుగు కాలానికి కొలమానం ఆయనతో ప్రారంభమైంది. దురదృష్టవశాత్తూ ఆయన గురించి చాలామందికి తెలియదు. ఆయన గొప్పదనం తెలుగువారందరికీ చాటి చెప్పాలన్న ఆలోచనతోనే ఈ చిత్రానికి శ్రీకారం చుట్టాం. నా పాత్ర, నా ఆహార్యం ఎలా ఉండాలి? అనే విషయంపై చాలా కసరత్తులు చేశాం. కథపై ఓ బృందం పరిశోధన చేస్తోంది. నా ప్రయాణంలో నాతో పాటు అడుగులు వేసిన దర్శకులు, నటీనటులు, సాంకేతిక నిపుణులకూ, మరీ ముఖ్యంగా ప్రపంచంలోని తల్లులకు ఈ చిత్రాన్ని అంకితం చేస్తున్నాం" అన్నారు. "ఓ కొత్త సినిమా చూడబోతున్నాం. కథ వినగానే 'మనం ఈ సినిమా చేస్తున్నాం..' అని భుజం తట్టారు బాలకృష్ణ. ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకొంటా" అన్నారు క్రిష్.

బాలకృష్ణకూ, దర్శకుడు క్రిష్‌కీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఫోన్ చేసి ప్రత్యేకంగా అభినందించారు. 'చరిత్రలో నిలబడిపోయే సినిమా అందించాల'ని ఆకాంక్షించారు.

తెలుగు చక్రవర్తి శాతకర్ణి

తెలుగు వారి చరిత్ర పరిశోధనలో మొట్ట మొదట తెలుసుకోవలసిన వంశం శాతవాహనులది. క్రీ.పూ. 220 మొదలుకుని క్రీ.శ. 200 వరకు సుమారు 400 సంవత్సరాలు పాలించారు.. శాతవాహన వంశ స్థాపకుడు సాద్వాహనుడు లేక శాతవాహనుడు. శాతవాహనుల ప్రతిష్టను తిరిగి సంపాదించిన రాజు గౌతమీపుత్ర శాతకర్ణి. శాతవాహనులందరిలోకి అత్యంత పేరు పొంది భారతీయ చక్రవర్తులలో ప్రముఖునిగా నిలిచాడు. క్రీ.శ. 75-110 మధ్య పరిపాలించాడు.

❖

వెండితెర వెనుక

సినిమా 'డ్రైవరు'!



ప్రసిద్ధ దర్శకులు కె.విశ్వనాథ్ చూడ్డానికి సీరియస్‌గా కనిపిస్తారు కానీ ఆయన మంచి హాస్యప్రియులు. తన సినిమా షూటింగ్స్ జరుగుతున్నప్పుడు – ఆయన ఖాకీ దుస్తుల్లో ఉండడం చూసి చాలామంది ఆశ్చర్యపోతూ ఉండేవారు. తను డైరెక్టర్ అయినా, అందరితో పాటు ఓ కళా కార్మికుడిగా కలిసిమెలిసి పని చేస్తున్న ధోరణిలో ఆయన అలా ఖాకీ దుస్తులు చేసుకునేవారు. ఆ సంగతి తెలియనివారికి ఆయన అలా కనిపించడం విడ్డూరంగా ఉండేది. ఐనా ఆయనను కారణం అడగడానికి జంకుతూ ఉండేవారు. ఒకసారి ఓ జర్నలిస్టు ఆయన 'జోవియల్ మూడ్'లో ఉండడం చూసి, ఆ సంగతి అడిగారు.

"ఆ...దాని గురించి పెద్దగా చెప్పుకోడానికి ఏముంది? నా మొదటి చిత్రం 'ఆత్మగౌరవం' డైరెక్టు చేసే అవకాశం రాకముందు నేను కారు డ్రైవింగ్ నేర్చుకున్నాను. ఒక వేళ నా సినిమా 'ఫెయిల్' అయితే, ఆ తర్వాత టాక్సీ డ్రైవర్ గానైనా బతకొచ్చనే ఉద్దేశంతో అప్పట్నించీ ఈ ఖాకీ డ్రెస్ వేయడం మొదలుపెట్టాను" అని ఆయన ఛలోక్తిగా చెప్పి అందరినీ నవ్వించారు.

వేటూరికి నచ్చినపాట



వేటూరి (సుందర రామమూర్తి) గారు తను రాసిన పాటల్లో అత్యంత ప్రయోజనకరమైన గీతంగా 'ప్రతిఘటన' చిత్రంలోని ఓ పాటను పేర్కొనేవారు. స్త్రీలను చులకనగా చూసే ధోరణికి నిరసనగా రాసిన ఆపాట – 'ఈ దుర్యోధన దుశ్శాసన దుర్వినీతి లోకంలో/రక్తాశ్రులు చిందిస్తూ రాస్తున్నా శోకంతో/మరో మహాభారతం...ఆరవ వేదం/ మాన భంగ పర్వంలో మాతృ హృదయ నిర్వేదం' ఎంత ప్రాచుర్యం పొందిందో అందరికీ తెలిసిన విషయమే. ఆ పాట వెనుక చిన్న కథ ఉంది. నిజానికి చిత్ర దర్శకులు టి.కృష్ణగారికి మొదట అలాంటి పాట ఉండాలనే ఉద్దేశం లేదు. ఆయన మరో డ్యూయట్ ఎక్కడ వస్తే బావుంటుందని ఆలోచిస్తున్నారట! అప్పుడు వేటూరిగారే క్లాస్ రూమ్ సన్నివేశానికి ఒక పాట వుంటే బావుంటుందని ఆయనకు సూచించారు. టి.కృష్ణ అయిష్టంగానే 'రాయండి చూద్దాం' అన్నారు. అప్పుడు వేటూరి మహాభారతంలోని విరాటపర్వం, ద్రౌపది ఎదుర్కొన్న అవమానాలు తలచుకుంటూ ఆ ప్రేరణతో పాట రాయడం మొదలుపెట్టారు. పాట అందరికీ నచ్చడంతో, ఇక డ్యూయట్ ఆలోచనను డైరెక్టర్ గారు విరమించుకుని, ఈ పాటకే 'గ్రీన్ సిగ్నల్' ఇచ్చారు. ఐతే, పాట నిడివిని చూసినప్పుడు, కొన్ని లైన్లు ఎక్కువయ్యాయి. అప్పుడు పక్కనే ఉన్న చిత్ర నిర్మాత, 'ఈనాడు' ఎడిటర్ రామోజీరావు గారిని 'మీరు కొన్ని లైన్లు ఎడిట్ చేసి పెడతారా?' అని వేటూరి అడిగారు. ఆయనకైతే, ఒక్క అక్షరం కూడా తొలగించడానికి మనసొప్పలేదు. చివరికి అతికష్టం మీద, నాలుగు లైన్లు తీసి, ఆ తర్వాత రికార్డ్ చేశారు. చక్రవర్తి సంగీత దర్శకత్వంలో ఎస్.జానకి గారు అత్యంత ఉద్వేగభరితంగా పాడిన ఆపాట–చరిత్ర సృష్టించిన పాటల్లో ఒకటిగా నిలిచిపోయింది!

జిక్కి అంటే పాటలో మేజిక్కే!



'రోజులు మారాయి' చిత్రంలోని "ఏరువాకా సాగారో" 'అనార్కలి'లోని "రాజశేఖరా నీపై మోజు తీరలేదురా" వంటి పాటలు నేటికీ జనాదరణ పొందుతున్నాయంటే అందుకు ముఖ్యకారణం – అటువంటి గీతాలెన్నిటికో జీవం పోసిన నేపథ్యగాయని జిక్కి గానకళా ప్రావీణ్యమే! అలాగే– అంజలి, అక్కినేని నాయికా నాయకులుగా నటించిన 'సువర్ణ సుందరి' చిత్రంలో ఘంటసాలతో కలిసి పాడిన "హాయి హాయిగా ఆమనిసాగే" పాట విన్నప్పుడు–ఆమెకు శాస్త్రీయ సంగీతంలో కూడా విశేష ప్రతిభ ఉందని చాలామంది అనుకుంటారు. కానీ నిజం ఏమిటంటే–జిక్కి–రెండవ తరగతి వరకే చదువుకున్నారు. శాస్త్రీయ సంగీతం అలా ఉంచి, అసలు ఏ తరహా సంగీతమూ ఆమె ఎవరివద్దా నేర్చుకోలేదు! మరి అంతబాగా పాటలు ఎలా పాడగలిగేవారు? "గురువు లేకుండా కేవలం వినికిడి జ్ఞానంతోనే ఆ మెళకువలన్నీ నేర్చుకున్నాను. ఒక విధంగా అది నాకు దేవుడిచ్చిన వరమనే చెప్పాలి. నాకు స్వరాల నోట్స్ అక్కరలేదు. ఇచ్చినా నాకు చదవడం రాదు. సంగీత దర్శకులు ఒక్కసారి నాకు పాట చెబితే చాలు నాకు గుర్తుండిపోతుంది. భావాలు ఆకళింపు చేసుకుంటాను. సునాయాసంగా పాడేస్తాను. నేను చాలా కష్టపడి పాడినపాట "హాయిహాయిగా ఆమనిసాగే..ఆరు రాగాల్లో పాడాను" అని ఓ సందర్భంలో జిక్కి వివరించారు.

నవ్వుల నాగేశ్!



హాస్యనటులందరూ నిజ జీవితంలో కూడా చుట్టూ ఉన్న అందర్నీ నవ్విస్తూ, నవ్వుతూ ఉంటారని చాలామంది అనుకుంటూ ఉంటారు. కానీ నాగేశ్ వంటి ఏ కొద్ది మందో తప్ప, తక్కిన వారు గంభీరంగానే కనిపిస్తారు. నాగేశ్ అయితే స్కూలు రోజుల్లోనే తమాషాగా మాట్లాడి నవ్వించేవారట.

ఒకసారి స్కూల్లో మేస్టారు పాఠం చెబుతూ "ఒక టన్ను పత్తి, ఒక టన్ను ఇనుము ఉన్నాయనుకోండి. ఏది ఎక్కువ బరువు?" అని నాగేశ్‌ను అడిగారు. ఇనుమే ఎక్కువ బరువని నాగేశ్ జవాబు చెప్పాడు. "ఎందువల్ల?" అని మేస్టారు అడిగారు. "ముందు మీ నెత్తి మీద పత్తి వేస్తాను ఆ తర్వాత ఇనుము వేశాననుకోండి అప్పుడు తేడా ఏమిటో తెలుస్తుంది" అనేసరికి క్లాసులోని పిల్లలు అందరూ గొల్లుమని నవ్వారు. ఆ మేస్టారు తర్వాత నాగేశ్ తండ్రిని కలిసినప్పుడు –"మీ వాడికి హాస్య నటుడయ్యే లక్షణాలు ఉన్నాయి" అని నవ్వుతూనే చెప్పారట. ఆయన వాక్కు ఫలించింది! నాగేశ్ హాస్యనటుడయ్యాక నిజ జీవితంలోని ప్రతి అంశాన్ని సునిశితంగా పరిశీలిస్తూ, అందులోంచి హాస్యాన్ని సృష్టించేవారు. ఉదాహరణకు– "ఇప్పుడొస్తున్న సినిమాలు అధిక సంఖ్యలో ఎందుకు ఫెయిల్ అవుతున్నాయి?" అని ఓ పెద్ద మనిషి నాగేశ్‌ను అడిగాడు. దానికి నాగేశ్ సమాధానం "మీరెప్పుడైనా ఓ సినిమా రచయిత నిర్మాతకు గానీ, దర్శకుడికిగానీ, హీరోకి గానీ–కథ చెబుతున్నప్పుడు గమనించండి. ఆయన ఆరంభంలోనే "ఏమీలేదండీ...ఆవూళ్లో" అంటాడు. అంటే ఏమిటి? కథలో 'ఏమీలేదని' ఆయన ముందే చెబుతున్నాడు. ఇక ఆ సినిమా ఎలా 'హిట్' అవుతుంది?"

– బి.కె. ఈశ్వర్

సృష్టిలో మనిషి అత్యంత తెలివైన జీవి. చేపలా నీళ్ళలో యీదగలడు. పక్షిలా ఆకాశంలో ఎగురగలడు. పాములా పాకగలడు. అన్ని పిట్టల్నీ అనుకరించి వాటి కూతల్ని అనుకరించగలడు. అందుకే భూమిపై మనిషి ఆధిపత్యం సాధించుకోగలిగాడు. అడవిలో పుట్టి, వన్యమృగాల్లాగే అడవిలో పెరిగిన మనిషి– తెలివి మీరిపోయాడు. తను అడవిని అరణ్యాన్ని మహానగరంగా మార్చుకున్నాడు. ఇప్పుడు మిగతా మృగ సంతతి కోసం కొంచెం నేల కేటాయించి, 'అభయారణ్యాలను' దయతో నిర్వహిస్తున్నాడు.



ఒక తాత్త్వికుడు జోస్యం చెప్పాడు. అదేమంటే– "మనిషి సృష్టికర్తను మించి ఎదిగిపోయాడు'. అతన్నిప్పుడు అధిగమించడం ఎవరివల్లా కాదు. కాకపోతే మానవ సహజమైన బలహీనతలే అతన్ని బలహీనుణ్ణి చేస్తాయి. అందులో భాష ప్రధాన పాత్ర వహిస్తుంది. వస్తున్న యాంత్రిక యుగంలో సాంకేతిక పరిభాషకు మనిషి పరిమితం అవుతాడు. అప్పుడు యంత్రాలతో మాత్రమే మనిషి మాట్లాడగలడు. సాటివారితో మనసు విప్పి మాట్లాడే పదసంపద అతనికి కొరవడుతుంది. అప్పుడు మనిషి మనసు తడిలేని ఎడారి అవుతుంది. బతుకులు ఇసుక కుప్పల్లా పొడిపొడి లాడుతాయి". అందుకే మనం నరనరాల్లో జీర్ణించుకు పోయిన మాతృభాషను కాపాడుకుందాం. మనుగడ బీడు కాకుండా జాగ్రత్త పడదాం.

– సంపాదకుడు

పలుకే బంగారం



భావ వ్యక్తీకరణకి తెలుగువంటి గొప్ప భాష మరొకటిలేదు. ఎటొచ్చీ జాను తెలుగుపై అధికారం వుండాలి. నిష్కపటంగా చెప్పగల సత్తాకావాలి. మన పెద్దలు అక్కడక్కడ రాసిన వాక్యాలు తెలుగు భాషకు వన్నెలద్దాయి. గొప్ప వచన రచనకు వొరవళ్ళు పెట్టాయి. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి "అనుభవాలు జ్ఞాపకాలున్నూ" పుస్తకానికి జలసూత్రం పీఠిక రాస్తూ–

"... నేల నెవరో పదును చేస్తారు. కుదురు ఏర్పరుస్తారు. మొక్కను పాతుతారు. నీళ్ళుపోస్తారు. శ్రద్ధ చూపిస్తారు. పెంచుతారు. మొక్క –పెరగవచ్చు. పెద్దదీ కావచ్చు. మరికొన్ని మొక్కలు కొండల్లో పుడతై. కొండల ఛేదిస్తయ్. తలెత్తుతై– ఏ తుపానుకూ చలించవు. ఈ కొండ చెట్టన్నది చూశారూ, ఇది అతిగా ప్రాణశక్తిని ఖర్చు పెట్టిగాని తలెత్తలేదు. తలెత్తిందా, దాన్ని తుంచడం బ్రహ్మదేవుని వశం కాదు. మీరు గిరివృక్షం వంటివారు. ఉద్యానంలోని చెట్లుకాదు. అంత జీవశక్తిని క్షణం క్షణం వెచ్చిస్తేనే గానీ 'ఇల్లు పట్టిన వెధవాడపడుచు' షట్కర్మయుక్తా', 'మార్గదర్శి' ఇత్యాది ఘనకథల రచయిత– ఏ ఆంగ్లకథనో తెరవాటు కొట్టి వెలిగే సాటి రచయితల్లో కేవలం సాలీడు వలే తనలోంచే అంతా సృష్టించుకొనే రచయిత– ఆవిర్భవించలేదు."

మరో మచ్చుతునక

ద్వారం వెంకటస్వామి నాయుడిని పరిచయం చేస్తూ ద్వారం దుర్గా ప్రసాదరావు–

అమావాస్యనాడు పుట్టినవాడు గజదొంగ అయినా అవుతాడు, గొప్ప పండితుడైనా అవుతాడని నమ్మకం. వెంకటస్వామి నాయుడు రెండూ అయ్యాడు. సృజనాత్మకము జనరంజకము అయిన ఒక కొత్త వాయులీన వాద్య సంప్రదాయాన్ని సృష్టించి



మహావిద్వాంసుడనిపించుకుని– విద్యా గాంభీర్యంతో పండితుల హృదయాలలోను సమ్మోహనకరమైన నాదనైపుణ్యంతో పామరుల మనసులలోను చొరబడి వారి ప్రేమానురాగాలను కొల్లగొట్టిన శ్రీ నాయుడు గజదొంగేకదా! అర్జునుడు గాండీవి అయినట్లు వెంకటస్వామి "ఫిడేలునాయుడు" అని పేరు పొందాడు.

జానపద మార్మిక తత్త్వాలు

జానపద సాహిత్యం సమాంతరంగా సాగింది. ఇది అన్ని దేశాలలో,

అన్ని భాషలలో విస్తారంగా పొంగులు వారింది. విశ్వకవి రవీంద్రుని కవితలలో అస్పష్ట మార్మిక ధోరణి స్పష్టమవుతుంది. వంగ దేశంలో బావుల్ గేయాల ప్రేరణ రవీంద్రునిపై వుందంటారు. మన జానపద సాహిత్యంలో కూడా మార్మిక తత్వాలు కోకొల్లలు. వాటి నిగూఢ భావాలను ఛేదించాలంటే చాలా కష్టం. పైగా ఎవరికి నచ్చిన ధోరణిలో వారు చెప్పుకోవచ్చు. ఒక ఉదాహరణ–

చింత చెట్టు కొనల మీద చిలుక వున్నదీ

చిలుక పొట్టలోన బంగారు పలుకులున్నవీ

ఆకులేని మానుమీద కాకి వున్నదీ

కాకి పొట్టలోన కైలాసమున్నదీ.

చెరకుతోట భోగడ మీద కోతివున్నదీ

కోతినెత్తిలోన రాముల పాదమున్నదీ

మర్రి చెట్టు పుట్టలోన పాము వున్నదీ

పాము పడగలోన పరంజ్యోతి వున్నదీ

– ఇలా సాగే ఈ తత్వంలో చిలుక, కాకి, కోతి, కొంగ, చేపలు ప్రతీకలుగా చెప్పినట్టు స్పష్టం అవుతోంది. ఆలోచించిన కొద్దీ కొత్త అర్థాలు స్ఫురిస్తాయి.

సభాపర్వం

మనకు సభ అనగానే స్ఫురించేది మయసభ. ఒక రోజు ధర్మరాజు తన



సోదరులతో, హితాభిలాషులతో కొలువు తీరి వున్నాడు. నారద మహర్షి సభకు వేంచేశాడు. ధర్మరాజు సవినయంగా స్వాగతం పలికి వుచితాసనం చూపాడు. అప్పుడు నారదుడు యోగక్షేమాలను వివరంగా అడిగి తెలుసుకున్నాడు. పరోక్షంగా రాజ ధర్మాలు బోధించాడు. యుగాలు మారినా, పాలకులకు మంచి సూచనలిచ్చే అంశాలివి.

ధర్మజా! నీ ధనం ఉచితమైన పనులకు సక్రమంగా వ్యయం అవుతోందా? నీ మనస్సు ధర్మం మీదే లగ్నమై వుంది కదా! నీ పెద్దలు చూపిన ధర్మమార్గంలోనే చరిస్తున్నావు కదా!

మంత్రమూ, ఔషధమూ, ఇంద్ర జాలమూ, సామము, దానమూ, భేదమూ, దండమూ ఈ ఏడు ఉపాయాలూ ప్రయోగిస్తూ, నీ బలము శత్రువుల బలము గమనిస్తున్నావుగా. దేశము, దుర్గాలు, రథాలు, ఏనుగులు, గుర్రాలు, సైనికులు, అధికారులు, అంతఃపురము, అన్నము, గణనము, శాస్త్రము, లేఖ్యము, ధనము, బలము ఈ పధ్నాలుగు సాకల్యంగా పరీక్షిస్తున్నావు కదా. ఎప్పటికప్పుడు నీ బలము శత్రువుల బలము త్రైపారు వేసుకొని, అవసరాన్ని బట్టి శత్రువుతో సంధి చేసుకుంటున్నావా?

కృషి అధికం చేసి అధికోత్పత్తి చెయ్యడం, వర్తకం వృద్ధి చెయ్యడం, కోటలు కట్టడం, ఆనకట్టలు నిర్మించడం, ఏనుగుల్ని బంధించడం, గనులు తవ్వించడం, పన్నులు వసూలు చేయడం, శూన్య ప్రదేశాలలో వసతులు ఏర్పాటు చేయడం ఈ ఎనిమిది పనులు సక్రమంగా చేస్తూ ధనాగారాన్ని వృద్ధి చేస్తున్నావా? నీ రాజ్యంలోని ధనికవర్గం వ్యసనాల పాలు కాకుండా నిన్ను ప్రేమిస్తున్నారా? గూఢచర్యం పద్ధతిగా సాగుతోంది కదా.

నీ రాజ్యంలోని శ్రమజీవులు శంకాపాత్రులు కారుగా. వారిని చీటికి మాటికి పనుల్లోంచి తొలగించడమూ, నియమించడమూ లేదు కదా. ప్రజల్ని జులువు చేసి పన్నులు గుంజుకునే రాజుని ప్రజలు ఏదో ఒకనాడు తిరస్కరిస్తారు. జాగ్రత్త! నీ రాజ్యంలో వార్త అంటే వ్యవసాయము, పశు సంరక్షణ, వాణిజ్యము తగినవారి వల్ల బాగా సాగుతోందా! వార్త వల్లే లోకం సుభిక్షంగా వుంటుందని గుర్తుంచుకో. నీ దేశంలో పల్లెలు సుఖ సంతోషాలతో వున్నాయా?

ఇలా ఎన్నో క్షేమాలు అడిగి తెలుసుకున్నాడు దేవముని. యుగాలు మారినా, నేటికి వర్తించేవి ఎన్నో ఇందులో వున్నాయి. వ్యాస భారత మూలంలో ఈ ఘట్టం సమగ్రంగా వుంది. ఇది సంక్షిప్త పాఠమ్ మాత్రమే.

సామెతలు

ఉప్పోడు, పప్పోడు ఊరుకుంటే టెంకాయలవాడు పొర్లి పొర్లి ఏడ్చాడట:

సరుకులతో పొరుగూరు వెళ్తున్నారు. వున్నట్టుండి పెద్ద వర్షం వచ్చింది. ఉప్పు కరిగిపోతుంది. పప్పులు నానిపోతాయి. అయినా వాళ్లేమి గొడవ చెయ్యలేదు. వానకి ఏమి కానీ టెంకాయల వాడు గోడు గోడున ఏడ్చాడట. కొన్ని సార్లు కొందరు ఇలాగే ప్రవర్తిస్తుంటారు.

చిదంబర రహస్యం:

అంటే ఏమి లేని రహస్యం. తమిళనాడులో ఇదొక శైవక్షేత్రం. ఆలయంలోకి వెళితే లోపల్నించి ఆకాశ లింగాన్ని దర్శింపచేస్తారు. శివతాండవ వేళ ఆయన కాలి గజ్జె విడపడి ఆ క్షేత్రంలో పడిందని ఐతిహ్యం. ఈ సామెతని వార్తా మాధ్యమాలు విరివిగా వాడుతున్నాయి.

పొడుపు – విడుపు

అంతులేని చెట్టుకు అరవై నాల్గే కొమ్మలు కొమ్మకు కోటి పువ్వులూ పువ్వుల్లో రెండేకాయలు

[illegible]

అంతులేని చెట్టంటే ఆకాశం, కోటి పువ్వులంటే నక్షత్రాలు.

– శ్రీరమణ

మనవి

ఈ తెలుగు శీర్షిక మనందరిది. తెలుగుజాతి వెలుగు శీర్షిక. అందరూ పాలు పంచుకోండి..

– సంపాదకుడు, ఆంధ్రప్రదేశ్ మాస పత్రిక

కొత్తపుస్తకం



గాలి అద్దం, ఎం ఎస్ నాయుడు
వెల : రూ.120/-, పేజీలు : 182
ప్రతులకు : వాసిరెడ్డి పబ్లికేషన్స్, బి-2, టెలికమ్ క్వార్టర్స్, కొత్తపేట, హైదరాబాద్-60, సెల్: 90005 28717


గాలికి గూడా అద్దం చూపిస్తున్న కవిత్వం!

"గాలి అద్దం" కవితా సంకలనాన్ని ఆవిష్కరించిన కవిగారి తల్లిగారు, కొడుకు సాగించిన 25 ఏళ్ళ సాహిత్య ప్రస్థానంలో సాధించిన విజయాల్ని చూసి లోలోపల ఎంతగానో గర్వపడే ఉండి ఉండాలి. ఈ కవితా సంకలనంతో కవి ఎం ఎస్ నాయుడు ఒక అచ్చమైన అస్పష్ట కవిగా ఎదిగాడా లేక స్పష్టాస్పష్ట కవిగా పరిణామం చెందాడా లేక చివరికి ఒక విస్పష్ట కవిగా స్థిరపడ్డాడా అనేది సంకలనాన్ని సొంతం రెండుమూడు సార్లు చదవగలిగితే తప్ప నిర్ధారించలేం. ఏవో రెండుమూడు కవితలు తప్ప ఈ కవితలన్నీ చిన్నచిన్న కవితలే. చదువరిలో కొంచెం భావుకత ఉంటే చాలు అర్థమైపోతాయి ఆలోచింప చేస్తాయి మరీ ముఖ్యంగా ఎంతగానో అలరిస్తాయి. మచ్చుకి రెండు వాక్యాలు చూడండి:

"నీడనీ నీటినీ తాకే నేత్రం లేదు, శోకాలూ నవ్వులూ దాచే వాక్యం రాయలేను. వదిలివెళ్ళే జ్ఞాపకాల్ని ఎప్పటికీ మన్నించను" అంటాడు 'లేమి' అన్న కవితలో. "చీకటి బిందువులతో వాక్యాల్ని చెరిపేయగలవు – వాక్యహీనుడా " అంటూ నిందిస్తాడు. మగదీపం, కాకికూతురు, నకిలీనవ్వు, కృత్రిమ మిత్రుడు లాంటి శీర్షికలతో ఎలాంటి చదువరినైనా చప్పున ఆకర్షిస్తాడు. సన్నగా గొణుగుతూ "చివరికి మనం ఎలా చనిపోతామో!" అంటూ ఆశ్చర్యాన్ని ప్రకటిస్తూ "దిగంబర గంధ కళేబరం అంబరం" అని మనమంతా నివ్వెర పోయేట్లు నిర్వచిస్తాడు. మన బ్రతుకంతా ఒక వికృతమైన ఆటగా చిన్న వయసులోనే అర్థం చేసుకున్న ఎం ఎస్ నాయుడు, తన అనుభవ జ్ఞానాన్ని మనకందరికీ పంచే ప్రయత్నం చేసాడు ఈ సంకలనంలో – అందరూ తప్పక చదవండి. సంపూర్ణమైన విరక్తినీ వెన్వెంటనే ముక్తినీ ఆర్జించుకోండి సత్వరమే!

– డాక్టర్ సుమనశ్రీ

'గీతా'మకరందం !!



నాదరేఖలు, సత్తిరాజు శంకరనారాయణ,
వెల: అమూల్యం, ప్రతులకు :
http://www.sankarportraits.com/ebook-download
నుంచి ఉచితంగా డౌన్లోడ్ చేసుకోవచ్చు.

" సంగీత సాహిత్య సమలంకృతే" అని వాణి పదార్చన చేసిన డా. సి. నారాయణ రెడ్డి గారి భావానికి నిలువెత్తు హిమాలయ సదృశ్యరూపంగా నిల్చిన "నాదరేఖలు" గ్రంథం "నిధి చాల సుఖమా రాముని సన్నిధి సుఖమా" అన్న త్యాగరాజస్వామి అంతరంగాన్ని ఆవిష్కరించింది.

కాల పరిణామంలో ఋతువులు ఆయా పరిణామాలను వాటి స్వాభావికతలననుసరించి అందిస్తాయి. అయినా ఆ ఆరు ఋతువులకు మకుటయమానమైనది వసంత ఋతువు. అది 60 రోజులకే పరిమితం. కాని ఈ "నాద రేఖలు" గ్రంథం తిరుపతిలో నిత్య కళ్యా పచ్చతోరణంగా, వాసంత శోభలనందిస్తుంది. స్వరజనులను పావన చరితులుగా మారుస్తుంది.

ఈ గ్రంథంలో మనకు ప్రధానంగా 186 మంది సంగీతనాదోపాసకుల ముఖచిత్ర పరిచయాలు అల్పాక్షరాలలో అనంతార్థం దాగివున్నట్లు, వైజర్సుబ్రహ్మణ్యంగారి పరిశోధనాత్మక దృష్టికి వ్యాఖ్యాన పరంపర ఒక స్వరార్చన.

'వాక్' అర్థము శివపార్వతుల సంగమం అని తెలియజేసిన కాళిదాసు పాండితికి నిదర్శనంగా సంగీతోపాసకుల పరిచయానికి దీటుగా సత్తిరాజులక్ష్మీనారాయణగారి సోదరులు శంకరనారాయణగారు అపూర్వమైన రేఖచిత్రాలు అందించారు.

సత్తిరాజు లక్ష్మీనారాయణగారు కొందరికే అపరిచితులు కానీ, బాపుగా సుపరిచితులు, జగమెరిగిన కళా చిరంజీవి. బాపుగారు లేని లోటును భర్తి చేస్తూ వారి సోదరులు శంకరనారాయణగారు తన రేఖ చిత్రాలతో "నాదరేఖలు" గ్రంథం పరిపూర్ణం చేశారు. "ఏ నాటి నోము ఫలమో , ఏ దాన బలమో" అన్న చందంగా, త్యాగరాజు కృతి అంత అందంగా ,తన కుంచెతో ఆ సంగీత కళా తపస్వుల హృదయ తంత్రులను మీటారు.

"నాదరేఖలు" సుస్వర పరిమళభరితమైన సుగ్రంథం "చందన చర్చిత నీలకళేబరపీతవసనవనమాలి" అని కృష్ణుని అర్చించిన రీతిగా, ఈ గ్రంథ పఠనం ద్వారా మన హృదయం ఉల్లాసభరితంగా ఉండటమే కాదు. మన హృదయ తంత్రులు లయబద్ధంగా శ్రావ్యంగా, రసస్ఫోరకంగా పలుకుతాయి.

ఈ నాథరేఖల గ్రంథం ద్వారా మనకు తెలియని సరికొత్త ముఖ పరిచయాలు. ఈ గ్రంథ విశిష్టత మనకు అవగతమౌతుంది.

ఈ గ్రంథం పాఠకుల చేతులలో శృతి పక్వంగా నిలవడానికి, వరప్రసాద్‌రెడ్డిగారి చేయూత, సౌజన్యత అనేది వారికి సాహిత్యం సంగీతం పట్ల ఉన్న ఆదరాభిమానాలు, మక్కువ అద్దం పడుతుంది.

ఈ గ్రంథం కేవలం అలంకార ప్రాయంగా చిత్రించిన రేఖ చిత్రం కాదు. సెల్‌ఫోన్‌లో బీట్ సాంగ్ కాదు. నేటి నవతరం మన జాతి సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు సంతకాలుగానూ, వెల కట్టలేని ఆణిముత్యాలుగా మిగలాలంటే ఈలాంటి గ్రంథాలను చదివితెలుసుకోవాలి. తరించాలి. అప్పుడే ప్రతివారిలో నిద్రాణంగా దాగి ఉన్న సృజనకు ఆలంబనగా నిలిచే సాఫ్ట్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, గెలుపు గుర్రం ఎక్కిస్తాయి. ముందుగా ఈ సంగీత స్వరఝరి స్రష్టలకు నమస్కరించండి. అప్పుడే "చక్కని రాజమార్గమే యుండగా" త్యాగరాజు పలికిన సంగీతామృతధార హృదయాలకంది జలజలపారే శబరిగోదారిలా ఉంటుంది.

– డా. నోరి రాజేశ్వరరావు

ఓ కథకుడి ముఖచిత్రం !



పరస్పరం, భమిడిపాటి జగన్నాథరావు
ప్రతులకు: చినుకు పబ్లికేషన్స్, గాంధీనగర్, విజయవాడ, ఇతర ప్రముఖ పుస్తక కేంద్రాలు
వెల: రూ.150/-

ప్రముఖ కథకులు జగన్నాథరావుగారి గురించి తెలుసుకోవడానికి, కథకులుగా వారి జీవిత మజిలీని వీక్షించాలనుకునేవారికి మిత్రులు మధ్య జరిగిన చర్చలు, సంభాషణలు, జగన్నాథంగారి మీద మిత్రుల అభిప్రాయాలు, వారి వ్యాస పరంపర 'పరస్పరం' వ్యాస సంకలనం నాలుగు భాగాలలో మనకు అవగతమౌతాయి. జగన్నాథంగారు తన కథలలో మనిషి విభిన్న మనస్తత్వాలను, పరిశీలించారు, పరిశోధించారు, మానవ అంతరంగాన్ని ఆవిష్కరించారు. కథ చెప్పడం ఒక కళ, ఆ కళ ద్వారా సజీవ జీవన చిత్రాలుగా మలచిన కథలలో చెప్పుకోదగినవి 'సముద్రం, లౌక్యుడు, మువ్వలు, అడుగుజాడలు, వంతెన' ప్రధానమైనవి. ఇలాంటి వ్యాస సంకలనం ద్వారా తెలుగు కథ తీరు తెన్నులు గురించి, తెలుగు కథ విస్తరణ గురించి తెలుసుకోవడమే కాదు. తెలుగు కథ రచన పట్ల వారికి ఉన్న నిబద్ధత మనకు అర్థమౌతుంది. ఈ సంకలనంలో జగన్నాథరావు గారు మిత్రులు దగ్గర సంభాషించిన విషయాలు పూర్తిగా రికార్డు కాకపోవడం దురదృష్టకరం. ఏదేమైనప్పటికి జగన్నాథంగారి మిత్రులు వారి కుమార్తె శ్రీమతి పద్మ, జగన్నాథరావుగారి శ్రీమతి సుశీలగారు సేకరించి సంకలనపరిచి పుస్తక రూపంగా అందించడం అభినందనీయం. జగన్నాథరావుగారు ఒక కథ పెద్దబాలశిక్ష వంటివారు. వారి నుండి తెలుసుకోవలసిన విషయాలు ఇంకా మిగిలిపోయే ఉంటాయి. వారి అనుభవాలను మరోసారి ఇంకో సంకలనం ద్వారా రావాలని ఆశిద్దాం.

ఇలాంటి అరుదైన సంకలనాలను మరిన్ని సీనియర్ కథకుల నుండి రావలసిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే తెలుగు కథ మరీంతగా సుసంపన్నమౌతుంది.

- బొల్లిముంత వెంకట రమణారావు

తులనాత్మక ప్రామాణిక పరిశోధనా గ్రంథం 'మనుచరిత్రలు'



'మనుచరిత్రలు తులనాత్మక పరిశీలన'
రచయిత డా. పెదపాటి నాగేశ్వరరావు,
వెల రూ. 300/-, ప్రతులకు రచయిత
402, అవంతిమేన్షన్; బి 64, డి.డి కాలనీ, హైదరాబాద్ 500007.

మను చరిత్రలకు సంబంధించిన ఈ తులనాత్మక ప్రామాణిక పరిశీలనా గ్రంథంలో రచయిత డా. పెదపాటి నాగేశ్వరరావు అతిప్రాచీనమైన వేదవాఙ్మయంలో, సంస్కృతాంగ్ల సాహిత్యాల్లో మనువుల పుట్టుకను గూర్చి సౌకల్యంగా చర్చించాడు. మారన మార్కండేయ పురాణంలో 108 పద్యాల్లో ఉన్న వరూధినీ ప్రవరుల కథను ఆధారంగా చేసుకొని అల్లసాని పెద్దన స్వతంత్ర రసవత్తర ప్రబంధం- స్వారోచిష మనుసంభవాన్ని పరామర్శిస్తూ - 'ఈ మనువు చేసిన సృష్టి వివరాలు ఇందులో లేవు. అవి లేనిదే మను చరిత్ర అనే మాటకు పుష్టి ఉంటుందా?'అనే మౌలిక ప్రశ్నను సంధించారు డా. పెదపాటి . సుప్రసిద్ధ హిందీ రచయిత జయశంకర ప్రసాద్ కామాయినీ కావ్యాన్ని మనుచరిత్రతో తులనాత్మకంగా పోల్చి విశ్లేషించారు రచయిత. జాన్ మిల్టన్ 17 వ శతాబ్దిలో 'బైబిలు కథ' ఆధారంగా రాసిన "ప్యారడైజ్ లాస్ట్ - ప్యారడైజ్ రీగైన్" మిల్టన్ జీవించి ఉన్న కాలంలో కంటే, ఆయన మరణానంతరం దీనిఖ్యాతి దిగంతాలకు వ్యాపించిందన్న రచయిత అభిప్రాయం అక్షరసత్యం. మనువుల పుట్టుక సంస్కృతం, హిందీ, తెలుగు, ఆంగ్ల భాషలో తులనాత్మకంగా తెలుసుకోవాలనుకొనే పరిశోధకులూ, సాహితీ ప్రియులు విధిగా చదువదగిన అమూల్యమైన గ్రంథమిది.

- డా. పి.వి. సుబ్బారావు

స్వీకారం



సాత్విక భావాల సౌందర్య శిల్పి దాట్ల దేవదానం రాజు
సౌభాగ్య
వెల : రూ. 60/-
పేజీలు : 70
ప్రతులకు : దాట్ల దేవదానం రాజు, 8-1-048, 'ఉదయిని', జక్రియనగర్, యానాం-533 464, సెల్: 9440105987, నవోదయ బుక్ హౌస్, ప్రజాశక్తి.



కొత్త నెత్తురు
అరిగే రామారావు
వెల : రూ. 100/-
పేజీలు : 185
ప్రతులకు : అరిగే రామారావు, 1-18-55/7, ఎమ్.ఈ.ఎస్ కాలనీ, వెంకటాపురం, సికింద్రాబాదు-500015, అన్ని పుస్తక కేంద్రాలు,
సెల్ : 98660 85444



మనకవి జాషువ,
-శ్రీ కృష్ణారావు
వెల : రూ. 50/-
పేజీలు : 134
ప్రతులకు : కొల్లా శ్రీ కృష్ణారావు, రోహిణీ టవర్స్, 2/11, బ్రాడీపేట, గుంటూరు -522 002,
సెల్ : 9440033715



కొన్ని నక్షత్రాలు కాసిన్ని కన్నీళ్లు
విమల కథలు
వెల: రూ 120/-
పేజీలు: 215
ప్రతులకు: అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాల్లో


శ్రీరమణీయం

రాయలసీమ రతనాలు

వాళ్లిద్దరూ స్వేచ్ఛగా ఆలోచించారు. అందరినీ స్వేచ్ఛగా ఆలోచించమని ప్రబోధించారు. ఆ ఇద్దరూ రతనాల సీమ రాయలసీమలోనే పుట్టారు. ఒకరు వేమన, మరొకరు జిడ్డు కృష్ణ మూర్తి. అనేక ఛాందస భావాలను వేమన ఎగతాళి చేస్తూ ఎండగట్టాడు. "ప్రాణమున్న మనిషి చలికి వానకి వణికి చివికి పోతుంటే, గుడిలో రాతి బొమ్మలకు పట్టు సెల్లాలా" అని ప్రశ్నించాడు. విగ్రహారాధనని, కర్మ కాండల్ని నిరసించాడు. తాను చెప్పదలచినవి , తాను నమ్మిన సత్యాల్ని అలతి పదాలతో ఆటవెలదులతో ఆశువుగా చెప్పాడు. వేలాది వేమన పద్యాలు తెలుగునాట శాశ్వతంగా నిలిచి పోయాయి. లోకరీతిని వేమన వడగట్టినట్టుగా మరొకరు చెయ్యలేదు. జన సామాన్యంలో యోగి వేమనగా కీర్తించబడ్డాడు.

మదనపల్లెలో పుట్టి, ఆధునిక జీవన శైలితో పెరిగిన తాత్వికుడు జిడ్డు కృష్ణమూర్తి. భూమి ఆయన అరచేతిలో ఉసిరికాయ అయింది. అనిబెసెంట్, లీడ్ బీటర్ లాంటి పెద్దలు ప్రపంచ థియోసాఫికల్ సొసైటీకి ఆయనను అధిపతిగా నిర్ణయించారు. దానికి కావాల్సిన అర్హతలు సాధించడానికి కృష్ణమూర్తి వెంట ఉన్నారు. తీరా వచ్చాక దివ్యజ్ఞాన సమాజ పీఠాధిపతిగా నేను కూర్చోనన్నాడు. తాత్విక ధోరణులను, నమ్మకాలను విశ్వాసాలను వ్యవస్థీకరించడం మంచిది కాదన్నాడు. మనిషి ఎలాంటి అరలు పొరలు లేకుండా, హాయిగా ఆలోచిస్తూ ఆయా రంగాలలో ఎదగాలన్నాడు. తన అభిప్రాయాలను అందరి మీదా రుద్దే గురువులకు దూరంగా ఉండమని హెచ్చరించారు. ఇలాంటి సూచనలు, హెచ్చరికలు చేస్తూ నేనిప్పుడు బోధ గురువుని అవుతున్నా. కనుక నా బోధలు కూడా పట్టించుకోవద్దు. మీకై మీరు ఆలోచించుకుని ఆ దారిలో నడవండన్నాడు కృష్ణజీ .

ప్రపంచామంతా తిరిగాడు. మేధావి వర్గాన్ని అమితంగా ఆకట్టుకున్నాడు. మన తాత్వికులు ప్రాచీన సంస్కృత గ్రంథాల లోంచి కొన్ని మాటలు ఉటంకించి, ఆ పునాదుల మీద గంటల కొద్దీ ప్రసంగిస్తారు. ఆ పద్ధతికి స్వస్తి పలికాడు. దక్షత కలవాడు తన సొంత ధోరణిలో సొంత భావాలను వినిపించాలి. అంతేగాని వందల సంవత్సరాలుగా వస్తున్న వేదాంత పరిభాషలో శ్రోతలను మాయలో పడేయ్యరాదనేది కృష్ణమూర్తి సిద్ధాంతం. బతుకు తెరువు కోసం పాఠాలు చెప్పే వృత్తి ఉపాధ్యాయులు ఆదర్శ విద్యార్థులను తయారు చెయ్యలేరు. విశాల దృష్టి, అంకిత భావం ఉన్న వారు మన బడులలో పాఠాలు చెప్పాలి. విద్యార్థులకు కేవలం మనుగడ కోసం పాఠ్యాంశాలను పట్టించకుండా, స్వేచ్ఛా చింతనని ప్రోత్సహించాలని కృష్ణజీ అనేవారు. ఆయన తన ఆశయాలకు అనుగుణంగా రిషీవ్యాలీలో (మదనపల్లి వద్ద), సహ్యాద్రి (పూణే) లో పాఠశాలలు స్థాపించారు. ఎప్పుడూ శుభ్రంగా, తెల్లని వుడుపులలో ఉండాలి.



బాహ్య స్వచ్ఛత తరువాత అంత:స్వచ్ఛత అనేవారు. కృష్ణజీ మంచి మంచి దుస్తులలో, ఎప్పుడు చూసినా అప్పుడే విరిసిన మల్లెపువ్వులా ఉండేవారు.

క్రిష్ణమూర్తికి ఒక చిత్రమైన తత్వం. విచిత్రమైన తర్కం. అది నచ్చేవారికి అది నచ్చింది. యవ్వన దశలోనే విశ్వమానవునిగా ఎదిగాడు. "నా దేశం వేదభూమి, కర్మక్షేత్రం. ఇక్కడ పుట్టడమే విశేషం. నేను ఇతర దేశీయుల కన్నా, జాతులకన్నా గొప్పవాణ్ణి" అనే సిద్ధాంతానికి కృష్ణజీ స్వస్తి పలికాడు. దేవుడు, దేవాలయాలు, మసీదులు, చర్చిలు యివన్నీ మనిషి మెదడు సంకల్పించినవే. అపరిమితమైన, అమేయమైన ఒక మహా శక్తిని గుళ్ళకు గోపురాలకు పరిమితం చేయడం మర్యాద కాదన్నాడు. ఆ మహాశక్తి మనపక్కనే ఉంది. దాన్ని అవగాహన చేసుకోగల ప్రశాంత చిత్తం కావాలి. సరిగ్గా చూడగల కళ్ళు, వినగల చెవులు ఉండాలి. అప్పుడు గురువుతో పనిలేదు. నువ్వే గురువు అవుతావు. నువ్వే శిష్యుడివి అవుతావు.

కృష్ణమూర్తి హాస్య ప్రియుడు. తాత్విక గుణంవున్న హాస్య కథలంటే ఆయనకు చాలా యిష్టం. మనుషులకు వుండే సహజ గుణం సుఖం మీద అభిలాష. మనిషి రుజు మార్గంలో వర్తించి దేవుణ్ణి చేరే ప్రయత్నం కంటే ఏదో యుక్తిలో దైవాన్ని సాధించే యత్నం చేస్తాడు అంటూ ప్రారంభించి మిత్రులకు ఓ కథ చెప్పాడు కృష్ణమూర్తి. ఒక ధనికుడు జీవితమంతా విలాసవంతంగా, అస్తవ్యస్తంగా గడిపాడు. అడ్డ దిడ్డంగా సంపాయించాడు. చివర్లో పుణ్యం సంపాయించడానికి కొన్ని అడ్డదారులు తొక్కాడు. మృతిచెందిన ధనికుణ్ణి స్వర్గ ద్వారం వద్దకు తీసుకు వెళ్ళారు. ద్వారం వద్ద ఉన్న పీటర్ ఆపాడు. ఆ ధనికుడు చేసిన పుణ్య కార్యాల జాబితా వినిపించారు. సరే, లోపలకు వెళ్ళండని పీటర్ అనుమతి ఇచ్చాడు. ధనికుడు లోపలకు వెళ్లబోతుంటే ఆపి, మీరిక్కడకు వెళ్లేముందు కింది అంతస్తు కూడా చూసి రండి అంటూ లిఫ్ట్ ఎక్కించి బటన్ నొక్కాడు పీటర్. ధనికుడు కిందికి వెళ్ళగానే నరకం తలుపులు తెరుచుకున్నాయి. అయితే అందరూ అనుకున్నట్లు కాకుండా అది పరమ సుందరంగా ఉంది. నందనవనాలు, మధుపాత్రలు అందించే మదవతులు, రుచికరమైన ఆహారాలు చూసి ధనికుడు ఆశ్చర్య పోయాడు. అక్కడ మూడు పూటలు వుండి ధనికుడు పీటర్ దగ్గరకు వచ్చి, అక్కడే బావుంది. నేనక్కడే ఉంటాను అని వివరంగా చెప్పాడు. పీటర్ వెంటనే "అలాగే నాకు ముందే తెలుసు మీకా చోటు నచ్చుతుందని ... అయితే మీరు ఆ అంతస్తు వదిలి రావడం మాత్రం సాధ్యం కాదు"అన్నాడు. ధనికుడు సరే అంటూ ఉత్సాహంగా లిఫ్ట్ ఎక్కి దిగువ అంతస్తుకి వెళ్లి పోయాడు. కానీ యీ సారి ధనికుడికి మునుపటి నందనవనాలు, మధు పాత్రలు కనిపించ లేదు. పైగా దుక్కల్లాంటి మనుషులు రంగ ప్రవేశం చేశారు. ఒక క్రమంలో శిక్షాస్మృతిని అమలు చేయడం మొదలు పెట్టారు. రకరకాలుగా దేహశుద్ధి చేయడం మొదలు పెట్టారు. కొరడా దెబ్బలు పడుతున్నాయి. ఏమీ అర్థంకాని ధనికుడు ఎలాగో నోరు పెకిలించుకొని, మీరేమనుకుంటున్నారు? నన్నెవరనుకుంటున్నారు? నేను ఇక్కడ వుండి వెళ్ళిన వాడినే. అప్పుడు పరమ ఆదరంగా చూసుకున్నారు. ఇంతలో ఏం పుట్టింది" అంటూ రొద పెట్టాడు. అక్కడి కండలు తిరిగిన వ్యక్తులు కాసేపు వికటాట్టహాసం చేసి, అప్పుడు మీరు టూరిస్ట్‌గా కేవలం చూడడానికి వచ్చారు. అందుకని ఆ మర్యాదలు, ఇప్పుడు మీరు టూరిస్టులు కారు. ఇక్కడ శాశ్వతంగా ఉండాల్సినవారు" అంటూ తిరిగి వడ్డన ఆరంభించారు. ఇలాంటి కథలను చాలా చక్కని ఇంగ్లీషులో చెబుతుండేవారు.

జిడ్డు కృష్ణ మూర్తి 1895 మే 11 న మదనపల్లెలో జన్మించిన తెలుగు బిడ్డ. 1986 లో తొంభై ఒకటవ ఏట కాలిఫోర్నియా రాష్ట్రంలోని ఓహయ్‌లో తుది శ్వాస వదిలారు. ఓ గొప్ప సందేశాన్ని విశ్వానికి అందించి విశ్వవిఖ్యాతి పొందారు. యోగి వేమన సామాన్య ప్రజానీకానికి తన ఆశువులతో దగ్గరయ్యాడు. ప్రజల నాల్కలపై తిష్ట వేశాడు. ఇద్దరూ గొప్ప చింతనా పరులు. తత్వలోకపు ధ్రువ తారలు.

– శ్రీరమణ

అన్నిటా తానై...

ఛాయాచిత్రం 1: అనంతపురంలో నీరు ప్రగతి కార్యక్రమంలో జిల్లాను కరవురహితంగా మార్చడానికి దిశానిర్దేశం చేస్తున్న ముఖ్యమంత్రి

ఛాయాచిత్రం 2: సిఎంని ఆయన నివాసంలో కలిసి అమరావతి నిర్మాణంపై చర్చిస్తున్న చైనా ప్రతినిధులు

ఛాయాచిత్రం 3: విజయవాడలో జరిగిన ఇంధన పొదుపు, సామర్థ్యం అంతర్జాతీయ వర్క్‌షాప్ ప్రారంభోత్సవ సభలో ముఖ్యమంత్రి.

ఛాయాచిత్రం 4: మారుమూల ప్రాంతాలకు కూడా వైద్య సేవలు అందించే ఎన్టీఆర్ సంచార వైద్యశాల వాహనాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి.









Regd. No.HD - 962/2015-17
Published on 01-05-2016

ఆంధ్రప్రదేశ్

RNI No. 10926/1957
Posting: 4th & 5th

చంద్రన్న విజయాలు

అన్ని వర్గాల సంక్షేమానికి పాటుబడుతున్న
మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు

సంక్షేమ పథకాలే ఇందుకు నిదర్శనాలు



www.mohanpublications.com

మోహన్ పబ్లికేషన్స్‌లో లభించు
పుస్తకముల పట్టిక
(Book List)

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, ఆయుర్వేద, మంత్రశాస్త్రాది
అనేక విషయాలు తెలుసుకోండి...

ఫేస్‌బుక్ **మోహన్ పబ్లికేషన్స్**
పేజ్ లైక్ చేయండి.

Like us to follow :

MOHAN PUBLICATIONS

Rajamahendravaram



mohan
PUBLICATIONS
ఆధ్యాత్మిక గ్రంథనిలయం

అజంతా హోటల్ ఎదుట, కోటగుమ్మం,
రాజమహేంద్రవరము - 533101.
ఫోన్ : 0883 - 2462565
e-mail : mohanpublications@gmail.com

మావద్ద లభించు గ్రంథములు



వ్రత కథలు - పూజలు

1.	శ్రీ వినాయక వ్రతం వెల రూ.	10-00
2.	శ్రీ విఘ్నేశ్వరపూజా-పుణ్యాహవాచనం	30-00
3.	శ్రీ విఘ్నేశ్వరపూజ (కాణిపాకక్షేత్రమాహాత్మ్యంతో)	10-00
4.	సంకష్టహరచతుర్థి శ్రీమహాగణపతి వ్రతం	30-00
5.	వరలక్ష్మీవ్రతం	10-00
6.	కేదారేశ్వర వ్రతం	10-00
7.	త్రినాథ వ్రతం(కలర్)	10-00
8.	త్రినాథవ్రతం(సాదా)	5-00
9.	క్షీరాబ్ధి వ్రతం	12-00
10.	మంగళ గౌరీవ్రతం	10-00
11.	వైభవలక్ష్మీవ్రతం ఫోటో యంత్రంతో	25-00
12.	శ్రీలక్ష్మీకుబేర వ్రతం (ఫోటో యంత్రంతో)	25-00
13.	కనకమహాలక్ష్మీవ్రతం (కామేశ్వరీపాటతో)	25-00
14.	సంతోషీమాతా వ్రతం	25-00
15.	ఏడు శనివారాల వ్రతం	25-00
16.	సత్యనారాయణవ్రతం	25-00
17.	శ్రీ సువర్చలాహనుమద్దీక్ష	30-00
18.	శివదీక్ష	10-00
19.	కాత్యాయనీ వ్రతం	20-00
20.	సౌభాగ్య గౌరీవ్రతం	20-00
21.	తిరుప్పావై (ధనుర్మాసవ్రతం)	36-00
22.	స్త్రీల వ్రతకథలు	36-00
23.	స్త్రీలవ్రతకథలుస్థూలాక్షరి (నేదునూరిగంగాధరరావుగారి)	54-00
24.	పెళ్ళి పాటలు - స్త్రీలపాటలు (కామేశ్వరిపాటతో)	36-00
25.	సర్వదేవతా పూజావిధానం	25-00
26.	ఆరువ్రతాలు	30-00
27.	రాహుకాలంలోదుర్గాదేవీపూజా	10-00
28.	తులసి నిత్యపూజ, తులసీఉపయోగాలు	10-00
29.	శ్రీ చక్ర రహస్య విజ్ఞానమ్	36-00
30.	శ్రీచక్ర పూజావిధానం(పెద్దది)	36-00

31.	లక్ష్మీ - గౌరీ నిత్యపూజ	10-00
32.	శ్రీ సరస్వతీ నిత్యపూజ	10-00
33.	శ్రీ దుర్గానిత్యపూజ	10-00
34.	కాలభైరవ నిత్యపూజ	10-00
35.	శివపూజ	10-00
36.	వీరభద్ర పూజ	10-00
37.	ఆంజనేయ నిత్యపూజ	10-00
38.	నాగేంద్ర స్వామి పూజ	10-00
39.	సుబ్రహ్మణ్య నిత్యపూజ	10-00
40.	రామదేవుని కథ	10-00
41.	శివదేవుని కథ	10-00
42.	లక్ష్మీనరసింహపూజ	10-00
43.	వేంకటేశ్వరపూజ	10-00
44.	బ్రహ్మంగారి నిత్యపూజ	10-00
45.	సూర్య నిత్యపూజ	10-00
46.	నవగ్రహ నిత్యపూజ	10-00
47.	రుక్మిణీ కల్యాణం	25-00
48.	ఉమామహేశ్వర వ్రతం	36-00
49.	శ్రీ కామేశ్వరీ వ్రతం	36-00
50.	16 సోమవారముల వ్రతము	25-00
51.	పార్వతీకల్యాణం	25-00
52.	సహస్రకమలవర్తి వ్రతము	25-00
53.	పంచముఖ ఆంజనేయ పూజావిధానము	36-00
54.	అష్టనాగపూజ	36-00
55.	పూజలు ఎందుకుచేయాలి ?	36-00
56.	ఏ దేవునికి ఏపుష్పాలతో పూజించాలి?	36-00
57.	ఏ దేవునికి ఏప్రసాదం నైవేద్యం పెట్టాలి?	36-00
58.	ఏదేవునికి ఏవిధముగాదీపారాధనచెయ్యాలి?	36-00
59.	ఏదేవునికి ఎన్ని ప్రదక్షిణలుచేయాలి ?	36-00
60.	హనుమద్ వ్రతం	36-00
61.	పంచాయతన పూజ	63-00
62.	28 వ్రతములు	120-00
63.	కలశపూజలు (9ఒకేసారి)	150-00
64.	కలశపూజలు (విడివిడిగా) (ప్రింటులో)	....
65.	హ్రీంకార మహాయజ్ఞం (ప్రింటులో)	....
66.	గోమాత	40-00



స్తోత్రాలు సహస్రనామములు

1.	శ్రీ లలితా విష్ణు సహస్రనామస్తోత్రాలు పురాణపండ రాధాకృష్ణమూర్తిగారి సంకలనం	45-00
2.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (హిందీ) ,,	50-00
3.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (ఇంగ్లీషు) ,,	50-00
4.	స్థూలాక్షరిలలితావిష్ణుసహస్రనామస్తోత్రములు(పత్రికసైజ్)	99-00
5.	లలితావిష్ణు (కేస్ బైండ్) 1/8 డెమ్మి	63-00
6.	స్థూలాక్షరీ లలితావిష్ణు (క్రౌన్‌సైజు)కేస్‌బైండ్	108-00
7.	సర్వదేవతా స్తోత్రమంజరి	120-00
8.	సకలదేవతా అష్టోత్తరశతనామావళిః (63)	24-00
9.	విష్ణుసహస్రనామస్తోత్రమ్ (క్రౌన్)	25-00
10.	లలితా సహస్రనామ స్తోత్రమ్ (క్రౌన్)	36-00
11.	లలితా సహస్రనామములు	24-00
12.	లక్ష్మీ సహస్రనామములు	24-00
13.	దుర్గా సహస్రనామములు	24-00
14.	ఆంజనేయ సహస్రనామములు	24-00
15.	శివ సహస్రనామములు	24-00
16.	విష్ణు సహస్రనామములు	24-00
17.	గణపతి సహస్రనామములు	24-00
18.	సుబ్రహ్మణ్య సహస్రనామములు	24-00
19.	గాయత్రి సహస్రనామములు	24-00
20.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రాలు	24-00
21.	శ్రీరామా సహస్రనామములు	24-00
22.	సరస్వతి సహస్రనామములు	24-00
23.	సూర్యసహస్రనామములు & ఆదిత్యహృదయం	24-00
24.	శ్రీవేంకటేశ్వరసహస్రనామములు	24-00
25.	మణిద్వీపవర్ణన (పెద్దది)	24-00
26.	సంధ్యావందనం	24-00
27.	మంత్రపుష్పమ్	....
28.	త్రిభాషా హనుమాన్‌చాలీసా	15-00
29.	హనుమాన్ చాలీసా	10-00
30.	మణిద్వీపవర్ణన (పాకెట్)	10-00
31.	ఆరు చాలీసాలు	10-00
32.	శివారాధన (శివస్తోత్రాలు)	10-00
33.	వేంకటేశ్వర సుప్రభాతం (పాకెట్)	10-00
34.	ఆరుదండకాలు	5-00
35.	వేంకటేశ్వర గోవిందనామములు	5-00

36. అష్టలక్ష్మీ స్తోత్రమ్ కనకధారాస్తోత్రమ్	10-00
37. దేవీఖడ్గమాలాస్తోత్రమ్ (మహిషాసురమర్దనీస్తోత్రంతో)	10-00
38. సుందరకాండ (పాకెట్)	10-00
39. భగవద్గీత మూలం	27-00
40. రామరక్షాస్తోత్రమ్	15-00
41. స్తోత్ర రత్నావళి	36-00
42. పురాణపండ లలితా-విష్ణు సహస్రనామస్తోత్రమ్(మినీ)	10-00
43. పురాణపండ లలితాసహస్రనామస్తోత్రమ్(మినీ)	10-00
44. పురాణపండ విష్ణు సహస్రనామస్తోత్రమ్	10-00
45. పురాణపండ ఆదిత్య హృదయం	10-00
46. మంత్రపుష్పం (మినీ)	10-00
47. శివానందలహరి-సౌందర్యలహరి	36-00
48. కుజదోషం	10-00
49. కాలసర్ప దోషం	10-00
50. మీ అప్పులు తీరాలా?	10-00
51. దృష్టిదోషాలు నివారణ	10-00
52. పంచసూక్తములు	10-00
53. సంధ్యావందనం	10-00
54. రుద్రనమకమ్-చమకమ్	10-00
55. గాయత్రీమంత్రాలు	10-00
56. హయగ్రీవ స్తోత్రమాల	10-00
57. దక్షిణామూర్తి స్తోత్రమాల	10-00
58. ద్వాదశ జ్యోతిర్లింగాలు - పంచారామాలతో	10-00
59. శ్రీసూక్తం పురుష సూక్తం	10-00
60. నవగ్రహస్తోత్రమాల	36-00
61. మహాన్యాసమ్	36-00
62. సుందరకాండ గానామృతం	36-00
63. గోమాతపూజావిధానము	10-00
64. ఆనందసిద్ధి - 1 శ్రీదేవీ స్తోత్రమాల	108-00
65. ఆనందసిద్ధి - 2 ఏ సమస్యకు ఏ స్తోత్రమ్ పారాయణచేయాలి	108-00
66. ఆనందసిద్ధి-3 మానసదేవీ స్తోత్రమాల	108-00
67. శ్రీ కాలభైరవ రక్షా కవచమ్	63-00
68. అర్చన	40-00
69. నిత్యదేవతార్చన	40-00
70. సర్వదేవతా స్తోత్ర నిధి	99-00
71. శ్రీచక్ర నవవరణార్చన	63-00
72. చండీ సప్తశతి పారాయణ క్రమం	99-00
73. శ్రీదేవి స్తోత్ర రత్నావళి 32 దేవి స్తోత్రాలకు తాత్పర్యంతో	99-00
74. వనదుర్గా మంత్రానుష్ఠాన క్రమమ్	63-00
75. శ్రీ కాలభైరవ వ్రతము	63-00



శ్రీ సాయి దత్త గ్రంథములు

1.	శ్రీ సాయిబాబా సచ్ఛరిత్ర	120-00
2.	సంపూర్ణ శ్రీ గురు చరిత్ర	120-00
3.	శ్రీ సాయిఆరాధన-షిర్డివైభవం	120-00
4.	శ్రీ సాయిబాబా జీవిత చరిత్ర (క్రౌన్)	63-00
5.	శ్రీ గురుచరిత్ర (క్రౌన్)	63-00
6.	నవనాథ చరిత్ర	99-00
7.	శ్రీసాయిచరిత్ర (భైండు) ప్రయాణపుపారాయణగ్రంథం	63-00
8.	శ్రీగురుచరిత్ర (భైండు) ప్రయాణపుపారాయణగ్రంథం	63-00
9.	సత్యదత్తవ్రతం దత్తాత్రేయపూజాకల్పం,సహస్రంతో	30-00
10.	అనఘాదేవీ వ్రతం	30-00
11.	భక్తుల ప్రశ్నలకు బాబా జవాబులు	30-00
12.	శ్రీ సాయిపూజాకల్పం (సహస్రంతో)	25-00
13.	శ్రీ సాయిభజనమాల	20-00
14.	శ్రీ సాయి భజన్స్	20-00
15.	శ్రీ సాయిభక్తి గీతాలు	20-00
16.	శిరిడిహారతులు (భావంతో)	20-00
17.	"శ్రీసాయి"కోటి	27-00
18.	"శ్రీసాయిరామ్"కోటి	20-00
19.	శ్రీ సాయినాథ స్తోత్రమంజరి	10-00
20.	శ్రీ సాయివేయినామాలు	8-00
21.	శ్రీ సాయి హారతులు (పాకెట్)	15-00
22.	శ్రీ సాయి స్తవనమంజరి	10-00
23.	హిందీ శ్రీ సాయి హారతులు	15-00
24.	శని సింగణాపూర్ క్షేత్రమాహాత్మ్యం	63-00
25.	ఇంగ్లీషు శ్రీ సాయిహారతులు	15-00
26.	షిరిడి దర్శనం-శ్రీసాయి వైభవం	99-00
27.	సాయిసత్యవ్రతం	30-00
28.	సాయి అనుగ్రహమ్	120-00
29.	నవగురువారాల వ్రతకల్పము	15-00
30.	శ్రీదత్తలీలామృతము	99-00
31.	హృదయంలో సాయి	15-00
32.	శ్రీషిరిడీసాయి లీలామృతం(శ్రీసచ్ఛరిత్ర)	120-00
33.	గజాననమహరాజ్ చరిత్ర	99-00



జ్యోతిషాలు

1. 'కాలచక్రం' గంటలపంచాంగం (గార్గేయ)	72.00
2. గ్రహభూమి పంచాంగము (గార్గేయ)	108.00
3. ఆనందసిద్ధి పంచాంగం (వై.వి.శాస్త్రి)	63.00
4. ములుగు వారి రాశిఫలితాలు (12రాశులువారికి)	45.00
5. ములుగు వారి రాశిఫలితాలు విడివిడిగాఒక్కొక్కటి	12.00
6. కాలచక్రంజ్యోతిషక్యాలండర్	30.00
7. గ్రహబలం క్యాలండర్ (శ్రీనివాసగార్గేయ-భక్తిటివి)	30.00
8. శుభమస్తు (పిడపర్తి) క్యాలండర్	30.00
9. సాదా క్యాలండర్	5.00
10. పాకెట్ క్యాలండర్	15.00
11. తాజకనీలకంఠీయమ్	100-00
12. కేరళ జ్యోతిష రహస్యాలు	180-00
13. జ్యోతిష బ్రహ్మ రహస్యాలు	180-00
14. మానసాగరి జాతకపద్ధతి	180-00
15. వరాహమిహిర జాతకపద్ధతి	180-00
16. వధూవర వివాహమైత్రిద్వాదశకూటములు	99-00
17. సింపుల్ రెమిడీస్	180-00
18. శంభు హోరప్రకాశిక	250-00
19. పూర్వ పరాశరి	100-00
20. పరాశర జ్యోతిషవిజ్ఞాన సర్వస్వం	200-00
21. ప్రశ్న సింధు	99-00
22. నక్షత్ర విశేష ఫలితాలు	63-00
23. సూర్యసిద్ధాంతపంచాంగగణితంచేయడంఎలా?	180-00
24. దృక్సిద్ధాంతపంచాంగగణితం చేయడంఎలా?	180-00
25. ఆయుర్దాయ నిర్ణయం	63-00
26. జాతక గణిత ప్రవేశిక	63-00
27. జ్యోతిషమర్మబోధిని	63-00
28. జ్యోతిష ప్రశ్నోత్తరమాల	63-00
29. ముహూర్తం నిర్ణయించడంఎలా?	63-00
30. జాతక మకరందం	63-00
31. జ్యోతిష సరస్వతి	63-00
32. మీజననకాల విశేషాలు	63-00
33. ముహూర్త విజ్ఞాన భాస్కరం	63-00
34. జ్యోతిష స్వయంబోధిని	63-00
35. శుభముహూర్త శిరోమణి	63-00
36. నక్షత్ర ఫలమంజరి	36-00
37. పంచాంగం చూసే విధానం	36-00
38. సర్వార్థ జ్యోతిషం	36-00
39. ప్రాథమిక జ్యోతిషం	36-00
40. నవరత్నములు శుభయోగములు	36-00

81. లగ్నపారిజాతం (గోరసవీరభద్రాచార్య)	63-00
82. గౌతమసంహిత	63-00
83. హోరరత్నమాల	63-00
84. జాతకఫల మణిమంజరి	200-00
85. పుష్కర పంచాంగం (2013-14నుండి 2024-25)	560-00
86. దశాభుక్తిఫల నిర్ణయం	250-00
87. వింత జోష్యములు	63-00
88. షోడశవర్గులు	200-00
89. రవిగ్రహ సమస్త ప్రభావములు	99-00
90. చంద్ర గ్రహ సమస్త ప్రభావములు	99-00
91. కుజ గ్రహ సమస్త ప్రభావములు	99-00
92. బుధ గ్రహ సమస్త ప్రభావములు	99-00
93. గురు గ్రహ సమస్త ప్రభావములు	99-00
94. శుక్ర గ్రహ సమస్త ప్రభావములు	99-00
95. శని గ్రహ సమస్త ప్రభావములు	99-00
96. రాహు & కేతు గ్రహముల సమస్త ప్రభావములు	99-00
97. ఆధునిక గ్రహములు-ఉపగ్రహములు సమస్త ప్రభావములు	99-00
98. ముహూర్తమార్తాండం	63-00
99. లఘుజాతకం	63-00
100. జాతకాలంకారము	63-00
101. మేషలగ్న ఫలితములు	99-00
102. వృషభ లగ్న ఫలితములు	99-00
103. మిధున లగ్న ఫలితములు	99-00
104. కర్కాటక లగ్న ఫలితములు	99-00
105. సింహలగ్న ఫలితములు	99-00
106. కన్యలగ్న ఫలితములు	99-00
107. తుల లగ్న ఫలితములు	99-00
108. వృశ్చిక లగ్న ఫలితములు	99-00
109. ధనుస్సు లగ్న ఫలితములు	99-00
110. మకర లగ్న ఫలితములు	99-00
111. కుంభ లగ్న ఫలితములు	99-00
112. మీన లగ్న ఫలితములు	99-00
113. నారద సంహిత	200-00
114. పంచాంగపీఠికలేఖికాగణితం	250-00
115. తారాబలం - చంద్రబలం (వేరే కొండప్ప)	99-00
116. సులభలగ్న సాధన (చిత్రాలగురుమూర్తిగుప్తా)	200-00
117. రాహు కేతువుల యోగము	99-00
118. ఛాయాగ్రహములు	99-00
119. జ్యోతిషవిజ్ఞాన దీపిక	63-00

బి.వి.రామన్ గారి గ్రంథములు

120. జ్యోతిష విద్యారంభం	50-00
121 గ్రహభావ బలములు	50-00
122. కాలచక్రదశ	50-00
123. అనుభవ ప్రశ్నాజ్యోతిషం	50-00
124. జ్యోతిషశాస్త్రంలో వాతావరణ భూకంపాలు	50-00
125. పురోగామి జాతకం	50-00
126. భావార్థరత్నాకరం	75-00
127. భారతీయజ్యోతిష సర్వస్వం	75-00
128. అష్టకవర్గ పద్ధతిః	75-00
129. జ్యోతిషశాస్త్రంలో సందేహాలు,సమాధానాలు	75-00
130. ప్రశ్నతంత్ర	75-00
131. ముహూర్తం	75-00
132. విశిష్ట జాతకములు	125-00
133. భారతీయఫలితజ్యోతిషం	125-00
134. 300 ముఖ్యమైన యోగములు	125-00
135. జాతకంపరిశీలించడంఎలా ?	300-00

రాష్ట్రపతి అవార్డుగ్రహీత, మహామహోపాధ్యాయ, వాచస్పతి శ్రీ మధురకృష్ణమూర్తిగారి గ్రంథములు

136. బృహత్పరాశరహోరాశాస్త్రము-1	200-00
137. బృహత్పరాశరహోరాశాస్త్రము-2	200-00
138. బృహత్పరాశరహోరాశాస్త్రము-3	200-00
139. బృహత్పరాశరహోరాశాస్త్రము-4	200-00
140. భావార్థరత్నాకరము	100-00
141. ముహూర్త చింతామణి	100-00
142. ముహుర్త చింతామణి-పార్టు2	200-00
143. స్వప్న శాస్త్రము	36-00
144. శతయోగమంజరి	50-00
145. వ్రతనిర్ణయకల్పవల్లి	250-00
146. దైవజ్ఞవల్లభం	75-00
147. వసంతరాజశకునమ్ (బృహత్శకునశాస్త్రం)	250-00
148. వాస్తుశాస్త్రవివేకము-1	100-00
149. వాస్తుశాస్త్రవివేకము-2	200-00
150. వాస్తుశాస్త్రవివేకము-3	100-00
151. వాస్తుశాస్త్రవివేకము-4	200-00
152. అనుభవసులభవాస్తు - 1	50-00
153. అనుభవసులభవాస్తు - 2	100-00
154. పంచాంగ వివేకము	99-00
155. వశిష్ఠ సంహిత	360-00
156. పంచపక్షి శాస్త్రం (కేస్‌బైండ్)	200-00



వాస్తులు

1. 40 రోజుల్లో "వాస్తువిద్య" నేర్చుకొనండి	180-00
2. వాస్తుశాస్త్ర రహస్యములు	200-00
3. వాస్తునుబట్టి మీ ఇల్లు	63-00
4. మీరూ మీ వాస్తు	63-00
5. గృహవాస్తు చిట్కాలు	63-00
6. వాస్తు పూజ	63-00
7. వాస్తు సూత్రములు	63-00
8. వాస్తుశాస్త్ర రహస్యాలు	63-00
9. గృహవాస్తు వర్గులు	99-00
10. విశ్వకర్మవాస్తు శాస్త్రరీత్యా మీ ఇంటి ప్లానులు	63-00
11. విశ్వకర్మ వాస్తుశాస్త్రరీత్యా మీఇండ్లఆయములు	99-00
12. విశ్వకర్మ వాస్తు శాస్త్రం(చిత్రాలగురుమూర్తిగుప్తా)	180-00
13. ఆధునిక గృహవాస్తు	99-00
14. శుభవాస్తు	270-00
15. వాస్తుయంత్ర రత్నావళి	120-00
16. వాస్తుశాస్త్రం	120-00
17. హౌస్ ప్లాన్స్	63-00
18. గృహనిర్మాణ వాస్తు	63-00
19. వాస్తు రెమెడీస్	63-00
20. గృహవాస్తు దర్పణం	63-00
21. జ్యోతిష-గృహవాస్తుచంద్రిక	200-00
22. వాస్తురత్నాకరం (కొండపల్లి)	63-00
23. వాస్తుశిరోమణి ,,	120-00
24. వాస్తుసంగ్రహమ్ ,,	63-00
25. పంచవాస్తు పారిజాతం ,,	120-00
26. వాస్తుడిండిమమ్ ,,	63-00
27. వాస్తుదుందిభి ,,	120-00
28. విశ్వకర్మవాస్తుప్రకాశిక (కేస్‌బైండ్)	250-00
29. కృష్ణవాస్తుశాస్త్రము	63-00
30. జలవాస్తు,శల్యవాస్తు (దంతూరిపండరీనాథ్)	99-00
31. మయవాస్తు (గోరసవీరభద్రాచార్య)	120-00
32. వాస్తు జ్యోతి	63-00
33. మన ఇల్లు-మనవాస్తు	99-00
34. వాస్తవ వాస్తుపూజావిధానము	108-00
35. వాస్తు దర్పణం	120-00



మంత్రశాస్త్రాలు



1.	మంత్రసాధన	63-00
2.	తంత్రజాలం	63-00
3.	మంత్రశక్తి	63-00
4.	దత్తాత్రేయ తంత్రవిద్య	63-00
5.	దత్తాత్రేయ మూలికాతంత్రమ్	63-00
6.	తాంత్రిక పంచాంగం	63-00
7.	యక్షిణీ తంత్రం	63-00
8.	మంత్రానుష్ఠాన చంద్రిక	63-00
9.	సర్వదేవతా మంత్రకవచములు	63-00
10.	మంత్రాక్షరాలరహస్యం (బీజాక్షరనిఘంటువు)	63-00
11.	సర్వదేవతా మంత్రరత్నావళి	63-00
12.	సదాచార దీపిక	63-00
13.	యోగినీ-వామకేశ్వరతంత్రం	63-00
14.	ప్రపంచసారతంత్రం	63-00
15.	బదనిక తంత్రమ్	63-00
16.	ఉచ్ఛిష్ట గణపతి తంత్రమ్	63-00
17.	గుప్త సాధన తంత్రం	63-00
18.	గంధర్వ తంత్రమ్	63-00
19.	సౌందర్యలహరి (మంత్రయంత్రరత్నావళి)	63-00
20.	యంత్ర మంత్ర తంత్ర	63-00
21.	పాశుపత తంత్రం	99-00
22.	పంచదశ మహాఖడ్గ తంత్రం	99-00
23.	రుద్రాష్టాధ్యాయః	99-00
24.	మంత్రసిద్ధి	120-00
25.	పరశురామతంత్రమ్	108-00
26.	శ్రీలలితావిలోమ పంచదశీ	108-00
27.	శ్రీ గురు తంత్రం	108-00
28.	గాయత్రీ తంత్రమ్	108-00
29.	మహాశక్తి మంత్ర తంత్ర రహస్యాలు	150-00
30.	శ్రీ దుర్గ తంత్రమ్	200-00
31.	మహామృత్యుంజయఅమృతపాశుపతమ్	200-00
32.	సర్ప (నాగ)తంత్రం	250-00
33.	హవన తంత్రం	250-00
34.	షోడశనిత్యతంత్రం	250-00
35.	శాక్తేయతంత్రం	250-00

36. రుద్రయామళతంత్రం	250-00
37. లక్ష్మీప్రత్యంగిరా తంత్రమ్	250-00
38. హిరణ్యశూలినీ తంత్రమ్	250-00
39. మాయాప్రత్యంగిరా తంత్రమ్	250-00
40. శ్రీ విశ్వరూప ప్రత్యంగిరా తంత్రమ్	250-00
41. స్వర్ణాకర్షణభైరవతంత్రం	250-00
42. కాశీవిశాలాక్షి తంత్రం	250-00
43. శాంతితంత్రమ్	250-00
44. యంత్రసిద్ధి	360-00
45. శ్రీ లక్ష్మీ తంత్రమ్	360-00
46. మంత్రమహోదధి (స్త్రీదేవతాకల్పమ్)	360-00
47. మంత్రమహోదధి (పురుషదేవతాకల్పమ్)	360-00
48. మంత్రశాస్త్రం (గ్రంథము)	360-00
49. ప్రత్యంగిరాకృత్యాతంత్రం	360-00
50. కామధేనువు తంత్రం	360-00
51. శూలినీదుర్గాతంత్రం	360-00
52. శ్రీవిద్య రహస్యం	290-00
53. కులార్ణవ తంత్రమ్	150-00
54. ఆచార్య సిద్ధ నాగార్జునతంత్రం (ఒరిజనల్)	390-00
55. సిద్ధమూలిక రహస్యం (మంత్ర,యంత్రసహితం)	63-00



గ్రంథాలు - ఆరాధనలు

1. భగవద్గీత శ్లోక తాత్పర్య సహితం	54-00
2. భగవద్గీత (వచనం)	99-00
3. భగవద్గీత శ్లోకతాత్పర్యం-కేసుబైండింగ్	72-00
2. గణేశ ఆరాధన 1	99-00
3. గణేశోపాసన 2	99-00
4. నవగ్రహవైభవం	99-00
5. నవగ్రహ రెమెడీస్	99-00
6. నవగ్రహ వేదం	99-00
7. శనిగ్రహారాధన	99-00
8. ఆదిత్యారాధన	99-00
9. సుబ్రహ్మణ్యారాధన	99-00
10. శ్రీ శివ ఆరాధన	99-00
11. లక్ష్మీ ఆరాధన	99-00
12. హనుమదారాధన	99-00
13. లలితారాధన	99-00

14.	శ్రీ చక్రారాధన	99-00
15.	గాయత్రీ ఆరాధన	99-00
16.	వీరభద్రారాధన	99-00
17.	కుజగ్రహారాధన	99-00
18.	భైరవారాధన	99-00
19.	దైవారాధన	99-00
20.	గీతారాధన (భగవద్గీత శ్లోకతాత్పర్యసహిత)	99-00
21.	శ్రీవేంకటేశ్వరాధన	99-00
22.	హయగ్రీవారాధన	99-00
23.	లక్ష్మీనరసింహారాధన	99-00
24.	శ్రీ బాలాత్రిపురసుందరీ స్తోత్ర కదంబం	99-00
25.	దేవీ లీలామృతం	99-00
26.	పురాణపండ సుందరకాండ వచనం	99-00
27.	పురాణపండ రామాయణం	99-00
28.	పురాణపండ భారతం	99-00
29.	పురాణపండ భాగవతం	99-00
30.	(సూరి) వాల్మీకి రామాయణం	99-00
31.	కాలసర్ప యోగం	99-00
32.	నిత్య జీవితములో రుద్రాక్షలు	99-00
33.	నిత్య జీవితములో నవరత్నాలు	99-00
34.	వేదసూక్తములు	99-00
35.	వేమన పద్యసారామృతం	99-00
36.	పండగలు పర్వదినాలు	99-00
37.	సూక్తిరత్నాలు	99-00
38.	హనుమచ్చరిత్ర	99-00
39.	నవగ్రహ దర్శనమ్	99-00
40.	నిత్యజీవితంలో నవగ్రహాలు	99-00
41.	సాలగ్రామములు	99-00
42.	గురుశుక్ర ప్రభావము చంద్రకళానాడీ	99-00
43.	శనిగ్రహరెమిడీస్	99-00
44.	జాతకసుధాసారము-జాతకమోక్షప్రదాయిని	99-00
45.	వివాహజ్యోతిషమంజరి-మ్యారేజ్‌మ్యాచింగ్‌గైడ్ (సాయిగణపతిరెడ్డి)	99-00
46.	మీపుట్టినతేదీనిబట్టి మీజీవితరహస్యాలు (న్యూమరాలజీ లైఫ్‌గైడ్) ,,	99-00
47.	మీఅదృష్టానికి (పేరు) నేమ్‌కరక్షన్ ,,	99-00
48.	న్యూమరాలజీ రెమిడీస్	99-00
49.	మూకపంచశతీ	99-00
50.	శ్రీరామకర్ణామృతం	99-00
51.	రహస్యకుక్కుటశాస్త్రం	300-00
52.	ఉపాసన విధానం	99-00
53.	పంచమవేదం మహాభారతం	99-00

54.	దేవుళ్ళు డాట్ కామ్		99-00
55.	గణపతిభాష్యం		99-00
56.	యజుర్వేద ఉపనయనవివాహప్రయోగమంజరి		99-00
57.	నవయోగులు		99-00
58.	ఆంధ్రప్రదేశ్‌లోనిదర్శించవలసిన ప్రముఖదర్గాలు		99-00
59.	సకలదేవతాఅష్టోత్తరాలు(పెద్దది)-(180అష్టోత్తరశతనామావళులతో)		99-00
60.	సకలదేవతా అష్టోత్తరశతనామావళులు (కేస్‌బైండింగ్)		216-00
61.	సకలదేవతా సహస్రనామములు		99-00
62.	ఆధ్యాత్మిక సూక్తి నిధి		99-00
63.	బ్రాహ్మణులు గోత్రాలు,ప్రవరలు		99-00
64.	సర్వదేవతాస్వరూపుడు శ్రీ వేంకటేశ్వరుడు		99-00
65.	శ్రీ లక్ష్మీసన్నిధి		99-00
66.	శ్రీలక్ష్మీగణపతి హోమకల్పం		99-00
67.	మార్షల్‌ఆర్ట్స్ (కరాటే,కుంగ్‌ఫూనేర్చుకోండి)		99-00
68.	మ్యాజిక్‌గైడ్		99-00
69.	చదరంగం		99-00
70.	పంచముఖ హనుమత్ వైభవం		63-00
71.	గరుడపురాణం		40-00
72.	మాఘపురాణం		36-00
73.	శివపురాణం		36-00
74.	వైశాఖపురాణం		36-00
75.	కార్తీక పురాణం		36-00
76.	కార్తీక పురాణం (చిన్నది)		25-00
77.	సర్వకార్యసిద్ధికి రామాయణపారాయణ		63-00
78.	పెద్దబాలశిక్ష		50-00
79.	గాయత్రీ మహిమ		36-00
80.	వృక్షదేవతలు		63-00
81.	యాజుష స్మార్త సంస్కార చంద్రిక		200-00
82.	సనాతనవైదిక బ్రాహ్మణస్మార్తాగమకల్పమ్		150-00
83.	చతుర్వేదములు		120-00
84.	నవగ్రహారాధన		120-00
85.	తాళపత్ర సమాహార గోపురం		120-00
86.	మనుధర్మ శాస్త్రం (వచనంలో...) (కేస్‌బైండు)		250-00
87.	మానవధర్మములు		120-00
88.	వేదమంత్ర సంహిత		120-00
89.	సహస్రలింగార్చన		120-00
90.	శ్రీ శివగీత		120-00
91.	ద్వాదశఉపనిషత్తులు		120-00
92.	పురాణపండవారి సౌందర్యలహరి	(కేస్‌బైండ్)	250-00
	(శ్లోకతాత్పర్యసహిత విపులవ్యాఖ్యతో)	సాదా	120-00
93.	బృహత్ శివ స్తోత్ర రత్నాకరము		200-00
94.	బృహత్ దేవీ స్తోత్రరత్నాకరము		200-00
95.	బృహత్ విష్ణు స్తోత్రరత్నాకరము		200-00

96. కేదారనాథ్ బదరీనాథ్ యాత్రాగైడు	63-00
97. దక్షిణావృత శంఖములు	63-00
98. 108 దివ్యదేశాల విష్ణుక్షేత్రదర్శని	36-00
99. ధర్మసింధువు(కేస్‌బైండింగ్)	270-00
100. భారతీయ శైవక్షేత్రయాత్రాదర్శిని	99-00
101. చిలుకూరి బాలాజీచరిత్ర	36-00
102. భగవత్‌స్తుతి	63-00
103. సూర్యోపాసన	36-00
104. కాశీఖండం	250-00
105. దేవీభాగవతం	360-00
106. శ్రీ ఆంజనేయం	216-00
107. ధర్మసందేహాలు	216-00
108. ఆధ్యాత్మిక దైవిక వస్తువులు	250-00
109. రామాయణం	600-00
110. పోతన భాగవతం	900-00
111. శివమంత్రములు	63-00



వైద్య గ్రంథాలు

1. ఆహారం ఆరోగ్యం	36-00
2. మూలికావైద్య చిట్కాలు	36-00
3. ఆయుర్వేద వైద్య చిట్కాలు	30-00
4. గృహవైద్య రహస్యాలు	36-00
5. గృహవైద్యసారం	36-00
6. హోమియోవైద్యం (ద్వాదశలవణచికిత్స)	63-00
7. ప్రకృతివైద్యం	36-00
8. ఆహారం-వైద్యం	99-00
9. సంపూర్ణ ఆయుర్వేద-చిట్కా వైద్యం	99-00
10. ఆయుర్వేదమ్	36-00
11. ఆయుర్వేద మూలికావైద్యదీపిక	99-00
12. దుంపకూరలు, ఆకుకూరలు, కాయగూరలు (వాడకం - ఉపయోగాలు)	99-00
13. ఏకమూలికావైద్యం	99-00
14. అష్టాంగ హృదయం (4భాగాలు)	1200-00
15. రహస్యసిద్ధయోగవైద్యసారమ్	99-00
16. ప్రాథమిక హోమియోవైద్యం	99-00
17. ఒబెసిటీ	99-00
18. హెల్త్‌గైడ్	99-00
19. ఆయుర్వేదం-జీవనవేదం	99-00
20. ఫుడ్‌థెరపి	63-00

21.	న్యాచురల్‌థెరపి	99-00
22.	సంపూర్ణఆరోగ్యానికి 20ని॥	63-00
23.	కీళ్ళనొప్పులు మీ సమస్యలైతే...	99-00
24.	యోగామంత్ర	63-00
25.	యోగా మండే టు సండే	63-00
26.	హెర్బల్ మెడిసిన్-హెల్త్‌టుడే	99-00
27.	హెల్త్‌ఫైల్	108-00
28.	వస్తుగుణపాఠం	250-00
29.	రసాయన వాజీకరణ తంత్రం	150-00
30.	వస్తుగుణ మకరందం	400-00
31.	నాటువైద్యం -(కేస్‌బైండ్)	360-00
32.	నాటువైద్యం (చిన్నది)	99-00
33.	ప్రాణాయామము-యోగ	63-00



అయ్యప్ప - భవానీ రకాలు

1.	శ్రీ అయ్యప్ప లీలామృతం	30-00
2.	శ్రీ అయ్యప్ప భజనపాటలు	63-00
3.	శ్రీ అయ్యప్ప పూజాకల్పం	20-00
4.	శ్రీ అయ్యప్ప భక్తి గీతాలు	20-00
5.	హారతిగైకొనుమా	40-00
6.	శ్రీ అయ్యప్ప దీక్ష F	10-00
7.	శ్రీ అయ్యప్ప భజనమాల F	10-00
8.	శ్రీ అయ్యప్ప నిత్యపూజ P	10-00
9.	శ్రీ అయ్యప్ప నిత్యనియమావళి P	10-00
10.	భవానీదీక్ష (శ్రీ భవానీ లీలామృతం)	36-00
11.	దేవీలీలామృతం	99-00
12.	శ్రీ దేవీ పూజాకల్పం	20-00
13.	దేవీ భక్తిగీతాలు	20-00
14.	భవానీదీక్ష P	10-00
15.	దేవీ భక్తిమాల F	10-00
16.	శ్రీ అయ్యప్ప భజనావళి	120-00
17.	అయ్యప్పపూజావిధి (జేసుదాసుసాంగ్స్‌తో)	24-00



భజనలు - కీర్తనలు

1.	అన్నమయ్య కీర్తనలు	20-00
2.	శ్రీరామదాసు కీర్తనలు	20-00
3.	సర్వదేవతా మంగళహారతులు	20-00
4.	వసుంధర మంగళ హారతులు	25-00
5.	సౌభాగ్య దేవతా మంగళహారతులు	36-00
6.	సర్వదేవతా భజనలు	36-00
7.	చిట్టి పొట్టి పాటలు	10-00
8.	జాతీయ గీతాలు	10-00
9.	దేశభక్తి గీతాలు	36-00
10.	పండుగలు-పుణ్యక్షేత్రాలు భక్తిగీతాలు	36-00
11.	గొబ్బిళ్ళపాటలు.లాలిపాటలు.కోలాటపాటలు	36-00
12.	అన్నమయ్య సంకీర్తనలు	99-00
13.	పెళ్ళిపాటలు-స్త్రీలపాటలు	36-00
14.	భక్తానంద భజనకీర్తనలు(ఓల్డ్‌సినీస్టైల్)	36-00
15.	సర్వదేవతాభక్తిమణిమాల	36-00
16.	బతుకమ్మ ఉయ్యాల పాటలు	36-00
17.	అన్నమయ్య సంకీర్తనానిధి(1000కీర్తనలు)	270-00



హిట్ సాంగ్స్



1.	ఘంటసాల భక్తిగీతాలు-భగవద్గీత	36-00
2.	ఎస్.పి.బాలు భక్తిగీతాలు	36-00
3.	ఘంటసాల సుమధురగీతాలు	99-00
4.	పి. సుశీల సుమధురగీతాలు	99-00
5.	ఎస్.పి. బాలు సుమధురగీతాలు	99-00
6.	ఎస్.జానకి సుమధురగీతాలు	99-00
7.	వేటూరి సుందరరామమూర్తిహిట్స్	99-00
8.	సర్వదేవతా సినీభక్తిగీతాలు	99-00



స్త్రీలకు ఉపయుక్త పుస్తకములు

1.	శ్రీకాంతామణి వంటలు (వెజ్)	63-00
2.	శ్రీకాంతామణి వంటలు (నాన్‌వెజ్)	63-00
3.	శాకాహార వంటలు	30-00
4.	మాంసాహారవంటలు	30-00
5.	చిట్టిచిట్కాలు	30-00
6.	అందానికి చిట్కాలు	30-00
7.	పిల్లల పేర్లు (పెద్దది)	30-00
8.	పిల్లల పేర్లు (చిన్నది)	10-00
9.	లేటెస్ట్ ఎంబ్రాయిడరీ శారీబోర్డర్స్	36-00
10.	లేటెస్ట్ ఎంబ్రాయిడరీ డిజైన్స్	36-00
11.	చిన్నారులకు చిరుతిళ్ళు	30-00
12.	పసందైన ఫాస్ట్‌ఫుడ్ వంటలు	30-00
13.	పలావ్‌లు, ఫ్రైడ్ రైస్‌లు, వెరైటీరైస్‌లు	30-00
14.	వేపుళ్ళు-ఇగుర్లు	30-00
15.	బ్రేక్‌ఫాస్ట్ వంటలు	30-00
16.	పండుగలలో చేసుకొనే పిండివంటలు	30-00
17.	మైక్రోవోవెన్ వంటలు	99-00
18.	సర్వదేవతాభక్తిమాల	36-00
19.	పిల్లలపేర్లు (బాబు)	36-00
20.	పిల్లలపేర్లు (పాప)	36-00
21.	మోడ్రన్ మెహంది (గోరింటాకు డిజైన్స్)	36-00
22.	మోడ్రన్ పిల్లలపేర్లు	99-00
23.	నోరూరించే నాన్‌వెజ్‌వంటలు	99-00
24.	మోడ్రన్ టైలరింగ్ (లేడీస్ & జంట్స్)	99-00

వివిధ రకములు

ఎందరోమహానుభావులు	270-00
యోగాసనాలు	36-00
సూర్యనమస్కారములు	36-00
పొడుపు కథలు (చిన్నవి)	10-00

హిందీ-తెలుగు-స్వబోధిని	20-00
ఇంగ్లీషు-తెలుగు-స్వబోధిని	20-00
జనరల్ నాలెడ్జ్	20-00
నూరు ఎక్కాలు	10-00
1-100 టేబుల్ బుక్	10-00
1-100 టేబుల్‌బుక్ (క్రౌన్‌సైజు)	4-50
శ్రీరామకోటి	27-00
శ్రీశివకోటి	27-00
మేజిక్	30-00
అంకెలతో గారడీ	30-00
హృదయస్పందన (కవితలు)	30-00
వాత్స్యయన కామసూత్రాలు	36-00
ఎ.పి.టూరిస్ట్ గైడు	36-00
ఇంద్రజాల రహస్యాలు	30-00
మహేంద్రజాల రహస్యాలు	30-00
శరీరభాష (బాడీ లాంగ్వేజ్)	99-00
క్రియాయోగం	36-00
ఆనందంగా జీవిద్దాం	99-00
హరిశ్చంద్ర నాటకం	50-00
వాత్సాయనకామసూత్రాలు	99-00
పంచసాయకం	99-00
రతిరహస్యాలు	99-00
అనంగరంగం (కంభంపాటి స్వయంప్రకాష్)	99-00
శృంగారకేళి (కంభంపాటి స్వయంప్రకాష్)	99-00
గాయత్రీవిజ్ఞాన్	99-00
చింతామణి (నాటకం)	50-00
బాలనాగమ్మ	50-00
కాళహస్తి స్త్రీల వ్రతకథలు	36-00
కాళహస్తి రామాంజనేయ యుద్ధం(బదిరెడ్డి)	50-00
కాళహస్తి గోవింద నామాల భగవద్గీత	36-00
కాళహస్తి గృహవాస్తు చింతామణి	99-00
కాళహస్తి గృహవాస్తు మర్మాలు (బైండు)	63-00
రామరాయవాస్తుశాస్త్రం(ముద్రగడరామారావు)	90-00
ఎం.ఎస్.ఆర్.హనుమాన్‌చాలీసా	10-00
ఎం.ఎస్.ఆర్.సుందరకాండ	80-00
బ్రహ్మంగారిజీవితచరిత్ర (జవంగుల)	125-00
శ్రీ ఆదిశంకరాచార్య దివ్యచరితామృతం	40-00
కాశీరామేశ్వర మజిలీ కథలు	63-00
శ్రీలలితాసహస్రనామము(భాస్కరభాష్యం)	600-00

మావద్ద లభించు గ్రంథములు...మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమహేంద్రవరం.

ప్రకృతిసిద్ధాంతములు-వేదవిజ్ఞానము-ఫలితజాతక సూత్రములు	595-00
ముదుండి విశ్వనాథరాజుగారి గ్రంథములు	
విశ్వకర్మ ప్రకాశము	80-00
ప్రాచీనవాస్తుశాస్త్రాలు-ఆధునికవాస్తుపరిశీలన ..	250-00
నారద సంహిత ..	150-00
వాస్తురాజవల్లభము-మూలానువాదము ..	60-00
మయమతము - వచనము ..	80-00
బృహత్సంహిత - వచనము ..	160-00
వాస్తువిజ్ఞానజ్యోతి	......
పురోహిత దర్శని (గోరసవీరభద్రాచార్య)	....
విశ్వకర్మవాస్తువిద్యారహస్యములు ..	....
వాస్తు విజ్ఞాన చంద్రిక ..	....
మహాదశా పారిజాతం ..	....
వాస్తు నారాయణీయం ..	120-00
యోగావళీఖండం ..	120-00
ముహూర్తసింధువు	150-00
సర్వార్థచంద్రిక (4భాగాలు)	1208-00
మీరే న్యూమరాలజిస్ట్ (దావూద్)	370-00
నిర్ణయసింధు (2భాగాలు)	590-00
సాయి... ..	45-00
శ్రీ దుర్గానందలహరి ..	200-00
ఆరతిసాయిబాబా ..	11-00
ప్రతిష్ఠకల్పః(సాగి నరసింహమూర్తి)	500-00
తాజుద్దీన్‌బాబా సచ్చరిత్ర	100-00



సుమారు 100 సం॥రాల నాటి ప్రాచీన ప్రతులు (జిరాక్స్ ప్రింట్)

శ్రీరామ మంత్రానుష్ఠానము	300-00
శ్రీరామనవరాత్రోత్సవకల్పః	300-00
సీతారామ కథా సుధ అయోధ్యకాండ	200-00
సీతారామ కథా సుధ బాలకాండ	150-00
అరణ్యకాండ	100-00
శ్రాద్ధము ఎందుకు పెట్టాలి ? షోడశ సంస్కారములు	200-00
స్మార్త కాపర్ది కారికలు	200-00
నపుంసక సంజీవనము, వైద్య శిరోమణి	200-00
విషవైద్య చింతామణి	200-00
హేమాద్రి సూరిణా ప్రాయశ్చిత్తాధ్యాయః	300-00
సర్వమూలికా గుణరత్నాకరం	300-00
ఆపస్థంబీయ ధర్మసూత్రాలు	300-00
సర్వశాంతి దర్పణం - అపర ప్రయోగ దర్పణం	200-00

గణకరంజని	200-00
సంతాన దీపిక	200-00
తిథినిర్ణయ కాణ్డః	250-00
ముహూర్త దర్పణం	200-00
జ్యోతిష శాస్త్ర రత్నము (శ్రీపతిజాతక పద్ధతి)	250-00
లఘుతాచకము	200-00
శ్రీ వైఖనస పైతృమేధిక ప్రయోగః	300-00
స్మృతి రత్నాకరము (ధర్మశాస్త్రం)	400-00
జాతకామృతతసారం	300-00
జాతక బోధిని	300-00
సంగీత విద్యాదర్పణం	300-00
సంగీత సర్వార్థసారసంగ్రహం	300-00
ముహూర్త మార్తాండం(టీకతాత్పర్యం)	450-00
జాతకరహస్యం	200-00
రాజమార్తాండం	200-00
ఆయుర్దాయదీపిక	200-00
వైద్యామృతం	200-00
అనుపానమంజరీ	200-00
నవగ్రహశాంతి విధానం-ఉదకశాంతి విధిః	200-00
చికిత్సరత్నము	200-00
స్వరచింతామణి	200-00
ద్వాదశలోహ భస్మవిధానం	200-00
దైవజ్ఞయశో విభూషణం	200-00
అనుపాన రత్నకరము	200-00
కాలామృతము	250-00
దైవజ్ఞకర్ణామృతము	300-00
రసేంద్ర చింతామణి	300-00
రసరత్న సముచ్చయం	300-00
వస్తుగుణరత్నాకరము	300-00
హోరానుభవదర్పణము	360-00
విశ్వకర్మ ప్రకాశిక వాస్తుశాస్త్రము	250-00
స్త్రీజన కల్పవల్లి	450-00
సంగీత సర్వార్థ సంగ్రహం	300-00
సంగీత సుధాసంగ్రహము	250-00
అర్క ప్రకాశము	200-00
సంగీత మార్తాండము	200-00
సంగీత ప్రథమబోధిని	200-00
వైద్యకల్పతరువు	200-00
రసప్రదీపిక	250-00
గణకానందము	250-00

శ్రీ లలితాసహస్రనామావళిః-వివరణాత్మక భావంతో	200-00
నవచండీ వేదోక్త శ్రీ దేవీ పూజాకల్పం	200-00
శ్రీ గాయత్రీ అనుష్ఠాన తత్త్వప్రకాశిక	360-00
సంగీతమార్తాండము	250-00
సారావళి	360-00
భేషజకల్పము	200-00
గురుశిష్య ఆయుర్వేద వైద్యచింతామణి	360-00
జాతకమణి	200-00
సర్వశకున ప్రకాశిక	200-00
యాజుష ప్రయోగ చంద్రిక	250-00
శిక్షావల్లీ-ఆనందవల్లీ-భృగువల్లీ	300-00
వసంతరాజ శకునము	250-00
తొట్టి వైద్యం	450-00
జ్యోతిష సిద్ధాంత సంగ్రహము (పంచాంగ గణితం)	300-00
సహస్ర యోగప్రకాశిక	300-00
శ్రీవిద్యారహస్యం	290-00
మహర్షుల చరిత్ర 1,3 300+300	
వేంకట సోమయాజీయం అను ధర్మశాస్త్రకాండము	250-00
శ్రీఆంజనేయం	216-00
రాశితుల్యవత్సర ఫలితం	200-00
నాడి జ్యోతిష విశ్లేషణ	400-00
రహస్యకుక్కుటశస్త్రం	300-00
స్త్రీ ధర్మరత్న బాండాగారము	200-00
శైవోత్సవరత్నాకరం	300-00
యాజుషప్రయోగ చిన్తామణి	300-00
సుస్వర ఋగ్వేద ప్రయోగదర్శిని	300-00
ఆయుర్వేద వైద్య సంగ్రహం	300-00
వశిష్ఠ సంహిత	360-00
హోమియోపతి గృహవైద్యం	200-00
వ్రతచూడామణి	300-00
వైశ్యధర్మప్రకాశిక	300-00
ఆలయ నిత్యార్చన పద్ధతి	200-00
స్మృతిముక్తాఫలం	300-00
ఆపస్తంబయల్లాజీయమ్	300-00
జ్యోతిషశాస్త్రసంగ్రహము	200-00
కర్మవిపాకాఖ్యయం	360-00
ముహుర్త రత్నావళి	250-00
సుదివిలోచనం	300-00
ఉత్తర కాలామృతం	200-00
సర్వవిషయ సర్వస్వసంగ్రహం	200-00